మాటలకందని

వానర ప్రేమ




2

గుండెలను పిండేసే సంఘటన హిందూపురం సమీపంలోని బేవనహళ్లిలో చోటుచేసుకుంది. చాలా కాలంగా ఆ ఊరిలో కోతుల గుంపు ఉంది. శనివారం రాత్రి కురిసిన వర్షానికి ఓ కోతి తడిసింది. అనారోగ్యం పాలైంది. ఆదివారం చనిపోయింది. నిన్నటి దాకా చేష్టలతో సందడి చేసిన కోతి నిర్జీవంగా మారడంతో మిగతా కోతులు చలించిపోయాయి. కళేబరం చుట్టూ చేరాయి. మౌనంగా రోదించాయి. కన్నీళ్లు కార్చాయి. అయినా ఇంకా బాధ తగ్గలేదు. ఏం చేయాలో తోచలేదు. ఏదో ఒకటి చేయాలనుకున్నాయి. కళేబరాన్ని పట్టుకుని ఊరంతా తిరిగాయి. అయినా గుండెల్లో దిగులు పోలేదు. జీవం లేదని తెలిసినా వదలలేక ఓ చెట్టుపైకి తీసుకెళ్లాయి. కొమ్మపై పడుకోబెట్టాయి. సజీవంగా ఉందనే భావన కలిగించాయి. చేష్టలకు ఊపిరి ఊదాలనే ప్రయత్నం చేశాయి. మూడు రోజులు అక్కడే ఉంచాయి. చెట్టు దగ్గరకు మనుషులను రానివ్వలేదు. బుధవారం కళేబరం నుంచి దుర్వాసన వస్తుండడంతో గ్రామస్థులు అతి కష్టం మీద కోతులను తరిమివేసి, పూడ్చి పెట్టారు. సమాధి కట్టారు.

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



16 అనంతపురం

గురువారం 17 ఆగస్టు 2017

వి(ప)త్తు!

ఇంత అన్యాయమా?



నాసిరకం, నాణ్యతలేని విత్తనాలతో పంట నష్టపోయిన రైతుల దీనగాథ ఇ ది. ఒక వైపు ప్రకృతి ప్రకోపం.. మరో వైపు వ్యాపారుల చెలగాటం.. ప్రతి ఏటా రైతు బతుకును ఛిద్రం చేస్తున్నాయి. అతివృష్టి, అనావృష్టి గురించి ప్రత్యేకంగా చెప్పుకునే అవసరం లేదు. ప్రతి సంవత్సరం అవి రైతుల జీవితాలను అతలాకుతలం చేస్తున్నవే. విత్తనాలు, ఎరువుల పేరుతో వ్యాపారులు సైతం రైతులను నట్టేట ముంచుతున్నారు. బుక్కరాయసముద్రం మండలం రేగడి కొత్తూరు రైతుల దుస్థితి ఇందుకు తాజా ఉదాహరణ.. గ్రామంలో సుమారు 350 ఎకరాల్లో వేసిన మొక్కజొన్న ఏమాత్రం దిగుబడినివ్వలేదు. నాసిరకం విత్తనమే ఇందుకు కారణమని వ్యవసాయ అధికారులు తేల్చారు. పరిహారమైనా ఇప్పించి ప్రభుత్వం ఆదుకుంటుందని బాధిత రైతులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

కంకి దిగుబడి రాలేదని చూపుతున్న రైతు

- నాసిరకం మొక్కజొన్న విత్తనాలతో రైతులకు అపార నష్టం
- రేగడి కొత్తూరులో 350 ఎకరాల్లో పంట దిగుబడి శూన్యం
- శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు నివేదికలిచ్చినా చర్యల్లేవు
- నష్టపరిహారం కోసం ఎదురుచూపులు
- కంపెనీపై లీగల్ ఫోరంలో కేసు వేయండి..
- ఇదీ వ్యవసాయ అధికారుల ఉచిత సలహా

వివరాలు 6

నాసిరకం విత్తనాలు నట్టేట ముంచాయ్



నాలుగెకరాల పొలం కౌలుకు తీసుకుని ఈ ఏడాది మొక్కజొన్న పంట సాగు చేశాను. రూ.85 వేల వరకు పెట్టుబడి పెట్టి నూజివీడుకు చెందిన శేష్ర వంగడం మొక్కజొన్న విత్తనం సాగు చేశాను. ఆ విత్తనాల వల్లనే పంట దిగుబడి రాలేదు. పంట కాలం పూర్తయినా కంకిలో ఏమాత్రం విత్తనాలు ఏర్పడలేదు.దీంతో తీవ్రంగా నష్టపోయా. ప్రభుత్వమే నాకు న్యాయం చేయాలి.

- రాజారెడ్డి, రైతు

ప్రత్యామ్నాయ పంటలకు

సబ్సిడీపై విత్తనాలు

◆ ఉలవ, అలసంద, కొర్రలకు వంద శాతం వర్తింపు ◆ తెల్లజొన్న, మొక్కజొన్న, సజ్జలపై క్వింటాల్‌కు రూ. 5 వేలు ◆ జిల్లాకే రూ. 86.5 కోట్లు కేటాయింపు ◆ మంత్రి కాలవ శ్రీనివాసులు వెల్లడి

మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కాలవ, చిత్రంలో ఎంపీ నిమ్మల, జిల్లా ఉన్నతాధికారులు



అనంతపురం అర్బన్: ఖరీఫ్ దెబ్బతినిందని, ఇప్పుడిప్పుడే వర్షాలు కురుస్తున్నందున ప్రత్యామ్నాయ పంటలకు సబ్సిడీపై విత్తనాలు అందించాలని ప్రభు త్వం నిర్ణయించిందని సమాచార, గృహనిర్మాణ శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు తెలిపారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో బుధవారం ఎంపీ నిమ్మల కిష్టప్ప, వ్యవసాయ శాఖ జేడీ శ్రీరామమూర్తి, ఏపీఎంఐపీ పీడీ వెంకటేశ్వర్లుతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఖరీఫ్‌లో వర్షాభావ పరిస్థితుల వల్ల సకాలంలో విత్తనం పడలేదని, ఒకవేళ విత్తనం వేసినా... పూర్తిగా మొలకెత్తలేదని ఆవేదన వ్యక్తంచేశారు. జిల్లాకు జీవనాడి లాంటి తుంగభద్ర ఎగువకాలువ(హెచ్చెల్సీ)కు ఈసారి నీటి ప్రవాహం లేకపోవడం మరింత దురదృష్టకరమన్నారు. చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా ఈఏడాది అనంత రైతు కు రూ. 1032 కోట్ల పంటనష్టపరిహారం, రూ. 419 కోట్ల

..మిగతా 6లో

కేజీబీవీల్లో

డిజిటల్ తరగతులు



- స్పోర్ట్స్, సైన్స్‌ల్యాబ్ పరికరాల సరఫరా
- అధికారుల పర్యవేక్షణ కోసం వీడియో కాన్ఫరెన్స్
- ప్రతి విద్యార్థినికీ నూతన ట్రంకు పెట్టె

12

ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీకి సిద్ధం



- ఉచితంగా ఏడు రకాల పంపిణీ
- నేడు అనంతలో లాంఛనంగా ప్రారంభం
- రేపటి నుంచి ఏఓ కార్యాలయాల్లో పంపిణీకి శ్రీకారం
- బయోమెట్రిక్ ద్వారానే..

6





మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ రమామణి

పిల్లలందరికీ పకడ్బందీగా

ఎంఆర్‌వ్యాక్సిన్ వేయించండి

ఆశావర్కర్ల వేతనాలు తక్షణమే చెల్లించండి

జాయింట్ కలెక్టర్ రమామణి

అనంతపురం వైద్యం: జిల్లాలో మీజిల్స్-రుబెల్లా (ఎంఆర్)వ్యాక్సిన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని జేసీ రమామణి అదేశించారు. స్థానిక డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమానికి సంబంధించిన ప్రచారపత్రాలను బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రచారపత్రాల ద్వారా ఎంఆర్ వ్యాక్సిన్ ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో 9నెలల నుంచి 15ఏళ్ల లోపు పిల్లలు 10,69,375 మంది ఉండగా.. ఇప్పటివరకు 5,50,591మందికి వ్యాక్సిన్ వేశారని, సెప్టెంబర్ 8లోగా అర్హులైన మిగతా పిల్లలందరికీ వ్యాక్సిన్ వేయాలన్నారు. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా.. అలాంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఆశావర్కర్లకు సంబంధించి జూన్, జూలై ఆగస్టు నెలల జీతాలు ఎందుకు పెండింగ్‌లో ఉంచారని వైద్యాధికారులపై మండిపడ్డారు. తక్షణమే వారికి పెండింగ్ వేతనాలు చెల్లించాలని చూడాలన్నారు. జీతాల సమస్యతో వ్యాక్సిన్ కార్యక్రమానికి అంతరాయం ఏర్పడితే అందుకు అధికారులే బాధ్యులని, వారిపైనే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. కాబట్టి ప్రతిఒక్కరూ సమన్వయంతో పని చేసి వైద్యపథకాల అమలులో జాప్యం లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ వెంకటరమణ, జిల్లా అదనపు వైద్యశాఖాధికారి అనిల్‌కుమార్, డీఐఓ పురుషోత్తం, పీఓడీటీ సుజాత, పలువురు వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా ఓంప్రకాష్

అనంతపురం కలెక్టరేట్: భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా ఓంప్రకాష్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం ఆ విభాగం జిల్లా అధ్యక్షుడు అమర దేవేంద్రనాథ్‌రాజు నియామకపు ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా ఓంప్రకాష్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శక్తి వంచన లేకుండా పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారంకో సం పనిచేస్తానన్నారు.



చెట్టుపై వానర కళేబరం (వృత్తంలో), వానరాన్ని పూడ్చుతున్న దృశ్యం, సమాధి నిర్మించి పూజలు చేస్తున్న దృశ్యం

వానరానికి సమాధి

గ్రామస్థుల అన్నదానం

హిందూపురం టౌన్: మృతి చెందిన ఓ వానరానికి సమాధి నిర్మించి.. అన్న సంతర్పణ చేసిన గ్రామస్థుల ఉదంతమిది. వివరాలు కింది విధంగా ఉన్నాయి. హిందూపురం మండలం బేవనహళ్లి గ్రామంలో ఆదివారం ఓ వానరం మృతిచెందింది. మరికొన్ని వానరాలు అక్కడికి చేరుకుని దాన్ని చెట్టుపైకి తీసుకెళ్లి మూడు రోజులపాటు కాపలాఉన్నాయి. అయితే దుర్వాసన వస్తుండడంతో గురువారం గ్రామస్థులు ఎలాగోలా మిగతా వానరాలను అక్కడినుంచి పంపించేసి చనిపోయిన వానరాన్ని కిందికి దించారు. గ్రామానికి చెందిన సింగిల్ విండో అధ్యక్షుడు ఆనంద్‌కుమార్, మంజునాథ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని గ్రామంలోని నాగులకట్టవద్ద దానికి సమాధి కట్టించారు. అలాగే పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటుచేశారు. గ్రామమహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహించారు.

అక్టోబర్ 2న బహిరంగ మల విసర్జన

రహిత జిల్లాగా ప్రకటిద్దాం

- కలెక్టర్ వీరపాండ్యన్

అనంతపురం కలెక్టరేట్: అక్టోబర్2న అనంతను బహిరంగ మల విసర్జన రహిత జిల్లాగా ప్రకటిద్దామని జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్ పేర్కొన్నారు. ఈమేరకు సం బంధిత శాఖాధికారులు సమన్వయంతో పనిచేసి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. వాటి పురోగతిపై సంబంధిత అధికారులతో బుధవారం ఆయన వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో 5 లక్షల వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉందని, వివిధ దశల్లోని 2 లక్షల మరుగుదొడ్ల నిర్మాణం ఈనెల 19వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పది రోజుల క్రితమే దీనిపై సంబంధిత అధికారులకు స్పెషల్‌డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించామన్నారు. ఈ మేరకు నిర్దేశించిన సమయానికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఉంటే స్వచ్ఛాంధ్రతోపాటు ఆరోగ్యాంధ్రప్రదేశ్‌ను సాధించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ-2 ఖాజామొహిద్దీన్, ట్రైనీకలెక్టర్ వెంకటేశ్వర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ హరేరాంనాయక్, డీఆర్‌డీఏ, డ్వామా పీడీలు వెంకటేశ్వర్లు, నాగభూషణం, జడ్పీ సీఈఓ సూర్యనారాయణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అంకాల్‌రెడ్డి

19న ఉరవకొండలో బూత్ కమిటీల సమ్మేళనం

జాతీయ మహిళా మోర్చా ఇన్‌చార్జి హాజరు

బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంకాల్‌రెడ్డి వెల్లడి

అనంతపురం కలెక్టరేట్: ఉరవకొండ నియోజకవర్గంలో ఈనెల 19న విస్తారక్ యోజనలో భాగంగా బూత్ కమిటీల సమ్మేళనం నిర్వహించనున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంకాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జాతీయ మహిళా మోర్చా ఇన్‌చార్జి దగ్గుబాటి పురందేశ్వరి హాజరవుతారన్నారు. స్థానిక బీజేపీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రతాప్‌రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలనూ జిల్లాకు చెందిన మంత్రులు సమానంగా చూడాలని డిమాండ్ చేశారు. ఇదివరకే పూర్తయిన చాగల్లు, పెండేకల్లు రిజర్వాయర్లకు నీటి విడుదలలో పాలకులు వివక్ష చూపుతున్నారన్నారు. పెన్నానదిలో నీరు పారకపోవడంతో పరిసర ప్రాంతాల్లోని ఉద్యాన తోటలు ఎండిపోతున్నాయని ఆందోళన చెందారు. దీని మూలంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఇప్పటికైనా పాలకులు వివక్ష వీడి అన్ని ప్రాంతాల రైతులు, ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. రాజకీయ ప్రమేయం కారణంగా సంక్షేమ పథకాలు అర్హులకు అందజేయడంలో అవకతవకలు జరుగుతున్నాయన్నారు. ప్రధాని నరేంద్రమోదీ అవినీతి నిర్మూలనకు చర్యలు తీసుకుంటోంటే.. జిల్లాలో ఇన్‌పుట్ సబ్సిడీలో అవకతవకలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దీనిపై జిల్లా యంత్రాంగం స్పందించి అర్హులైన రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధికార ప్రతినిధి మల్లారెడ్డి, నగర అధ్యక్షుడు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేంత వరకూ సమ్మె ఆగదు

అనంతపురం సెంట్రల్: తమ సమస్యలకు పరిష్కార మార్గం చూపేంత వరకూ సమ్మె ఆగదని అఖిల భారత గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. పలు డిమాండ్ల సాధన కోసం గ్రామీణ తపాలా ఉద్యోగులు బుధవారం నుంచి సమ్మె బాట పట్టారు. ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ కమిటీ రిపోర్టును త్వరగా అమలు చేయాలన్నారు. జీడీఎస్‌లకు 8 గంటలు పనికల్పించి రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఢిల్లీ క్యాట్ ప్రిన్సిపల్ బెంచ్, మద్రాసు క్యాట్ బెంచ్ తీర్పుల ప్రకారం జీడీఎస్‌లకు పెన్షన్ మంజూరు చేయాలన్నారు. టార్గెట్ల పేరుతో జీడీఎస్‌లను బలవంతం చేయడం, వేధింపులకు గురిచేయడం తగదన్నారు. ఇలాంటి పలు డిమాండ్లకు పరిష్కార మార్గం చూపేవరకూ సమ్మె ఆగదన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు క్రిష్ణయ్య యాదవ్, చంద్రమోహన్, రామాంజనేయులు, సూర్యనారాయణరెడ్డి, ఆనంద్, వేణుగోపాల్, రామాంజి, లక్ష్మీనారాయణ, సోము, క్రిష్ణమూర్తి, గోపాల్, జయక్రిష్ణ, ఎంఎన్ స్వామి పాల్గొన్నారు.

ఆలయ సమాచారం

కసాపురం

శ్రావణమాసాన్ని పురస్కరించుకుని కసాపురంలోని శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో గురువారం తెల్లవారుజామున 4 గంటలకు అభిషేకాలు, అలంకారాలు, పూజా కార్యక్రమాలు. 5 గంటలకు సర్వదర్శనం. మధ్యాహ్నం 12 గంటలకు మహా నివేదన, మహా మంగళ హారతి. మధ్యాహ్నం ఆలయం మూసివేత. 2 గంటలకు ఆలయంలో పూజల పునఃప్రారంభం. సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు జరుగుతాయి. రాత్రి 8 గంటలకు మహా మంగళ హారతి.



ఖాద్రి

శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో 17 న గురువారం ఉదయం 5.30 గంటల నుంచి 7 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. 7.30 గంటల నుండి 10 గంటల వరకు అభిషేకాలు ఉంటాయి. 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. సాయంత్రం 4.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. మంగళవారం ఉదయం 11 గంటల నుంచి 2 గంటల వరకు కళ్యాణోత్సవం ఉంటుంది.



మినీ లోకం



అదేం సాహసం కాదు.... మందు ఎక్కువై డోర్‌తీసి దూకేశాడు!



బాదన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే, తదితరులు

బాదన్న హత్యతో దిగ్భ్రాంతి చెందాం

ఆయన మృతి టీడీపీకి తీరనిలోటు

సంతాప సభలో మంత్రి కాలవ శ్రీనివాసులు

కళ్యాణదుర్గం టౌన్: బీసీ నేత, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ గోళ్ల బాదన్న హత్యకు గురికావడంతో తనతో పాటు తెలుగు దేశం పార్టీ కుటుంబసభ్యులంతా తీవ్ర ది గ్ర్భాంతికి గురయ్యారని, ఆయన మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని సమాచార, గ్రామీణ గృహనిర్మాణశాఖమంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక మార్కెట్‌యార్డులో ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి అధ్యక్షతన బుధవారం బాదన్న సంతాప సభ నిర్వహించారు. దీనికి మంత్రితో పాటు మార్కెట్‌యార్డు చైర్మన్ పాపంపల్లి రామాంజనేయులు, మున్సిపల్ చైర్‌పర్సన్ బిక్కి రామలక్ష్మి, సీనియర్ నాయకులు చౌళం మల్లికార్జున, ఆర్‌జీ శివశంకర్, ఉన్నం మారుతీచౌదరి తదితరులు హాజరయ్యారు. తొలుత బాదన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మం త్రి కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ నియోజకవర్గంలో అంచెలంచెలుగా బీసీ నాయకుడిగా.. ఎమ్మెల్యే చొరవతో ఎదుగుతూ రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ స్థాయికి చేరుకున్నారని, అయితే ఆయన అకాల మరణం కుటుంబ సభ్యులతో పాటు పార్టీకి కూడా తీరని లోటన్నారు. ద్వేషం, అసూయ అనేవి పరిధి దాటరాదన్నారు. బాదన్న హత్య వెనుక దాగి ఉన్న కోణాలను వెలికితీయాలని పోలీసులను ఆదేశించామని, వారు శాస్త్రీయంగా కేసు విచారణ చేపడుతున్నారన్నా రు. మంచి నాయకుడిగా గుర్తింపు పొందిన బాదన్న దూరం కావడం తనతో పాటు టీడీపీ కుటుంబసభ్యులను తీవ్రంగా కలచివేస్తోందన్నారు. ఈ సందర్భంగా బాదన్నతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి మాట్లాడుతూ సుమారు 30 ఏళ్లుగా తనకు చేదోడు వాదోడుగా ఉన్న బాదన్న మృతి తనను తీవ్రగా కలచివేసిందన్నారు. కుటుంబానికి సాయం చేయాలనుకున్న వ్యక్తి ప్రాణాలు తీ యడం మంచి సంప్రదాయం కాదన్నారు. నియోజకవర్గంలో సుపరిచితుడిగా, మృదు స్వభావిగా ప్రత్యేక గుర్తింపు పొందిన బాదన్న లేనిలోటు తీరనిదన్నారు. ఆయన కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. ఈ సభలో జడ్పీటీసీలు కొల్లాపురప్ప, మల్లికార్జున, ఎంపీపీ మంజులాకొల్లప్ప, టీడీపీ నాయకులు బీకే గోవిందప్ప, వైపీ రమేష్, గోళ్ల వెంకటేశులు, బోయ రాఘవేంద్ర, శ్రీనివాసరెడ్డి, కంబదూరు శ్రీరాములు, దండా వెంకటేశులు, గురుప్రసాద్, పాలవెంకటాపురం శ్రీరాములు, ధనుంజయ, తిప్పారెడ్డి, రాజశేఖర్‌గౌడ్, రామ్మోహన్ యాదవ్, డీకే రామాంజనేయులు, షామీర్, కొండాపురం అనిల్, నగేష్, రాయల మంజునాథ, తిమ్మప్పచౌదరి, దండు సత్యనారాయణ, మల్లిపల్లి నారాయణ, పాలవాయి రాము తదితరులు పాల్గొన్నారు.

పండిట్లకు ఒకే జాయినింగ్

తేదీ ఇవ్వాలి: యూటీఎఫ్

అనంతపురం అర్బన్: బదిలీలు పొందిన భాషాపండితులకు ఒకే జాయినింగ్ తేదీ కేటాయించాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జిలాన్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుధాకర్, రమణయ్య బుధవారం ఒక ప్రకటనలో డిమాండు చే శారు. పండిట్ల కౌన్సెలింగ్ రెండుసార్లు జరిగినందున రిలీవింగ్ విషయంలో గందరగోళం ఏర్పడిందని, రిలీవర్లు లేక పాతపాఠశాలల్లోనే కొన సాగాల్సి వచ్చిందన్నారు. చివరికి ఈనెల 7న రిలీవై 8న కొత్త పాఠశాలల్లో జాయిన్ అయ్యారన్నారు. అయితే ఉత్తర్వుల్లో మాత్రం ఈనెల 2న రిలీవై.. 3న జాయిన్ కావాలని ఉందన్నారు. దీంతో ఒక్కొక్కరు ఒక్కో విధంగా జాయినింగ్ తేదీలను ఎస్‌ఆర్‌లలో నమోదు చేస్తున్నారన్నారు. దీనివల్ల భవిష్యత్తు బదిలీల్లో సమస్యలు తలెత్తుతాయన్నారు. కాబట్టి పండిట్ల జాయినింగ్ పై అందరికీ ఒకే తేదీని జిల్లా విద్యాశాఖ ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.

స్వాతంత్ర్య వేడుకలకు ఆహ్వానం లేకపోవడం బాధాకరం

సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్

అనంతపురం సెంట్రల్: స్వాతంత్ర్య దినోత్సవాలకు పార్టీలకతీతంగా అన్ని పా ర్టీల నాయకులకూ ఆహ్వానం పంపాల్సిన అధికారులు ఆ బాధ్యత విస్మరించడం బాధాకరమని సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్ పేర్కొన్నారు. తెలుగు దేశం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ ఆనవాయితీని విస్మరించాచారని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో ప్రతి కార్యక్రమానికీ అన్ని పార్టీల నాయకులకూ ఆహ్వానాలు వచ్చేవని గుర్తుచేశారు. కమ్యూనిస్టు పార్టీగా ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపి ప్రజలకు న్యాయం జరిగేలా పోరాటం చేయడం తమ కర్తవ్యమన్నారు. అయితే స్వాతంత్ర్య దినోత్సవాలకు తమకు ఆహ్వానం లేకపోవడం బాధ కలిగిం చిందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కాంగ్రెస్ తరువాత సీపీఐ, సీపీఎంలు మాత్రమే పాల్గొన్న విషయం గుర్తు చేశారు. ఉద్యమంలో భాగస్వాములు కాని పార్టీ అధికారంలో ఉండడం బాధాకరమన్నారు.

తెలంగాణలో ఆట్‌హోం కార్యక్ర మానికి గవర్నర్ నరసింహన్ అన్నిపార్టీల నాయకులనూ ఆహ్వానించి భాగస్వాములను చేశారన్నారు. పొరుగు రాష్ట్రాన్ని చూసి అయినా నేర్చుకోవాలన్నారు. అయినా అధికార పార్టీ వైఖరిలో మార్పు రాకపోతే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు.

తుంగభద్ర జలాశయ సమాచారం

16-8-17	ప్రస్తుతం	గత ఏడాది
నీటిమట్టం (అడుగులు)	1617.33	1617.41
సామర్థ్యం (టీఎంసీలు)	51. 306	51. 506
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	10, 550	14, 667
ఔట్ ఫ్లో (క్యూసెక్కులు)	167	7, 438



యువజనోత్సవాలను విజయవంతం చేయండి

కళ్యాణదుర్గం టౌన్: రెవెన్యూ డివిజన్ పరిధిలో నిర్వహించే యువజనోత్సవ పోటీలను విజయవంతం చేయాలని ఎంపీడీఓ షాహినషా, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజారాంలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 15 సంవత్సరాల నుంచి 29 సంవత్సరాల్లోపు యువకులు యువజనోత్సవ పోటీలకు అర్హులని, శాస్త్రీయ సంగీతం (కర్ణాటక, హిందుస్థానీ), శాస్త్రీయ నృత్యాలు, వాయిద్య పరికరాలు, వన్‌యాక్ట్‌ప్లే, జానపదం, వక్తృత్వం, జానపద నృత్యం, తదితర పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్‌కు దరఖాస్తులను అందజేయాలన్నారు. 18వ తేదీన కళ్యాణదుర్గం జూనియర్ కళాశాల ఆవరణంలో పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు.

రైతును ముంచుతున్న 'నాసి' విత్తనాలు

ప్రతీసారి మోసపోతున్న అన్నదాత - చివరికి మిగిలేవి అప్పులు మాత్రమే!





పొలంలో దిగాలుగా కూర్చున్న రైతు రామాంజనేయులు - కర్బూజ పంటను తొలగించిన దృశ్యం - తొలగించిన పంటను మేస్తున్న గొర్రెలు

కంబదూరు: అన్నదాతలు నాసిరకం విత్తనాలతో నట్టేట మునుగుతున్నారు. ఆరుగాలం శ్రమించిన అన్నదాతలు చివరికి నాసిరకం విత్తనాలతో మోసపోతున్నారు. మండల పరిధిలోని రాళ్లఅనంతపురం గ్రామానికి చెందిన రైతు రామాంజనేయులు తనకున్న ఐదు ఎకరాల పొలంలో కర్బూజ పంటను సాగుచేసి చివరికి 50రోజులు కావస్తున్నా ఒక్క కాయ కూడా కాయకపోవడంతో పంటను నిట్టనిలువునా తొలగించి గొర్రెలకు వదిలేశాడు. ఈ రైతు సుమారు రూ.2లక్షల వరకు పెట్టుబడులు పెట్టి పంటను సాగుచేశాడు. ఇలా నాసిరకం విత్తనాలతో చివరికి అప్పులు మిగిలాయని ఆరైతు కన్నీటితో ఆవేదన వ్యక్తం చేశాడు. 50రోజుల వరకు పంట పచ్చగా కళకళలాడినప్పటికీ ఒక్క కాయ కూడా కాయకపోవడంతో అప్పటివరకు ఆ రైతు నకిలీ విత్తనాలని గుర్తించలేకపోయాడు. అనంతపురంలోని ఓ ఎరువుల దుకాణంలో కర్బూజ విత్తనాలను తీసుకువచ్చి ఇలా మోసపోయానని తన బాధను వెల్లగక్కాడు. వాణిజ్య పంటల్లో కూడా అన్నదాతలకు కష్టాలు తప్పడం లేదు.

రాళ్ల అనంతపురం గ్రామంలోనే కాకుండా సుమారు ఐదు గ్రామాలకు పైబడి నకిలీ విత్తనాలతో మోసపోయిన రైతులు చాలామంది ఉన్నారు. వీటిని అరికట్టాల్సిన ఉద్యాన, వ్యవసాయాధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నకిలీ విత్తనాల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని బాధిత రైతులు కోరుతున్నారు.

ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు

కంబదూరు: గత మూడు రోజుల నుంచి శ్రీకృష్ణాష్టమి వేడుకలు బుధవారంతో ఘనంగా ముగిశాయి. మంగళవారం రాత్రి మర్రిమాకులపల్లి, కదిరిదేవరపల్లి, చెన్నంపల్లి గ్రామాల్లో శ్రీకృష్ణుడి చిత్రపటంతో గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. యువకులు కేరింతలు కొడుతూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఎంతో వైభవంగా జరుపుకున్నారు. అర్ధరాత్రి వరకు ఊరేగింపులతో కన్నుల పండువగా జరుపుకున్నారు.

శెట్టూరు: మండల పరిధిలోని బొచ్చుపల్లి గొల్లల దొడ్డిలో గత రెండు రోజులుగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారంతో ఈ వేడుకలు ముగిశాయి. శ్రీ కృష్ణుడి చిత్రపటాన్ని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. యువకులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ వేడుకలను జరుపుకున్నారు. చివరకు ఉట్టి కొట్టి ఉత్సవాలను ముగించారు.

రోడ్డు ప్రమాదంలో టీడీపీ మండల కన్వీనర్‌కు తీవ్ర గాయాలు

కళ్యాణదుర్గం రూరల్: పట్టణ శివార్లలోని గ్యాస్ గోడౌన్ వద్ద బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో టీడీపీ మండల పార్టీ కన్వీనర్ డీకే రామాంజనేయులుకు తీవ్ర గాయాలయ్యాయి. పట్టణంలో జరిగిన గోళ్ల బాదన్న సంతాప సభ అనంతరం స్వగ్రామమైన మల్లాపురానికి బయలుదేరాడు. గ్యాస్ గోడౌన్ వద్ద గొర్రెలు అడ్డుగా రావడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో ఆయన తలకు తీవ్ర రక్త గాయాలయ్యాయి. సంఘటనా స్థలం నుండి ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి బాధితున్ని హుటాహుటిన అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించారు. మండల పార్టీ కన్వీనర్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడని తెలుసుకుని పలువురు పరామర్శించారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయండి : ఏడీఏ

బ్రహ్మసముద్రం: వేరుశనగ పంట సాగుచేసేందుకు గడువు ముగిసిందని, వేరుశనగనకు బదులుగా రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగుచేసుకోవాలని ఏడీఏ రవిశంకర్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ముప్పలకుంట గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏడీఏ మాట్లాడుతూ వేరుశెనగ పంటను సాగుచేసేందుకు అదును అయిపోయిందని, ప్రత్యామ్నాయ పంటలైన ఆముదం, ఉలవలు, జొన్నలు, పెసర, మినుములు, కొర్రలు సాగుచేసుకోవాలని సూచించారు. సాగుచేసిన రైతులు 40రోజుల్లోపు అంతరసేద్యం, సస్య రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. జిప్సంను వేసి పంటను సాగుచేసుకోవడం ద్వారా అధిక దిగుబడిని సాధించవచ్చన్నారు. రైతుల పొలాల్లోకి వెళ్లి పంటలకు సోకే తెగుళ్ల, సస్యరక్షణ, ఎరువుల వాడకం తదితర వాటి గురించి వివరించారు. ప్రత్యామ్నాయ పంటలకు సంబంధించిన విత్తనాలను త్వరలోనే రైతులకు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.




రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఏ

మంత్రి అనుచిత వ్యాఖ్యలపై ఎమ్మార్పీఎస్ ధర్నా

కళ్యాణదుర్గం రూరల్: దళితులకు చదువు రాదని, శుభ్రత తెలియదని మార్కెటింగ్‌శాఖ మంత్రి ఆది నారాయణరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు అనైతికమని ఎమ్మార్పీఎస్, జీఎస్ఎస్ నాయకులు బుధవారం పట్టణంలో ధర్నాకు దిగారు. స్థానిక టీసర్కిల్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులు గూబనపల్లి నాగరాజు, దొణస్వామి, తిప్పేస్వామి, రమేష్, వన్నూరుస్వామి, అలెక్స్, ఎంఎస్ఎఫ్ రాజు, గిరిజన సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు తిప్పానాయక్, తదితరులు రాస్తారోకోతో పాటు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం మంచిది కాదని, మంత్రిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం మంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, జీఎస్ఎస్ నాయకులు గురు, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం: ఎస్సీలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణ రెడ్డిని వెంటనే తన మంత్రి పదవికు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం దళితనాయకులు రాయదుర్గం పట్టణంలోని వినాయక సర్కిల్ వద్ద ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. వైఎస్సార్సీపీ రాష్ట్ర ఎస్సీసెల్ నాయకులు బీటీపీ గోవిందు, బేలోడు రామాంజినేయులు, రామ్మూర్తి, చందన రామాంజినేయులు, ఎస్సీసెల్ యువజన నాయకులు హరిగోపాల్ నాగరాజు తదితరులు ఆధ్వర్యంలో ఆర్ అండ్‌బీ కార్యాలయం నుంచి వినాయక సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.

బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శిగా పవన్‌కుమార్



కళ్యాణదుర్గం రూరల్: భారతీయ జనతాపార్టీ జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శిగా ఆవులన్న పవన్‌కుమార్‌ను ఎంపికచేశారు. బుధవారం ఇందుకు సంబంధించి ఓ ప్రకటన చేశారు. బీజేపీలో క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తున్న తన సేవలను గుర్తించి బీజేపీ ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు అమరదేవేంద్రనాథ్ రాజు తనకు ఈ అవకాశాన్ని కల్పించారన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణానికి, వెనుకబడిన వర్గాల సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. తన ఎంపికకు కృషిచేసిన బీజేపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

లోకల్ గైడ్

localguide

ఎమ్మెల్యే డైరీ

కళ్యాణదుర్గం టౌన్: శాసనసభ్యులు, ఉన్నం హనుమంతరాయ చౌదరి గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

కళ్యాణదుర్గం మార్కెట్‌లో కూరగాయల ధరలు



టమోట 40, పచ్చిమిర్చి 60, వంకాయలు 60, లావుమిర్చి 50, ఎర్రగడ్డలు 40, ఆలుగడ్డలు 20, బెండ 30, బీరకాయలు 30, బీన్స్ 40, కాకర 40, చౌడే కాయలు 30, క్యాబేజి 30, బీట్‌రూట్ 40, క్యారెట్ 60

కళ్యాణదుర్గంలో మాంసం ధరలు

మటన్ : 340, చికెన్ : 180, నాటుకోడి : 260
చేపలు : 120, కోడి గుడ్లు(డజన్) : 48

కళ్యాణదుర్గం సినిమాలు

సౌభాగ్య : లై , **వెంకటేశ్వర** : నేనే రాజు నేను మంత్రి
నూర్‌ముబారక్ : జయజానకి నాయక



పోస్టర్లు విడుదల చేస్తున్న మున్సిపల్ కార్మికులు

కనీస వేతన చట్టం అమలు పరచాలి

కళ్యాణదుర్గం రూరల్: కనీస వేతన చట్టాన్ని అమలుపరిచి మున్సిపల్ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని సీఐటీయూ డివిజనల్ కార్యదర్శి రామాంజి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఛలో విజయవాడకు సంబంధించి పోస్టర్లను విడుదల చేశారు. సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ విజయవాడలో ఈనెల 22న కార్మికుల సమస్యలపై సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్దఎత్తున సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. 279జీఓను రద్దు చేసి మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం కింద రూ. 18వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు వెంకటేష్, రమణ, నాగన్న, వన్నూరప్ప, తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా ఆర్థిక సాయం మంజూరు

కళ్యాణదుర్గం టౌన్: మండల పరిధిలోని యర్రంపల్లి గ్రామానికి చెందిన మాల ఆలేషమ్మ (38) ప్రమాదవశాత్తు మృతిచెందడంతో ఆమె కుటుంబానికి కార్మిక శాఖ అధికారి సత్యనారాయణ, ఎమ్మెల్యే సతీమణి లక్ష్మిదేవి చేతుల మీదుగా బుధవారం ఆమె కుటుంబ సభ్యులకు రూ.5వేల తక్షణ సాయాన్ని అందజేశారు. మంగళవారం రాత్రి మాల ఆలేషమ్మ మంచం మీద నుండి కింద పడి చనిపోవడంతో ఆమె కుటుంబానికి చంద్రన్న బీమా పథకం కింద తక్షణ సాయాన్ని అందజేశామని, మిగిలిన సొమ్మును త్వరలోనే అందజేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు బీమామిత్ర కళావతి, గ్రామస్తులు కొల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న బీమా ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

రేషన్ దుకాణాల సంక్షేమానికి కృషి : నూతన అధ్యక్షుడు

కుందుర్పి: మండలంలోని డీలర్లకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తామని డీలర్ల సంఘం నూతన అధ్యక్షుడు మర్రిస్వామి పేర్కొన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డీలర్లతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం డీలర్ల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎంపికచేశారు. అధ్యక్షుడిగా మర్రిస్వామి, ఉపాధ్యక్షుడిగా తూముకుంట తిప్పేస్వామిలను ఎంపికచేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ డీలర్లకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు.

రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించండి

కళ్యాణదుర్గం రూరల్: గ్రామీణ తపాలా ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని స్థానిక హెడ్ పోస్టాఫీసు ముందు బుధవారం జీడీఎస్ ఉద్యోగులు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా జీడీఎస్ ఉద్యోగులు మాట్లాడుతూ ఏడవ వేతన సవరణ చట్టం ప్రకారం వేతనాలు అందించాలి. పనిభారాన్ని తగ్గించాలి, పెన్షన్ పథకాన్ని అమలుపరచాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఇందులో భాగంగానే తమ సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మెలో వెళుతున్నట్లు వారు తెలిపారు. ఈ సమ్మెలో జీడీఎస్ ఉద్యోగుల సంఘం నాయకులు రామశేషు, పాలన్న, శ్రీరాములు, రాజప్ప, పావని, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

కంబదూరు: గ్రామీణ తపాలా ఉద్యోగులను రెగ్యులర్ చేయకపోతే తపాలా సేవలను స్తంభింపచేస్తామని గ్రామీణ తపాలా శాఖ ఉద్యోగులు డిమాండ్ చేశారు. బుధవారం నుంచి గ్రామీణ తపాలా ఉద్యోగులు నిరవధిక సమ్మెలోకి వెళుతున్నట్లు ప్రకటించారు. అందులో భాగంగానే కంబదూరు గ్రామీణ తపాలా ఉద్యోగులు సమ్మెలోకి వెళుతున్నట్లు

పోస్టాఫీసు ఎదుట జీడీఎస్‌ల ఆందోళన



హెడ్ పోస్టాఫీసు ఎదుట సమ్మెలో పాల్గొన్న జీడీఎస్ ఉద్యోగులు

తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీడీఎస్‌లకు సివిల్ ఏర్పాట్ల హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎనిమిది గంటల పని భారాన్ని నిర్ణయించి జీతభత్యాలు ఇవ్వాలన్నారు. పింఛన్ సదుపాయం కల్పించాలన్నారు. కమలేష్ చంద్ర కమిటీ రిపోర్టును సానుకూలంగా పరిశీలించి అమలుచేయాలన్నారు. గ్రామీణ తపాల డివిజన్ అసిస్టెంట్ కార్యదర్శి మల్లేశయ్య, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు బ్రాంచ్ పోస్టుమాస్టర్ లు రామకృష్ణ, వెంకటేష్ నాయక్, అనిత, సతీష్, మహమ్మద్ రఫీ, దేవరాజ్, రవి, పోస్టల్ సిబ్బంది సుదర్శన్‌రెడ్డి, అల్లాబకాష్, వజీర్‌బాషా, రామకృష్ణారావు, కె. దేవరాజు తదితరులు సమ్మెలోకి వెళ్లారు.

కుందుర్పి: గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం బుధవారం స్థానిక తపాలా కార్యాలయం ముందు నిరవధిక సమ్మెను చేపట్టారు. ఈ సందర్భంగా తపాలా శాఖ సిబ్బంది కార్యాలయానికి తాళం వేసి సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఏఐజీడీఎస్ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ కమిటీ రిపోర్టును త్వరగా అమలుచేయాలన్నారు. ఈ సమ్మెలో తపాలా ఉద్యోగులు నరసింహులు, ఆనంద్, మనోహర్, విజయలక్ష్మి, రజాక్, గోపాలప్ప, రామకృష్ణ, తిప్పన్న, శ్రావణ్, రమేష్, ఎర్రితాత నాయక్, రామమోహన్‌రెడ్డి, పరమేష్, ఖాసీం సాహెబ్ పాల్గొన్నారు.

రాయదుర్గం సమాచారం

సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు

గుమ్మఘట్ట : మండలంలో సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న యువతీ యువకులకు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ బ్యాంకర్లచే ఇంటర్వ్యూలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేశారు.కార్యక్రమంలో స్టేట్ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ పరమేశ్వరప్ప, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ మల్లికార్జునతో పాటు ఎంపీడీవో మునెయ్య, ఎంపీపీ పాలయ్య, పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు హాజరయ్యారు. సబ్సిడీ రుణాలు తక్కువగా మంజూరైనా 600 మంది పైగా ఇంటర్వ్యూలకు హాజరయ్యారు.



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న బ్యాంకు అధికారులు

నేటి నుంచి రైతులకు జింక్, జిప్సం పంపిణీ

కణేకల్లు : మండలంలోని రైతులకు గురువారం నుంచి జింక్, జిప్సంను వంద శాతం సబ్సిడీతో పంపిణీ చేయనున్నట్లు వ్యవసాయాధికారి శ్రీనివాసులు తెలిపారు. పది టన్నుల జింక్ సల్ఫేట్, 50 టన్నుల జిప్సం మండలానికి మంజూరైందని మాగాణి పొలం ఉన్న రైతులకు గరిష్ఠంగా 30 కిలోల వరకు జింక్‌ను అందజేయనున్నట్లు తెలిపారు. 17, 18వ తేదీల్లో వీటిని అందజేస్తున్నామని రైతులు వారి ఆధార్‌కార్డులతో వ్యవసాయ విత్తనోత్పత్తి క్షేత్రంకు వచ్చి బయోమెట్రిక్ ద్వారా పొందాలని సూచించారు.

కణేకల్లులో మోస్తరు వర్షం

కణేకల్లు : మండల వ్యాప్తంగా బుధవారం తెల్లవారుజామున మోస్తరు వర్షం కురిసింది. బుధవారం తెల్లవారుజామున 2 నుంచి 5 గంటల వరకు ఏకధాటిగా వర్షం కురవగా 7.2 మి.మీ. నమోదైంది. వర్షం రావడం ఆలస్యం కావడంతో ఇప్పటికే వేరుశనగ పంటపై ఆశలు వదులుకున్న రైతులు బుధవారం తెల్లవారుజామున కురిసిన వర్షం ద్వారా తమ పొలాల్లో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. మండల వ్యాప్తంగా కురిసిన వర్షానికి వాగులు, వంకలు పొంగి పొర్లాయి.

31 యూనిట్ల కోడిపిల్లల పంపిణీ

బొమ్మనహాళ్ : వెలుగు, పశుసంవర్ధకశాఖ ద్వారా మంజూరైన 31 యూనిట్ల కోడి పిల్లలను బుధవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. స్థానిక వెలుగు కార్యాలయం వద్ద పశుసంవర్ధక శాఖ జేడీఏ కార్యాలయం నుంచి సరఫరా అయిన కోడిపిల్లలను అందజేశారు. గతంలో ఒక్కొక్క యూనిట్‌కు 45 కోడిపిల్లల చొప్పున రూ.950 వెలుగు పథకం ద్వారా యూనిట్‌కు రూ.1260 చొప్పున లబ్ధిదారులు చెల్లించారు. ప్రస్తుతం నెల వయసున్న హైబ్రిడ్ గిరిరాజ రకం కోడిపిల్లలు హైదరాబాద్ పామ్ నుంచి సరఫరా చేసినట్లు పశువైద్యాధికారి సుమన్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతి రామదాసు, ఏపీఎం రియాజ్‌బేగ్, సీసీలు బాబయ్య, తిప్పేస్వామి, యర్రిస్వామి, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.



కోడిపిల్లలను పంపిణీ చేస్తున్న సర్పంచ్, అధికారులు

నిత్యావసర వస్తువులు సక్రమంగా అందించాలి

బొమ్మనహాళ్ : చౌకడిపోల ద్వారా లబ్ధిదారులకు నిత్యావసర వస్తువుల పంపిణీ సక్రమంగా నిర్వహించాలని, ఈపాస్ మిషన్‌లను నిర్వహించుకోవాలన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన డీలర్ల సమావేశంలో డీటీ బాలకృష్ణమూర్తి మాట్లాడారు. ప్రతి నెలా 1 నుంచి 5వ తేదీలోపు వస్తువుల పంపిణీ చేయడంతో పాటు రికార్డులను సక్రమంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో డీలర్ల సంఘం అధ్యక్షుడు హనుమంతప్ప, చౌక డిపో డీలర్లు పాల్గొన్నారు.

గోనేహాళ్‌లో పారిశుధ్య నివారణ కార్యక్రమాలు

బొమ్మనహాళ్ : మండలంలోని గోనేహాళ్ పంచాయతీలో బుధవారం పారిశుధ్య నివారణ చర్యలు చేపట్టారు. ఎస్సీకాలనీ, బీసీ కాలనీ, ప్రధాన వీధులలో మురుగునీరు నిల్వ ఉండకుండా చూడటం, డ్రైనేజీల శుభ్రత, వేస్ట్ ఆయిల్ చల్లడం, బ్లీచింగ్ చల్లడం, నీటి ట్యాంకుల శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. సర్పంచ్ చంద్రకళ, ఈవోఆర్డీ కొండయ్య పనులను పర్యవేక్షించారు. పంచాయతీ సిబ్బంది, కార్యదర్శి చంద్రశేఖర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

చిన్నంపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

కంబదూరు (మర్రిమాకులపల్లి): తెగుళ్లను నివారిస్తే వేరుశెనగ పంటలో అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయాధికారిణి కె. సరస్వతి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని మర్రిమాకులపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వేరుశెనగ పంటలో పచ్చపురుగు, లద్దె పురుగులను నివారిస్తే పైరు పచ్చగా పెరగడమే కాకుండా పంట దిగుబడిని సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆదిశగా రైతులు అవగాహన పెంచుకుంటే తెగుళ్లను మొదటి దశలో గుర్తించవచ్చన్నారు. అదేవిధంగా టమోటా పంటలో పచ్చపురుగు, లీఫ్‌మైనర్, ఆకుముడత రోగాలపై కూడా మొదట్లోనే మందులు పిచికారి చేస్తే పంట పెరగడమే కాకుండా కాయలు అధికంగా వస్తాయన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందజేసే జిప్సంను రైతులు సద్వినియోగం చేసుకుని వేరుశెనగ పొలంలో చల్లుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శివకుమార్, ఎంపీఈఓలు గీత, శ్రీకాంత్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారి సరస్వతి

శెట్టూరు: మండల పరిధిలోని చిన్నంపల్లిలో బుధవారం ఓ రైతు వ్యవసాయ పొలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏడీఏ రవిశంకర్, శెట్టూరు వ్యవసాయాధికారి దిలీప్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా సాగుచేసిన వేరుశనగ పంటకు ఎటువంటి తెగుళ్లు లేవని, సరైన సమయంలో వర్షాలు కురుస్తాయని, ఎటువంటి మందు లు పిచికారి చేయాల్సిన అవసరం లేదన్నారు. రైతులు కూడా సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓలు రాజు, సాయిభార్గవ్, భాస్కర్, కృష్ణానాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వెంకటంపల్లిలో ఐదుగురు
జూదరుల అరెస్టు

కంబదూరు (వెంకటంపల్లి): మండల పరిధిలోని వెంకటంపల్లికి చెందిన ఐదుమందిని అరెస్టు చేసి వారి వద్దనుంచి రూ. 6వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నరసింహుడు తెలిపారు. బుధవారం గ్రామ పరిసర ప్రాంతాల్లో పేకాట ఆడుతున్నట్లు తమకు సమాచారం రావడంతో తమ సిబ్బందితో దాడిచేసి వారిని అరెస్టు చేశామన్నారు. అరెస్టు చేసిన వారిని కోర్టులో హాజరు పరుస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

ఉన్నత పాఠశాలకు టీవీ వితరణ

రాయదుర్గం : పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శబరి మెడికల్ స్టోర్ యజమాని క్రిష్టయ్య శెట్టి ఉచితంగా టీవీని అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేష్‌బాబు ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి ఆయన పాఠశాలకు టీవీని అందించారు. విద్యార్థులు మనోవిజ్ఞానాన్ని పెంపొందించుకుని భవిష్యత్తులో మరింత విద్యాభివృద్ధి సాధించి ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన

బొమ్మనహాళ్ : వివిధ గ్రామాలలో నిర్మిస్తున్న, పూర్తయిన అంగన్‌వాడీ కేంద్రాలను సీడీపీవో పార్వతమ్మ పరిశీలించారు. గురువారం ఉద్దేహాళ్, బొమ్మనహాళ్, కురువళ్లి, సిద్ధరాంపురం, చంద్రగిరి గ్రామాల్లో పర్యటించారు. ఇటీవల బొమ్మనహాళ్ కేంద్రంలో పాము ప్రవేశించడంతో చిన్న పిల్లల రక్షణ దృష్ట్యా శాశ్వత భవనాలను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉమారాణి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫారంపాండ్లకు జలకళ

బొమ్మనహాళ్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫారంపాండ్ల తవ్వకం, నీ రు-చెట్టు కార్యక్రమాల ద్వారా చేపట్టిన నీటి నిల్వ కట్టడాలు ఇటీవల కురిసిన వర్షాలకు నిండాయి. ఫారంపాండ్స్, చెక్‌డ్యామ్‌లకు జలకళ సంతరించుకుంది. వివిధ గ్రా మాలలో నిర్మించిన చెక్‌డ్యామ్‌లను, ఫారం పాండ్లను ఎంపీడీవో గంగన్న, ఏపీవో దేవరాజ్, ఈసీ మునెప్పలు పర్యవేక్షించారు. బుధవారం తెల్లవారుజామున కురిసిన వర్షాలకు నిండుకున్నట్లు అధికారులు తెలిపారు.



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న దళిత నాయకులు

నేడు కొండాపురంలో గ్రామసభ

బ్రహ్మసముద్రం: మండలంలోని సంతేకొండాపురం గ్రామంలో రైతు సేవలో రెవెన్యూ శాఖపై గురువారం గ్రామసభను నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ వెంకటేశు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు సంబంధించిన భూ సమస్యలను గ్రామసభ దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. అలాగే సాధికారిక సర్వేలో గృహనిర్మాణాల కోసం వచ్చిన లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించి అర్హులైన వారిని ఎంపికచేస్తామన్నారు. కావున రైతులు గ్రామసభకు హాజరు కావాలన్నారు.

ఇంత అన్యాయమా?

బుక్కరాయసముద్రం: పంటకు ప్రాణాధారం విత్తనమే. విత్తులో సత్తువ ఉంటే పంట దిగుబడికి ఢోకా ఉండదు. అదే నాసిరకం విత్తనమో, నాణ్యతలేని విత్తనమో అయితే.. అప్పుచేసి పెట్టిన పెట్టుబడులు, కాయకష్టం.. బూడిదలో పోసిన పన్నీరే అవుతాయి. రైతన్న ఆర్థికంగా చితికిపోతాడు. ప్రస్తుతం బుక్కరాయసముద్రం మండలం రేగడికొత్తూరు రైతుల పరిస్థితి అదే. నాసిరకం విత్తనాల కారణంగా ఆ గ్రామంలో సుమారు 350 ఎకరాల్లో వేసిన మొక్కజొన్న పంట ఏమాత్రం దిగుబడి ఇవ్వలేదు. ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. గ్రామంలోని 75 మంది రైతులు మొక్కజొన్న సాగు చేశారు. నాసిరకం విత్తనాలు వేసి రూ.70 లక్షల వరకు నష్టపోయారు. మార్కెట్‌లోకి రోజురోజుకూ కొత్త కొత్త కంపెనీలు పుట్టుకువస్తున్నాయి. వివిధ పేర్లతో విత్తనాలు విడుదల చేస్తున్నాయి. వాటిలో ఏవి అసలువో.. ఏవి నకిలీవో తెలుసుకునేంత పరిజ్ఞానం రైతులకుండదు. జిల్లా వ్యవసాయ అధికారులు, విజిలెన్స్ విభాగం అధికారులు వాటిపై దృష్టిసారించి.. నాసిరకం విత్తనాలను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయితే వారు ఆ పని చేయకపోవడం వల్ల మార్కెట్‌లోకి విచ్చలవిడిగా నాసిరకం విత్తనాలు వచ్చి చేరుతున్నాయి. వ్యాపారులు వాటిని రైతులకు అంటకడుతున్నారు. నాసిరకం విత్తనాలు విక్రయిస్తే.. కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని, ఆయా కంపెనీల ద్వారానే బాధిత రైతులకు పరిహారం ఇప్పిస్తామని అటు ప్రభుత్వం, ఇటు వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నా.. అవి కేవలం మాటలకే పరిమితమవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.

రూ.70 లక్షలు నేలపాలు

మండల పరిధిలోని రేగడి కొత్తూరులో ఈ ఏడాది 75 మంది రైతులు 350 ఎకరాల్లో మొక్కజొన్నపంట సాగుచేశారు. పంట కాలం 90 నుంచి 100 రోజుల వరకు ఉంటుంది. నూజివీడు కంపెనీకి చెందిన శ్రేష్ట విత్తనాన్ని ఆ గ్రామ రైతులు సాగు చేశారు. ప్రస్తుతం కాలపరిమితి ముగిసినా ఇప్పటివరకు మొక్క కంకికి మాత్రం విత్త నాలు ఏర్పడలేదు. సాధారణంగా ఒక మొక్కకు రెండు కంకులు రావాల్సి ఉండగా.. ఏడు నుంచి 8 కంకులు వచ్చాయి. అయితే వాటిలో నుంచి ఏమాత్రం దిగుబడి రాలే దు. వాటికి అసలు విత్తనమే ఏర్పడలేదు. దీం తో సాగు చేసిన పంట అంతా వృథా అయింది. ఒక ఎకరా సాగు చేయడానికి రైతన్న రూ.18 వేల నుంచి 22 వేల వరకు పెట్టుబడి పెట్టారు. సుమారు 70 లక్షల వరకు ఆ గ్రామ రైతులు నష్టపోయారు.

రైతుకు భరోసా ఏదీ?

రేగడికొత్తూరు గ్రామంలో నకిలీ విత్తనాలు సాగు చేసి నష్టపోయిన రైతులకు ఇప్పటివరుకు భరోసా ఇచ్చేవారే లేకుండాపోయారు. నాసిరకం విత్తనాల కారణంగా రైతులు పంట నష్టపోయారని వ్యవసాయాధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. శాస్త్రవేత్తలతో కలిసి జిల్లా వ్యవసాయాధికారి శ్రీరామ్మూర్తి తదితరులు రేగడి కొత్తూరులో సాగు చేసిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. నాసిరకం విత్తనాల వల్లనే పంట దిగుబడి రాలేదని గుర్తించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌తో పాటు రాష్ట్ర వ్యవసాయశాఖ కమిషనర్, రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు పంపారు. అయినా ఇప్పటివరకు రైతులకు పరిహారానికి సంబంధించి ఎవరూ భరోసా ఇవ్వలేదు. విత్తనాలు పంపిణీ చేసిన కంపెనీపై లీగల్ ఫోరానికి వెళ్లాలని జిల్లా వ్యవసాయాధికారులు ఉచిత సలహా ఇచ్చి వెనుతిరిగి వెళ్లి పోయారు. దీంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉండిపోయారు. ప్రస్తుతం సాగు చేసిన పంటను తొలగించాలా? ఇతర పంటలకు సిద్ధం కావాలా? వద్దా? అనే సందిగ్ధంలో వారున్నారు. పంట తొలగిస్తే ప్రభుత్వం నుంచి పరిహారం వస్తుందా? రాదా ? ఫోరానికి వెళితే ఈ పంటను అలాగే ఉంచాలా? లేక ఇతర పంటలు సాగు చేసుకోవచ్చా? అనే అనుమానాలు బాధిత రైతులను వెంటాడుతున్నాయి.

విత్తన కంపెనీలపై చర్యలేవీ ?

నాసిరకం విత్తనాలు ఇచ్చి మోసగించిన విత్తన కంపెనీలపై ఇప్పటి వరకు అటు వ్యవసాయాధికారులు గానీ, ఇటు ప్రభుత్వం గానీ చర్యలు తీసుకునే దిశగా అడుగులు వేయలేదు. స్వయంగా జేడీఏ, జిల్లా శాస్త్రవేత్తలతో పాటు, నంద్యాల ఏఆర్ఎస్ వ్యవసాయ కేంద్రం ప్రధాన శాస్త్రవేత్తల బృందం వచ్చి నాణ్యత లేని విత్తనాల వల్లనే పంట దిగుబడి రాలేదని గుర్తించారు. అలాగే విత్తనాల్లో లోపం వల్లనే దిగుబడి రాలేదని జిల్లా శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు కూడా నివేదిక సమర్పించారు. వారి నివేదిక ఆధారంగా తర్వాత చర్యలు తీసుకుంటామని జిల్లా అధికారులు చెబుతున్నారు. అయినా ఇప్పటి వరకు ఆ కంపెనీపై విచారణకు ఆదేశించడం కానీ, చర్యలు తీసుకోవడం కానీ చేయలేదు. కనీసం రైతులకు పరిహారం వస్తుందా? రాదా అనే విషయం కూడా జిల్లా అధికారులు సరిగ్గా చెప్పలేక పోతున్నారు. రైతులు తీవ్ర అందోళన చెందుతున్నారు.



న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం
: చంద్రశేఖర్‌రెడ్డి, రైతు, గ్రామ సర్పంచ్

ప్రస్తుతం పంటలు పండక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ తరుణంలో నకిలీ విత్తనాలు రైతులను తీవ్ర నష్టానికి గురిచేశాయి. అధికారులు స్పందిస్తున్నా.. ప్రభుత్వం మాత్రం చర్యలు తీసుకోలేదు. నేను ఆరు ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగుచేశాను. దాదాపు రూ.1.30లక్షల వరకు పెట్టుబడి పెట్టి నష్టపోయాను. గ్రామ రైతులకు పరిహారం ఇచ్చేవరకు పోరాటం చేస్తాం.

శాస్త్రవేత్తల బృందం నివేదిక వచ్చిన తర్వాతే చర్యలు
- శ్రీరామమూర్తి, జేడీఏ

విత్తనాల నాణ్యతలో లోపం వల్లనే రేగడికొత్తూరులో మొక్కజొన్న పంట దిగుబడి రాలేదని జిల్లా శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు గుర్తించారు. నంద్యాల నుంచి వచ్చిన శాస్త్రవేత్తల బృందం పంటలను పరిశీలించి విత్తనాల నాణ్యతలో లోపమున్నట్లు ప్రకటించింది. అయితే వారు అధికారికంగా నివేదిక ఇవ్వకపోవడం వల్లే కంపెనీ విత్తనాలపై విచారణ చేయలేదు. వారి నుంచి నివేదిక వచ్చిన అనంతరం ప్రభుత్వం నుంచి మరో సంబంధిత శాస్త్రవేత్తను పంపాలని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపుతాం.

అప్పులు చెల్లిద్దామనుకున్నా
: లక్ష్మీనారాయణనాయుడు, రైతు

ఈ ఏడాది మొక్కజొన్న పంటలో రూ. మూడు లక్షలయినా వస్తుందని ఆశించినా నాణ్యత లేని విత్తనాలతో మరో రూ.1.50 లక్షలు అప్పులయ్యాయి. అధికారులు, శాస్త్రవేత్తలు వచ్చి పొలాన్ని చూసి వెళుతున్నారే కానీ.. పరిహారం ఇప్పిస్తామని ఎవరూ చెప్పలేదు. వెంటనే మాకు పరిహారం ఇప్పించేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ షురూ..!

అనంతపురం కలెక్టరేట్: జిల్లాలో ఎట్టకేలకు ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ ప్రక్రియ గురువారం మొదలు కానుంది. అనంతపురంలోని డీసీఎంఎస్‌లో ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. శుక్రవారం నుంచి మండల స్థాయి వ్యవసాయ అధికారుల కార్యాలయాల్లో పంపిణీ కొనసాగించనున్నారు. విత్తన వేరుశనగ తరహాలోనే బయోమెట్రిక్ విధానంద్వారానే ప్రత్యామ్నాయ విత్తనాలనూ పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు తగిన ఏర్పాట్లు చేసుకోవడంలో వ్యవసాయ అధికారులు నిమగ్నమయ్యారు. ఈ ఏడాది కంది, ఉలవలు, అలసంద, కొర్ర, మేతజొన్న, పెసలు, అనప పంటలకు వంద శాతం సబ్సిడీ వర్తింపజేశారు. ఆయా రకాల విత్తనాలను రైతులకు ఉచితంగా పంపిణీ చేయనున్నారు. ఆ మే రకు బుధవారం ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా వ్యా ప్తంగా 6,00,664 హెక్టార్లలో సాగుకోసం 1.10 లక్షల క్వింటాళ్ల వివిధ రకాల ప్రత్యామ్నాయ విత్తనాల కోసం ఇక్కడి వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. కాగా, వాటికి సబ్సిడీని వర్తింపజేయడంలో ప్రభుత్వం జాప్యం చేస్తూవచ్చింది. ఎట్టకేలకు తాజాగా ఏడు రకాల ప్రత్యామ్నాయ విత్తనాలను ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయించింది. మిగిలిన రకాలకు గతంలో కేజీపై రూ.25లు సబ్సిడీ వర్తింపజేస్తూ వచ్చారు. ఆ ధరను ఈసారి రూ.50లకు పెంచారు. ఆయా ప్రత్యామ్నాయ విత్తనాల కోసం ఏఓ కార్యాలయాల్లో సంప్రదిస్తే పర్మిట్లు అందజేస్తారు. వాటి ఆధారంగా సబ్సిడీని వర్తింపజేస్తారు. ఇప్పటివరకు జిల్లాకు 4,329 క్వింటాళ్ల ప్రత్యామ్నాయ విత్తనా లు మాత్రమే తెప్పించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఏమేరకు తక్షణమే విత్తన పంపిణీ కార్యక్రమం నిర్వహించాలనే యోచనలో వ్యవసాయ అధికారులు పడ్డారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని పంపిణీకి అవసరమైన ప్రత్యామ్నాయ విత్తనాలు వెంటనే జిల్లాకు తెప్పించాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు చొరవ చూపాల్సి ఉంది. లేదంటే పంపిణీ కేంద్రాల వద్ద గందరగోళ వాతావరణం నెలకొనే ప్రమాదం ఉంటుందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఖరీఫ్ ఆరంభంలో నవధాన్యాల కిట్లు 75 శాతం సబ్సిడీతో రైతులకు అందించారు. జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యం లో ప్రత్యామ్నాయ విత్తనాలతోపాటు నవధాన్యాల కిట్లు కూడా ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం జిల్లాలో 1.15 లక్షల నవధాన్యాల కిట్లు అం దుబాటులో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. కాగా నవధాన్యాలకు వంద శాతం సబ్సిడీ వర్తింపుపై అధికారికంగా ఉత్తర్వులు అందాల్సి ఉంది. కాగా, మండల వ్యవసాయఅధికారులకు వందశాతం సబ్సిడీ వర్తింపజేసిన ప్రత్యామ్నాయ విత్తనాలపై అధికారికంగా సమాచారం అందలేదు. బుధవారం రాత్రి సమయానికి కేవలం సజ్జలు, జొన్నలు, పెసలుకు మాత్రమే వంద శాతం సబ్సిడీ వర్తింపజేసినట్లు సమాచారం అందించారు. బుధవారం మధ్యాహ్నంలోపు పూర్తి సమాచారం అందిస్తామని, ఆ తర్వాత లాంఛనంగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు సెలవిచ్చినట్లు తెలుస్తోంది. మరోవైపు విత్తన పంపిణీకి ప్రత్యేక యాప్ పూర్తిస్థాయిలో తయారు కాలేదు. అది కూడా గురువారం మధ్యాహ్నంలోపు పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. మరి ఏ మేరకు సకాలంలో యాప్ రెడీ చేస్తారో వేచిచూడాల్సిందే.

ప్రత్యామ్నాయ పంటలకు సబ్సిడీపై విత్తనాలు

(మొదటి పేజీ తరువాయి)

పంటల బీమా అందించామన్నారు. అయినా రైతుకు ఎదురవుతున్న కష్టనష్టాలకు వెలకట్టలేమన్నారు. పంటనష్టపరిహారం, బీమా రూపంలో సాయం అందిస్తూనే సబ్సిడీ ధరలతో నాణ్యమైన విత్తనం అందించి ఆదుకుంటున్నామన్నారు. వేరుశనగతో పాటు వివిధరకాల విత్తనాలు అందించి రూ. 112 కోట్ల సబ్సిడీతో రైతులకు విత్తనం అందించామన్నారు. అయినా విత్తనం తీసుకున్న రైతు సకాలంలో విత్తు వేయలేకపోయారని, వేసిన పంట మొలకెత్తక ఎండుముఖం పట్టిందని, జిల్లాలో ఈ పరిస్థితులు ఈఏడాది కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నాయన్నారు. ఆలస్యంగా ఇప్పుడిప్పుడే వర్షాలు కురుస్తున్నందున వ్యవసాయంపై రైతుల్లో మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయన్నారు. అందుకే ప్రత్యామ్నాయ పంటలకు సబ్సిడీ మరింత పెంచి విత్తనాలు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు. కష్టమొచ్చిన ప్రతిసారీ రైతులను ఆదుకోవాలని సీఎం ఆలోచిస్తున్నారన్నారు. ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన విత్తనాలను సమకూరుస్తూ భారీగా రాయితీ ఇవ్వాలని సీఎం నిర్ణయించారన్నారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా రూ. 105 కోట్ల సబ్సిడీ రాయితీ నిధులు మంజూరు చేశారన్నారు. ఇందులో ఒక్క అ నంతపురం జిల్లాకే రూ. 86.5 కోట్లు కేటాయించారన్నారు. ఉలవ, అలసంద, కొర్ర విత్తనాలను వందశాతం సబ్సిడీపై అందిస్తున్నామన్నారు. మిగిలిన విత్తనాలను కూడా అలాగే ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. క్వింటాల్ ఉలవ రూ. 8900, అలసంద రూ. 7100, కొర్ర రూ. 3300, పచ్చజొన్న రూ. 3300 ఉండగా ఈమొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఇది రైతుకు కొంత ఊరట కలిగిస్తుందన్నారు. జిల్లాకు 50వేల క్వింటాళ్ల ఉలవ, 19వేల క్వింటాళ్ల అలసంద, 2500 క్వింటాళ్ల కొర్ర, 4550 క్వింటాళ్ల పచ్చజొన్న అవసరం ఉందని ప్రభుత్వానికి ప్రతిపాదించామన్నారు. పదిరోజుల నుంచి జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిదులు ఎప్పటికప్పుడు జిల్లాలోని రైతుల పరిస్థితులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళుతున్నారన్నారు. ఇందుకు అనుగుణంగానే జిల్లాకు కావాల్సిన విత్తనాలు సరఫరా చేసేందుకు ఏపీసీడ్స్ కార్పొరేషన్ తగిన చర్యలు తీసుకుంటోందన్నారు. గురువారం రాత్రిలోగా జిల్లాకు అవసరమైన విత్తనాలు చేరుతాయని, వెంటనే రైతులకు పంపిణీ చేస్తామని మంత్రి కాలవ ప్రకటించారు. ఈ విత్తన పంపిణీని బయోమెట్రిక్ విధానంలో పారదర్శకంగా రైతులకు అందించాలని, ఇందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా యంత్రాంగానికి సూచించామన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో తెల్లజొన్న, మొక్కజొన్న పంటల సాగుకు రైతులను ప్రోత్సహిస్తున్నామన్నారు. చంద్రన్న బీమా కింద సహజ మరణం పొందిన వారికి మంజూరు చేసే పరిహారం రూ. 30 వేలు ఇన్సూరెన్స్ కంపెనీలు చెల్లిస్తున్నాయని, అయితే ఈ మొత్తం బాధిత కుటుంబానికి అందించడంలో కొంత జాప్యం జరుగుతోందన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వ నిధులతోనే మరణించిన వ్యక్తి పెద్దకర్మలోపు రూ. 30 వేలు అందించేలా సీఎం నిర్ణయించారన్నారు. కుటుంబ సభ్యులను కోల్పోయిన పేద కుటుంబాలను ఆదుకోవాలనే ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నారని వివరించారు.

పేకాట టీచర్లకు జరిమానా

హిందూపురం టౌన్: స్వాతంత్ర్య దినోత్సవాన పేకాట ఆడుతూ పట్టుబడిన టీచర్లను బుధవారం సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా.. ఒక్కొక్కరికి రూ.300 చొప్పున జరిమానా విధించినట్లు టూటౌన్ సీఐ మధుభూషణ్ తెలిపారు. ఈనెల 15 స్వాతంత్ర్య దినోత్సవం రోజునే గురువులు పేకాట ఆడుతూ పట్టుబడటం పట్ల మిగిలిన టీచర్లు విస్మయం వ్యక్తం చేశారు. కొంతమంది చేసిన ఈ పనికి ఉపాధ్యాయులు మొత్తానికే చెడ్డపేరు వచ్చిందని పట్టణంలో చర్చించుకోవడం కనిపించింది.

ఏడుగురు మట్కారాయుళ్ల అరెస్టు

అనంతపురం జిల్లాపరిషత్తు: నగరంలోని పాతూరులో మట్కా నిర్వహిస్తున్న ఏడుగురిని వన్‌టౌన్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. వన్‌టౌన్ సీఐ సాయిప్రసాద్ ఆదేశాల మేరకు ఎస్‌ఐ రంగడుయాదవ్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. మట్కా నిర్వహిస్తున్న ఏడుగురిని అరెస్టు చేసి, వారి నుంచి రూ.72.78 వేలు స్వాధీనం చేసుకున్నారు.

కదిరి ఇన్‌చార్జి డీఎస్పీగా వెంకటరమణ

కదిరి: అనంతపురం-1 డివిజన్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణాధికారిగా వ్యవహరిస్తున్న వెంకటరమణను కదిరి ఇన్‌చార్జి డీఎస్పీగా నియమించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న డీఎస్పీ వెంకటరామాంజనేయులు ప్రకాశం జిల్లా మార్కాపురం సబ్‌డివిజన్‌కు బదిలీ అయ్యారు. దీంతో పెనుకొండ డీఎస్పీ కరీముల్లా షరీఫ్‌కు కదిరి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. పెనుకొండ డీఎస్పీకి తన డివిజన్‌లోనే శాంతిభద్రతల సమస్య అధికంగా ఉండటం, కదిరి డివిజన్ దూరం కావడంతో ఇన్‌చార్జి బాధ్యతల నుంచి కరీముల్లా షరీఫ్‌ను తప్పించారు. వెంకటరమణకు ఇన్‌చార్జి డీఎస్పీ బాధ్యతలు అప్పగించారు. వినాయకచవితి ఉత్సవాల సందర్భంగా కదిరిలో అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. నూతన డీఎస్పీని నియమించే వరకు ఈయన కొనసాగనున్నారు.

చెట్టును ఢీకొన్న బైక్: ఒకరి దుర్మరణం



మృతిచెందిన ఎద్దుల మల్లప్ప

కుందుర్పి: మండలంలోని మహంతపురం-బెస్తరపల్లి గ్రామాల మధ్యలోని మలుపు వద్ద బుధవారం ద్విచక్రవాహనం అదుపుతప్పి, బోల్తాపడిన ప్రమాదంలో ఎద్దుల మల్లప్ప(38) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. శెట్టూరు మండలం బొచ్చుపల్లికి చెందిన ఎద్దుల మల్లప్ప, తిప్పేస్వామి కర్ణాటకలోని అలుకూరు ఆంజనేయస్వామి ఆలయంలో జరిగే వివాహానికి బైక్‌లో బయల్దేరారు. మహంతపురం - బెస్తరపల్లి గ్రామాల మధ్యలోని మలుపు వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పి, రోడ్డు పక్కనే ఉన్న తుమ్మచెట్టును ఢీకొట్టింది. దీంతో మల్లప్ప తలకు బలమైన గాయాలై, అక్కడికక్కడే మృతిచెందాడు. తీవ్రంగా గాయపడిన తిప్పేస్వామిని గ్రామస్తులు 108 ద్వారా కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మల్లప్పకు భార్య భాగ్యమ్మ, ముగ్గురు కుమారులున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ శ్రీనివాసులు కేసు నమోదు చేసుకున్నారు. మృతదేహాన్ని కళ్యాణదుర్గం ఆస్పత్రికి తరలించారు.

తల్లిదండ్రుల చెంతకు చిన్నారులు



పిల్లలను తల్లిదండ్రులకు అప్పగిస్తున్న అధికారులు

అనంతపురం వైద్యం: శిశుగృహలో తాత్కాలికంగా సంరక్షణ పొందుతున్న ఇద్దరు చిన్నారులను తగిన ఆధారాలతో వచ్చిన తల్లిదండ్రులకు సీడబ్ల్యూసీ ఆదేశాల మేరకు అప్పగించినట్లు జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఇన్‌చార్జి పీడీ కృష్ణకుమారి తెలిపారు. బుధవారం పిల్లలు, వారి తల్లిదండ్రులను సీడబ్ల్యూసీ ముందు హాజరు పరిచి, అప్పగించారు. పీడీ మాట్లాడుతూ.. ఈ ఏడాది మార్చి 11న పిల్లలను కదిరి పోలీసులు గుర్తించి, శిశుగృహకు అప్పగించారన్నారు. వారు తమ పిల్లలేనంటూ చిత్తూరు జిల్లా మదనపల్లికి చెందిన తల్లిదండ్రులు ఆధారాలతో వచ్చారన్నారు. కదిరి, చిత్తూరు, కడప జిల్లాలకు చెందిన డీపీఓ అధికారుల సాయంతో క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాస్తవమని తేలడంతో ఆ పిల్లలను తల్లిందండ్రులకు అప్పగించామన్నారు. పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని పిల్లల తల్లిందడ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ సభ్యులు విజయశ్రీ, నరసింహులు, ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వరి, శిశుగృహ మేనేజర్ దీప్తి, భార్గవి, పిల్లల తల్లిదండ్రులు రెహమాన్, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆస్తి దక్కకుండా చేశాడనే బాదన్న హత్య

ఐదుగురు నిందితుల అరెస్టు..





నిందితుల అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ, సిబ్బంది, వారి నుంచి స్వాధీనం చేసుకున్న కొడవళ్లు, కత్తి

కళ్యాణదుర్గం టౌన్: తండ్రి ఆస్తి తనకు దక్కకుండా అడ్డు పడ్డాడన్న అక్కసుతోనే టీడీపీ నేత, వాల్మీకి సమాఖ్య డైరెక్టర్ బాదన్నను హత్య చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ కేసులో ఐదుగురు నిందితులు బోయ సోమశేఖర్, బోయ సురేష్, బోయ ధనుంజయ, వడ్డే గిరీష్, బ్రహ్మయ్యను అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను స్థానిక సర్కిల్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ శివప్రసాద్, రూరల్ ఎస్‌ఐ నబీరసూల్‌తో కలిసి డీఎస్పీ వెంకటరమణ వెల్లడించారు.

మండలంలోని గోల్ల గ్రామానికి చెందిన నరసింహప్పకు 12 ఎకరాల పొలం ఉంది. ఇతడికి కుమారుడు సోమశేఖర్‌తోపాటు ఆరుగురు కుమార్తెలున్నారు. సోమశేఖర్ జులాయిగా తిరుగుతుండేవాడు. కుటుంబం గురించి పట్టించుకునేవాడు. ఈ నేపథ్యంలో తన ఆస్తిని కొడుకు అమ్మేస్తాడేమోనని నరసింహప్ప ఆవేదన చెందేవాడు. ఈ నేపథ్యంలోనే తనకున్న 12 ఎకరాల భూమిలో ఆరుగురు కుమార్తెలకు ఒక్కొక్కరికి ఎకరా చొప్పున, భార్య, సోమశేఖర్ కుమార్తెలకు మూడెకరాల చొప్పున వీలునామా రాశాడు. ఈ మొత్తం భూమిని సోమశేఖర్ సాగు చేసుకుంటుండేవాడు. తండ్రి తమ పేరున రాసిన భూమి కావాలంటూ నరసింహప్ప కుమార్తెలు డిమాండ్ చేశారు. ఇదే విషయమై తమకు న్యాయం చేయాలంటూ గ్రామంలో నేతగా ఎదిగిన బాదన్న వద్దకెళ్లారు. నరసింహప్ప రాసిన వీలునామా ప్రకారం కుమార్తెలు, భార్య, సోమశేఖర్ కుమార్తెలకు భూమి చెందేలా బాదన్న పంచాయితీ చెప్పారు. సోమశేఖర్ కుమార్తెల పేరున భూమికి సైతం నామినీగా నరసింహప్ప భార్యను చేర్చారు. ఆ మేరకు పట్టాదారు పాసు పుస్తకాలు రావడంలో బాదన్న పెద్ద మనిషిగా వ్యవహరించారు. అలా తండ్రి ఆస్తి తనకు దక్కకుండా చేశాడని బాదన్నపై సోమశేఖర్ కక్ష పెంచుకున్నాడు. దీనికితోడు 2003లో తనపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదవడానికి బాదన్నే కారణమని భావించాడు. దీంతో ఆయనను ఎలాగైనా చంపాలని నిశ్చయించుకున్నాడు.

కలిసొచ్చిన ఆధిపత్య పోరు..

కర్ణాటకలోని చెళ్లికెర తాలూకా ఓబుళాపురం గ్రామానికి చెందిన బంధువులు బోయ సురేష్, బోయ ధనుంజయ, వారి స్నేహితుడు వడ్డే గిరీష్‌ను సంప్రదించాడు. వారి సహకారంతో బాదన్న హత్యకు పథకం పన్నాడు. గ్రామంలో ఆధిపత్య పోరులో బాదన్నకు బ్రహ్మయ్య ప్రత్యర్థిగా ఉండేవాడు. సోమశేఖర్‌కు బ్రహ్మయ్య బావ వరుస అవుతాడు. దీతో హత్యకు నాలుగు రోజుల ముందు బ్రహ్మయ్యకు ఫోన్ చేసి, విషయం తెలిపాడు. బాదన్న చనిపోతే తనకు గ్రామంలో ఎదురుండదని భావించిన బ్రహ్మయ్య అందుకు సమ్మతి తెలిపాడు. కుట్రలో భాగంగా హత్య సమయానికి బ్రహ్మయ్య గ్రామంలో లేకుండా పోయాడు. ఈనెల 3న బాదన్న.. మిత్రుడు వెంకటేశులుతో కలిసి గోళ్ల నుంచి పాత చెరువు గ్రామం వైపు వాకింగ్‌కు బయల్దేరాడు. నడకలో బాదన్న, వెంకటేశులు మధ్య దూరం పెరిగింది. మారెమ్మ గుడి వద్దకు చేరుకోగానే.. రోడ్డుపక్కన గుంతలో అప్పటికే దాగివున్న సోమశేఖర్, బోయ సురేష్, బోయ ధనుంజయ, వడ్డే గిరీష్ ఒక్క ఉదుటన రోడ్డుపైకి వచ్చి, బాదన్నపై కొడవళ్లు, కత్తితో దాడి చేసి, చంపేశారు. దీనిపై బాదన్న తమ్ముడి కుమారుడు బోయ బొజ్జన్న ఫిర్యాదు మేరకు పోలీసులు హత్య కేసు నమోదు చేసి, అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో కళ్యాణదుర్గం శివారులోని శెట్టూరు రోడ్డు సమీపాన బ్రహ్మయ్య గుడి వద్ద నిందితులు బోయ సోమశేఖర్, బోయ సురేష్, బోయ ధనుంజయ, వడ్డే గిరీష్‌ను అరెస్టు చేశారు. వారి వాంగ్మూలం మేరకు అజ్ఞాతంలో ఉన్న బోయ బ్రహ్మయ్యను కంబదూరు రోడ్డులో అరెస్టు చేశారు. వారి నుంచి హత్యకు వాడిన రెండు మచ్చు కత్తులు, సురకత్తి స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ వివరించారు. కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన సర్కిల్ క్రైం పార్టీ ఏఎస్‌ఐ తులసన్న, పీసీ నాగేంద్ర, ఆంజనేయులు, శివలింగను ఆయన అభినందించారు. రివార్డులు అందించాల్సిందిగా జిల్లా ఎస్పీకి సిఫార్సు చేస్తామన్నారు.

తుపాకీ మిస్ ఫైర్.. సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ మృతి



లెక్కల భాస్కర్‌నాయుడు (ఫైల్ ఫొటో)

పుట్టపర్తి: తుపాకీ మిస్ ఫైర్ అయి, జిల్లాకు చెందిన సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ లెక్కల భాస్కర్ నాయుడు (26) మరణించారు. మండలంలోని పెద్దకమ్మవారిపల్లికి చెందిన మిలిటరీ కిష్టప్ప కుమారుడు లెక్కల భాస్కర్‌నాయుడు చత్తీస్‌ఘడ్‌లో సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్‌గా పని చేస్తుండేవారు. విధి నిర్వహణలో ఉండగా.. పొరబాటున తుపాకీ పేలి, తీవ్రంగా గయాపడ్డారు. వెంటనే ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందారు. స్వగ్రామం పెద్దకమ్మవారిపల్లిలో గురువారం అధికార లాంఛనాలతో భాస్కర్ అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఈయన చిన్న వయసులోనే తల్లి మృతిచెందడంతో.. నానమ్మ ఓబుళమ్మ, బంధువులు పెంచి, పెద్ద చేశారు. భాస్కర్ నాయుడు 2009లో సీఆర్పీఎఫ్‌లో చేరారు. ఆయన మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. బంధువులు కన్నీటి సంద్రంలో మునిగిపోయారు.

బావమరిదికి మద్దతుగా వెళ్లి..

గొడవలో తలదూర్చిన బావ..

ప్రత్యర్థి చేతిలో హతం..



సాయినాథ్ మృతదేహం

కొత్తచెరువు: గొడవలో బావమరిదికి మద్దతుగా వెళ్లడం ప్రాణాలు తీసింది. గొడవ విషంలో మండల కేంద్రానికి చెందిన చింతకాయల సాయినాథ్ (35)ను మంగళవారం అర్ధరాత్రి హత్య చేశారు. స్థానిక మరువ ఆంజనేయస్వామి ఆలయం వద్ద నివాసముంటున్న చింతకాయల నాగభూషణం రెండో కుమారుడు సాయినాథ్ వ్యవసాయం చేసుకుంటుండేవాడు. ఇతడి బావమరిది అంజికి అదే గ్రామానికి చెందిన హరితో సిమ్‌కార్డు విషయమై గొడవ తలెత్తింది. బావమరిది అంజికి మద్దతుగా సాయినాథ్ వెళ్లి హరితో గొడవపడి, హెచ్చరించాడు. అనంతరం హరి తన స్నేహితులు గణేశ్‌కుమార్‌రెడ్డి తదితరులతో కలిసి, మద్యం తాగడానికి మంగళవారం రాత్రి సాయినాథ్‌ను పిలుచుకుని ఆటోలో వెళ్లినట్లు సమాచారం. రాత్రి అందరూ కలిసి మద్యం తాగారు. ఆ మైకంలో గతంలో జరిగిన గొడవ ప్రస్తావన వచ్చింది. అనంతరం వారు మండలంలోని నాగిరెడ్డిపల్లి సమీపాన గల మార్కెట్‌యార్డ్ వద్ద సాయినాథ్‌ను హత్య చేసి, పరారయ్యారు. విషయం తెలుసుకున్న పోలీసులు హత్యా స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకున్నారు. మృతదేహన్ని పెనుకొండ ఆస్పత్రికి తరలించారు. సాయినాథ్‌కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

పిచ్చికుక్క దాడిలో ఏడుగురికి గాయాలు

పుట్లూరు: మండలకేంద్రంలో బుధవారం పిచ్చికుక్క దాడిలో ఏడుగురు గాయపడ్డారు. పిల్లలు ఇళ్ల బయట ఆడుకుంటుండగా పిచ్చికుక్క స్వైర విహారం చేసి, ఏడుగురిని కరిచింది. వీరిలో ప్రవల్లిక, స్వాతి, రాధిక, అనిత, పెద్దయ్య, రాజశేఖర్, శ్రీకాంత్‌రెడ్డి, నరేష్‌కు గాయాలయ్యాయి. వీరిని స్థానిక ఆస్పత్రికి తరలించారు.



పిచ్చికుక్క దాడిలో గాయపడిన బాలుడు

శ్రీగంధంతో పట్టుబడ్డాడు..

భయంతో గాయపరచుకున్నాడు..

బుక్కపట్నం: శ్రీగంధంతో పట్టుబడిన వెంకటరమణ స్థానిక అటవీశాఖ కార్యాలయంలో బుధవారం తనను తాను గాయపరచుకున్నాడు. గోరంట్ల మండలం బూదిలితండా వద్ద కర్ణాటకలోని బాగేపల్లి గ్రామానికి చెందిన వెంకటరమణ బుధవారం ఉదయం అనుమానాస్పదంగా సంచరిస్తుండటంతో ప్రజలు పట్టుకుని, సోదా చేశారు. అతడి వద్ద శ్రీగంధం ఉండటంతో బుక్కపట్నం అటవీ శాఖాధికారులకు సమాచారం అందజేశారు. అధికారులు వెంకటరమణను అదుపులోకి తీసుకుని, ఒకటిన్నర కిలో శ్రీగంధం స్వాధీనం చేసుకున్నారు. అతడిని విచారించి, సాయంత్రం ఒక గదిలో ఉంచారు. దీంతో భయపడిన వెంకటరమణ కత్తితో కడుపుపై స్వల్పంగా గాయం చేసుకున్నాడు. వెంటనే రేంజర్ వేణుగోపాల్.. నిందితుడిని స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించి, చికిత్సలు చేయించారు. అనంతరం జిల్లా అధికారి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు వెంకటరమణను వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేసినట్లు రేంజర్ తెలిపారు.

పాము కాటుతో మహిళా రైతు మృతి



మృతిచెందిన పార్వతమ్మ

లేపాక్షి: మండలంలోని నాయనపల్లికి చెందిన మహిళా రైతు పార్వతమ్మ (45) బుధవారం పాము కాటుతో మరణించింది. ఈమె పొలం పనులు ముగించుకుని సాయంత్రం ఇంటికొచ్చింది. తలుపులు తీసి ఇంట్లోకి వెళ్తుండగా.. పాము రెండు కాళ్లకూ కాటేసింది. వెంటనే 108 ద్వారా హిందూపురం ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే ఆమె మృతిచెందినట్లు వైద్యురాలు సుష్మ తెలిపారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. పార్వతమ్మకు భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

అనంతపురం జిల్లాపరిషత్తు/ధర్మవరంరూరల్: ధర్మవరం పట్టణంలోని కదిరి గేటు వద్ద ఈనెల 12న ఆటో బోల్తాపడిన ప్రమాదంలో గాయపడిన మండలంలోని తుమ్మల గ్రామానికి చెందిన నాగేంద్రరెడ్డి (32) అనంతపురంలోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మరణించాడు.

కమాల్ కియా!

కియా పరిశ్రమ వస్తోందన్న నాటి నుంచే పెనుకొండలో పరిస్థితి పూర్తిగా మారిపోతోంది. ప్రతిదానికీ గిరాకీ ఏర్పడుతోంది. ఇళ్ల అద్దె పరిస్థితి చెప్పనక్కర్లేదు. నిన్నమొన్నటి దాకా.. చేరే వారు లేక ఖాళీగా దర్శనమిచ్చిన ఇళ్లకు సైతం ఒక్కసారిగా విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. యజమానులు చెప్పిందే అద్దె అన్నట్లుగా పరిస్థితి మారిపోయింది. దీంతో ఏకంగా 100 నుంచి 200 శాతం దాకా ఇళ్ల అద్దెలను పెంచేసి, సొమ్ము చేసుకుంటున్నారు. ఇదంతా కియా మాయాజాలమే.





అద్దెలకు ఇవ్వడానికి నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భారీ భవనం

- కియా రాకతో పెనుకొండలో అమాంతం పెరిగిన ఇళ్ల అద్దెలు..
- 100 నుంచి 200 శాతం దాకా పెంచేసిన యజమానులు..
- చిరుద్యోగులపై మోత..
- బలవంతంగా ఖాళీ చేయిస్తున్న వైనం..




పెనుకొండ



కొరియాకు చెందిన కియా కార్ల పరిశ్రమ రాకతో పెనుకొండలో అద్దె ఇళ్లకు డిమాండ్ పెరిగింది. దానితోపాటు అద్దె కూడా పెరిగింది. సామాన్య, మధ్య తరగతి కుటుంబానికి అందనంత ఎత్తుకు అద్దె రేట్లు పెంచేశారు. ప్రస్తుతం ఈ ఊరిలో అద్దె ఇంటిలో దిగాలంటేనే బెంబేలెత్తుతున్నారు. ఈ భారం భరించలేక పక్క ఊర్లకు మకాం మారుస్తున్నారు. నిన్న మొన్నటి వరకు అద్దెలకు రాక ఇళ్లు ఖాళీగా దర్శనమిచ్చేవి. కియా రాకతో సీన్ పూర్తిగా మారిపోయింది. అద్దెలు అందనంత ఎత్తుకు పెరిగిపోయాయి. పెనుకొండ మండలం అమ్మవారిపల్లి వద్ద కియా కార్ల పరిశ్రమను నిర్మిస్తున్నారు. మొత్తం 598.92 ఎకరాలకుగాను మొదటి, రెండో దశల కింద 126 ఎకరాలు చదునుచేసే పనులు పూర్తయ్యాయి. పరిశ్రమ నిర్మాణ పనులు చేయడానికి బెంగళూరు, చెన్నై తదితర ప్రాంతాల నుంచి వందలాది మంది కార్మికులు, నిరుద్యోగులు ఇక్కడకు వచ్చారు. వీరితోపాటు కొరియా దేశస్తులు కూడా వచ్చారు. పరిశ్రమ నిర్మాణ ప్రాంతానికి అతి సమీపంలో పెనుకొండ ఉంది. దీంతో ఇక్కడ వసతి కోసం అద్దె ఇళ్లను వారు ఆశ్రయిస్తున్నారు. ఇదే అదనుగా భావిస్తున్న ఇళ్ల యజమానులు అద్దెలను 100 నుంచి 200 శాతానికి పెంచేశారు. కొన్నేళ్లుగా అద్దెలుంటున్న వారిని సైతం బలవంతంగా ఖాళీ చేయించి, అధిక అద్దెలకు ఇస్తున్నారు. పెనుకొండ డివిజన్ కేంద్రం కావడంతో జిల్లా నలుమూలల నుంచి ఇక్కడ ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులు పని చేస్తున్నారు. కొందరు చిరు ఉద్యోగులు సైతం ఇక్కడే అద్దె ఇళ్లలో ఉంటున్నారు. ప్రస్తుతం కియో కార్ల పరిశ్రమ రావడంతో వీరిపై అద్దెల భారం పడుతోంది.

పెను'కొండెక్కిన' ఇళ్ల అద్దెలు!



జిల్లా కేంద్రంలో లేని అద్దెలు పెనుకొండలో ఉండటంతో అద్దె ఇంటివారు బెంబేలెత్తుతున్నారు. పెనుకొండలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు రూ.4వేలు బాడుగ ఉండేది. ప్రస్తుతం అద్దెను రూ.10వేలు పెంచేశారు. సింగిల్ బెడ్‌రూమ్ రూ.2వేల నుంచి రూ.8వేలకు పెంచేశారు. దీంతో అద్దె భారం భరించలేక సమీపంలోని సీకే పల్లి, సోమందేపల్లి, పుట్టపర్తి తదితర ప్రాంతాలకు అద్దె ఇంటి కోసం పరుగులు తీస్తున్నారు. కొరియా దేశస్తులు వారికి అనుగుణంగా ఉండే నివాసాల కోసం బెంగళూరుకు తరలిపోతున్నారు. రోజూ ఇక్కడి నుంచి అక్కడకు వచ్చి, కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. అద్దెల మోతను భరించలేక కియా పరిశ్రమ యాజమాన్యం సమీపంలోనే టౌన్‌షిప్ సైతం నిర్మిస్తోంది. గోరంట్ల మండలం పాలసముద్రం వద్ద ఒక ప్రైవేటు టౌన్‌షిప్‌లో 125 విల్లాలను అద్దెకు తీసుకుంటారు. కొత్తగా మరికొన్ని విల్లాల నిర్మాణం చేపట్టారు. ఇంటి యజమానుల దురాశ.. పెనుకొండ అభివృద్ధికి అడ్డుగా మారుతోంది. సామాన్యులు అద్దె భారంతో రోజూ సొంత ఊళ్ల నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. పట్టణంలో ప్లాట్ల ధరలు కూడా ఆకాశాన్నంటుతున్నాయి. పరిశ్రమ ప్రారంభంలోనే ఇలా ఇష్టారాజ్యంగా అద్దెలు పెంచి బెంబేలెత్తిస్తున్నారంటే.. భవిష్యత్‌లో ఇంకెన్ని ఇబ్బందులు పడాల్సి వస్తుందోనని ఉపాధ్యాయులు, చిరుద్యోగులు వాపోతున్నారు. పెనుకొండ మేజర్ గ్రామ పంచాయతీలో జీ ప్లస్ 3 భవనాలు మాత్రమే నిర్మించాల్సి ఉండగా.. కియా కార్ల పరిశ్రమ రావడంతో నిబంధనలకు తిలోదకాలిచ్చేస్తున్నారు. అతిపెద్ద భవనాలు నిర్మించి, అన్ని వసతులూ కల్పించి, అద్దెలను భారీగా పెంచేందుకు సిద్ధమవుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణాలు చేపడుతున్నా.. గ్రామ పంచాయతీ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. స్థానికంగా ఉన్న లాడ్జిలను కూడా కియా పరిశ్రమ ఉద్యోగులు కాంట్రాక్టు ప్రాతిపదికన అద్దెకు తీసుకున్నట్లు తెలుస్తోంది.

- గుంతకల్లు డివిజన్‌లోని యాద్గిర్‌లో ఏర్పాటు..
- దక్షిణ మధ్య రైల్వేలో మొట్టమొదటిది..
- తీరనున్న బోగీల సమస్య..

కోచ్ ఫ్యాక్టరీ సిద్ధం



కోచ్ ఫ్యాక్టరీ లోపలి భాగం

గుంతకల్లు రైల్వే డివిజన్‌కు మరింత ఖ్యాతి చేకూరనుంది. డివిజన్ పరిధి కర్ణాటక రాష్ట్రంలోని యాద్గిర్ వద్ద రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తయింది. ప్రారంభోత్సవానికి సిద్ధమైంది.

గుంతకల్లు



800 బోగీల తయారీ సామర్థ్యం..

భారత రైల్వేలో అత్యంత తీవ్రంగా ఉన్న బోగీల సమస్యను పరిష్కరించడానికి దక్షిణ మధ్య రైల్వే (ఎస్‌సీఆర్)లో కోచ్ ఫ్యాక్టరీని నిర్మించేందుకు 2014లో అప్పటి రైల్వే మంత్రి మల్లికార్జున ఖర్గే రైల్వే బడ్జెట్‌లో ప్రతిపాదించారు. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో ఉన్న ఏ-క్లాస్ స్టేషన్ యాద్గిర్ (కర్ణాటక) వద్ద ఫ్యాక్టరీని నిర్మించాలని నిర్ణయించారు. అనుకున్నదే తడవుగా ఆగమేఘాలపై నిధులను కేటాయించి, 2015లో పనులకు శంకుస్థాపన చేశారు. రూ.80.92 కోట్లతో పనులను చేపట్టి రెండేళ్లలో పూర్తి చేశారు. ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. ఈనెల 18న రైల్వే మంత్రి సురేశ్ ప్రభు ప్రారంభించనున్నారు. ఈ ఫ్యాక్టరీలో రైలు కోచ్‌ల తయారీ ప్రారంభమైతే దేశవ్యాప్తంగా బోగీల సమస్య కొంతైనా తీరనుంది.

యాద్గిర్ రైల్వే స్టేషన్ సమీపంలోని బదియాల్-కడేచూర్ స్టేషన్ల మధ్య నిర్మించిన 'ఫియట్ రైల్ బోగీ కార్ఖానా' సంవత్సరానికి 800 బోగీలను తయారు చేసే సామర్థ్యం కలిగి ఉంది. భారత రైల్వేలకు బోగీలను సమకూర్చడానికి పెరంబూరు, రాయబరేలీ, కపుర్తలలో కోచ్ ఫ్యాక్టరీలు ఇదివరకే ఉన్నాయి. వీటిలో ఏడాదికి దాదాపు 2,800 బోగీలను తయారు చేస్తున్నారు. అయినా డిమాండుకు అనుగుణంగా బోగీల ఉత్పత్తి లేకపోవడంతో మరిన్ని ఫ్యాక్టరీలు అవసరమయ్యాయి. యాద్గిర్‌తోపాటు పశ్చిమ బెంగాల్‌లో రెండు ఫ్యాక్టరీలను నిర్మించేందుకు రంగం సిద్ధం చేశారు. యాద్గిర్ వద్దనున్న కోచ్ ఫ్యాక్టరీని రైల్ వికాస్ నిగం లిమిటెడ్ ఆధ్వర్యంలో టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ అనే ఇంజనీరింగ్ సంస్థ నిర్మించింది. ఈ ఫ్యాక్టరీ ఖర్చులో మహారాష్ట్ర, కర్ణాటక, ఏపీ, రాజస్థాన్, జార్ఖండ్ రాష్ట్రాలు తమవంతు భాగాన్ని అందించాయి. కార్ఖానాకు అవసరమైన 150 ఎకరాల భూమిని కర్ణాటక ప్రభుత్వం సమకూర్చింది.



అత్యాధునిక ఫ్యాక్టరీ..

ఇదివరకే ఉన్న కోచ్ ఫ్యాక్టరీలతో పోలిస్తే యాద్గిర్‌లో నిర్మించిన బోగీ కార్ఖానా అత్యంత అధునాతన సాంకేతికతను కలిగి ఉందని రైల్వే అధికారులు వెల్లడించారు. రోజుకు రెండు నుంచి మూడు కోచ్ ఫ్రేంలను తయారుచేసే స్థాయి ఈ ఫ్యాక్టరీకి ఉందన్నారు. ఫ్యాక్టరీలో శాశ్వత, ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన మొత్తం 470 మంది ఉద్యోగులు పని చేస్తారు. అధునాతనమైన పీఈబీ (ప్రీ ఇంజనీరింగ్ బిల్డింగ్) పద్ధతిలో దీనిని నిర్మించారు. పైభాగాన 232 కేవీఏ విద్యుదుత్పత్తి సామర్థ్యమున్న సోలార్ ప్యానెళ్లను అమర్చారు. యంత్రాలు కూడా అత్యాధునికమైనవే. రోబోటిక్ వెల్డింగ్ మిషన్, బోగీ ఫ్రేం షాట్ బ్లాస్టింగ్ మిషనరీ, ఆటోమేటిక్ టూల్ చేంజింగ్ టెక్నాలజీతో ఫ్యాక్టరీని నిర్మించారు. ఈ కోచ్ కార్ఖానాను ఈనెల 18న రైల్వే మంత్రి సురేశ్ ప్రభు ప్రారంభించనున్న నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

గుంతకల్లు రూరల్


తయారైన ప్లేట్లు, దొన్నెలు

వక్క ప్లేట్ల తయారీతో స్వయం ఉపాధి పొందుతున్న కళ్యాణి..
కసాపురం నుంచి చెన్నయ్‌కి ఎగుమతి..
ఆరుగురికి ఉపాధి కల్పిస్తున్న వైనం..

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయ అర్చకుడి భార్య ఆమె. ఆలయ పరిసరాల్లో భక్తులు వాడి పారేసిన ప్లాస్టిక్ ప్లేట్లను చూసి, ఆవేదన చెందింది. ఇంత భారీ మొత్తంలో ప్లాస్టిక్.. భూమిలో కలిస్తే.. పర్యావరణం ఏమై పోవాలి? అని ఆందోళన చెందింది. దీనికి ఎలాగైనా చెక్ పెట్టాలని ఆలోచించింది. వక్క ప్లేట్ల తయారీనే పరిష్కార మార్గంగా ఎంచుకుంది. ఆచరించింది. విజయం సాధించింది. పర్యావరణాన్ని పరిరక్షిస్తూ.. ఉపాధి పొందుతోంది. అంతేకాదు, ఆరుగురికి ఉపాధి కల్పిస్తోంది. ఆమె పేరు కళ్యాణి. ఆమె విజయ బావుటా గురించి తెలుసుకుందాం.

ఆలోచించింది.. ఆచరించింది..



మహిళా విజయం

గుంతకల్లు మండలంలోని కసాపురం గ్రామానికి చెందిన ప్రశాంత్‌కుమార్ కసాపురం ఆలయంలో అర్చకుడు. ఆయన భార్య కళ్యాణి పదో తరగతి వరకు చదువుకుంది. కసాపురం దేవస్థానం వద్ద వాడి పారేసిన ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు, దొన్నెలు చెత్త కుప్పలుగా పేరుకుపోయి, అపరిశుభ్రంగా కనిపించడం ఆమెను ఆలోచింపజేసింది. పర్యావరణాన్ని పాడు చేసే ప్లాస్టిక్‌తో కాకుండా ప్రకృతి సిద్ధమైన సామగ్రితో ఈ వస్తువులను తయారు చేయాలని భావించింది. తద్వారా ఉపాధి పొందడంతోపాటు ప్లాస్టిక్ అనర్థాన్ని తగ్గించవచ్చన్న ఆలోచన కలిగిందామెకు. ఏడాది కిందట భర్తతోపాటు ఆమె కర్ణాటక రాష్ట్రంలోని శివమొగ్గకు టూర్ వెళ్లింది. అక్కడ వక్క తోటలు అధికం. రాలిపోయిన వక్క ఆకులను తరలిస్తుండగా వాటి గురించి తెలుసుకుంది. అక్కడ తయారవుతున్న వక్క ప్లేట్లను చూసి, తన గ్రామంలో తయారు చేసి, పలువురికి ఉపాధి కల్పించాలనుకుంది. రూ.6 లక్షలు అప్పు తీసుకుని, కసాపురం ఆంజనేయస్వామి ఆలయం వెనకభాగంలో బాలాంజనేయస్వామి ఆలయం వద్ద శ్రీ దుర్గా కార్తికేయ ఎకో ప్రొడక్షన్ పేరిట కుటీర పరిశ్రమను ఏర్పాటు చేసింది. ఇక్కడ రోజుకు 500 నుంచి 1,000 ప్లేట్ల దాకా తయారవుతున్నాయి. శివమొగ్గ నుంచి వక్క ఆకు లారీల్లో తెచ్చి, ప్లేట్లు, దొన్నెలను తయారు చేస్తున్నారు. ఇవి ఆకర్షణీయంగా ఉండటంతో మంచి డిమాండ్ ఏర్పడింది. ఇక్కడ తయారైన వాటిని గుత్తి, గుంతకల్లు, పత్తికొండ, కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారికి ఎగుమతి చేస్తున్నారు. చెన్నయ్‌లో వక్క ప్లేట్లకు మంచి గిరాకీ ఉండటంతో అక్కడికి ఎగుమతి చేస్తున్నారు. వ్యాపారం అభివృద్ధి చెందడంతో ఆరుగురు మహిళలను పనిలోకి చేర్చుకుంది కళ్యాణి. వారికి సొంత ఊళ్లోనే ఉపాధి కల్పిస్తోంది.

ప్లేట్ల తయారీలో నిమగ్నమైన కళ్యాణి


కళ్యాణి, నిర్వాహకురాలు

నీడపాటునే ఉపాధి పొందుతున్నా

గ్రామంలో పనులు తక్కువ. వర్షాలొస్తే పొలం పనులకెళ్తా. ప్లేట్ల తయారీ పరిశ్రమలో నీడపట్టునే ఉంటూ నెలకు రూ.3 వేలు సంపాదిస్తున్నా. దీంతో ఇంటిని పోషిస్తున్నా.

– లలిత



గిట్టుబాటుగా ఉంది...

పట్టణానికి వెళ్లి, పని చేసుకునే బదులు గ్రామంలోనే వక్క ప్లేట్ల తయారీ పరిశ్రమలో పని చేసుకుంటూ ఉపాధి పొందుతున్నా. నీడలోనే ఉంటూ రోజుకు రూ.100 చొప్పున సంపాదిస్తున్నా.

– మాధవీలత




వక్క ఆకులను శుభ్రం చేస్తున్న కూలీలు

మరి కొందరికి ఉపాధి కల్పిస్తా

గ్రామంలో పనులులేక పట్టణాలు, పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్తున్నారు. సొంత గ్రామంలోనే ఉపాధి కల్పించడమన్నది ముఖ్యోద్దేశం. వక్క ప్లేటులో ఆహారం తీసుకోవడం ఆరోగ్యదాయకం. వీటిని వాడి, పడేశాక భూమిలో సులభంగా కలిసిపోతాయి కూడా. ప్రభుత్వం ఆర్థిక చేయూతనిస్తే మరింత మందికి ఉపాధి కల్పిస్తా.

– కళ్యాణి, నిర్వాహకురాలు

ఘనంగా ప్రభుపాదుల ఆవిర్భావ దినోత్సవం

విశేషాలంకరణలో శ్రీల ప్రభుపాదులు




అనుగ్రహభాషణం చేస్తున్న దామోదర్ గౌరంగదాస్


ప్రభుపాదుల ఉత్సవ మూర్తికి అభిషేకం చేస్తున్న పండితులు

అనంతపురం టౌన్: అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం, ఇస్కాన్ వ్యవస్థాపకాచార్యులు భక్తివేదాంత శ్రీల ప్రభుపాదులస్వామి ఆవిర్భావ దినోత్సవాలను బుధవారం నగర శివారులోని ఇస్కాన్ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే రాధా పార్థసారథులకు ప్రత్యేక అలంకరణలు, విశేష పూజలు చేశారు. అనంతరం ప్రభుపాదుల ఉత్సవమూర్తికి పంచామృత, ఫలరస అభిషేకాలు గావించారు. వివిధ రకాల పుష్పాలతో అభిషేకించారు. అనంతరం ఇస్కాన్ మేనేజర్ దామోదర్ గౌరంగదాస్.. ప్రభుపాద లీలామృతాన్ని అనుగ్రహభాషణం చేశారు. స్వామివారి కీర్తనలు ఆలపిస్తూ.. భజనలు గావించారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో భక్తులకు పెద్దఎత్తున అన్నదానం చేశారు. సాయంత్రం ప్రభుపాదుల విగ్రహంతో నగర సంకీర్తన నిర్వహించారు.


భజన చేస్తున్న భక్తులు

'ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన' ముఖ్య ఉద్దేశం?

1. 2020, 2024, 2028 ఒలింపిక్స్‌ల్లో భారత ప్రమాణాల మెరుగుదలకు కావాల్సిన సూచనల నివేదికను కేంద్ర క్రీడల శాఖకు సమర్పించిన ఎనిమిది మంది సభ్యుల కమిటీలో లేనివారు?
ఎ) పుల్లెల గోపిచంద్ బి) వీరేన్ రస్కిన్హ
సి) మిల్కాసింగ్ డి) అభినవ్ బింద్రా
2. భారత సుప్రీంకోర్టు తదుపరి, 45వ ప్రధాన న్యాయమూర్తిగా ఎవరు ఎంపికయ్యారు?
ఎ) జస్టిస్ ఎన్.వి.రమణ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ రంజన్ గగోయ్
డి) జస్టిస్ సంజన్ కిషన్ కౌల్
3. కెన్యా అధ్యక్షుడిగా ఇటీవల తిరిగి ఎవరు ఎన్నికయ్యారు?
ఎ) ఉహురు కెన్యాట్టు బి) డేనియల్ అరప్ మాయి
సి) జోమ్ కెన్యాట్టు డి) మవాయ్ కిబాకి
4. 2017 ఆగస్టు 11న ముప్పవరపు వెంకయ్య నాయుడు భారతదేశానికి ఎన్నో ఉపరాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేశారు?
ఎ) 15 బి) 14 సి) 16 డి) 13
5. కేంద్ర సెన్సార్ బోర్డు నూతన ఛైర్మన్?
ఎ) ప్రసూన్ జోషి బి) విద్యాబాలన్
సి) పహలాజ్ నిహలని డి) అదూర్ గోపాలకృష్ణన్
6. 2017లో లండన్ వేదికగా జరిగిన 'ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్' జావెలిన్ త్రో విభాగంలో ఫైనల్‌కి చేరిన తొలి భారతీయుడు?
ఎ) నీరజ్ చోప్రా బి) దవిందర్‌సింగ్ ఖాంగ్
సి) వికాస్‌గౌడ్ డి) అనిల్‌కుమార్
7. ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం?
ఎ) ఆగస్టు 12 బి) ఆగస్టు 10
సి) ఆగస్టు 15 డి) ఆగస్టు 9
8. పర్యావరణ హానికరమైన 50 మైక్రాన్లలోపు ప్లాస్టిక్ బ్యాగ్‌లను 'నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్' ఇటీవల ఏ ప్రాంతంలో నిషేధించింది?
ఎ) చెన్నై బి) బెంగళూరు సి) కోల్‌కతా డి) ఢిల్లీ
9. పేదలకు అతి తక్కువ ధరకు మందులను విక్రయించే 'ప్రధానమంత్రి భారతీయ జనౌషధ పరియోజన(పిఎంబిజెపి)' కేంద్రాలను 1000కి పైగా ఏర్పాటు చేయడానికి కేంద్రంతో ఇటీవల ఒప్పందం కుదుర్చుకొన్న రాష్ట్రం?
ఎ) బీహార్ బి) ఉత్తరాఖండ్
సి) ఉత్తరప్రదేశ్ డి) హర్యానా
10. 2017 నవంబరు 28న జరిగే 'ప్రపంచ భాగస్వామ్య సదస్సు'కు ఆతిథ్యమిస్తున్న నగరం?
ఎ) అహ్మదాబాద్ బి) కాన్పూర్
సి) మద్రాస్ డి) హైదరాబాద్
11. మసూమా ఎబ్టేకర్, మౌలావర్డి అనే మహిళలు ఏ దేశానికి ఉపాధ్యక్షులుగా ఇటీవల నియమితులయ్యారు?
ఎ) ఇరాన్ బి) పాకిస్థాన్ సి) ఇరాక్ డి) జోర్డాన్
12. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నూతన ఛైర్మన్?
ఎ) షహర్యార్‌ఖాన్ బి) నజమ్ సేథి
సి) జహీర్ అబ్బాస్ డి) జావెద్ మియందాద్
13. కేంద్ర స్వయం సహాయక సంఘాల కార్యక్రమాల డిజిటలైజేషన్ కోసం 'ఈ-శక్తి' అనే కార్యక్రమం నిర్వహిస్తున్న సంస్థ?
ఎ) స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బి) ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సి) రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా
డి) నేషనల్ బ్యాంక్ ఫర్ రూరల్ అండ్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్
14. 'BIMSTEC' కి సంబంధించి సరైనది?
ఎ) బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనమిక్ కోఆపరేషన్
బి) 1997 జూన్ 6న ప్రారంభం
సి) సభ్యదేశాలు - బంగ్లాదేశ్, ఇండియా, మయన్మార్, థాయ్‌లాండ్, భూటాన్, నేపాల్, శ్రీలంక డి) పైవన్నీ
15. 2017 ఆగస్టు 8న 'BIMSTEC' దేశాలు తమ తొలి విపత్తు నిర్వహణ విన్యాసాలను ఏ నగరంలో ప్రారంభించాయి?
ఎ) థింపు(భూటాన్)
బి) జయవర్ధనపుర కొట్టె(శ్రీలంక)
సి) నేపిడా(మయన్మార్)
డి) న్యూఢిల్లీ(ఇండియా)
16. అయోధ్య వివాదానికి సంబంధించి అన్ని కేసుల పరిశీలనకు సుప్రీం కోర్టు ఇటీవల నియమించిన ముగ్గురు జడ్జీల కమిటీకి నేతృత్వం వహిస్తున్నది?
ఎ) జస్టిస్ జాస్తి చలమేశ్వర్
బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ కురియన్ జోసఫ్
డి) జస్టిస్ రోహింటన్ ఫాలి నారిమన్
17. 2017కి గాను UEFA సూపర్ కప్ ఫుట్‌బాల్ టోర్నీ విజేత?
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్
బి) యునైటెడ్ మాంచెస్టర్స్ క్లబ్
సి) బార్సిలోన క్లబ్ డి) మిలాన్ క్లబ్
18. 2017 ఆగస్టులో కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ 'ప్రపంచ ఏనుగుల దినోత్సవం' సందర్భంగా 'గజయాత్ర' ప్రచార కార్యక్రమం ప్రారంభించింది. 'ఏనుగుల దినోత్సవం' ఎప్పుడు?
ఎ) ఆగస్టు 16 బి) ఆగస్టు 9
సి) ఆగస్టు 8 డి) ఆగస్టు 12



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్



19. అంగారక గ్రహంపై మేఘాల దృశ్యాలను చిత్రీకరించిన 'క్యూరియాసిటీ' రోవర్ ఏ దేశానికి చెందినది?
ఎ) జపాన్ బి) రష్యా సి) ఇండియా డి) అమెరికా
20. 2017 అక్టోబరు 19 నుంచి 29 వరకు రష్యా, భారత్ సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?
ఎ) వరుణ బి) గరుడ సి) ఇంద్ర డి) మిత్రశక్తి
21. పదవికి రాజీనామా చేసిన గురుదీప్‌సింగ్ సప్పాల్ స్థానంలో నియమితులైన రాజ్యసభ టి.వి. నూతన సిఇఒ?
ఎ) సూర్యప్రకాశ్ బి) వెంపటి శశిశేఖర్
సి) శోభానేన్ డి) మృదులాసిన్హా
22. 2017 ఆగస్టు 9, 10 తేదీల్లో 'ఇండియన్ టెక్నాలజీ కాంగ్రెస్'ను నిర్వహించిన నగరం?
ఎ) బెంగళూరు బి) హైదరాబాద్
సి) అలహాబాద్ డి) కోల్‌కతా
23. 'భారత్-ఆసియాన్ దేశాల యువసదస్సు'కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) భోపాల్(మధ్యప్రదేశ్)
బి) మాండలే(మయన్మార్)
సి) కంపాంగ్ చామ్(కంబోడియా)
డి) సిసిలి(ఇండోనేషియా)
24. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ఇటీవల రూపొందించిన మూవీ(సంజ్ఞలు) భాషలో 'జనగణమన'కు దర్శకత్వం వహించింది?
ఎ) మధుర్ బండార్కర్ బి) అభిషేక్ చాబే
సి) గోవింద్ నిహలాని డి) అలంక్రిత్ శ్రీవాస్తవ్
25. 2017 ఆగస్టులో భారత కోస్ట్‌గార్డ్ దళం ప్రవేశపెట్టిన తీరగస్తీ నౌక?
ఎ) ఐఎన్ఎస్ మిత్ర బి) ఐఎన్ఎస్ మౌర్య
సి) ఐఎన్ఎస్ శౌర్య డి) ఐఎన్ఎస్ సుచిత్ర
26. 2017కి గాను 'ద హ్యూగో అవార్డు' పొందిన నవల 'ద ఒబిలిస్క్ గేట్' రచయిత?
ఎ) ఎన్.పి.ఉల్లేఖ్ బి) నోరా.కె.జెమిసిన్
సి) జేవియర్ మోరో డి) అనురాధ రాయ్
27. 2017 నవంబరులో జరగాల్సిన అండర్ 19 క్రికెట్ ఆసియా కప్ ఆతిథ్య వేదికను బెంగళూరు నుంచి ఎక్కడికి మార్చారు?
ఎ) శ్రీలంక బి) మలేషియా
సి) బంగ్లాదేశ్ డి) పాకిస్థాన్
28. కుష్టు వ్యాధి నివారణ కోసం పోరాడి ఇటీవల మరణించిన 'రూత్‌ఫౌ'ని ఏ దేశంలో మరో 'మదర్ థెరిసా'గా వ్యవహరిస్తున్నారు?
ఎ) పాకిస్థాన్ బి) కజకిస్థాన్
సి) శ్రీలంక డి) నేపాల్
29. కజకిస్థాన్ రాజధాని అస్తానా వేదికగా ముగిసిన ఆసియా ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం సాధించిన మహేశ్వరి చౌహాన్ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?
ఎ) ఆర్చరీ బి) బాక్సింగ్ సి) టెన్నిస్ డి) షూటింగ్
30. 'దీనదయాళ్ అంత్యోదయ యోజన'లో భాగంగా కేంద్రం ప్రారంభించిన 'ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన' ముఖ్య ఉద్దేశం?
ఎ) అసహాయ వర్గాలకు పెన్షన్ అందించడం
బి) వ్యవసాయ రంగంలో ఉచిత ట్రాక్టర్లు అందించడం
సి) గ్రామీణ ప్రాంతాల్లో రవాణా స్వయం సహాయక సంఘాలు నిర్వహించడం
డి) బ్యాంకింగ్ రంగంలో గ్రామీణ పరపతిని పెంచడం
31. ఎడిస్ ఈజిప్ట్ ద్వారా సంక్రమించే జికా వైరస్ క్యూలెక్స్ దోమల ద్వారా సంక్రమిస్తుందని ఏ దేశ శాస్త్రవేత్తల పరిశోధనలు వెల్లడించాయి?
ఎ) కెనడా బి) సెనెగల్ సి) పెరూ డి) బ్రెజిల్
32. SATH(సస్టైనబుల్ యాక్షన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ హ్యూమన్ క్యాపిటల్) కార్యక్రమంలో భాగంగా 'నీతి ఆయోగ్' ఆరోగ్య కార్యక్రమాలు అమలుచేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?
ఎ) కర్ణాటక బి) అస్సాం సి) హర్యానా డి) ఉత్తరప్రదేశ్
33. SATH కార్యక్రమంలో భాగంగా 'నీతి ఆయోగ్' విద్య కార్యక్రమాలు అమలు చేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?
ఎ) బీహార్ బి) ఒడిశా సి) జార్ఖండ్ డి) మధ్యప్రదేశ్
34. ఏ కార్యక్రమం 75 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా మోదీ నూతన భారత నిర్మాణం కోసం 'సంకల్ప్ సె సిద్ధి' అనే ప్రచారానికి పిలుపునిచ్చారు?
ఎ) చంపారన్ ఉద్యమం
బి) క్విట్ ఇండియా ఉద్యమం
సి) సహాయ నిరాకరణ ఉద్యమం
డి) శాసన ఉల్లంఘన ఉద్యమం
35. ఇటీవల గుజరాత్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన ముగ్గురిలో లేనివారు?
ఎ) స్మృతి ఇరాని బి) అహ్మద్ పటేల్
సి) శంకర్ సింఘ్ వాఘేలా డి) అమిత్‌షా
36. ఇటీవల మరణించిన కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత అజ్మీర్ ఎం.పి. సన్వర్‌లాల్ జాట్ ఏ పార్టీకి చెందినవారు?
ఎ) నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్‌సిపి)
బి) భారతీయ జనతాపార్టీ(బిజెపి)
సి) ఇండియన్ నేషనల్ లోక్‌దళ్(ఐఎన్ఎల్‌డి)
డి) ఇండియన్ నేషనల్ కాంగ్రెస్(ఐఎన్‌సి)
37. ఆసియా సొసైటీ నుంచి 2017కి గాను 'ఆసియా గేమ్ చేంజర్స్ అవార్డు'కి ఎంపికైనది?
ఎ) నరేంద్ర మోదీ బి) రవీంద్ర జడేజా
సి) జాక్ మా డి) దేవ్ పటేల్
38. 17 దేశాలు పాల్గొన్న 'హార్ట్ ఆఫ్ ఆసియా' 8వ సమావేశానికి 2017 ఆగస్టులో ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) అస్తానా(కజకిస్థాన్) బి) ఇస్తాంబుల్(టర్కీ)
సి) బాకు(అజర్‌బైజాన్) డి) న్యూఢిల్లీ(ఇండియా)
39. ప్రపంచ యువజన దినోత్సవంగా ఆగస్టు 12ని ఐక్యరాజ్య సమితి ఎప్పటి నుంచి నిర్వహిస్తుంది?
ఎ) 2000 బి) 1975 సి) 2002 డి) 1989
40. భారత్‌లో తొలిసారి 'విపత్తు నిర్వహణ సంస్థ'ను రైల్వే శాఖ ఏ గ్రామంలో ఏర్పాటు చేస్తుంది?
ఎ) హెజ్జాల(బెంగళూరు) బి) బికనూర్(తెలంగాణ)
సి) యలమంచలి(ఆంధ్రప్రదేశ్)
డి) గుర్‌గామ్(హర్యానా)
41. 2016 గణాంకాల ప్రకారం ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వెలువరించిన నివేదిక ప్రకారం 2021 నాటికి ఆసియాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందనున్న నగరం?
ఎ) ఢిల్లీ(ఇండియా) బి) హనోయ్(వియత్నాం)
సి) టోక్యో(జపాన్) డి) ముంబై(ఇండియా)
42. యు ట్యూబ్‌కు పోటీగా 2017 ఆగస్టు 10న ఫేస్‌బుక్ ప్రారంభించిన చానల్?
ఎ) బీ మై ఐస్ బి) విర్లో సి) వాచ్ డి) లిటిల్ వండర్
43. ఒలింపిక్ పతకం సాధించే సత్తా కలిగిన క్రీడాకారుల సహాయం కోసం ప్రారంభించిన 'టార్గెట్ ఆన్ ఒలింపిక్ పోడియం'లో చోటు పొందిన అతి పిన్న వయస్కుడు(15 ఏళ్లు) శపథ్ భరద్వాజ్ ఏ క్రీడాకారుడు?
ఎ) బ్యాడ్మింటన్ బి) స్విమ్మింగ్
సి) బాక్సింగ్ డి) షూటింగ్
44. భారత్‌తో సహా 80 దేశాలకు వీసా రహిత ప్రవేశానుమతి ఇస్తున్నట్లు ప్రకటించిన దేశం?
ఎ) సౌదీఅరేబియా బి) టర్కీ సి) ఫిజి డి) ఖతార్

సమాధానాలు

1) సి	7) బి	13) డి	21) బి	29) డి	37) డి
2) బి	8) డి	14) డి	22) ఎ	30) సి	38) డి
3) ఎ	9) సి	15) డి	23) ఎ	31) డి	39) ఎ
4) డి	10) డి	16) బి	24) సి	32) సి	40) ఎ
5) ఎ	11) ఎ	17) ఎ	25) సి	33) ఎ	41) ఎ
6) బి	12) బి	18) డి	26) బి	34) బి	42) సి
		19) డి	27) బి	35) సి	43) డి
		20) సి	28) ఎ	36) బి	44) డి

ఉద్యోగాలు

ఎన్‌హెచ్ఎఐ

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్ఎఐ)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన సైట్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 18
కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు
అర్హత: బిఇ/ బిటెక్(సివిల్) ఉత్తీర్ణతతోపాటు రోడ్ & హైవే వర్క్స్‌లో ఏడాది అనుభవం ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్ల ఉండాలి.
వేతనం: నెలకు రూ.50,000
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Chief General Manager(Tech) & Regional Officer, Chennai
National Highways Authority of India
Regional Office - Chennai
SRI Tower, 3rd Floor, DP - 34(SP), Industrial Estate, Guindy, Chennai, Tamil Nadu - 600032 **వెబ్‌సైట్:** www.nhai.org

ఆర్మీ వార్ కాలేజ్

మధ్యప్రదేశ్, మహౌలోని ఆర్మీ వార్ కాలేజ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 10
పోస్టులు: ఎల్‌డిసి 3, సివిలియన్ మోటార్ డ్రైవర్ 2, కుక్ 1, సూపర్‌వైజర్ 3, ఫాటిగ్‌మన్ 1
అర్హత: పోస్టును అనుసరించి మెట్రిక్యులేషన్/ ఇంటర్ ఉత్తీర్ణత + నిమిషానికి 30 పదాల టైపింగ్ వేగం+ ఏడాది అనుభవం ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఫిజికల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 27
చిరునామా: The Presiding Officer, Civilian Direct Recruitment(Scrutiny of Applications) Board, Junior Command Wing, Army War College, Mhow, Madhya Pradesh - 453441

పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

భారతదేశ వ్యవసాయ రంగం

1. భారతదేశంలో సుమారు ఎంత శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉంది?
ఎ) 46 బి) 50 సి) 58 డి) 64

2. స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా ఎంత శాతం?
ఎ) 14 బి) 15 సి) 16.5 డి) 17.5

3. భారతదేశంలో ఎంత శాతం జనాభా పేదరికంలో ఉంది?
ఎ) 24 బి) 25 సి) 26 డి) 27

4. ఒక దేశ అభివృద్ధికి సరైన నిర్వచనం దేనితో తెలుస్తుంది?
ఎ) వ్యవసాయ రంగం బి) రవాణా రంగం
సి) స్థూల ఉత్పత్తి రంగం డి) తలసరి ఆదాయం

5. భారత ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా దేనిపై ఆధారపడి ఉంది?
ఎ) తయారీ రంగం బి) కార్పొరేట్ రంగం
సి) ప్రభుత్వ రంగం డి) వ్యవసాయ రంగం

6. 'ఆపరేషన్ ఫ్లడ్'కు పితామహుడు?
ఎ) నార్మన్ బోర్లాగ్ బి) ఎం.ఎస్. స్వామినాథన్
సి) డా. వర్గీస్ కురియన్ డి) విలియం గాండీ

7. భారతదేశంలో నూనె గింజల ఉత్పత్తి పెరగడానికి కారణం
ఎ) వైట్ రెవల్యూషన్ బి) ఎల్లో రెవల్యూషన్
సి) గ్రీన్ రెవల్యూషన్ డి) బ్రౌన్ రెవల్యూషన్

8. భారతదేశంలో అత్యధికంగా తేయాకును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) సిక్కిం
సి) అస్సోం డి) పశ్చిమ బెంగాల్

9. జాతీయ వ్యవసాయ బీమా పథకం ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
ఎ) 1997 అక్టోబరు బి) 1998 అక్టోబరు
సి) 1999 అక్టోబరు డి) 2000 అక్టోబరు

10. కింది వాటిలో ఖరీఫ్ పంట కానిది?
ఎ) జొన్న బి) మొక్క జొన్న
సి) వేరుశనగ డి) గోధుమ

11. కిందివాటిలో భారత జాతీయ ఆదాయాన్ని మదించే సంస్థ?
ఎ) ప్రణాళికా సంఘం
బి) జాతీయ డేటా సెంటర్
సి) జాతీయ గణాంక సంస్థ
డి) ఏదీకాదు

12. నేషనల్ శాంపిల్ సర్వే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1947 బి) 1948
సి) 1949 డి) 1950

13. దేశంలో అత్యధికంగా రబ్బరును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) ఉత్తరప్రదేశ్ డి) కేరళ

14. 'ద ఫ్యూచర్ ఆఫ్ ఇండియా' గ్రంథ రచయిత?
ఎ) అమర్త్యసేన్ బి) బిమల్ జలాన్
సి) అభిషేక్ నాయర్ డి) చేతన్ భగత్

15. కుద్రేముఖ్ ఇనుప ఖనిజ ఫీల్డ్ ఏ రాష్ట్రంలో ఉంది?
ఎ) కేరళ బి) తమిళనాడు
సి) గుజరాత్ డి) కర్ణాటక

16. కూరగాయల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు 3) మూడు 4) నాలుగు

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ



17. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు
సి) మూడు డి) నాలుగు

18. నాబార్డ్‌ను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1980 బి) 1981 సి) 1982 డి) 1983

19. హరిత విప్లవం ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1964 - 65 బి) 1965 - 66
సి) 1966 -67 డి) 1967 - 68

20. ప్రధాన మంత్రి గ్రామోద్యమ యోజన ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1999 బి) 2000 సి) 2001 డి) 2002

21. కింది వారిలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ చట్టాన్ని ఎవరు ప్రకటించారు?
ఎ) ప్రణబ్ ముఖర్జీ బి) మన్మోహన్ సింగ్
సి) చిదంబరం డి) అరుణ్ జైట్లీ

22. ప్రభుత్వ కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 ఏప్రిల్ బి) 1998 ఆగస్టు
సి) 1991 జూలై డి) 1995 నవంబరు

23. కిసాన్ కాల్ సెంటర్లను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2000 జూలై బి) 2002 మార్చి
సి) 2004 మార్చి డి) 2004 జనవరి

24. మైక్రో ఇరిగేషన్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2002 మార్చి బి) 2004 మార్చి
సి) 2004 జనవరి డి) 2006 జనవరి

25. 2013- 14 లెక్కల ప్రకారం అత్యధికంగా ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసిన రాష్ట్రం?
ఎ) మధ్యప్రదేశ్ బి) పంజాబ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర

26. 2010 లెక్కల ప్రకారం భారతదేశంలో చెరువుల ద్వారా అత్యధిక భూమి సాగులో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తమిళనాడు డి) ఉత్తరప్రదేశ్

27. జాతీయ ఆహార భద్రత పథకాన్ని ఏ కాలంలో ప్రారంభించారు?
ఎ) తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
బి) పదో పంచవర్ష ప్రణాళిక చివరలో
సి) పదకొండో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
డి) పదకొండో పంచవర్ష ప్రణాళిక చివరలో

28. 'రాష్ట్రీయ కృషి వికాస్ యోజన'ను ప్రకటించినవారు?
ఎ) నరేంద్రమోది బి) మన్మోహన్ సింగ్
సి) ఎ.బి. వాజపేయి డి) ఐ.కె. గుజ్రాల్

29. భారత్‌లో జనపనార సాగు, ఏ నదీ పరీవాహక ప్రాంతంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) గంగ బి) మహానది
సి) బ్రహ్మపుత్ర డి) గోదావరి

30. భారత్‌లో అతి పొడవైన సేద్య కాలువ?
ఎ) బకింగ్ హం బి) సర్‌వాంద్
సి) ఇందిరాగాంధీ డి) సట్లెజ్ - యమున

31. అత్యధికంగా పత్తిని ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) గుజరాత్

32. రబీ, ఖరీఫ్‌లే కాక వ్యవసాయ రంగంలోని మరో కాలం?
ఎ) జమాద్ బి) బరేసాతి సి) షరద్ డి) ఝుం

33. నేలకు ఎక్కువ నత్రజనిని అందించాలంటే ఏ పంటను పండించాలి?
ఎ) గోధుమ బి) ఆవాలు
సి) పొద్దు తిరుగుడు డి) చిరుధాన్యాలు

34. కింది వాటిలో ఏ పంటకు నల్ల రేగడి భూమి ఎక్కువగా అనుకూలించదు?
ఎ) పత్తి బి) గోధుమ
సి) వేరుశనగ డి) బంగాళదుంప

35. కింది వాటిలో వాణిజ్య పంట ఏది?
ఎ) వరి బి) గోధుమ
సి) చెరకు డి) జొన్నలు

36. కేరళలో ఎక్కువగా వినియోగించే వరి వంగడాన్ని ఉప్పునేలలో కూడా సాగుచేయవచ్చు. అయితే దాని పేరు?
ఎ) నీవారా బి) పొక్కలి సి) పొన్ని డి) సాంబ

37. పర్వత ప్రాంతాల్లో దేనిని ఎక్కువగా పండిస్తారు?
ఎ) వరి బి) తేయాకు
సి) వేరుశనగ డి) బంగాళదుంప

38. భారత్‌లో ఎక్కువగా ఉత్పత్తయ్యే కాఫీ రకం?
ఎ) ఓల్డ్ చిక్స్ బి) కూర్గే
సి) అరబిక్ డి) కెంట్స్

39. కేంద్రీయ వరి పరిశోధన సంస్థ ఎక్కడ ఉంది?
ఎ) బెంగళూరు బి) కాన్పూరు
సి) కోయంబత్తూరు డి) కటక్

40. ఏ పంచవర్ష ప్రణాళిక కాలంలో వ్యవసాయ రంగంలో రుణాత్మక వృద్ధి నమోదయింది?
ఎ) మూడో బి) రెండో
సి) ఏడో డి) తొమ్మిదో

సమాధానాలు

1) సి	7) బి	13) డి	19) సి	27) డి	35) సి
2) డి	8) సి	14) బి	20) బి	28) బి	36) బి
3) సి	9) సి	15) డి	21) ఎ	29) ఎ	37) బి
4) డి	10) డి	16) బి	22) బి	30) సి	38) సి
5) డి	11) సి	17) ఎ	23) డి	31) డి	39) డి
6) సి	12) డి	18) సి	24) డి	32) ఎ	40) ఎ
			25) సి	33) డి	
			26) సి	34) సి	

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్ - కింది విభాగాల్లో **ఎస్ 3 & ఎస్ 5** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 151
విభాగాలు: ఎలక్ట్రికల్, ఫైనాన్స్ & అకౌంట్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్, లేబొరేటరీ, మార్కెటింగ్, అఫిషియల్ లాంగ్వేజ్, స్టోర్స్ & పర్చేజ్
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

ఇండియన్ ఎయిర్ ఫోర్స్

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఎఎఫ్)- **సూపరింటెండెంట్, స్టోర్ కీపర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 95
పోస్టులు - ఖాళీలు: స్టోర్ సూపరింటెండెంట్ 55, స్టోర్ కీపర్ 40
అర్హత: సూపరింటెండెంట్‌కు డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. స్టోర్ కీపర్ పోస్టుకు ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. రెండు పోస్టులకు స్టోర్ అకౌంట్స్ మెయింటైన్ చేయడంలో అనుభవం ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్ ఆధారంగా
పరీక్ష కేంద్రం: ఢిల్లీ
ఆర్డినరీ పోస్టు ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 9
చిరునామా: Director PC(AHC), Air Head quarter, J Block, New Delhi - 110106
వెబ్‌సైట్: www.indianforce.nic.in

ఎఎహెచ్‌సి

అగ్రికల్చర్ & హార్టికల్చర్ కార్పొరేషన్- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 1600
పోస్టులు: డిస్ట్రిక్ట్ ఆఫీసర్(డేటా కలెక్షన్) 1182, డిస్ట్రిక్ట్ మేనేజర్ 197, ఎంఐఎస్ ఆఫీసర్ 197, ఏరియా మేనేజర్ 20, స్టేట్ హెడ్ 4
అర్హత: డిగ్రీ/ పీజీ ఉత్తీర్ణులై ఉండాలి
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.700
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
వెబ్‌సైట్: www.aahc.org.in

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 657
పోస్టులు - ఖాళీలు: మైనింగ్ సిర్దార్ 298, స్టాఫ్ నర్స్ 64, టెక్నీషియన్(రేడియోగ్రాఫర్ 1, పాథలాజికల్ 9, రిఫ్రాక్షన్/ ఆప్టోమెట్రీ 1), ఆడియొమెట్రీ టెక్నీషియన్ 4, జూనియర్ టెక్నీషియన్ (ఇసిజి/ ఇఇజి) 4, ఫార్మసిస్ట్ ట్రైనీ 2, ఓవర్సీర్ (సివిల్) 4, జూనియర్ టెక్నీషియన్ ఇన్‌స్పెక్టర్/ జూనియర్ కెమిస్ట్ 48, జూనియర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ 32, ట్రాన్స్‌లేటర్ ట్రైనీ 9, క్లర్క్ 139, స్టోర్ ఇష్యూ క్లర్క్ 31, అసిస్టెంట్ లోడింగ్ క్లర్క్ 11
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా/ ఇంటర్/ మెట్రిక్యులేషన్/ డిగ్రీ పాసై ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.westerncoal.nic.in

ఐఐఎం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అకౌంటెంట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్(జనరల్ అడ్మినిస్ట్రేషన్), జూనియర్ ఇంజనీర్, సీనియర్ లైబ్రరీ& ఇన్ఫో అసిస్టెంట్, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్
వెబ్‌సైట్: www.iimv.ac.in/careers

ఐజిఎన్‌టియు

ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ (ఐజిఎన్ టియు)- ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
క్యాంపస్‌లు: అమర్‌కంటక్ క్యాంపస్ (యోగా డిపార్ట్‌మెంట్, కృషి విజ్ఞాన్ కేంద్ర ఐసిఎఆర్ ప్రాజెక్ట్, మోడల్ ట్రైబల్ స్కూల్), రీజనల్ క్యాంపస్ (మణిపూర్)(డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషియాలజీ, సోషల్ ఆంత్రపాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.igntu.ac.in/recruitment.htm

ఇసిఐఎల్

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఇసిఐ ఎల్) - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(న్యూక్లియర్), జనరల్ మేనేజర్(ఆర్&డి), డిప్యూటీ జనరల్ మేనేజర్(కంపెనీ సెక్రటరీ), పర్చేజ్ మేనేజర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్, పర్సనల్ ఆఫీసర్
వెబ్‌సైట్: http://careers.ecil.co.in

రైట్స్ లిమిటెడ్

రైట్స్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్ (సివిల్) 2, జాయింట్ జనరల్ మేనేజర్(సివిల్ 2, ఇ&ఎం ఎక్స్‌పర్ట్ 2), మేనేజర్(సోషియాలజీ, సోషల్ వర్క్) 1, అసిస్టెంట్ మేనేజర్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ 2, సోషియాలజీ / సోషల్ వర్క్ 2, ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్ 4), సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (సివిల్) 1, డిప్యూటీ జనరల్ మేనేజర్(సివిల్) 1
పూర్తి వివరాలకు ఆగస్టు 26 నాటి ఎంప్లాయిమెంట్ న్యూస్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.rites.com



శ్రీ కృష్ణుడి లీలలపై ప్రవచిస్తున్న సినీనటుడు తనికెళ్లభరణి

ప్రభుపాదులను దర్శించుకున్న

తనికెళ్లభరణి

అనంతపురం టౌన్: ప్రముఖ సినీనటుడు, రచయిత తనికెళ్ల భరణి భక్తివేదాంతస్వామి శ్రీల ప్రభుపాదులను దర్శించుకున్నారు. ఓ వివాహ కార్యక్రమంలో పాల్గొనేందుకు అనంతకు వచ్చిన ఆయన బుధవారం సాయంత్రం నగర శివారులోని ఇస్కాన్ మందిరంలో నిర్వహిస్తున్న ప్రభుపాదుల ఆవిర్భావ దినోత్సవాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుపాదుల జీవితచరిత్రను రాగిరేకుపై రాసిన అనంతపురం బీఎస్ఎన్ఎల్ ఉద్యోగి దేవేంద్రప్ప తనికెళ్ల భరణి చేతులమీదుగా దాన్ని ప్రభుపాదుల పాదాల చెంత పెట్టించారు. అలాగే మందిరంలో రాధా పార్థసారథులను తనికెళ్ల భరణి దర్శించుకున్నారు. అనంతరం అక్కడే కాసేపు బైఠాయించి పోతన భాగవతంలోని కుచేలుడి కథ, భాగవతంలోని పలు అంశాలతోపాటు శ్రీకృష్ణుడి లీలలపై ప్రవచనాలు చేశారు. శ్రీకృష్ణుడిపై తన గానామృతాన్ని భక్తులకు వినిపించారు. అనంతరం ఇస్కాన్ సిబ్బంది తనికెళ్ల భరణికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

అర్చకుల వేతనాలు తగ్గించే యోచన లేదు

దేవాదాయశాఖ కమిషనర్

అమరావతి, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం అర్చకులకు ఇస్తున్న వేతనాలను తగ్గించాలనే ఆలోచన లేదని దేవాదాయశాఖ స్పష్టంచేసింది. అర్చకులకు కనీస వేతనాల అంశంపై బుధవారం సీఎం చంద్రబాబుకు మాజీ సీఎస్ ఐ.వై. ఆర్ కృష్ణారావు లేఖ రాసిన నేపథ్యంలో దేవాదాయశాఖ కమిషనర్ అనురాధ స్పందించారు. ప్రస్తుతం 923 మంది అర్చకులకు పారితోషిక నిధి నుంచి, మరో 535 మందికి ఆలయ నిధుల నుంచి కనీస వేతనం రూ.10వేలు అందజేస్తున్నట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆదాయ వనరులు, కనీస వేతనాలు లేని ధార్మిక సిబ్బందికి లబ్ధి చేకూర్చే ఉద్దేశంతో పారితోషిక నిధి లేదా ధూపదీప నైవేద్యం పథకం కింద రూ.5వేలు ఇవ్వాలని ఇటీవల జరిగిన సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. అయితే ఇప్పటికే రూ.10వేలు వేతనం పొందుతున్నవారికి తగ్గించబోమని స్పష్టంచేశారు.

ఎన్టీఆర్ వైద్య సేవలపై

అవగాహన కల్పించండి

ఎన్టీఆర్ వైద్యసేవ

జిల్లా సమన్వయకర్త డాక్టర్ సౌజన్యకుమార్

అనంతపురం వైద్యం: ఎన్టీఆర్ వైద్యసేవ పథకంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా సమన్వయకర్త డాక్టర్ సౌజన్యకుమార్ పేర్కొన్నారు. స్థానిక సర్వజనాస్పత్రిలో జిల్లావ్యాప్త వైద్యమిత్రలతో బుధ వారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు వైద్యమిత్రలు విధుల్లో లేకుండా కేవలం ఫోన్లలో తమ పరిధిలోని ఆస్పత్రి యాజమాన్యాలకు అందుబాటులో ఉంటున్నట్లు తన దృష్టికి వ చ్చిందన్నారు. అలాగే ఎన్టీఆర్ వైద్యసేవ కింద ఆపరేషన్లకు అనుమతి ఇవ్వడానికి కొంతమంది కమీషన్లు వసూలు చేస్తున్నారన్నారు. అలాంటి వాటికి తక్షణమే స్వస్తి పలకాలని హెచ్చరించారు. వైద్యమిత్రలు 24గంటలూ అందుబాటులో ఉం టూ ఆస్పత్రికి కేసు రాగానే డాక్టర్ల సహకారంతో పథకాలు వర్తింపచేసేలా చూ డాలన్నారు. అలాగే గ్రామీణ ప్రాంత ప్రజలకు, కళాశాలల్లోని విద్యార్థులకు కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా మేనేజర్ శ్రీధర్, టీంలీడర్లు సుధాకర్, శివకుమార్, యల్లప్ప, నాగరాజు, ఎగ్జిక్యూటివ్ మనోజ్‌కుమార్, వైద్యమిత్రలు పాల్గొన్నారు.

కేజీబీవీల్లో డిజిటల్ తరగతులు

స్పోర్ట్స్, సైన్స్‌ల్యాబ్ పరికరాల సరఫరా

అధికారుల పర్యవేక్షణ కోసం వీడియో కాన్ఫరెన్స్

ప్రతి విద్యార్థినికీ నూతన ట్రంకు పెట్టెలు

అనంతపురం అర్బన్: కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయ(కేజీబీవీ)లను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇప్పటికే సర్వశిక్ష అభి యాన్ (ఎస్ఎస్ఏ) అంటేనే కేజీబీవీలు గుర్తుకువచ్చేటంతగా వాటి ప్రాధాన్యం పెరిగిపోయింది. దీంతో బాలికలు వాటిలో చేరేందుకు పోటీపడుతున్నారు. చివరికి రెగ్యులర్‌గా చదువుకునే బాలికలు కూడా తమ తల్లిదండ్రులపై ఒత్తిడి పెంచి వాటిలో చేరుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అదేస్థాయిలో వసతులు, బోధనాసంస్కరణలు తీసుకువచ్చి విద్యార్థులకు నాణ్యమైన చదువు, ఆరోగ్యం అందజేయాలని తెలుగుదేశం ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి కేజీబీవీలోనూ పోటీ ప్రపంచానికి దీటుగా సాంకేతిక పరిజ్ఞానంతో బోధన చేయించాలనే ఉద్దేశంతో డిజిటల్ తరగతులు ఏర్పాటుచేస్తున్నారు. జిల్లాలో 62 కేజీబీవీలుండగా.. ఇప్పటికే 11 కేజీబీవీలకు డిజిటల్ తరగతులకు సంబంధించిన మెటీరియల్ పంపారు. మిగిలిన పాఠశాలలకు కూడా త్వరలోనే పంపిణీ చేయనున్నట్లు జాయింట్ సెక్రటరీ నాగేశ్వరరావు బుధవారం వీడియో కాన్ఫరెన్స్‌లో తెలిపారు. అలాగే ప్రతి పాఠశాలకూ ఎల్‌సీడీ ప్రొజెక్టర్ అందజేస్తున్నారు. ఆరోగ్యం కోసం ఆటలకు ప్రాధాన్యమిస్తున్నారు. ఇందుకోసం ప్రతి పాఠశాలకు స్పోర్ట్స్ మెటీరియల్, ప్రతి బాలికకూ ప్రత్యేకంగా స్పోర్ట్స్ షూస్ సరఫరా చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని కేజీబీవీలకు అవి అందాయి. మిగిలిన వాటికి కూడా సరఫరా చేస్తున్నారు. ప్రయోగాత్మక విద్యనందించడం కోసం సైన్స్ ల్యాబ్‌కు అధిక ప్రాధాన్యమిస్తున్నారు. ఒక్కొక్క కేజీబీవీకి రూ. 2 లక్షల విలువ చేసే సైన్స్ పరికరాలు పంపిణీ చేస్తున్నారు. నిశ్చల్ కంపెనీకి ఈ బాధ్యతలు అప్పగించగా.. ఇప్పటికే ఆరింటికి సరఫరా చేశారు. మిగిలిన వాటికి త్వరలో అందనున్నాయి. కాగా, రాష్ట్ర, జిల్లా అధికారులు నేరుగా పర్యవేక్షించడం కోసం నిఘా ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం ప్రతి కేజీబీవీలోనూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ ఏర్పాటు చేస్తున్నారు. అధికారులు అవసరమైనపుడు నేరుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరాలు ఆరా తీయనున్నారు. కేజీబీవీల్లో చదువుతున్న ప్రతి బాలికకూ దుస్తులు, ఇతర సామగ్రి భద్రపరుచుకోవడం కోసం ట్రంకు పెట్టెలు సరఫరా చేస్తున్నారు. ఈ విషయం జాయింట్ సెక్రటరీ అధికారికంగా తెలిపారు. కాగా, జిల్లాలోని కేజీబీవీల్లో ప్రధాన సమస్యలుగా మారిన డ్రైనేజీ, తాగునీటి సమస్యల పరిష్కారానికి రూ. 1.44 కోట్లు మంజూరు చేశారు. ఇలా కేజీబీవీల్లో వసతులు, బోధనకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. దీంతో ఇటు అధికారులు... అటు కేజీబీవీల సిబ్బంది, విద్యార్థినులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



తాగునీటికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయండి

మంత్రి కాలవ శ్రీనివాసులు



సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును పరిశీలిస్తున్న మంత్రి కాలవ

రాయదుర్గం: తాగునీటి సరఫరాలో రాయదుర్గం పట్టణానికి ఎలాంటి ఇబ్బం దులూ తలెత్తకుండా యుద్ధప్రాతిపదికన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని గ్రామీణ గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు ఆదేశించారు. కణేకల్లులోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును బుధవారం ఆ యన సందర్శించారు. ఇప్పుడున్న నీరు పట్టణానికి ఎన్ని రోజులకు సరిపోతుందో అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ కమిషనర్ కృష్ణ, డీఈ సురేష్‌తో నీటి నిల్వతో పాటు సరఫరా, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై క్షుణ్ణంగా సమీక్షించారు. ఇప్పటికే పట్టణానికి నాలుగు రోజులకొకసారి నీరు సరఫరా చేస్తున్నామని వారు వివరించారు. మరో 15 రోజులపాటు ఇదే పద్ధతిలో ఉన్న నీటిని సరఫరా చేయగలమని, ఆ తరువాత ఎస్ఎస్ ట్యాంకు ఖాళీ అవుతుందని చెప్పారు. దీంతో వెం టనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు వేగవంతం చేయాలన్నారు. ఎస్‌డీఎఫ్ కింద రూ. 10 లక్షలు, ఇతర పద్దుల కింద రూ. 32.50 లక్షలు వెంటనే మంజూరు చేసే విషయమై అక్కడి నుంచే జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్‌కు ఫోన్ చేసి మంత్రి మాట్లాడారు. రూ. పది లక్షలకు సంబంధించిన ఫైలు క్లియర్ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. పట్టణంలో నీటి ట్యాంకర్లు పెంచుకోవడం, బోర్లు వేసుకోవడం లాంటి వాటిపై దృష్టి పెట్టాలన్నారు. పాత బోర్లు రిపేరు చేయించి, కొత్తగా మరో ఐదు బోర్లు వేసి ట్యాంకులకు కనెక్షన్లు ఇవ్వాలన్నారు. ఎస్ఎస్ ట్యాంకులో ఉన్న నీరు కలుషితం కాకుండా క్లోరినేషన్ చేసి సరఫరా చేయాలన్నారు. అలాగే నీటిని పొదుపుగా వాడుకునే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.

తాగునీటికి తుంగభద్ర ఎగువ కాలువే ఆధారం

రాయదుర్గం పట్టణానికి తాగునీటి సరఫరా తుంగభద్ర ఎగువ కాలువ(హెచ్చె ల్సీ)పైనే ఆధారపడి ఉందని, ఎస్ఎస్ ట్యాంకులో నీటి మట్టం రోజురోజుకూ తగ్గిపోతోందని మంత్రి కాలవ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎగువ కాలువలోకి నీరు రావాలంటే బళ్లారి, అనంతపురం జిల్లాలు సమష్టిగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. 105 కిలోమీటర్ల పాటు బళ్లారి జిల్లాలో నీరు ప్రవహించాక ఆంధ్ర సరిహద్దులోకి చేరుతుందన్నారు. బళ్లారి జిల్లా యంత్రాంగం నీరు తీసుకోకుండా కేవలం మనం మాత్రమే అంతదూరం నుంచి నీరు తీసుకోవడం సాధ్యపడదన్నారు. అందుకే బళ్లారి జిల్లాలో తాగునీటి వినియోగానికి హెచ్చెల్సీ ద్వారానే నీరు తీసుకోవాలని ఆ జిల్లా కలెక్టర్‌ను కోరామన్నారు. బళ్లారి, సండూరు వంటి ప్రాంతాలు కూడా తాగునీటి కోసం హెచ్చెల్సీపైనే ఆధారపడ్డాయన్నారు. కాబట్టి అక్కడ నీరు తీసుకుంటే మనం కూడా తీసుకునేందుకు అవకాశముంటుందన్నారు. దీంతోపాటు రాయదుర్గం పట్టణంలో ప్రత్యామ్నాయ నీటి వనరులను ఏర్పాటు చేసుకుని తా గునీటి అవసరాలు తీర్చేందుకు వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించామన్నారు. దీనికి సంబంధించి నిధులు అదనంగా మంజూరు చేయిస్తామన్నారు. ఎస్ఎస్ ట్యాంకులోని నీరు, పట్టణంలోని నీటి వనరులను సమన్వయం చేసుకుని తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి, వైస్ చైర్మన్ గాజుల వెంకటేశులు, కౌన్సిలర్లు ఆరూడప్ప, పొరాళ్ల పురుషోత్తమ్, కడ్డిపూడి మహబూబ్ బాషా, సంపత్‌కుమారి, టీడీపీ నాయకులు తిప్పేస్వామి, ఫకృద్దీన్‌సాబ్, ఆనందరాజు, వేలూరు మరియప్ప, చంద్రశేఖర్ గుప్తా, వన్నారెడ్డి, ఆదినారాయణ, సుదర్శన్ పాల్గొన్నారు.

ఫిట్‌మెంట్ ఫార్ములా

అమలు చేయాలి

ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి

అనంతపురం అర్బన్: డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తూ పదోన్నతులు పొందిన అధ్యాపకులకు అదర్‌సిన్హా ఫిట్‌మెంట్ ఫార్ములా వర్తింపజేయాలని ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన స్థానిక కేఎస్ఎన్ డిగ్రీ కళాశాలను సందర్శించారు. అనంతరం అక్కడ ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడుతూ.. పదేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న పిట్‌మెంట్ జీఓ విడుదలయ్యే వరకూ రాజీలేని పోరాటాలు చేస్తానన్నారు. ఖాళీగా ఉన్న ప్రిన్సిపాల్ పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయడంతో పాటు సంపాదిత సెలవులు మంజూరు చేయాలన్నారు. ఒప్పంద అధ్యాపకులకు పెంచిన గౌరవ వేతనం వెంటనే అమలు చేయాలని, గెస్ట్ లెక్చరర్స్, పార్ట్‌టైమ్ లెక్చరర్స్, అన్‌అఫీషియల్ లెక్చరర్స్‌కు జీతా లు పెంచడంతో పాటు వారికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఎయిడెడ్ ఉపాధ్యాయులు, అధ్యాపకులకు హెల్త్‌కార్డులు వర్తింపజేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కోరానన్నా రు. ఎయిడెడ్ ఉపాధ్యాయులు, అధ్యాపకులకు ప్రతినెలా 1వ తేదీనే జీతాలు చెల్లించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం అక్కడి నుంచి ఎస్ఎస్‌బీఎన్ డిగ్రీ కళాశాల, కేఎస్ఎన్ మహిళా డిగ్రీ కళాశాల, ఆర్ట్స్ కళాశాలలను సందర్శించారు. అక్కడి అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, రామాంజనేయులు, గోవిందు, నరసింహారెడ్డి, మహదేవరెడ్డి పాల్గొన్నారు.

ఇన్‌పుట్ సబ్సిడీ, బీమా సొమ్ము రైతుల ఖాతాలకు జమ చేయాలి: జేడీఏ

అనంతపురం కలెక్టరేట్: జిల్లాలో గత ఏడాదికి సంబంధించి ఇన్‌పుట్ సబ్సిడీ, వాతావరణ బీమా సొమ్ము అర్హులైన రైతుల ఖాతాలకు జమ చేయాల్సిందేనని జేడీఏ శ్రీరామమూర్తి బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. కొన్ని ప్రాంతాల్లో బ్యాంకు అధికారులు వాటిని అప్పులకు జమ చేసుకుంటున్నారని తమకు ఫిర్యాదులు అందాయన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పరిహారం సొమ్ము తీసుకునేందుకు బ్యాంకు అధికారులు అనుమతించాలన్నారు. ఎక్కడైనా ఈ విషయంలో వారు ఇబ్బందులు కలిగిస్తే జేడీఏ కార్యాలయ కం ట్రోల్ రూం నెంబర్ 08554- 275596కు ఫిర్యాదు చేయాలని రైతులకు ఆయన సూచించారు. ఈ మేరకు పరిహారం జమ అయ్యేలా తగు చర్యలు తీసుకోనున్నామన్నారు.


రూ. 7 కోట్లతో అండర్ డ్రైనేజీ పనులకు ప్రతిపాదనలు

డీ హీరేహాళ్ : మండలానికి మహర్ధశ రానుంది. మండల కేంద్రమైన డీ హీరేహాళ్, గొడిశలపల్లి గ్రామాల్లో అండర్ డ్రైనేజీ పనులు చేసేందుకు రూ.7 కోట్ల అంచనాలతో ప్రణాళికలు తయారు చేశారు. మండల కేంద్రంలో రూ.4.5 కోట్లు, గొడిశలపల్లిలో రూ.2.5 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు పంపినట్లు పంచాయితీరాజ్ జేడీ ఫజులుల్లా తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీల ఏర్పాటుతో రోగాలు నివారించి ప్రజల ఆరోగ్యం కాపాడవచ్చనే ఉద్దేశంతో మంత్రి కాలవ శ్రీనివాసులు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు ఏర్పాటుకు అనుమతులివ్వాలని కోరారు. జిల్లాలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు చేయడంలో డి.హీరేహాళ్ అదర్శమని అధికారి తెలిపారు.

లోకల్ గైడ్
localguide

ఎమ్మెల్యే డైరీ

రాయదుర్గం : శాసనసభ్యులు, గ్రామీణ గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు గురువారం నంద్యాలలో ఉంటారు.



రాయదుర్గం : **మధు :** నేనే రాజు నేనే మంత్రి
కేబీ ప్యాలెస్ : జయ జానకి నాయక
ఎస్వీ సినిమాక్స్ : ఫిదా
కణేకల్లు – **శ్రీ చిక్కణ్ణేశ్వర :** జయ జానకి నాయక
ఉద్దేహాళ్ : **తాజ్** : లై

రోడ్డు విస్తరణకు మంత్రి గ్రీన్ సిగ్నల్



మంత్రితో మాట్లాడుతున్న ఎంపీటీసీ, ఉప సర్పంచ్

కణేకల్లు : స్థానిక చిక్కణ్ణేశ్వర దేవాలయం నుంచి దిగువగేరి వరకు రోడ్డు విస్తరణకు మంత్రి కాలవ శ్రీనివాసులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ఉప సర్పంచ్ ఆనంద్ పేర్కొన్నారు. బుధవారం కణేకల్లు క్రాసింగ్‌కు వచ్చిన మంత్రి, ఉప సర్పంచ్‌తో పాటు ఎంపీటీసీ షేక్ ఫక్రుద్దీన్, కన్వీనర్ లాలెప్ప కలసి రోడ్డు విస్తరణ విషయంపై స్పందించారు. ఉప సర్పంచ్ చిక్కణ్ణేశ్వర స్వామి దేవాలయం నుంచి బసవణ్ణ దేవాలయం వరకు 40 అడుగుల రోడ్డు వేయడంతో పాటు మధ్యలో డివైడర్లు నిర్మించి రోడ్డుకిరువైపులా డ్రైనేజీలు కూడా ఏర్పాటు చేయదలిచామని చెప్పగా మంత్రి ఇందుకు సమ్మతించినట్లు తెలిపారు. గురువారం నుంచి డివిజన్ సర్వేయర్ రోడ్డుకిరువైపులా ఉన్న అక్రమాలు గుర్తించేందుకు సర్వే చేస్తారన్నారు.

బెణకల్లును సందర్శించిన ఆర్డీవో

కణేకల్లు : విషజ్వరాలు ప్రబలి అనేక ఇబ్బందులు పడుతున్న బెణకల్లు గ్రామాన్ని ఆర్డీవో రామారావు బుధవారం సందర్శించారు. నెల రోజులుగా బెణకల్లులో విషజ్వరాలు ప్రబలి వందలాది మంది రోగులు ఆస్పత్రిపాలు కాగా పలువురికి డెంగీ కూడా సోకినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ పరిస్థితుల్లో బుధవారం ఆర్డీవో రామారావు బెణకల్లుకు చేరుకుని 400 కుటుంబాల్లోని 200 మందికి హోమియోపతి మందులను పంపిణీ చేశారు. గ్రామంలో ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించి పారిశుధ్య నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆయుష్ వైద్యులు లాలెనాయక్, తహసీల్దార్ శ్రీవాణి, కళ్యాణదుర్గం వాసవి ట్రస్ట్ సభ్యులు నాగరాజు, ఈవోఆర్డీ బారెన్‌సాబ్, సర్పంచ్ రమేష్, ఎంపీటీసీ ప్రభాకర్‌రెడ్డి, యర్రిస్వామి పాల్గొన్నారు.



రోగులకు హోమియో మందులు అందజేస్తున్న ఆర్డీఓ



రథాన్ని లాగుతున్న భక్తులు

ఘనంగా తోటప్పజ్జ రథోత్సవం

బొమ్మనహాళ్ : బొల్లనగుడ్డంలో వెలసిన తోటప్పజ్జ స్వామి రథోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆశ్రమంలో స్వామివారికి గురువులు, వేదపండితులు అభిషేకం, ఆకుపూజలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ మఠాధిపతులు, గురువులు, భక్తులకు తగిన సూచనలు, భక్తిసూక్తులు వివరించారు. సాయంత్రం నూతనంగా నిర్మించిన రథంలో గురువుల చిత్రపటాన్ని ఆవిష్కరించి గ్రామపురవీధుల్లో ఊరేగించారు. ఉరవకొండ కళ్లీమఠం గురువులు, హంపీ, కర్ణాటకలోని వివిధ మతాల గురువులు, వేదపండితులు, సమీప రూపనగుడి, ఉరవకొండ, పాల్తూరు, బొల్లనగుడ్డం, గోవిందవాడ, కందేపల్లి తదితర గ్రామాల నుంచి అనేక మంది భక్తులు, ప్రజాప్రతినిధులు తరలివచ్చారు. సర్పంచ్ లక్ష్మీ, ఎంపీటీసీ గోపాల్, టీడీపీ నాయకులు, గ్రామపెద్దలు రథోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమాలు, ప్రసాద వినియోగాలు నిర్వహించారు. రథోత్సవంకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసు సిబ్బంది తగిన బందోబస్తు నిర్వహించారు.

ఉత్తమ అవార్డు గ్రహీతలకు సన్మానం

డీ హీరేహాళ్: ఉత్తమ అవార్డు పొందిన తహసీల్దార్ ఖతీజున్‌కుబ్రా, ఎస్ఐ బీ శేఖర్‌లకు బుధవారం విడివిడిగా సన్మానించారు. తహసీల్దార్‌కు సివిల్ సప్లై అఫీసర్ శ్యామ్, వీఆర్వోలు శ్రీకాంత్, నూర్‌మహమ్మద్, నాగప్ప, ఇలీషా, రఘు, అనిల్, విజయ్, ఆర్ఐ విజయలక్ష్మి పూలమాల వేసి శాలువాలతో సత్కరించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐని టీడీపీ నాయకులు మండల ఉపాధ్యక్షుడు గంగాధర, హనుమంతు, సిబ్బంది శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ సహాయకులు రాజసింహరావ్‌కు ఎంపీడీవో, ఎంపీపీ, సూపరెండెంట్ బాబు, సీనియర్ అసిస్టెంట్ చిక్కన్న, వీఆర్వోలు, టెపిస్టు రవి సన్మానించారు.



తహసీల్దార్, ఎస్ఐలను సన్మానిస్తున్న ఉద్యోగులు, టీడీపీ నాయకులు

ఎనిమిది గంటల పని కల్పించి రెగ్యులరైజ్ చేయాలి

రాయదుర్గం : తపాలా ఉద్యోగుల్లోని జీడీఎస్‌లకు ఎనిమిది గంటల పని కల్పించి రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ప్రధాన తపాలా కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో జీడీఎస్ కమిటీ రిపోర్ట్‌ను త్వరగా అమలు చేయాలని కోరారు. ఢిల్లీ క్యాట్ ప్రిన్సిపాల్ బెంచ్, మద్రాస్ క్యాట్ బెంచ్ తీర్పుల ప్రకారం జీడీఎస్‌లకు పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామీణ డాక్ సేవక్ సంఘం నాయకులు చిరంజీవి, జలంధర్, నాగభూషణం, ఈశ్వరరెడ్డి, గిరప్ప పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న జీడీఎస్ ఉద్యోగులు

స్థల వివాదం పరిష్కారం

గుమ్మఘట్ట : మారెంపల్లి గ్రామంలో సర్పంచ్ లక్ష్మీదేవికి చెందిన స్థల వివాదం రెండేళ్లుగా కొనసాగుతోంది. గ్రామానికి చెందిన హనుమంతరెడ్డి సర్పంచ్ ఇంటి పక్కన ఉన్న స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తుండగా సర్పంచ్, భర్త వెంకటేశులు పలుమార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తూ వచ్చారు. రెండు నెలల క్రితం ఆర్డీవో రామారావు, తహసీల్దార్ అఫ్జల్‌ఖాన్ గ్రామాన్ని సందర్శించి వివాదాస్పద స్థలాన్ని పరిశీలించి ఆ స్థలంలో సీసీ రోడ్డు ఏర్పాటు చేయాల్సిందిగా ఎంపీపీ పాలయ్యను ఆదేశించారు. అయినప్పటికీ రెండు రోజుల క్రితం గ్రామంలో హనుమంతరెడ్డి సర్పంచ్ ఇంటి పక్కన ఉన్న స్థలంలో మరుగుదొడ్డి నిర్మించేందుకు ప్రయత్నిస్తుండగా మరోసారి సర్పంచ్ బుధవారం అధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన తహసీల్దార్, ఎంపీడీవో మునెయ్య, ఎంపీపీ పాలయ్య, ఆర్ఐ రఘు, పంచాయతీ కార్యదర్శి కొల్లప్పమారెంపల్లి గ్రామాన్ని సందర్శించి వివాదాస్పద స్థలంలో నిర్మిస్తున్న మరుగుదొడ్డి నిర్మాణాన్ని అడ్డుకున్నారు.

యువజనోత్సవ పోటీలకు దరఖాస్తుల ఆహ్వానం

గుమ్మఘట్ట : కళ్యాణదుర్గం డివిజన్ పరిధిలో నిర్వహించే యువజన సంక్షేమ పోటీలకు ఆసక్తి కలిగిన యువతీయువకులు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ అఫ్జల్‌ఖాన్ కోరారు. శాస్త్రీయ సంగీతం, నృత్యాలు, వాయిద్య పరికరాలు, వక్తృత్వం, జానపద గీతం, జానపద నృత్యం, తదితర అంశాలలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 15 నుంచి 29 సంవత్సరాల వయస్సున్న యువతీ యువకులు తమ పేరు, చిరునామా, వయస్సు, విద్యార్హతలతో కూడిన దరఖాస్తు ఫారమ్‌ను ఆయా కళాశాలల ప్రిన్సిపాల్‌కు గానీ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్‌కు గానీ అందజేయాలన్నారు. 18వ తేదీన కళ్యాణదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోటీలు ఉంటాయన్నారు.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్ / ఆర్బిట్రేటర్, అనంతపురము
డి.ఆర్.ఏ. 208/2016

మెస్సర్స్ శ్రీరామ్ చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, రాయదుర్గం బ్రాంచ్ ---- డిస్‌పూటెంట్
వర్సెస్
ఎం.రామ్మూర్తి మరియు ఇతరులు – అపోనెంట్స్

అపోనెంట్ 1 మరియు 2కి నోటీసు

1. ఎం.రామ్మూర్తి తండ్రి ఎం.సిద్దప్ప వయస్సు 28 సం॥లు వ్యాపారం నివాసం డోర్ నెం. 7-1-60/1, రాయదుర్గం గ్రామం మరియు మండలం, అనంతపురం జిల్లా
2. ఎన్.రామాంజనేయులు తండ్రి ఎన్.బసప్ప, ఉద్యోగి డబ్ల్యూ.ఎం.ఓ.ఎస్.డి./ఉరవకొండ, కళ్యాణదుర్గం డివిజన్, అనంతపురం జిల్లా. నివాసం డోర్ నెం. 15/1/82, రాయదుర్గం టౌన్, అనంతపురం జిల్లా.

డిస్‌పూటెంట్, డిస్‌పూట్ బాకీమొత్తం రూ. 1,30,985/-లు రాబట్టుకొనుటకు గానూ మీపై దాఖలుచేసిన డిస్‌పూట్‌లో 1 మరియు 2కి అపోనెంట్ అయిన మీరు 30-8-2017 తేదీన హాజరు అగుటకు గానూ వాయిదా వున్నది. పైదినం ఉదయం 11.00 గంటలకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ O/o ది జిల్లా రిజిస్ట్రార్, డోర్.నెం. 6-3-134, 1వ అంతస్తు, రామ్‌నగర్, అనంతపురము వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోనంతట డిస్‌పూట్ మీ పరోక్షమున తీర్మానించబడును.

By order of Deputy Registrar of Chits
O/of the District Registrar, Registration and Stamps Dept., D.No. 6-3-134, 1st Floor, Ram Nagar, Ananthapuramu

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్ / ఆర్బిట్రేటర్, అనంతపురము
డి.ఆర్.ఏ. 207/2016

మెస్సర్స్ శ్రీరామ్ చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, రాయదుర్గం బ్రాంచ్ ---- డిస్‌పూటెంట్
వర్సెస్
కె.ఆనందకుమార్ మరియు ఇతరులు – అపోనెంట్స్

అపోనెంట్ 1,2 మరియు 3కి నోటీసు

1. కె.ఆనందకుమార్ తండ్రి డి.కె.లక్ష్మయ్యశెట్టి, వయస్సు 48 సం॥లు, వ్యాపారం, నివాసం డోర్ నెం. 16, మున్సిపల్ కాంప్లెక్స్, రాయదుర్గం టౌన్, అనంతపురం జిల్లా
2. వై.వెంకటరవీంద్ర తండ్రి వై.వెంకటరమణ వయస్సు 47 సం॥లు, ఉద్యోగి శానిటరీ ఇన్‌స్పెక్టర్, మున్సిపల్ ఆఫీస్, రాయదుర్గం టౌన్. నివాసం డోర్ నెం. 10-2-200/3, వడ్డే కాలనీ, రాయదుర్గం టౌన్, అనంతపురం జిల్లా.
3. జి.మోహన్ తండ్రి జి.ఆదినారాయణ వయస్సు 49 సం॥లు ఉద్యోగి టౌన్ ప్రాజెక్ట్ ఆఫీసర్, గ్రేడ్-II, మున్సిపల్ ఆఫీస్, రాయదుర్గం టౌన్.నివాసం డోర్ నెం. 17-1217-ఎ22, వార్డు నెం.17, గుంతకల్లు.

డిస్‌పూటెంట్, డిస్‌పూట్ బాకీమొత్తం రూ. 66,291/-లు రాబట్టుకొనుటకు గానూ మీపై దాఖలుచేసిన డిస్‌పూట్‌లో 1,2 మరియు 3కి అపోనెంట్ అయిన మీరు 30-8-2017 తేదీన హాజరు అగుటకు గానూ వాయిదా వున్నది. పైదినం ఉదయం 11.00 గంటలకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ O/o ది జిల్లా రిజిస్ట్రార్, డోర్.నెం. 6-3-134, 1వ అంతస్తు, రామ్‌నగర్, అనంతపురము వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోనంతట డిస్‌పూట్ మీ పరోక్షమున తీర్మానించబడును.

By order of Deputy Registrar of Chits
O/of the District Registrar, Registration and Stamps Dept., D.No. 6-3-134, 1st Floor, Ram Nagar, Ananthapuramu

ఏబీసీడబ్ల్యూఓ పుల్లన్నపై

సస్పెన్షన్ వేటు

అనంతపురం సెంట్రల్: జిల్లాలో వెనుకబడిన తరగతుల సహాయసంక్షేమ శాఖాధికారి పుల్లన్నపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు బుధవారం ఆశాఖ డైరెక్టర్ హర్షవర్ధన్ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. విధి నిర్వహణలో అలసత్వం వహించడం, బయోమెట్రిక్ హాజరు నమోదులో తగిన జాగ్రత్తలు చేపట్టకపోవడంపై సంబంధిత అధికారుల నుంచి ఫిర్యాదులు వెళ్లడంతో పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి సస్పెండ్ చేసినట్లు తెలిసింది. ప్రస్తుతం పుల్లన్న ధర్మవరం ఏబీసీడబ్ల్యూఓగా పనిచేస్తున్నారు. పుల్లన్నపై సస్పెన్షన్ వేటుతో ఆ శాఖ సిబ్బందిలో వణుకు మొదలైంది. ఈ శాఖలో విధుల నిర్వహణ విషయం పక్కన పెడితే.. అవినీతి తిమింగలాలు ఎక్కువగా ఉన్నట్లు తెలిసింది. ఇలాంటి వారిపై డైరెక్టర్‌కు ఫిర్యాదులు వెళ్లినట్లు తెలిసింది. దీంతో తరువాత వేటు ఎవరిపై పడుతుందోననే చర్చ జరుగుతోంది.

నేడు ఏపీ వీఆర్ఏల

సంఘం సమావేశం

అనంతపురం కలెక్టరేట్: కలెక్టరేట్ ఎదురుగా గల గ్రామసేవకుల కార్యాలయంలో గురువారం ఏపీ వీఆర్ఏల సంఘ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, గౌరవాధ్యక్షుడు వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెద్దన్న, ప్రధాన కార్యదర్శి బాలకాశీ ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరవుతారన్నారు.

నేటి నుంచి గ్రూప్-1

మెయిన్స్ పరీక్షలు

అనంతపురం కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో గురువారం నుంచి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈనెల 28వ తేదీ వరకు అవి కొనసాగనున్నాయి. జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్‌బీఎన్ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లోని రెండు కేంద్రాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్షలు జరుగుతాయి. గురువారం జనరల్ ఇంగ్లీష్, 19న పేపర్-1, 21న పేపర్-2, 23న పేపర్-3, 26న పేపర్-4, 28న పేపర్-5 పరీక్షలు నిర్వహించనున్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్ తీసుకురావాలని కలెక్టర్ వీరపాండ్యన్ సూచించారు. బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ మాత్రమే వినియోగించాలన్నారు. వెరిఫికేషన్ కోసం పాస్ పోర్టు, పాన్‌కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, ప్రభుత్వ ఉద్యోగి ఐడీ, డ్రైవింగ్ లైసెన్సులలో ఏదో ఒకటి తీసుకురావాలన్నారు.

ఘనంగా శ్రీహరి కళ్యాణోత్సవం

కదిరిటౌన్: ప్రహ్లాద సమేత స్వయంభువుగా వెలసిన శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్రీదేవీభూదేవీ సమేతంగా వసంత వల్లభుడైన స్వామివారికి ప్రత్యేక ఆర్జిత కల్యాణోత్సవం నిర్వహించారు. శ్రావణమాసంలో సోమవారం నుంచి శుక్రవారం వరకు కల్యాణోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే హోమాలు నిర్వహించి, స్వామి వారికి కల్యాణోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ పచ్చిపులుసు నరేంద్రబాబు, ఆలయ ఈఓ వెంకటేశ్వరరెడ్డి, పాలక వర్గ సభ్యులు మోపూరిశెట్టి చంద్రశేఖర్, నాగరాజు, రఘునాథరెడ్డి, హనుమంతు, కోనేనాగరాజు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్లు

అనంత డిపో మూసివేతకు అధికారుల యత్నాలు

ఈయూ ప్రాంతీయ సంయుక్త కార్యదర్శి కొండయ్య

డిపో ఎదుట ధర్నా

అనంతపురం సప్తగిరిసర్కిల్: అధికారుల నిర్ణయాలు అనంతపురం డిపోను మూసివేయడానికేనన్నట్లున్నాయని ఎంప్లాయీస్ యూనియన్ (ఈయూ) ప్రాంతీయసంయుక్త కార్యదర్శి కొండయ్య పేర్కొన్నారు. అధికారుల నిర్ణయాలకు వ్యతిరేకంగా ఈయూ డిపో కార్యదర్శి రవీంద్ర అధ్యక్షతన అనంతపురం డిపో ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ అధికారుల ఏకపక్ష నిర్ణయాలతో ఇటు కార్మికులు.. అటు సంస్థ నష్టపోతున్నట్లు పేర్కొన్నారు. సర్వీసులు కుదించి నష్టాలు తగ్గించాలని చూస్తున్నారన్నారు. ఈ ప్రయత్నాల వల్ల డిపో మరింత నష్టాల్లోకి వెళుతోందన్నారు. తక్షణమే ఆ చర్యలను ఉపసంహరించుకోవాలన్నారు. ఎక్సెస్ స్టాఫ్ పేరుతో ఇతర డిపోలకు డ్రైవర్లు, కండక్టర్లను బదిలీ చేయడాన్ని నిలిపివేయాలన్నారు. కేఎంపీఎల్ పేరుతో డ్రైవర్లను వేధించడం మానుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిపో డిప్యూటీ చైర్మన్, సెక్రటరీ హనుమంతు, ఎస్‌హెచ్ఆర్ ఖాన్, గ్యారేజీ కార్యదర్శి పీఎన్ కుమార్, ముత్యాలన్న, గోవిందు, జీ వెంకటేశులు, రత్నం, ఎస్ఎం వలి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రాంతీయ సం యుక్త కార్యదర్శి

ఈడిగ ఫెడరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్ కేటాయించాలి

అఖిల భారత గౌడ సంఘం

నేతల డిమాండ్

అనంతపురం సప్తగిరిసర్కిల్: రాష్ట్రంలో ఈడిగ ఫెడరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్ కేటాయించాలని అఖిలభారత గౌడ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని తమ సంఘం కార్యాలయంలో బుధవారం గౌతు లచ్చన్న 108వ జయంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, రాష్ట్ర కార్యదర్శి రమేష్‌గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఈడిగల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసి రూ. 1000 కోట్ల బడ్జెట్ కేటాయించాలన్నారు. అలాగే కరువుకు నిలయమైన జిల్లాలోని ఈడిగలకు రూ. 100 కోట్లు కేటాయించాలన్నారు. లేనిపక్షంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా, గౌతు లచ్చన్న ఆశయ సాధన కోసం పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రామ్మోహన్‌గౌడ్, నాయకులు శ్రీకాంత్‌గౌడ్, శ్రీరాములు, గోపాల్, నవీన్, రవి, నాగభూషణం, భవాని, ప్రభాకర్ పాల్గొన్నారు.



గౌతు లచ్చన్నకు నివాళులర్పిస్తున్న నాయకులు

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి : జేసీ దివాకర్‌రెడ్డి

పెనుకొండ టౌన్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి పేర్కొన్నారు. పెనుకొండలో ఓ వివాహ వేడుకకు బుధవారం హాజరైన జేసీ తన మిత్రుడు శ్యామ్‌ప్రసాద్ ఇంటిలో ఉండగా స్థానిక పార్టీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా వారు పెనుకొండలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయనకు వివరించారు. త్వరలో జరిగే కేంద్ర మంత్రివర్గ విస్తరణలో జేసీకి చోటు లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. దీనికి ఆయన స్పందిస్తూ మంత్రి పదవి వచ్చినా, రాకపోయినా చంద్రబాబు ఆధ్వర్యంలో ముందుకెళుతూ.. వచ్చే ఎన్నికల్లో మరిన్ని సీట్లు సాధించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అశ్వత్థనారాయణ, వైఎన్ కుమారస్వామి, పూల శ్రీనివాసులు పాల్గొన్నారు.



ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డితో టీడీపీ నాయకులు

సినిమా గ్రేడ్

అనంతపురం

గంగ	: లై
గౌరి	: ఫిదా
గాయత్రి	: నేనే రాజు నేనే మంత్రి
గౌతమి	: గౌతమ్‌నంద
త్రివేణి	: జయ జానకి నాయక
తరంగిణి	: నక్షత్రం
తేజస్వినీ	: టాయ్‌లెట్
శాంతి	: నేనే రాజు నేనే మంత్రి
సుధ	: లై
స్వప్న	: టక్కర్ ఫంచ్
శ్రీవెంకటేశ్వర	: జయ జానకి నాయక
నీలిమా:	రారండోయ్.. వేడుకచూద్దాం...

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారు. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతముల నుంచి ఆహ్లాదకరమైన సమాచారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక పరమైన లక్ష్యాలు సాధిస్తారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం.

మిథునరాశి: (మే21-జూన్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు ఫలిస్తాయి. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. రాజకీయ, సినీరంగాల వారికి ప్రోత్సాహకరం. శుభవార్త అందుకుంటారు. రవాణా, బోధన రంగాల వారికి అనుకూలం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దూరప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. పెట్టుబడుల విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పూర్తిచేస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మిత్రులు, బంధువులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు పూర్తవుతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. మెడికల్ క్లెయిములు పరిష్కారం అవుతాయి.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. నూతన భాగస్వామ్యాలు లాభిస్తాయి. జనసంబంధాలు విస్తరిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వైద్య, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి అనుకూల సమయం. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): డిపాజిట్లపై మంచి ప్రతిఫలాలు అందుకుంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. బ్యాంకుల, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బదిలీలు, మార్పులకు అనుకూలం. హోటల్, రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి పోత్సాహకరం. సేవల రంగాల వారు సత్ఫలితాలు సాధిస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

-విజయాళ్ళ బిందుమాధవ శర్మ

సూక్తి

ఎంత గొప్ప స్థానానికి చేరినా సరే విద్యార్థిగానే ఉండు. అది నిన్ను మరింత ఉన్నత స్థానానికి తీసుకెళుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణ

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మీ ఇంట్లో దొంగలు పడ్డారట కదా నిజమేనా!

వెంగళప్ప : అవును

టీచర్ : వాళ్లను చూసి నువ్వు భయంతో దాక్కున్నావట కదా.

వెంగళప్ప : నేను భయంతో దాక్కోలేదు.

టీచర్ : మరి!

వెంగళప్ప : మా ఇంట్లో విలువైన వస్తువులు ఏమీ లేకపోవడం మూలంగా దొంగలకు ముఖం చూపించడానికి సిగ్గేసింది.

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియంల ▸ ....
2. ప్రయంళ ▸ ....
3. నయంన ▸ ....

- పత్తిపాక అంకిత, కోరుట్ల

కొంటె ప్రశ్న

సముద్రం మధ్యలో ఏముంటుంది?

చుక్కలు కలపండి





10,000 ఆమ్లెట్ ఫెస్టివల్

ఇంట్లో ఆమ్లెట్ రుచి చూడటం అందరూ చేసేదే. హోటల్‌కెళ్తే డబల్ ఎగ్ ఆమ్లెట్‌ను ఆర్డర్ చేస్తాం. కానీ ఏకంగా పది వేల కోడిగుడ్లతో ఆమ్లెట్ వేయడం ఎక్కడైనా చూశారా? బెల్జియంలోని మాల్‌మెడి పట్టణంలో నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవంలో అలా ఆమ్లెట్ వేశారు. కోడిగుడ్లలో ఫిప్రోనిల్ అనే విషపదార్థం ఉందంటూ వార్తలు రావడంతో ఆ భయాన్ని పోగొట్టేందుకు ఈ ఆమ్లెట్ ఉత్సవాన్ని నిర్వహించారు.

రోజూ గుడ్డు తినండి. ఆరోగ్యంగా ఉండండి అని టీవీల్లో చూస్తుంటాం. డాక్టర్లు సైతం కోడిగుడ్డు ఆరోగ్యానికి మంచిదని చెబుతుంటారు. అయితే యూరప్ దేశాల్లో నిర్వహించిన తనిఖీల్లో కోడిగుడ్లలో ప్రమాదకరమైన ఫిప్రోనిల్ అనే ఇన్‌సెక్టిసైడ్(పురుగులను చంపే రసాయన పదార్థం) ఉన్నట్లు తేలిందని వార్తలు వెలువడ్డాయి. యూరోపియన్ యూనియన్ ఫుడ్ సేఫ్టీ అలర్ట్ సిస్టమ్ ఈ విషయాన్ని ధృవీకరించింది. బెల్జియంతో పాటు నెదర్లాండ్, జర్మనీ వంటి దాదాపు 18 దేశాల్లో ఈ రకమైన రసాయనం ఉన్న గుడ్లు ఉన్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఇది ఆ నోట ఈ నోట జనాల్లోకి పాకిపోయింది. దాంతో ప్రజలు గుడ్లు తినడం మానేశారు. అయితే యూరప్ దేశాల్లో ఉత్పత్తి



అయ్యే గుడ్లతో ఎలాంటి ప్రమాదం లేదని, హాంకాంగ్ నుంచి కల్తీ గుడ్లు వచ్చి చేరాయని వ్యాపార వర్గాలు అంటున్నాయి. అయితే అప్పటికే జరగరాని నష్టం జరిగిపోయింది. ప్రజలు కొన్ని లక్షల గుడ్లను నాశనం చేశారు. ఫిప్రోనిల్ ఉండే అవకాశం ఉన్న గుడ్లన్నింటినీ సూపర్‌మార్కెట్లలో నుంచి తొలగించారు. ఈ దెబ్బకు దాదాపు 180 పౌల్ట్రీ పరిశ్రమలు మూతపడ్డాయి.

ఆమ్లెట్ ఫెస్టివల్‌తో మళ్లీ కళకళ

ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించేందుకు ఆమ్లెట్ ఫెస్టివల్‌ను వేదికగా చేసుకోవాలని నిర్ణయించాయి వ్యాపార వర్గాలు. ఆమ్లెట్ ఫెస్టివల్ నిర్వహించడం ఇదే మొదటిసారి కాదు. రెండు దశాబ్దాలుగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 'ఆమ్లెట్ ఫెస్టివల్‌ను 22 ఏళ్లుగా నిర్వహిస్తున్నారు. ఇది సంప్రదాయంగా వస్తోంది. ఇప్పుడు కోడిగుడ్లతో ప్రమాదం అని భయపడి ఫెస్టివల్ నిర్వహించకుండా ఉండలేం' అని బెల్జియంకు చెందిన ఒక కుటుంబం అభిప్రాయపడింది. నిర్వాహకులు సైతం వెనకంజ వేయకుండా ఆమ్లెట్ ఫెస్టివల్‌ను నిర్వహించారు.

ఆమ్లెట్ ఎలా వేశారంటే...!

ముందుగా నాణ్యమైన గుడ్లను వ్యాపారస్తుల నుంచి, సరఫరాదారుల దగ్గర నుంచి సేకరించారు. పట్టణంలోని సెంటర్‌లో కట్టెల పొయ్యి ఏర్పాటు చేశారు. 4 మీటర్ల వైశాల్యం ఉన్న ప్యాన్ పెట్టారు. అందులో కోడిగుడ్లను కొడుతూ బాగా కలియబెట్టారు. తరువాత ఆమ్లెట్‌లుగా వేస్తూ ఫెస్టివల్‌కు వచ్చిన వారందరికీ పంచారు. 'మా స్థానిక ఉత్పత్తులపై, మా సరఫరాదారులపై మాకు పూర్తి నమ్మకం ఉంది. మేం నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవానికి ఇంత మంది హాజరుకావడం కూడా ఆనందంగా ఉంది. ప్రజల్లో కొంత భయం మాట ఉన్న నిజం, అయితే ఇక్కడికి వచ్చిన వారి సంఖ్యను చూస్తే ముందున్నవి మంచి రోజులేనని అనిపిస్తోంది' అని కార్యక్రమానికి గ్రాండ్‌మాస్టర్‌గా పనిచేసిన గిల్లిస్ అన్నారు. గతంలోనూ బెల్జియంలో ఇలాంటి రూమర్ వ్యాపించింది. చికెన్, గుడ్లలో కార్సినోజన్‌గా పిలిచే డైఆక్సిన్ అనే విషపదార్థం ఉన్నట్లు వార్తలు వెలువడ్డాయి. అప్పటి నుంచి ఏటా ఫెస్టివల్‌ను నిర్వహిస్తూ వస్తున్నారు.

టంగ్‌ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

రంగులు వేయండి



దారి కనుక్కోండి



జవాబులు

జంతర్‌మంతర్ : 1. విలయం 2. ప్రళయం 3. నయనం

జంబ్లింగ్ వర్డ్స్ : 1.FOUR 2.GEAR 3.WEAR

కొంటె ప్రశ్న : 'ద్ర' అక్షరం.

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. UORF ▸ ....
2. RAGE ▸ ....
3. RWEA ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

ఆక్టోపస్ అదరహో



ఆపరేషన్‌లో శత్రువుల కదలికలను గుర్తించడం కీలకం. ఈ 'స్పాటర్'తో వారి కదలికలను గుర్తిస్తూ.. స్పాట్‌లో తమ కమెండోలకు వైర్‌లెస్‌లో ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తారు.



ఇవి పిల్లల బొమ్మలు కాదు. శత్రు స్థావరాల్లోకి వెళ్లి అక్కడి రహస్యాలు పసిగట్టే ఫైబర్ ఆప్టికల్ స్కోప్ నిఘా పరికరాలు.

• తూనీగ.. తూనీగ



తూనీగలా రయ్యమని దూసుకుపోతుంది. వ్యూహాత్మక ప్రాంతాలను చిత్రీకరిస్తుంది.

• గురి తప్పదు



ఆక్టోపస్ వద్ద ఉన్న స్నిపర్ రైఫిల్‌ను పరిశీలిస్తున్న సీఎం. పక్కనే... ఆక్టోపస్ దళపతి సురేంద్ర బాబు. దీనికి అమర్చిన బైనాక్యులర్ కిలోమీటరు దూరంలోని లక్ష్యాన్ని కూడా చూపిస్తుంది.



ఇది బాంబులను నిర్వీర్యం చేసే సిబ్బంది వాడే అత్యాధునిక సూట్. దీని బరువు 28 కిలోలు. దీనిని అరగంటకు మించి ధరించడం దాదాపు అసాధ్యం.

• పట్టిందంటే ఫట్



ఈ జాగిలాలు వెరీ స్పెషల్. ఉగ్రవాదులపై విరుచుకుపడతాయి. పైగా... ఆయుధం పట్టుకున్న చేతినే తొలుత పట్టుకుంటాయి.

ఉగ్రవాదుల ఏరివేతలో ప్రత్యేక శిక్షణ పొందిన 'ఆక్టోపస్' సిబ్బంది వీరు. బుధవారం మంగళగిరిలో ఏపీ పోలీస్ ప్రధాన కార్యాలయం ప్రారంభం సందర్భంగా తాము వాడే అత్యాధునిక ఆయుధాలను, పలు విన్యాసాలను ప్రదర్శించారు. ఆక్టోపస్ చీఫ్ సురేంద్ర బాబు వాటి గురించి సీఎంకు వివరించారు.

• ఎటైనా ఢమఢమ్!



ఏ రైఫిల్ అయినా... సూటిగా ఉన్న టార్గెట్‌నే హిట్ చేస్తుంది. ఈ 'కార్నర్ షూట్' మోడల్‌తో ఆయుధంతో అటూ ఇటూ ఉన్న లక్ష్యాలనూ ఛేదించవచ్చు



ఆధునిక ఆయుధాలతో ఆక్టోపస్ బలగాలు చేస్తున్న విన్యాసాలు ఇవి.

ఉరవకొండలో వర్షం



బూదగవి మరువ ప్రవహిస్తున్న దృశ్యం

ఉరవకొండ: ఉరవకొండలో మంగళవారం రాత్రి వర్షం కురిసింది. 10 మిమీ వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. వర్షాభావంతో ఎండిపోతున్న పంటలకు నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు ఊరటనిచ్చాయి. ప్యాపిలి పరిసర ప్రాంతాల్లో వర్షాలు పడడంతో చాబాల, వెలుగొండ రహదారిలోని వంకలు ఉధృతంగా ప్రవహించాయి. భారీగా వర్షపు నీరు బూదగవి చెరువులోకి చేరడంతో జలకళ సంతరించుకుంది.

గోవిందవాడలో...



మునిగిన పత్తి పంట

బొమ్మనహాళ్: రెండు నెలలుగా రైతులను ఊరిస్తున్న వరుణుడు ఎట్టకేలకు కరుణించాడు. బొమ్మనహాళ్ మండలంలోని గోవిందవాడ, సింగేపల్లి, బొల్లనగుడ్డం, కళ్లహోళ గ్రామాల్లో బుధవారం తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. 66 మి.మీ. వర్షం కురిసినట్లు అధికారులు తెలిపారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురవడంతో వేదావతి-హగరి వద్ద నీటి ప్రవాహం చూసి రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రాయలసీమలో ఫ్యాక్షన్‌కు...

బాబు, జగన్ తిరిగి విషబీజాలు

నంద్యాల ప్రచారంలో సభ్యసమాజం సిగ్గుపడేలా మాట్లాడుతున్నారు

ఏపీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి

అనంతపురం సెంట్రల్: 'రాయలసీమలో ఫ్యాక్షన్ ముగిసిన అధ్యాయం... దశాబ్దం క్రితం అక్కడక్కడా ఫ్యాక్షన్ ఉండేది. అలాంటిది ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ప్రతిపక్ష నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి విషబీజాలు నాటుతున్నారు' అని ఏపీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి విమర్శించారు. స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు కోటా సత్యంతో కలిసి బు ధవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నంద్యాల ఉపఎన్నికల ప్రచారంలో అధికార, ప్రతిపక్ష నాయకులు మాట్లాడే తీరు సభ్యసమాజం సిగ్గుపడేలా ఉందన్నారు. ప్రజలను తప్పుదోవ ప ట్టించేలా ప్రసంగాలు చేయడం సరికాదన్నారు. వా స్తవాలు మాట్లాడాలని సూ చించారు. ప్రధానమం త్రి నరేంద్రమోదీ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం దారుణంగా ఉందన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం గోరఖ్‌పూర్‌లోని వైద్యశాలలో ఆక్సిజన్ అందక 70 మంది చిన్నారులు మరణిస్తే ఆ విషయమే ప్రధాని ప్రస్తావించకపోవడం దారుణమన్నారు. అలాగే రిజర్వు బ్యాంకు నుంచి ఎంత సొమ్ము వచ్చింది?, ఎంత నల్ల డబ్బు స్వాధీనం చేసుకున్నారనే వివరా లే చెప్పలేదన్నారు. సినిమా డైలాగులు చెప్పి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. అదేతరహాలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా ఎన్నికల హా మీల గురించి గానీ.. కేంద్రం నుంచి నిధులు సాధించడం గురించి గానీ.. చెప్పకుండా.. పోలవరం తన కల అంటున్నారన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్న 9 సంవత్సరాల్లో ఒక అడ్మినిస్ట్రేషన్ ఆమోదం అయి నా ఇవ్వగలిగారా అని ప్రశ్నించారు. అనుమతులన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చినవేనన్నారు. అలాంటిది శ్రద్ధపెట్టి పనిచేయకుండా కేంద్రం చేయాల్సిన పని కూడా రాష్ట్ర పరిధికి తెచ్చి కాలయాపన చేయడం తగదన్నారు. 'పురుషోత్తమపట్నం అంటారు. పట్టిసీమ అంటారు... అవి కూడా ప్రాజెక్టులేనా?' అని ప్రశ్నించారు. నిరుద్యోగభృతి దసరాకు ఇస్తామంటున్నారని, అసలు జాబితా తయారు చేశారా అని ప్రశ్నించారు. అలాంటప్పుడు ఎలా అమలు చేస్తారన్నారు. ఉపఎన్నికల్లో ఇరు పార్టీలకూ ఓటమి భయం పట్టుకుందని, ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి ఇన్ని అబద్ధాలు అవసరమా అని ప్రశ్నించారు. శత్రుత్వం ఉన్నా ఇద్దరు సీఎంలు కలిసి మాట్లాడతారని, రాష్ట్ర ప్రయోజనాల కోసం అధికార పార్టీ, ప్రతిపక్షం ఇతర పార్టీలతో ఎందుకు చర్చలు జరపడం లేదని ప్రశ్నించారు. అన్ని రాజకీయ పార్టీలనూ ప్రధాని వద్దకు ఎప్పుడు తీసుకెళతారో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 24 గంటల్లో ప్రకటించాలన్నారు. ఆయన స్పందించకపోతే 48 గంట ల్లో ప్రతిపక్ష నాయకుడు జగన్ అయినా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలా ప్రకటించిన వారికే ప్రజలను ఓటు అడిగే హక్కు ఉంటుందన్నారు. ప్రజలకు న్యాయం జరిగేలా ఇద్దరూ హుందాగా వ్యవహరించాలన్నారు. సమావేశంలో నాయకులు నాగరాజురెడ్డి, రమణ, నాగరాజు, శంకర్, వాసు, కొం డారెడ్డి తదితరులు పా ల్గొన్నారు.



మాట్లాడుతున్న రఘువీరారెడ్డి

లెక్చరర్ సుబ్బయ్య మృతికి సంతాపం

అనంతపురం అర్బన్: ఎకనామిక్స్ లెక్చరర్ సుబ్బయ్య ఆకస్మిక మృతి బాధాకరమని కొత్తూరు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశులు తెలిపారు. ఆయన రెండ్రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో బుధవారం కళాశాలలో సంతాప సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్, అధ్యాపకులు మాట్లాడుతూ సుబ్బయ్య సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుబ్బారెడ్డి, లెక్చరర్స్ రంగరాజు, లక్ష్మయ్య, రవిశంకర్, నాగభూషణ, క్రిష్ణమూర్తి, విజయలక్ష్మి, మహాలక్ష్మిదేవి పాల్గొన్నారు.

ఈడిగల ఆరాధ్య దైవం సర్దార్ గౌతు లచ్చన్న

అనంతపురం ప్రెస్‌క్లబ్: గౌడ, ఈడిగ కులాల సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్రస్థాయిలో సంఘాన్ని స్థాపించి, నిరంతరం వారిని చైతన్యపరుస్తూ ఉద్యమాలు, పోరాటాలు చేసిన గొప్ప వ్యక్తి ఈడిగల ఆరాధ్య దైవం, స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతులచ్చన్న అని గౌడ, ఈడిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్ గౌడ్ కొనియాడారు. బుధవారం సర్దార్ గౌతులచ్చన్న 109వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబంలో పుట్టి అంచలంచెలుగా ఎదిగి మంత్రిగా పనిచేశాడన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీ పిలుపు మేరకు ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని దేశ స్వాతంత్ర్యానికై పోరాడారన్నారు. ఇలాంటి మహనీయుడు విగ్రహం వచ్చే జయంతికి ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనంతరం నేషనల్ హైవే పక్కన్న ఉన్న వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీనివాసులు, నాగరాజు, వెంకటేష్‌గౌడ్, వెంకటేశులు, హరిప్రసాద్, బలరాముడు, విజయ్‌కుమార్, సురేష్, మల్లికార్జున, నారాయణస్వామి, ఆదినారాయణ పాల్గొన్నారు.

'చలో తిరుపతిని జయప్రదం చేయండి'

అనంతపురం సప్తగిరిసర్కిల్: విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగుల డిమాండ్ల సాధన కోసం ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగుల ఐక్యకార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో తిరుపతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ కమిటీ నాయకులు నాగార్జున,రవికుమార్‌నాయక్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 18న తిరుపతిలోని తుడా ఆఫీసు పక్కనున్న ఇందిరమ్మ మైదానంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశామన్నారు.

20న అఖిలగాండ్ల శంఖారావ సభ

అనంతపురం ప్రెస్‌క్లబ్: ఈ నెల 20వ తేదీన ఆంధ్రప్రదేశ్ అఖిలగాండ్ల తెలికుల యువజన సంఘం ఆధ్వర్యంలో విజయవాడలో అఖిలగాండ్ల శంఖారావసభ నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం నాయకులు గాండ్ల నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యలు పరిష్కారం అభివృద్ధికై ఈ నెల 20న విజయవాడలోని గవర్నపేటలో మెడికల్ అసోసియేషన్ ఫంక్షన్‌హాల్లో నిర్వహిస్తున్న అఖిలగాండ్ల శంఖారావసభకు అఖిలగాండ్ల తెలికుల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నేడు ఏపీయూడబ్ల్యూజే వజ్రోత్సవ కార్యక్రమం

అనంతపురం ప్రెస్‌క్లబ్: ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) సంఘాన్ని స్థాపించి 60 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 'మీడియా స్వేచ్ఛ పరిరక్షణ' పేరుతో వజ్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మచ్చా రామలింగారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురువారం ఉదయం 10.30 గంటలకు స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమానికి జర్నలిస్టులందరూ పాల్గొని ఐక్యతను చాటాలన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై కేసులు

అనంతపురం జిల్లాపరిషత్తు: మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 13 మందిపై ట్రాఫిక్ పోలీసులు కేసునమోదు చేశారు. మంగళవారం రాత్రి వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు అందులో భాగంగా మద్యంతాగి వాహనాలు నడుపుతున్న 13 మందిపై కేసు నమోదుచేసి కోర్టు ఎదుట హాజరుపరిచారు. వారికి ఒక్కొక్కరికి రూ. 2000 చొప్పున న్యాయమూర్తి జరిమాన విధించారు.

వేర్వురు ప్రమాదాల్లో ముగ్గురికి గాయాలు

అనంతపురం జిల్లా పరిషత్తు : నగర పరిధిలో బుధవారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాలలో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. ఆత్మకూరు మండలం సనప గ్రామానికి చెందిన పోతన్న టీవీఎస్ మోపెడ్‌పై బుధవారం నగరానికి వచ్చాడు. బైపాస్‌లో బైక్ ఢీ కొనడంతో కిందపడిన పోతన్నకు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కొవ్వూరునగర్‌కు చెందిన కుళ్లాయప్ప బుధవారం బైక్‌పై వెళ్తుండగా టవర్ క్లాక్ వద్ద ఆటో ఢీ కొంది. ఈ ఘటనలో కుళ్లాయప్పకు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తపోవనం సమీపంలోని ప్రహ్లాదనగర్‌కు చెందిన నాగేంద్ర కుమారుడు ఐదేళ్ల గౌతమ్ ప్రియాంకనగర్‌లో ఓ ప్రైవేట్ స్కూల్‌లో నర్సరీ చదువుతున్నాడు. స్కూల్ నుంచి బయటలకు వచ్చిన గౌతమ్‌ను ద్విచక్రవాహనం ఢీ కొనడంతో తలకు తీవ్రగాయమైంది. చికిత్స నిమిత్తం ఆ బాలున్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ట్రాఫిక్ పోలీసులు ఈ మూడు ఘటనలపై కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మూడు నెలల నుంచి చెబుతున్నా చేయరా..?

పనితీరు మార్చుకోండి.. వినని వారికి మెమోలు జారీ చేయండి
ఏఈలు, డీఈలపై నగరపాలక కమిషనర్ ఆగ్రహం



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ మూర్తి

అనంతపురం కార్పొరేషన్ : పనులు చేయాలని చెప్పినా...చెవికెక్కకుంటే ఎలా అంటూ కమిషనర్ మూర్తి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు నెలలుగా చెబుతున్నా.. పనులు చేయడంలో నిర్లక్ష్యం చూపడం తగదని, పద్దతి మార్చుకోవాలని ఏఈలు, డీఈలను ఆయన హెచ్చరించారు. అభివృద్ధి పనుల్లో అశ్రద్ధ చూపుతున్న అధికారులకు మెమోలు జారీ చేయాలని ఆయన ఎస్ఈ నాగమోహన్‌ను ఆదేశించారు. బుధవారం కమిషనర్ మూర్తి తన చాంబర్‌లో ఇంజనీరింగ్ విభాగం, ఇతర ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...14వ ఆర్థిక సంఘం పనులు కొన్ని నేటికీ ప్రారంభం కాలేదన్నారు. ఈ పనుల్లో నిర్లక్ష్యం చూపుతున్నారన్నారు. అగ్రిమెంట్ అయినా పనులు జరగడం లేదన్నారు. అదేవిధంగా బుద్ధవిహార్ పార్కు పనులు పూర్తి చేయాలని హెచ్చరించినా... ముందుకు సాగడం లేదన్నారు. తాను వచ్చినప్పటి నుంచి చెబుతున్నా....సదరు కాంట్రాక్టర్ కానీ, అధికారులు కానీ మొండిగా వ్యవహరిస్తున్నారన్నారు. ముఖ్యంగా ఏఈలు, డీఈలు సదరు పార్కు పనుల్లో తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నారన్నారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న ఏఈలు, డీఈలకు మెమోలు జారీ చేయాలని ఆయన ఎస్ఈ నాగమోహన్‌ను ఆదేశించారు. అదేవిధంగా కాలువల్లో పూడిక తీతపనుల్లో అవకతవకలు జరుగుతున్నాయన్నారు. ఎస్ఈ నాగమోహన్, డిప్యూటీ కమిషనర్ సన్యాసిరావు, ఎంహెచ్ఓ ఆదిశేషు, సంబంధిత శానిటరీ ఇన్‌స్పెక్టర్ల ఆయా డివిజన్లకు వెళ్లి సిల్ట్ రిమూవల్ పనులను గుర్తించాలన్నారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సన్యాసిరావు, ఎస్ఈ నాగమోహన్, కార్యదర్శి జ్యోతిలక్ష్మి,ఈఈలు రామ్మోహన్‌రెడ్డి, నారాయణ, డీఈలు పాల్గొన్నారు.

నగరంలో ఫాగింగ్

అనంతపురం కార్పొరేషన్: నగరంలో మలేరియా కేసు గుర్తింపు నేపథ్యంలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులుఫాగింగ్ చేశారు. బుధవారం కమలానగర్‌లోని పలు ప్రాంతాల్లో పాగింగ్ చేశారు. ఇటీవల కమలానగర్‌లో నివాసముంటున్న అనిల్(6)కు మలేరియా వచ్చినట్లు అధికారులు గుర్తించారు. దీంతో కమీషనర్ పీవీవీఎస్ మూర్తి, ఎంహెచ్ఓ ఆదిశేషు ఆదేశాల మేకు ఫాగింగ్ చేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేంద్రబాబు ఆధ్వర్యంలో సుమారు 11 మంది సిబ్బంది ఫాగింగ్ చేశారు. కమలానగర్‌లోని కాలువలు, వీధులు, ఇళ్ల మధ్య, మలేరియా బాధితుడి ఇంటి

జలసిరిలో ప్రభుత్వ ద్వంద్వ వైఖరి : సీపీఐ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జగదీష్

అనంతపురం సెంట్రల్: జలసిరి ప్రకటనలో ప్రభుత్వ ద్వంద్వ వైఖరి తెలిసిపోయిందని సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్ విమర్శించారు. బుధవారం జిల్లా సహాయ కార్యదర్శి జాఫర్‌తో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హంద్రీనీవా నీటి కేటాయింపుల్లో తప్పుడు ప్రకటనలు సరికాదన్నారు. జిల్లాలో 3.5 లక్షల ఎకరాలకు నీళ్లు అందించాల్సిందేనన్నారు. అలాంటిది ఆయకట్టు పరిసర ప్రాంత భూములకు నీళ్లు అందించి చేతులు దులుపుకునే ప్రయత్న జరుగుతోందన్నారు. తప్పుడు ప్రకటనలు మాని ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో హంద్రీనీవా ద్వారా కేవలం 23 వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు ఇస్తామని చెప్పడం బాధాకరమన్నారు. కరువు జిల్లాను దృష్టిలో ఉంచుకుని 3.5 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాల్సిందేనన్నారు. అనంతకు మొండిచేయి చూపి చిత్తూరుకు నీటిని తరలించే ప్రయత్నం సరికాదన్నారు. హంద్రీనీవా కేటాయింపునకు అనుగుణంగా జిల్లాకు సాగునీరు ఇవ్వాల్సిందేనని, లేకపోతే ప్రభుత్వంపై పోరాడతామని హెచ్చరించారు.

శాస్త్రీయ సంగీతం అజరామరం



గాయకుడు విల్సన్ హెరాల్డ్‌ను సత్కరిస్తున్న దృశ్యం

అనంతపురం టౌన్ : శాస్త్రీయ సంగీతం అజరామరమని ఘంటసాల పాటల గాయకుడు విల్సన్ హెరాల్డ్ పేర్కొన్నారు. బుధవారం మొదటిరోడ్డులోని త్యాగరాజ సంగీత గానసభనందు నిర్వహించిన శాస్త్రీయ సంగీత అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ సంగీతాన్ని అభ్యసించాలంటే ఎంతో ఉపాసన చేయాలన్నారు. పాతకాలపు పాటలన్నీ శాస్త్రీయ సంగీతం ఆధారంగా వచ్చినవేనన్నారు. కాలంలో ఎంత మార్పు వచ్చినా శాస్త్రీయ సంగీతానికున్న ప్రాధాన్యం మాత్రం తగ్గదన్నారు. ఘంటసాల పాడిన పలు పాటలను ఆయన పాడి వీక్షకులను అలరించారు. అనంతరం త్యాగరాజ సంగీత గానసభ ఆధ్వర్యంలో విల్సన్ హెరాల్డ్‌ను సత్కరించారు. కార్యక్రమంలో సభ్యులు జ్ఞానేశ్వరరావు, ప్రభావతి, భరత్, శ్రీదేవి పాల్గొన్నారు.

ఘనంగా మాజీ సీఎం 'కోట్ల' జయంతి

అనంతపురం సెంట్రల్: మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి 97వ జయంతి వేడుకలు బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు కోటా సత్యం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి ఏపీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పక్షపాతి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. విద్యార్థి దశనుంచే కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు. దేశ రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్న నాయకుల్లో కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఒకరన్నారు. ఆయనను ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకులు స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు రమణ, నాగరాజారెడ్డి, నాగరాజు, వాసు, కొండారెడ్డి పాల్గొన్నారు.

సమాచార నిక్షిప్తం కోసమే జీఐఎస్

అనంతపురం కార్పొరేషన్ : నగర సమగ్ర సమాచారాన్ని నిక్షిప్తం చేసేందుకు జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సర్వే(జీఐఎస్) నిర్వహిస్తున్నట్లు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మురళి తెలిపారు. బుధవారం ఆయన ఆర్వో లక్ష్మీదేవి, మేనేజర్ విజయ్‌కుమార్‌తో కలసి నగర పాలక సంస్థ కార్యాలయంలో జీఐఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం ఉన్న విస్తీర్ణం, అందులోని భవనాల కొలతలు తీసుకుని, ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. అనంతరం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మురళి మాట్లాడుతూ ఇప్పటికే నగర రోడ్ మ్యాప్‌తోపాటు, కాలువలు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఖాళీ స్థలాలు తదితరాల సమాచారాన్ని సేకరించి, ఆన్‌లైన్‌లో రికార్డు చేశామన్నారు. భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు, అపార్టుమెంట్లు, ఇల్లు వివరాలను సర్వే చేస్తున్నామన్నారు.

నేడు సరళ వచనంలో భగవద్గీత ఆవిష్కరణ

అనంతపురం టౌన్ : స్థానిక అశోక్‌నగర్‌లోని భూపాళం ఫంక్షన్‌హాల్ నందు గురువారం సాయంత్రం 5 గంటలకు సరళ వచనంలో భగవద్గీత అనే గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్నట్లు గొంది అనంతసురేష్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి చిన్మయామిషన్ అనంతపురం జిల్లా ఇన్‌చార్జి ఆత్మవిదానంద సరస్వతి ముఖ్య అతిథిగా హాజరై గ్రంథాన్ని ఆవిష్కరిస్తారన్నారు. అనంతరం భవద్గీత ప్రాశస్త్యంపై సందేశమిస్తారన్నారు.

డయల్ 100 కాల్‌తో ఆగిన బాల్య వివాహం

అనంతపురం జిల్లాపరిషత్తు: డయల్ -100 కాల్‌తో బాల్య వివాహం ఆగింది. కడప జిల్లా కు చెందిన ఓ యువకుడితో నగరానికి చెందిన నాయక్‌నగర్‌లో ఉంటున్న ఓ కుటుంబం మైనర్ బాలికతో వివాహం చేయడానికి నిశ్చయించారు. ఈ విషయంపై డయల్ 100కు సమాచారం అందింది. స్పందించిన టూటౌన్ ఎస్ఐ శివగంగాధర్‌రెడ్డి ఐసీడీఎస్ అధికారులతో కలిసి బుధవారం నాయక్‌నగర్‌కు వెళ్ళారు. బాల్య వివాహాన్ని ఆపివేశారు.. అనంతరం బాలిక తల్లితండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చిపంపారు.

ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

అనంతపురం సప్తగిరిసర్కిల్: రీజియన్‌లోని ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు ఆర్టీసీ ఆర్ఎం చిట్టిబాబును కోరారు. బుధవారం ఆర్ఎం కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన రీజినల్ కమిటీ సభ్యుల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ వెల్ఫేర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రీజినల్ అధ్యక్ష, కార్యదర్శులు రీజినల్ కమిటీ సభ్యులను అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఏవీ రాజు, డిప్యూటీ జనరల్ కార్యదర్శి పీరయ్య, చీఫ్ అడ్వైజర్ ఎం. రమేష్ పరిచయం చేయించారు. ఈ సందర్భంగా రీజియన్‌లో ఉద్యోగులు, కార్మికుల సమస్యలను ఆర్ఎం దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో నాయకులు బాలయేసు, రామాంజనేయులు, వెంకటేశులు, పీ రామాంజనేయులు, బీ రామాంజనేయులు, మురళీనాయక్, నాగన్న, రామాంజనేయులు, ఎంవీ రాముడు, తిరుమలేష్, గురుస్వామి, పెద్దన్న పాల్గొన్నారు.



ఆర్ఎం చిట్టిబాబుకు పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న నాయకులు

నేడు జిల్లా కరువుపై సదస్సు

అనంతపురం టౌన్ : జిల్లా రైతాంగంతోపాటు ప్రజలను పీడిస్తున్న కరువు పరిస్థితిపై గురువారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో సదస్సు నిర్వహిస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తుంగభద్ర నుంచి హెచ్చెల్సీకి సకాలంలో నీరు తెప్పించడంలో అధికార యంత్రాంగం విఫలమైందని తెలిపారు. కరువు తాళలేక ప్రజలు తీవ్ర ఆందోళనలో వుంటే పాలకులు మాత్రం నంద్యాల ఉప ఎన్నికలలో ఆర్భాటపు ప్రచారంలో మునిగిపోయివున్నారన్నారు. ఇలాంటి అనేక సమస్యలపై చర్చించి కార్యాచరణ రూపొందించేందుకు సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రైతు ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు : జేసీ-2

అనంతపురం కలెక్టరేట్ : రైతు ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని జేసీ-2 ఖాజామొహిద్దీన్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఐఎంఏ హాల్‌లో రైతు స్వరాజ్యవేదిక, ఆశా కిసాన్ స్వరాజ్, ఏపీ రైతు సంఘం, మానవ హక్కుల వేదికల సంయుక్త ఆధ్వర్యంలో కరువు ఉపశమన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన జేసీ-2 ఖాజామొహిద్దీన్ మాట్లాడుతూ...జిల్లాలోనిరైతులు వివిధ కారణాలతో ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమన్నారు. బాధిత కుటుంబాలు అధైర్యపడకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాల పిల్లలకు మంచి విద్యాబోధన అందించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు ప్రభుత్వ నిబంధనల మేరకు అవకాశాలు కల్పిస్తామన్నారు. జిల్లాలో 1000 మందిపైగా ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు ఆర్థిక సాయం అందించడంతోపాటు అర్హత కలిగిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పథకాలను వర్తింజేస్తామన్నారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం ఆత్మహత్య చేసుకున్న 54 రైతు కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.15వేలుచొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కమలాకర్‌రెడ్డి, ఆర్‌డీటీ ఎకాలజీ డైరెక్టర్ మల్లారెడ్డి, రెడ్స్‌సంస్థ ప్రతినిధి భానుజ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సేవాదృక్పథం అలవర్చుకోవాలి

అనంతపురం వైద్యం: సమాజంలోని ప్రతిఒక్కరూ సేవాదృక్పథం అలవర్చుకుని పేద ప్రజలకు తగిన సహాయసహకారాలందించాలని జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ తోపుదుర్తి కవిత పేర్కొన్నారు. ఈ మేరకు తమ కుమారుడైన ప్రచండనవరెడ్డి వివాహ సందర్భంగా బుధవారం స్థానిక సర్వజనాస్పత్రిలోని రోగులకు సాయిసంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆమె హాజరై రోగులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... సమాజంలోని ప్రతిఒక్కరూ తమకు సంబంధించిన శుభకార్యాలతో ఖర్చులను తగ్గించి ఇలాంటి పేదలకు తగిన సాయమందించాలన్నారు. కార్యక్రమంలో సాయిసంస్థ నిర్వాహకులు విజయసాయికుమార్, సభ్యులు కుమార్, నగేష్, బాలు, కిరణ్‌కుమార్, రాఘవులు పాల్గొన్నారు.

'గ్రామీణ స్థాయిలో బ్యాంకింగ్ సేవలను విస్తృతం చేయాలి'

అనంతపురం వైద్యం : జిల్లాలో ఆంధ్రప్రగతి గ్రామీణా బ్యాంక్‌ల ద్వారా గ్రామీణా, పట్టణ అనే తేడాలేకుండా బ్యాంకింగ్ సేవలను విస్తృతం చేయాలని రాష్ట్రీయ గ్రామీణా వికాస్ ప్రొఫెసర్ శివరామ్, సీనియర్ కన్సల్టెంట్ మహమ్మద్ ఖాన్ పేర్కొన్నారు. ఈ మేరకు వారు బుధవారం జిల్లా కేంద్రంలోని ఆంధ్రప్రగతి గ్రామీణా బ్యాంక్ రీజినల్ కార్యాలయంలో రాష్ట్రీయ గ్రామీణా వికాస్, పంచాయతీరాజ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో వివిధ దేశాలకు చెందిన అభ్యర్థులు, బ్యాంక్‌కు సంబంధించిన వ్యాపార ప్రతినిధులు, రీజినల్ ఆఫీస్ ఆర్ఎం జయసింహారెడ్డి, తదితర ఉద్యోగులతో జిల్లాలోని ఖాతాదారులకు అందించే పలు రకాల బ్యాంకింగ్ సేవలను చర్చించారు. ముందుగా జిల్లా వ్యాప్తంగా పలు రకాల బ్యాంకింగ్ సేవలు, దేశ ప్రగతి గ్రామీణా బ్యాంకుల పాత్ర.. తదితర పథకాల పనితీరు, ఖాతాదారుల అభివృద్ధి అంశాలపై రీజినల్ మేనేజర్ జయసింహారెడ్డి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకు ద్వారా ఖాతాదారులకు బ్యాంకింగ్‌కు సంబంధించిన సేవలపై విస్తృతంగా అవగాహన కల్పించి ఖాతాదారుల అభివృద్ధికి బాటలు వేస్తు బ్యాంక్ అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. అంతేకాకుండా ఖాతాదారులకు ఆన్‌లైన్ విధానంపై అవగాహన కల్పించి చైతన్యపర చాలన్నారు. అనంతరం వ్యాపార ప్రతినిధులు మైక్రో ఏటీఎం లావాదేవీలను పరిశీలించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రగతి గ్రామీణా బ్యాంక్ అధికారులు, పలువురు విదేశీ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

యోగాతోనే ప్రశాంతత, ఆరోగ్యం : జేసీ

అనంతపురం కార్పొరేషన్ : యోగా క్రమం తప్పకుండా చేస్తే ప్రశాంతత, ఆరోగ్యం సొంతమవుతాయని ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ యోగా చేయాలని ఆయన సూచించారు. బుధవారం నగరంలోని 4వ డివిజన్‌లో జరిగిన యోగాకేంద్రం, కమ్యూనిటీ హాల్ భూమిపూజ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ జేసీ ప్రత్యేక పూజలు చేసి, భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ఎంపీ ల్యాండ్స్ కింద రూ. 5 లక్షలు, ఆర్డీటీ సహకారంతో మరో రూ.5 లక్షలు వెచ్చించి యోగా కేంద్రం, కమ్యూనిటీ హాల్ నిర్మించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అనంత నగరాభివృద్ధి వేదిక వ్యవస్థాపకుడు కోగటం విజయభాస్కర్ రెడ్డి, కార్పొరేటర్లు కోగటం శ్రీదేవి, ప్రసన్నలక్ష్మి, లాలెప్ప, పద్మావతి, దుర్గేష్, మాజీ కార్పొరేటర్ వెంకటప్రసాద్, వివేకానంద యోగా కేంద్రం రాజశేఖర్, లక్ష్మీనారాయణ, ఆ డివిజన్‌లోని విశ్రాంత ఆర్డీఓలు, ఎమ్మార్వోలు పాల్గొన్నారు.


గునపంతో తవ్వుతున్న ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి

'మంత్రి అనుచిత వ్యాఖ్యలు సరికాదు'

అనంతపురం సెంట్రల్/ ప్రెస్‌క్లబ్/ సప్తగిరిసర్కిల్/ జిల్లా పరిషత్తు/టౌన్/ఎస్కేయూ: దళిత, గిరిజనులను ఉద్దేశించి మంత్రి ఆదినారాయణరెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జున నాయక్ ఖండించారు. బుధవారం స్థానిక సప్తగిరిసర్కిల్‌లో మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. మంత్రి అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమని షెడ్యూల్డు ట్రైబ్స్ అవేర్‌నెస్ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాయలసీమ ఇన్‌చార్జ్ సుధాకర్ అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సమావేశం నిర్వహించారు. దళితుల పట్లఅనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఎస్కేయూ ఐక్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఎస్సీ జన సంఘం వ్యవస్థాపకుడు కుళ్లాయప్ప మాట్లాడుతూ మంత్రికి మతి భ్రమించి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రిపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ఏపీ ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎస్.రాజు వన్‌టౌన్ సీఐ సాయిప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. ఆదినారాయణరెడ్డిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి నల్లప్ప డిమాండ్ చేశారు.

'స్టైఫండ్ చెల్లించకపోతే విధులను బహిష్కరిస్తాం'

అనంతపురం వైద్యం : ప్రభుత్వ వైద్యకళాశాలలో ఎంబీబీఎస్ పూర్తి చేసి హౌస్‌సర్జన్‌షిప్ చేస్తున్న తమకు స్టైఫండ్ త్వరగా చెల్లించకపోతే విధులు బహిష్కరిస్తామని పలువురు ప్రభుత్వ జూనియర్ డాక్టర్స్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రభుత్వ జూనియర్ డాక్టర్లు సర్వజనాస్పత్రి సూపరింటెండెంట్ జగన్నాథ్‌ను బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాస్పత్రిలో పనిచేస్తున్న 100 మంది జూనియర్ డాక్టర్లకు సంబంధించి గత 5నెలలుగా స్టైఫండ్‌ను చెల్లించకుండా పెండింగ్‌లో ఉంచడం అన్యాయమన్నారు. స్టైఫండ్ పెండింగ్‌లో ఉంచడంతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన హౌస్‌సర్జన్‌లకు ఎంతో ఇబ్బందికరంగా ఉందన్నారు. కనీసం రెండు నెలలకోకసారి కూడా స్టైఫండ్‌ను అందించకపోవడం దారుణమన్నారు. కావున వారం రోజుల్లోగా తమకు సంబంధించి పెండింగ్ స్టైఫండ్ వేతనాలు సైతం రాకపోతే త్వరలో విధులు బహిష్కరించి నిరసనలు చేపడుతామన్నారు. సూపరింటెండెంట్ జగన్నాథ్ మాట్లాడుతూ స్టైఫండ్ వేతనాలు పెండింగ్ విషయం వాస్తవమేనని కొందరు హెచ్‌ఓడీ వైద్యులు.. హౌస్ సర్జన్‌లకు సంబంధించిన రిజిస్టర్‌లను సకాలంలో అందించపోవడంతో ఆలస్యమయిందన్నారు.

'హామీలు నెరవేర్చని సీఎం రాజీనామా చేయాలి'

అనంతపురం టౌన్ : ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన పదవికి రాజీనామా చేయాలని సీపీఎం నగర కార్యదర్శి నాగేంద్రకుమార్ అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని ఆర్ట్స్ కళాశాల వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. గతేడాది రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని పీటీసీ నందు నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి 'ఎన్టీఆర్ ఆశయం' పేరుతో రూ.6,554 కోట్ల భారీ ప్యాకేజీని ప్రకటించారన్నారు. వరుస కరువులతో బతుకు భారమైన రైతులు, చేనేత కార్మికులు ఈ ప్యాకేజీపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్నారు. ఏడాది పూర్తయినా ఇంతవరకూ ఒక్కపైసా కూడా రాకపోగా ప్రభుత్వం అసత్య ప్రకటనలతో భ్రమపెడుతూ... మోసం చేస్తోందన్నారు. పంటనష్టపరిహారం, పంటల బీమా, రుణమాఫీ తదితర సమస్యలేవీ పరిష్కారానికి నోచుకోలేదన్నారు. ముఖ్యమంత్రికి జ్ఞానప్రబోధం చేసి, జిల్లా ప్రజలను ఆదుకోవాలని ఎన్టీఆర్ విగ్రహానికి విన్నవించారు. కార్యక్రమంలో నాయకులు ఈఎస్ వెంకటేష్, బీహెచ్ రాయుడు, రామిరెడ్డి, చెంద్రాయుడు, నాగప్ప, ఓబులేసు, గోపాల్, లక్ష్మీదేవి, రామాంజినమ్మ, చంద్రిక, ఆంజనేయులు, రమేష్, సూర్యచంద్ర, వెంకటనారాయణ పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పిస్తున్న సీపీఎం నాయకులు

కాపులను బీసీల్లో చేరిస్తే ఉద్యమిస్తాం

అనంతపురం జిల్లా పరిషత్తు : రాష్ట్రంలో కాపులను బీసీల్లో చేరిస్తే ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని బీసీ సంక్షేమ సంఘం హెచ్చరించింది. బుధవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నగరంలో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జోగి రాజేంద్ర, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు విష్ణువర్ధన్ మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లు అర్హత ఆధారంగా ఉంటాయని, కోరుకునే విధంగా ఆప్షన్లు ఉండవన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన కాపులను బీసీల్లో ఎలా చేరుస్తారని ప్రశ్నించారు. బీసీలను మభ్యపెట్టేందుకు కుట్ర జరుగుతోందన్నారు. గతంలో బీసీ-ఈ కేటగిరిలో వెనుకబడిన ముస్లింలను చేర్చి 4శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. బీసీ అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ పోటీ చేయడం చట్టబద్ధమేనని హైకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. మంజునాథ్ కమిషన్ సిఫార్సులను విడుదల చేసి ప్రభుత్వం వెంటనే తన నిర్ణయం వెనక్కు తీసుకోవాలన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కాపులను బీసీల్లోకి చేర్చడం సమంజసం కాదన్నారు. కార్యక్రమంలో అధికార ప్రతినిధి ముట్టాల శ్రీనివాసులు, శ్రీకాంత్‌గౌడ్, లక్ష్మీనారాయణ, మురళి, బాబావలి, సందీప్, మధు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలి

అనంతపురం వైద్యం: సమాజంలోని ప్రతిఒక్కరూ ఆరోగ్య విషయాలపై తగిన జాగ్రత్తలు పాటించి తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు సదాశివన్, రామిరెడ్డిలు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం అనంతపురం రూరల్ పరిధిలోని లెప్రసీ కాలనీలోని ఉన్న ప్రజలు, విద్యార్థులకు దోమతెరలు, పుస్తకాలు, బ్యాగులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు చలపతి, కార్యదర్శి కాశిం, ట్రెజరర్ సూర్యప్రకాష్, ఈపీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరమణ, వెంకటస్వామి, సూర్యనారాయణరెడ్డి, సాయిబాబా, శంకరయ్య పాల్గొన్నారు.

ప్రత్యేక హోదాపై పోరాడండి : కాంగ్రెస్

ముదిగుబ్బ: ప్రత్యేక హోదాపై పోరాడండి, పునర్విభజనపై కాదని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. బుధవారం ముదిగుబ్బలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బాసినేని ప్రభాకర్, నిషార్‌అహ్మద్, నాగరాజు మాట్లాడుతూ తెలుగురాష్ట్ర ముఖ్యమంత్రులకు పునర్విభజనపై ఉన్న ప్రేమ..ప్రత్యేక హోదాపై లేన్నారు. పునర్విభజనపై కేంద్రంతో పోరాడుదామని చర్చించుకున్నారని, అదే ప్రత్యేక హోదాపై ఇలా చర్చించివుంటే ఎప్పుడో రాష్ట్రానికి ప్రత్యేక హోదా వచ్చి మరింత అభివృద్ధి చెందేదన్నారు. బీజేపీ ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకోవాలనే ఆలోచన లేదన్నారు. అలాగే నంద్యాల ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం తథ్యమన్నారు.





నిర్మాణం పూర్తయిన కార్యాలయ భవనం - విద్యుత్ సామగ్రిని అమర్చిన దృశ్యం - లైన్లను లాగడానికి ఏర్పాటు చేసిన టవర్లు

ఎన్నేళ్లయినా అంతే!

నత్తనడకన 133 కేవీ విద్యుత్ పనులు
ఇప్పటికి ఐదు సంవత్సరాలు పూర్తి
తీగలు లాగడమే సమస్య

తాడిమర్రి: మండల రైతులకు మెరుగైన విద్యుత్‌ను సరఫరా చేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న 133 కేవీ సబ్‌స్టేషన్ పనులు కొనసాగుతూనే ఉన్నాయి. ఐదేళ్ల క్రితం సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. భవనాల నిర్మాణం పూర్తి అయింది కానీ విద్యుత్‌లైన్లు లాగే పని పూర్తి కాలేదు. ముద్దనూరు వద్ద నుంచి తాడిమర్రి సబ్‌స్టేషన్‌కు విద్యుత్‌ను అందించడానికై పెద్ద టవర్లను ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే తాడిమర్రి మండలంలో టవర్ల ఏర్పాటు, తీగలు లాగడం పూర్తయింది. లింగాల మండలంలో టవర్ పనికి బ్రేక్ పడింది. అక్కడి రైతులు ప్రభుత్వం ఇచ్చే పరిహారం తమకు సరిపోదంటూ అడ్డుపడటంతో టవర్లు ఏర్పాటు చేయడంలో జాప్యం జరుగుతున్నట్లు తెలిసింది. కాగా తాడిమర్రి మండలంలో టవర్ల ఏర్పాటు, తీగలు లాగడం, రైతులకు పరిహారం పనులు 90 శాతం అయిపోయాయి. లింగాల మండలంలోని రైతులను సంప్రదించి టవర్లు ఏర్పాటు చేయించడంలో అధికారులు విఫలమవుతున్నారు. వాటి ఏర్పాటుకు సంబంధించి కాంట్రాక్టర్లు పలుమార్లు రైతులను సంప్రదించినా వారు స్పందించకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కాగా మండల వ్యాప్తంగా నాలుగు 11కేవీ సబ్‌స్టేషన్లు ఉన్నాయి. ఇవి కునుకుంట్ల, దాడితోట, అగ్రహారం, తాడిమర్రిలో ఉన్నాయి. వీటి పరిధిలో దాదాపు 6 వేలకు పైగా విద్యుత్ సర్వీసులు ఉన్నాయి. వాటిలో కూడా కొన్ని సర్వీసులను ఇప్పటికే హెచ్‌వీడీఎస్‌గా మార్చారు. మిగిలిన వాటిని కూడా మార్చాలంటే మెరుగైన విద్యుత్ అవసరమని పనులు నిలిపివేశారు. ఇప్పటికైనా అధికారులు, కాంట్రాక్టర్లు స్పందించి టవర్ల ఏర్పాటును పూర్తి చేసి 133కేవీ సబ్‌స్టేషన్‌ను అందుబాటులోకి తేవాలని మండల రైతులు కోరుతున్నారు.



వృథాగా ఉన్న జనరేటర్

లోకల్ గైడ్

ఎమ్మెల్యే డైరీ

ధర్మవరం: ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ గురువారం నియోజకవర్గంలో అందుబాటులో ఉండటం లేదు. నంద్యాల ఉప ఎన్నికల్లో భాగంగా టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం కోసం ప్రచారంలో పాల్గొంటున్నారు.

ధర్మవరం మార్కెట్‌లో కూరగాయల ధరలు



పచ్చిమిర్చి 50, వంకాయలు 30, కాకర 50 టమోట 30, క్యారెట్ 60, బీన్స్ 50, ఎర్రగడ్డలు 20, బంగాళాదుంప 20, ముల్లంగి 20, క్యాబేజి 40, చౌడికాయలు 30, బీరకాయలు 40, బీట్‌రూట్ 30, బెండ 40.

ధర్మవరం సినిమాలు

సిద్ధార్థ: ఫిదా, **లక్ష్మీనారాయణ:** శమంతకమణి, **లక్ష్మీచక్రవర్తి:** ఏజెంటు భైరవ, **వరలక్ష్మి:** లై, **విజయలక్ష్మి:** డీజే, **రంగా సెంట్రల్:** నిన్నుకోరి, గౌతమ్‌నంద, జయజానకీనాయక, నక్షత్రం

ధర్మవరం డిపో నుంచి ఆర్టీసీ బస్ సర్వీసులు

ధర్మవరం-హైదరాబాద్ : ఉదయం 11.30 గంటలకు, మధ్యాహ్నం 1.30, 3.30, రాత్రి 8.30, 9.30, ధర్మవరం-చెన్నై: రాత్రి 8 గంటలకు, ధర్మవరం-విజయవాడ: సాయంత్రం 4.30, 6.30 గంటలకు, ధర్మవరం-నెల్లూరు: సాయంత్రం 6.15కు, ధర్మవరం-ఒంగోలు : మధ్యాహ్నం 3.30గంటలకు, ధర్మవరం-తిరుపతి : సాయంత్రం 4.30గంటలకు

ఈక్రాప్ బుకింగ్ తప్పనిసరి

ముదిగుబ్బ: పంటసాగు చేసిన రైతులు ఈక్రాప్ బుకింగ్ చేయించుకోవాలని ఏడీఏ మల్లేశ్ కుమార్ సూచించారు. ఎంపీఈఓలు, వెలుగు సిబ్బంది, వీఆర్‌ఓలు ఈక్రాప్ బుకింగ్ చేస్తారు కావున సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూసార పరీక్షలు చేయించుకున్న రైతులకు 100 శాతం సబ్సిడీతో సూక్ష్మపోషకాలు జింక్‌సల్ఫేట్, బోరాన్‌లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కావాల్సిన రైతులు సంబంధిత ఎంపీఈఓల వద్ద తీసుకెళ్లవచ్చన్నారు. స్థూలపోషకాలతో పాటు సూక్ష్మపోషకాలను పంటకు వాడటం వల్ల అధిక దిగుబడులు పొందవచ్చని తెలిపారు.

మరుగుదొడ్లను పూర్తి చేయాలి

బత్తలపల్లి: స్వచ్ఛభారత్ ద్వారా గ్రామాల్లో నిర్మితమవుతున్న మరుగుదొడ్లను ఈనెల 19 లోపు పూర్తి చేయించాలని ఎంపీడీఓ లక్ష్మీబాయి పేర్కొన్నారు. పంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియమించడం జరిగిందని, అధికారులు గ్రామాల్లో పర్యటించి గడువులోపు పూర్తి చేయించాలన్నారు. మండల వ్యాప్తంగా 1900 మరుగుదొడ్లు పెండింగ్‌లో ఉన్నాయని, పూర్తి చేస్తే బిల్లులు అందుతాయన్నారు. లబ్ధిదారులు అధికారుల సూచనలు పాటించి సహకరించాలని కోరారు.

తాడిమర్రి: మండలంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని ఈఓఆర్డీ గంగావతి కోరారు. బుధవారం కలెక్టర్ వీరపాండ్యన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ తరువాత స్థానిక సిబ్బందితో ఆమె సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 4,167 మరుగుదొడ్లు మంజూరయ్యాయని, వాటిలో ఇంకా 2 వేలకు పైగా నిర్మించాల్సి ఉందన్నారు. ప్రతి అధికారి బాధ్యత వహించి లబ్ధిదారులతో సమావేశమై వారికి అవగాహన కల్పించాలన్నారు. నిర్మాణాలు పూర్తయిన వెంటనే బిల్లులు కూడా చెల్లిస్తున్నామని, ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్త వహించండి

ముదిగుబ్బ: వాతావరణంలో మార్పుల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలుతాయని, వీటి పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలని వైద్యాధికారి డాక్టర్ కృష్ణయ్య సూచించారు. బుధవారం ఆస్పత్రిలో ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం వర్షాకాలం కావున వర్షపునీరు నిల్వ ఉండి దోమలు అభివృద్ధి చెందుతుంటాయన్నారు. పరిసరాల్లో వ్యర్థపు నీరు నిల్వ ఉంటే దోమలు అభివృద్ధి చెందకుండా ఆయిల్‌బాల్స్ వేయాలన్నారు. చెత్తాచెదారం, కంపచెట్లతో కూడా దోమలు వృద్ధి చెందుతాయన్నారు. కావున ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. రక్షిత మంచినీటి పథకాలు, చేతిపంపులు, కొళాయిల వద్ద నీరు వృథా కాకుండా చూడాలన్నారు. నీరు నిల్వ ఉన్న చోట్ల బ్లీచింగ్ చేయించాలన్నారు. సంబంధిత ఏఎన్ఎంలు వీటిపై అవగాహన కల్పిస్తారని, వారి సూచనల మేరకు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జమీల్ అహ్మద్, ఎంపీహెచ్ఈఓలు సుబ్రహ్మణ్యం, ఆంజనేయులు, వేణు, సూపర్‌వైజర్లు జగదీశ్, చిన్నబాల, ఓబుళమ్మ, ప్రేమలత, అశోక్‌రెడ్డి, మునల్‌రెడ్డి, వెంకటనారాయణ, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

70 శాతం సబ్సిడీతో గడ్డి విత్తనాలు



గడ్డి కేంద్రాన్ని పరిశీలిస్తున్న పశువైద్యాధికారి

తాడిమర్రి: ప్రభుత్వం 70 శాతం సబ్సిడీతో గడ్డివిత్తనాలను పంపిణీ చేస్తోందని, నీటి సదుపాయం ఉన్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి శ్రీనివాసులు తెలిపారు. మండల కేంద్రంలోని పశువైద్యశాలలో బుధవారం గడ్డి విత్తనాలు పంపిణీ చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర కిలోకు రూ.56.40 కాగా అందులో 70 శాతం సబ్సిడీ పోనూ రైతులు కిలోకు రూ.14.10 చెల్లించాలని కోరారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా 35 టన్నుల విత్తనాలను పంపిణీ చేశామన్నారు. నీటి వసతి గల రైతులు ఈ విత్తనాలను సాగు చేస్తే 60 రోజులకు గడ్డి పూత దశకు చేరుకుంటుందని, పశువులకు వాడుకోవాలని కోరారు. కావున వాడుదశలో ఉన్న గడ్డిని పశువులకు వేయవద్దని కోరారు. ఆ తరువాత ఆత్మకూరు గ్రామంలో గడ్డి పెంపకం కేంద్రాలను ఆయన పరిశీలించారు.

వడ్డెర్లపై దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ధర్మవరంఅర్బన్: పుట్టపర్తి నియోజకవర్గం నల్లమాడ మండలం మీసాలవాండ్లపల్లిలో వడ్డెర్ల తమిలింటి వద్ద మంచాలపై, కుర్చీలపై కూర్చున్నందుకు అగ్రవర్ణాలకు చెందిన వారు దాడులు చేయడం ఎంతవరకు సమంజసమని, అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కెలావత్ నాయుడునాయక్ డిమాండ్ చేశారు.స్థానిక బీఎస్పీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై అగ్రవర్ణాల దాడులుఅధికమయ్యాయని, దాడులకు పాల్పడే వారిపై ఉన్నతాధికారులు కఠినచర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ జంజు శ్రీరాములు, పట్టణ అధ్యక్షుడు కదిరెప్ప, కార్యదర్శి ఓబుళేశు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

నిర్దేశించిన ప్రాంతాల్లోనే వాహనాలను నిలపాలి

ముదిగుబ్బ: నిర్దేశించిన స్థలాల్లోనే వాహనాలను నిలిపి ప్రయాణికులను ఎక్కించుకోవాలని ఏఎస్ఐ భాస్కర్‌రాజు సూచించారు. బుధవారం ముదిగుబ్బ ఎన్టీఆర్ సర్కిల్‌లో ఆయన ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఆటోలు, ఇతర వాహనాల డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా అనంతపురం వైపు వెళ్లే వాహనాలు సొసైటీ ఆవరణలో, పుట్టపర్తివైపు వాహనాలు రైల్వేగేటు సమీపంలో, కదిరివైపు వాహనాలు కొత్త థియేటర్, పులివెందులవైపు వాహనాలు ప్రభుత్వ ఆస్పత్రి దగ్గర నిలుపుకుని ప్రయాణికులను ఎక్కించుకోవాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే ఆ వాహనాలను సీజ్ చేసి ఎంవీఐకి అప్పగిస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు పోలీసులు సూచించిన ప్రకారం వాహనాలను నిలుపుకోవాలని ఆయన పేర్కొన్నారు.

వృద్ధులకు అన్నదానం

ధర్మవరంరూరల్: పట్టణానికి చెందిన మల్లికార్జున, నీలిమ దంపతుల కుమార్తె నేహ పుట్టిన రోజు సందర్భంగా మండల పరిధిలోని గొట్లూరు అనాథాశ్రమంలో వృద్ధులకు బుధవారం అన్నదానం చేపట్టారు. దాతలకు ఆశ్రమ నిర్వాహకులు ఎల్‌పీ చంద్ర కృతజ్ఞతలు తెలిపారు.

నేడు మాళ్యవంతంలో గ్రామసభ

బత్తలపల్లి: మండలంలోని మాళ్యవంతం గ్రామంలో గురువారం గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ సురేశ్‌బాబు తెలిపారు. పంచాయతీ పరిధిలోని గ్రామాల రైతులకు ఏదైనా భూసమస్య ఉంటే గ్రామసభలో అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని తెలిపారు. రైతుసేవలో రెవిన్యూశాఖ కింద ఈ కార్యక్రమం జరుగుతోందన్నారు. రైతుల భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కావున ఈ అవకాశాన్ని తప్పక సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎక్సైజ్ అధికారులు నిర్లక్ష్యం వీడాలి : ఎస్ఎఫ్ఐ

ధర్మవరంఅర్బన్: విద్యార్థులు, యువత పట్ల ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం వీడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు నాగార్జున ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పట్టణంలో మద్యం దుకాణాలు దేవాలయాలు, పాఠశాలలు, కాలేజీల వద్ద, హాస్టల్ వద్ద ఏర్పాటు చేసిన మద్యం దుకాణాలను తొలగించాలని డిమాండ్ చేశారు. మద్యందుకాణాలు గతంలో ప్రధానరహదారుల్లో ఉన్న వాటిని చేస్తూ వీధులలో, ప్రధాన రహదారులకు 100 మీటర్లు దూరంలోపెట్టాలన్న ప్రభుత్వం జీఓ ప్రవేశం విడుదల చేసిందన్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించండి

పోస్టాఫీసు ఎదుట జీడీఎస్‌ల ఆందోళన

ధర్మవరం అర్బన్: గ్రామీణ తపాలా ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని స్థానిక హెడ్ పోస్టాఫీసు ముందు బుధవారం జీడీఎస్ ఉద్యోగులు సమ్మె చేపట్టారు. అంతకు మునుపు తపాల ఉద్యోగులు పట్టణంలోని ఎర్రబ్యాడ్జీల ధరించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ కమిటి రిపోర్టును త్వరగా అమలుచేయాలని,జీడీఎస్‌లకు 8గంటల పనికల్పించి రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఢిల్లీ క్యాట్ ప్రిన్సిపల్ బెంచ్, మద్రాస్‌క్యాట్‌బెంచి తీర్పుల ప్రకారం జీడీఎస్‌లకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, టార్గెట్ల పేరుతో జీడీఎస్‌లను బలవంతం చేయడం,వేధించడం ఆపివేయాలని తదితర సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ అధ్యక్షుడు బాల ఓబుళపతి, కార్యదర్శి శ్రీరాంనాయక్ ఈశ్వరయ్య, లక్ష్మీనారాయణ, ఫయాజ్ బాషా, అమర్‌నాథ్‌రెడ్డి, పరందామరెడ్డి, మణికంఠ, సుబ్బాచారి తదితరులు పాల్గొన్నారు.



హెడ్ పోస్టాఫీసు ఎదుట సమ్మెలో పాల్గొన్న జీడీఎస్ ఉద్యోగులు

పల్లకీపై శ్రీకృష్ణుడి విహారం

ముదిగుబ్బ: ప్రబోధ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. స్థానిక బస్‌షెల్టర్‌లో కృష్ణుడి విగ్రహానికి మూడురోజుల పూజల అనంతరం బుధవారం విగ్రహాన్ని పల్లకీలో ఉంచి గ్రామంలో ఊరేగించారు. ప్రబోధ సేవాసమితి సభ్యులు భజనలతో స్వామివారిని కీర్తిస్తూ వెళ్లగా, కీలుగుర్రాలు, కోలాటాలు, చెక్కభజనలతో సాంస్కృతిక కార్యక్రమాలతో ఊరేగింపు నిర్వహించారు. భక్తాదులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో ప్రబోధ సేవాసమితి సభ్యులు రమణ, కృష్ణమూర్తి యాదవ్, అంజివర్ధన్, రత్నమాచారి, కేశవ, సురేశ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు చేయించుకోండి

ధర్మవరరూరల్: ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేసిన పంటల వివరాలను తప్పకుండా నమోదు చేయించుకోవాలని వ్యవసాయాధికారి శ్రావణ్‌కుమార్ పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా 16,587వేల హెక్టార్లలో వేరుశెనగ సాగుచేయాల్సి ఉండగా, ఇందులో 4200 హెక్టార్లలో వేరుశెనగపంట సాగు చేశారని, ఆయా రైతులు వారికి సంబంధించిన వివరాలను ఎంపీఈఓల ద్వారా నమోదు చేయించుకోవాలన్నారు.

నిరుపేద కుటుంబానికి విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని నెహ్రూనగర్‌లో ఉన్న పార్థ, శివ నిరుపేదకుటుంబాలకు బాల్యమిత్రుల సంఘం ఆధ్వర్యంలో కరెంట్‌మీటర్, విద్యుత్‌సదుపాయాన్ని బుధవారం కల్పించారు.బాల్యమిత్రుల సంఘంప్రతినిధులు అంజి, గోపాల్, బాల, ఆంజనేయులు, షామీర్, వేణు, నాగేంద్ర, జయా, తాజ్‌వుద్దీన్, నవీన్, అస్లాం, రమణ, రవి, శివ, మధు, విజయ్‌లు నిరుపేద కుటుంబాలకు విద్యుత్ సదుపాయం లేకపోవడంతో రూ.3వేలు వెచ్చించి వారికి విద్యుత్‌మీటర్‌తో పాటుసర్వీసు, ట్యూబ్‌లైట్‌లను ఏర్పాటుచేయించారు.

279 జీఓ టెండర్లు రద్దుచేయాలి

ధర్మవరంఅర్బన్: కార్మికుల పొట్టకొట్టే 279 జీఓ టెండర్లు రద్దుచేయాలని సీఐటీయూ, పారిశుధ్య కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన ఈనెల 22న చలో విజయవాడ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను బుధవారం సీపీఎం పార్టీ కార్యాలయంలో వారు విడుదల చేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ డివిజన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎల్ ఆదినారాయణ, జేవీరమణలు మాట్లాడుతూ.. స్కిల్డ్, సెమీ స్కిల్డ్ జీతాలు చెల్లించాలని, సమానపనికిసమాన వేతనం ఇవ్వాలని, కార్మికులందర్నీ పర్మినెంట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు హైదర్‌వలీ, పారిశుధ్య కార్మికులు పుల్లన్న, వెంకటేశ్, ఖాదర్‌బాషా, అయూబ్, ఇర్ఫాన్,శ్రీనివాసులు, ఓబిలేసు పాల్గొన్నారు.

రహదారి నియమాలను పాటించండి

ధర్మవరంఅర్బన్: రోడ్డు నియమాలను పాటించి ప్రాణాలను కాపాడుకోవాలని అర్బన్ సీఐ హరినాథ్ పేర్కొన్నారు. రోడ్డు భద్రతపై 10 సూత్రాలతో ముద్రించిన కరపత్రాలను యువర్స్‌ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం సీఐ, ప్రతినిధులు విడుదల చేశారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ... ద్విచక్ర వాహనాలను నడిపేటప్పుడు లైసెన్స్, హెల్మెట్ తప్పనిసరిగా వాడాలన్నారు. యువర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు వైకే.శ్రీనివాసులు, బండ్లపల్లి రంగనాథ్, చాంద్‌బాషా, సుబ్బనాయుడు పాల్గొన్నారు.



కరపత్రాలను విడుదల చేస్తున్న సీఐ, యువర్స్‌ఫౌండేషన్ సభ్యులు

పిల్లల కోసం పెద్దల ఘర్షణ

నిమ్మలకుంటలో ఇరు వర్గాల పరస్పర దాడులు - పలువురికి గాయాలు, ఆసుపత్రి పాలు

ధర్మవరం: పాఠశాలలో ఇద్దరి విద్యార్థుల మధ్య తలెత్తిన చిన్న తగాద పెద్దల నడుమ పరస్పర దాడులకు దారి తీసిన సంఘటన మండలంలోని నిమ్మలకుంటలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే గ్రామంలోని తెలుగుదేశం పార్టీకి చెందిన కుళ్ళాయప్ప కుమారుడు చత్రపతి, వైసీపీకి చెందిన రాజునాయక్ కుమారుడు విక్రమ్ పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్నారు. పాఠశాలలో ఈ ఇద్దరి పిల్లల మధ్య నెలకున్న మనస్పర్థలతో చిన్న సంఘటన చోటుచేసుకోవడంతో తల్లిదండ్రులకు తెలిసింది. దీంతో మా అబ్బాయిని.. మీ అబ్బాయే కొట్టడని ఒకరిపై ఒకరూ నింద‌లు వేసుకొని వాదోపవాదాలు చోటు చేసుకుని చివరకు ఘర్షకు దారి తీసింది. ఇరువర్గాలకు చెందిన పలు వురికి గాయాలయ్యాయి. వీరందరిని ధర్మవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పట్టణ సీఐ హరినాథ్ ఆస్పత్రికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. అనంతరం ఇరువర్గాలపై కేసు నమోదు చేశారు.





ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న బాధితులు

ధర్మవరం ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా వెంకటరాముడు

ధర్మవరంరూరల్: మండల ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా వెంకటరాముడు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన బుక్కరాయసముద్రం ఈఓఆర్‌డీగా పనిచేస్తుండేవారు. ధర్మవరం ఎంపీడీఓగా పనిచేస్తున్న సుధాకర్‌రెడ్డి, ఇన్‌చార్జ్ డీపీఓగా వెళ్లడంతో ఈఓఆర్‌డీగా ఉన్న కృష్ణమూర్తి ఇన్‌చార్జ్‌గా ఉంటూ వచ్చారు. ఈయనకు కూడా పదోన్నతి లభించడంతో బదిలీపై కడప జిల్లా సింహాద్రిపురానికి వెళ్లారు. దీంతో పసల వెంకటరాముడుని ధర్మవరం ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం తగదు : సీపీఐ

ధర్మవరంఅర్బన్: ప్రభుత్వం అధికారం చేపట్టి మూడేళ్ల గడిచిన ఇంతవరకు పేదలకు ఇంటిస్థలం కొసం ఒక ఎకరా భూమి కూడా సేకరించకుండా కాల యాపన చేస్తోందని, కావున వెంటనే భూమిని సేకరించి ఇళ్లలేని నిరుపేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని సీపీఐ నియోజకవర్గ నాయకులు జింకాచలపతి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం డిప్యూటీ తహసీల్దార్ నారాయణమూర్తికి ఆయనతో పాటు సీపీఐనాయకులు వినతి పత్రం అందించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో నాయకులు రమణ, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

అనారోగ్యంతో ఎన్జీఓహోం వ్యవస్థాపకుడి మృతి

ధర్మవరం: పట్టణంలోని ఎన్జీఓ హోం వ్యవస్థాపకుడు జీపీ.నారాయణస్వామి(78) అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. పట్టణంలో ఎన్జీఓ హోం ఏర్పాటుకు ఈయన చేసిన కృషి మరువలేనిది. ఈయన ప్రభుత్వ హైస్కూల్‌లో క్లర్క్‌గా పనిచేస్తూ పదవీవిరమణ తరువాత ఎన్జీఓ రిటైర్డ్ ఉద్యోగుల హోంకు ప్రత్యేక కృషి చేశారు. ఈయన కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్నారు. బుధవారం తుదిశ్వాస వదిలారు. ఈయన భార్య, ఇరువురు కుమారులు కృష్ణప్రసాద్, శివప్రసాద్‌లు ఉన్నారు. ఈయన మృతి పట్ల ఎన్జీఓ అసోసియేషన్ అధ్యక్షుడు సెరికల్చర్ ఈశ్వరయ్య, ప్రధానకార్యదర్శి దేవిమల్లికార్జున, కోశాధికారి వెంకటశివ, బీసీ ఉద్యోగుల సంఘం కార్యదర్శి బలరాం, ప్రతాప్‌తో పాటు రిటైర్డ్ ఉద్యోగసంఘాల నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు సంతాపం వ్యక్తం చేశారు. గురువారం ఈయన అంత్యక్రియలు నిర్వహిస్తారు.

కన్నులపండువగా శ్రీ కృష్ణుడి కల్యాణోత్సవం

ధర్మవరంఅర్బన్: పట్టణంలోని యాదవవీధిలో గల వేణుగోపాలస్వామి దేవాలయంలో స్వామివారి కల్యాణోత్సవం కన్నులపండువగా జరిగింది. కృష్ణాష్టమి వేడుకలలో భాగంగా స్వామివారి కల్యాణోత్సవం ఆలయకమిటి ఆధ్వర్యంలోఅర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణోత్సవం అనంతరం అన్నదానాన్ని పెద్దఎత్తున చేపట్టారు.

అదుపుతప్పి కారు బోల్తా

గుంతకల్లురూరల్: మండలంలోని కసాపురం గ్రామ సమీపంలో బుధవారం తెల్లవారుజామున ఓ కారు అదుపుతప్పి బోల్తా పడింది. అయితే ఈ ప్రమాదంలో ఎవరికి గాయాలు కాలేదు. కర్నూలు జిల్లా పత్తికొండ మండలం నుంచి గుంతకల్లు వైపుగా వస్తున్న కారు కసాపురం గ్రామంలో దేవస్థానానికి వెళ్లే దారిలో నిర్మించిన ఆర్చ్ స మీపంలోకి రాగానే స్పీడ్ బ్రేకర్ వద్ద సడన్ బ్రేక్ వేయడంతో అదుపుతప్పి పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకుపోయి పల్టీలు కొట్టింది. కారులో ప్రయాణిస్తున్న వ్యక్తి తనకు కేసు వద్దంటూ తన వివరాలు చెప్పకుండా వెళ్లిపోయాడని పోలీసులు తెలిపారు.



తాగునీటి సమస్య పరిష్కరించండి



మున్సిపల్ కమిషనర్‌కు విన్నవిస్తున్న మహిళలు

గుత్తి: మున్సిపల్ పరిధిలోని చెట్నేపల్లిలో తాగునీటి సమస్య పరి ష్కరించాలంటూ చెట్నేపల్లి ప్రాంత మహిళలు బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఇబ్రహీంసాబ్‌కు విన్నవించారు. నెల రోజులుగా కాలనీకి నీటి సరఫరా కాక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. నీటి సమస్య పరిష్కరించాలంటూ పలు మార్లు తాము ఇంజనీరింగ్ అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించు కోవడం లేదన్నారు. మరి కొన్ని కాలనీల్లో ఐదు నెలల నుంచి నీటి సరఫరా కావడం లేదన్నారు. పైప్‌లైన్ పనులను విస్తరించి నీటి సమస్య పరిష్కరించాలని కోరారు.

లైసెన్స్ లేని వాహనాలకు జరిమానా

గుంతకల్లుటౌన్: లైసెన్స్ లేని ద్విచక్ర వాహనదారులకు వన్‌టౌన్ ఎస్‌ఐ నగేశ్ బాబు బుధవారం జరిమానా విధించారు. ఎన్టీఆర్ సర్కిల్‌లో వాహనాలను తనిఖీ చేశారు. లైసెన్సులు లేని 10 మంది ద్విచక్ర వాహనదారులకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ లైసెన్స్ లేకుండా ద్విచక్రవాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటా మన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ర్యాగింగ్‌ను వీడండి : సీఐ

పామిడి: కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులు ర్యాగింగ్‌ను విడనాడి, చదువుపై దృష్టి సారించాలని పామిడి సీఐ వై నరేంద్ర రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రిన్సిపాల్ సత్యంరెడ్డి అధ్యక్షతన విద్యార్థులకు ర్యాగిం గ్ నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ రవిశంకర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

నేడు రాయితీ రుణాలకు ఇంటర్వ్యూలు

పామిడి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం రాయితీ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రమేష్ నాయక్ తెలిపారు. 2017-18 సంవత్సరానికి 18 పంచాయతీలలో కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ ఒరి జినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు. ఇందులో బీసీ-70, కాపు-75, ఎస్సీ-26, ఎస్టీ-10,మైనార్టీలు-7 రాయితీ యూనిట్లు మంజూరయ్యాయని వెల్లడించారు.

మరుగుదొడ్లు త్వరగా నిర్మించండి

ఉరవకొండ: వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. బుధవారం ఆయన వివిధ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. మండలంలోని కౌకుంట్ల, ఇందిరావతి, లత్తవరం, వెలుగొండ, బూదగవి గ్రామాల్లో జరుగుతున్న పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీఓ శివకుమార్, తహసీల్దార్ అనిల్ కుమార్, ఏపీడీ విజయలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రామయ్య, జేఈ జగ్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పక్షోత్సవాలు ప్రారంభం



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న డీఆర్ఎం విజయ్ ప్రతాప్ సింగ్

గుంతకల్లు: స్థానిక డీఆర్ఎం కార్యాలయం వద్ద స్వచ్ పక్వాడా (పక్షోత్సవ) కార్యక్రమాన్ని డీఆర్ఎం విజయ్ ప్రతాప్ సింగ్ లాంఛనంగా ప్రారంభించారు. స్వచ్ రైల్-స్వచ్ భారత్ కార్యక్రమంలో భాగంగా దేశ వ్యాప్తంగా పారిశుధ్య పక్షోత్సవాలను పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పరిశుభ్రతకు కట్టుబడి ఉంటామంటూ రైల్వే ఉద్యోగులచే డీఆర్ఎం ప్రమాణం చేయించారు. అనంతరం ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో డీఆర్ఎం మాట్లాడుతూ రైల్వేల పరిశుభ్రతకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. రైల్వేలో స్టేషన్ల వారీగా పరిశుభ్రత విషయంగా గ్రేడింగ్‌లను ఇస్తున్నారని, ప్రతి సంవత్సరం గ్రేడింగ్‌ను మెరుగుపరచుకుంటూ, ఉత్తమ ఫలితాలను సాధించడానికి కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో భాగంగా రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు పరిశుభ్రత విషయంగా సూచనలిచ్చారు. రిటైర్డు ఉద్యోగి జబీవుల్లా ఏకపాత్రాభినయంతో పారిశుధ్య పరిరక్షణపై ప్రేక్షకులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఆర్ఎంతోపాటు ఏడీఆర్ఎం సుబ్బరాయుడు, సబార్డినేట్ అధికారులు పాల్గొన్నారు.

పట్టు తప్పితే ప్రాణాలు అంతే..!

పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తున్న ఆటో డ్రైవర్లు

బస్సు సర్వీసులు లేక ఆటోలను ఆశ్రయిస్తున్న విద్యార్థులు



ఆటోకు వేలాడుతున్న విద్యార్థులు

గుంతకల్లురూరల్: ప్యాసింజర్ ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తూ డ్రైవర్లు ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. మం డలంలోని కొంగనపల్లి, శంకరబండ రూట్‌లో ప్యాసింజర్ ఆటోల దాటికి ఆర్టీసీ అధికారులు బస్సు సర్వీసులను నిలిపివేశారు. ప్రజలు గత్యంతరం లేక ఆటోలను ఆశ్రయిస్తున్నారు. ఈ క్రమంలో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో తరలిస్తున్నారు. ము ఖ్యంగా విద్యార్థులను అధిక సంఖ్యలో ఆటోల్లో కుక్కుతున్నారు. విద్యార్థులు ఆటోల కడ్డీలను పట్టుకుని వేళాడుతూ పాఠశాలకు వెళ్తున్నారు. పట్టుతప్పితే ప్రాణాలు కోల్పోవాల్సిందే. కసాపురం ఎస్ఐ సద్గురుడు గతనెలలో ఆటో డ్రైవర్లకు రెండుమార్లు కౌన్సెలింగ్ నిర్వహించినా వారిలో మార్పు రావడం లేదు. మండలంలోని శంకబండ, కొంగనపల్లి, ములకలపెంట, ములకలపెంటతండా, దోనేటుడికి, కసాపురం గ్రామాల నుంచి ప్రతి రోజు 200 మంది విద్యార్థులు దాకా పట్టణంలోని కళాశాల, ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు వస్తున్నారు. వీరందరికీ బస్సు సౌకర్యం లేకపోవడంతో ఆటోలను ఆశ్రయిస్తున్నారు. ఆర్టీసీ అధికారులు శంకరబండ, కొంగనపల్లి రూట్‌లో బస్సు సర్వీసులు నడపాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయంగా కసాపురం పీఏస్ ఇన్చార్జి హెచ్‌సీ వెంకటనారాయణను వివరణ కోరగా ప్రతివారం స్పెషల్ డ్రైవ్ పేరుతో ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్నామని, పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తున్న ఆటోలను సీజ్‌చేసి ఆర్టీఓకు అప్పగిస్తున్నామన్నారు.

'మంత్రిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి'



ఎస్ఐకు వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్, ఆర్డీఎస్ నాయకులు

గుంతకల్లుటౌన్: దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని వన్‌టౌన్ ఎస్ఐ నగేశ్‌బాబుకు ఎమ్మార్పీఎస్, ఆర్డీఎస్ నాయకులు గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఆర్డీఎస్ నాయకులు వై భీమలింగ, ఎం రామాంజినేయులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలు శుభ్రంగా ఉండరు, సరిగా చదువుకోరు అయినా ఉద్యోగాలు సంపాదిస్తారు, సూపరింటెండెంట్లు అవుతారని దళితులను కించపరిచే విధంగా మంత్రి మాట్లాడారన్నారు. ఎస్సీ, ఎస్టీల మనోభావాలు దెబ్బతినే విధంగా మాట్లాడిన మంత్రిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదుచేసి దళితులకు న్యాయం చేయాలన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎమ్మార్పీఎస్ నాయకులు నరసింహులు, సుంకన్న, ఎర్రిస్వామి, ఇసాక్, లాలెప్పలు ఉన్నారు. అలాగే వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జింకల రామాంజినేయులు మాట్లాడుతూ దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

మంత్రిని రాష్ట్రం నుంచి బహిష్కరించాలి


దళితుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ నుంచి బహిష్కరించాలని బీఎస్పీ జిల్లా కో-ఆర్డినేటర్ బీ శ్రీనివాసరాజు డిమాండ్ చేశారు. స్థానిక బీఎస్పీ కార్యాలయంలో బుధవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుల, మతాలను రెచ్చగొట్టే పార్టీలను, రాజకీయ నాయకులను రాష్ట్రం, దేశం నుంచి బహిష్కరించాలన్నారు. సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జి ఎం మహేంద్ర, కోశాధికారి టీ రామాంజినేయులు, బీవీఎఫ్ ఇన్‌చార్జ్ మహేశ్, నాయకులు శ్యాంసుందర్, ఓబులేశు పాల్గొన్నారు.

లోకల్ గైడ్

ఎమ్మెల్యే డైరీ

గుంతకల్లు: స్థానిక ఎమ్మెల్యే ఆర్ జితేంద్రగౌడ్ ఎన్నికల ప్రచారం కోసం నంద్యాలకు వెళ్లారు. గురువారం ప్రజలు, కార్యకర్తలకు అందుబాటులో ఉండరు.

కూరగాయల ధరలు



కిలో.. టమోట రూ. 40, మిరప రూ. 40, బీరకాయ రూ. 30, ఉర్లగడ్డ రూ. 20, వంకాయ రూ. 30, బెండకాయ రూ. 30, క్యారెట్ రూ. 60, ఉల్లిగడ్డ రూ. 40

సినిమా గైడ్

గుంతకల్లు	**అమృత్:** లై
వాసవి : జయ జానకి నాయక	**కేపీఎస్ :** జయ జానకి నాయక
చైతన్య : లై	**పామిడి**
కేపీఎస్ : ఫిదా	**మంజు:** ఫిదా
గుత్తి	**హనుమాన్ :** నక్షత్రం

తపాలా ఉద్యోగుల సమ్మె



గుంతకల్లులో సమ్మె చేస్తున్న గ్రామీణ తపాల ఉద్యోగులు

గుంతకల్లుటౌన్: స్థానిక ప్రధాన తపాల కార్యాలయం వద్ద ఏఐజీడీఎస్‌యూ ఆధ్వర్యంలో బుధవారం తపాలా సిబ్బంది సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐజీడీఎస్‌యూ నాయకులు మాట్లాడుతూ జీడీఎస్‌లకు 8 గంటలు పని కల్పించి రెగ్యులర్ చేయాలన్నారు. ఏఐ జీడీఎస్‌యూ కమిటీల రిపోర్టులను త్వరగా అమలు చేయాలన్నారు. ఢిల్లీ, మద్రాస్ క్యాట్ బెంచ్ తీర్పుల ప్రకారం జీడీఎస్‌లకు పెన్షన్ మం జూరు చేయాలన్నారు. టార్గెట్ పేరుతో జీడీఎస్‌లను వేధించడం ఆపాలన్నారు. కార్యక్రమంలో ఏఐజీడీఎస్‌యూ నాయకులు నాగరాజు, రంగారావు, ఆరోగ్యప్ప, ఖాసీం, నారాయణస్వామి, భీమలింగ పాల్గొన్నారు.

గుత్తి:గ్రామీణ ప్రాంత తపాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం స్థానిక ప్రధాన తపాల కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో జీడీఎస్ బ్రాంచ్ కార్యదర్శి అన్వర్, గ్రామీణ తపాల ఉద్యోగుల నాయకులు బాలయ్య, వీరన్న, బీపీఎంలు అబ్దుల్ కలాం, ఆంజినేయులు, జయరామిరెడ్డి, జీడీఎస్‌లు శ్రీనివాసులు, రామప్ప, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

గుత్తి: మండలంలోని లచ్చానుపల్లి గ్రామానికి చెందిన జయలక్ష్మీ అనే వివాహిత బుధవారం సాయంత్రం ఇంట్లో ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యకు యత్నించింది. పాతకొత్తచెరువుకు చెంది న ఈమెకు లచ్చానుపల్లి గ్రామానికి చెందిన నారాపరెడ్డితో 20 ఏళ్ల క్రితం వివాహమైంది. బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ అఘా యిత్యానికి పాల్పడినట్టు బంధువులు తెలిపారు. గమనించిన కుటుంబ సభ్యులు తీవ్రంగా గాయపడిన ఆమెను గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. తాను కడుపు నొప్పితో బాధపడుతూ ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు మేజిస్ట్రేట్ మం జులతకు వాగ్మూలం ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆస్పత్రిలో సమస్యల పరిష్కారం కోసం ధర్నా

కూడేరు: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందుల కొరత తీవ్రంగా ఉందని తక్షణం పరిష్కరించాలని అఖిలభారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ముందు జరిగిన ధర్నాలో ఆ సంఘం జిల్లాకమిటీ సభ్యుడు రాయుడు మాట్లాడుతూ.... గత కొంత కాలంగా ప్రభుత్వ ఆస్పత్రిలో పేషంట్లకు అవసరమైన మందులు, తాగునీరు, బెడ్లు తదితర సమస్యలు అధికంగా ఉన్నాయని తక్షణం పరిష్కరించాలన్నారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డాక్టర్ తిప్పయ్య, తహసీల్దార్ వసంతలతకు అందజేశారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో రెండు దుకాణాల దగ్ధం

ఉరవకొండ: స్థానిక టవర్‌క్లాక్ సమీపంలో బుధవారం రాత్రి విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో రెండు దుకాణాలు దగ్ధమయ్యాయి. పెద్దన్న, శ్రీనివాసులుకు చెందిన దుకాణాల్లో విద్యుత్‌షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా పొగలు రావడంతో షాపుల్లోని వస్తువులకు నిప్పంటుకుంది. షాపులోని వన మూలికలు, రాఖీలు ఇతర కిరాణా వస్తువులు కాలిబూడిదయిపోయాయి. ఈ రెండు షాపుల్లో రూ. 3 లక్షల వరకూ ఆస్తినష్టం వాటిల్లినట్లు బాదితులు తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. అప్పటికే దుకాణాల్లోని వస్తువులన్నీ కాలా బూడిదయిపోయాయి. బాధితుల నుంచి అగ్నిమాపక సిబ్బంది వివరాలు సేకరించారు.

కంపుకొడుతున్న జీఎస్‌బీఎస్

గుంతకల్లుటౌన్: గుత్తి సబ్ బ్రాంచ్ కెనాల్ (జీఎస్‌బీసీ) పాతగుంతకల్లు వాసులకు శాపంగా మారింది. హెచ్చెల్సీ పరిధిలోని జీబీసీకి అనుబంధంగా ఉన్న ఈ కాలువలో గతంలో నీరు పారేది. హెచ్చెల్సీ నీటి కోతల కారణంగా కొన్నేళ్లుగా ఈ కాలువలో సాగునీరు పారడం లేదు. దీంతో ఇది మురుగు కాల్వగా మారిపోయింది. కాలువ గట్లకు ఆనుకుని ఉన్న కాలనీల నుంచి వెలువడే మురునీరు ఈ కాల్వలోకి మళ్లిస్తున్నారు. మురునీటిని మళ్లించకున్నా కాలువ పరిస్థితి బాగాలేని కారణంగా వర్షాల వల్ల వచ్చే నీరు కాల్వలో నిలిచిపోవడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. దుర్వాసన వెదజల్లుతోంది. ఈ కారణంగా సీఐటీయూ కాలనీ, నాగసముద్రం బావికాలనీ, హౌసింగ్ బోర్డు, సున్నపు బట్టీల కాలనీ, ఉమా మహేశ్వరనగర్, దర్గా కాలనీ, పాతగుంతకల్లు, వినాయకా ఘాట్ ప్రాంతాల్లో నివసించే వారికి దోమల బెడద తీవ్రమైపోయింది. దీంతో కాలువకు ఇరువైపులా నివాసముంటున్న ప్రజలు, పాఠశాలల విద్యార్థులు రోగాల బారిన పడుతున్నారు. పాతగుంతకల్లులోని మస్తానయ్య దర్గా సమీపంలో కాలువకు అనుకొని ఉన్న విజ్ఞాన్ జ్యోతి, డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులు, ఉపాధ్యాయులు, దుర్వాసన భరించలేక అవస్థలు పడుతున్నారు. వినాయక ఘాట్ వద్ద శ్మశానవాటిక మధ్యలో నుంచి మురుగు నీరు వెళ్లేందుకు పైపులను ఏర్పాటు చేసి జీబీసీలోకి వదిలారు. దీంతో ఈ మురుగునీరు తాగునీటిలో కలుస్తోందని కాలనీ మహిళలు వాపోతున్నారు.


జీఎస్‌బీసీలో ప్రవహిస్తున్న మురుగు నీరు

బయటికి రాలేకపోతున్నాం



జీబీసీలో మురుగు నీరు ప్రవహిస్తుండడంతో దుర్వాసన వల్ల ఇంట్లో నంచి బయటికి రాలేకపోతున్నాం. ఒకవైపు కాలువ దుర్వాసన, మరోవైపు పబ్లిక్ టాయిలెట్ నుంచి దుర్వాసన వల్ల మూడు రోజులకొకసారి రోగాల బారిన పడుతున్నాము. కాలువలో పందులు సంచరిస్తున్నాయి. అధికారులు కాలువలో మురుగు నీరు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలి.

- బీబీ, నాగప్ప కాలనీ.

ముక్కు మూసుకోవాల్సిందే



జీబీసీకి ఇరువైపుల నివాసముంటున్న ఇళ్ల ముందర మున్సిపాలిటీ అధికారులు మురుగు కాలువలను నిర్మించాలి. కాలువలు లేకపోవడం వల్ల ఇళ్లలోని చెత్త, చికెన్‌వ్యర్థాలను కాలువలో వేస్తున్నారు. వాహనదారులు, పాదాచారులు కాలువలో నుంచి వచ్చే దుర్వాసనతో ముక్కు మూసుకొని పోవాల్సి వస్తోంది.

- మహేష్, పాతగుంతకల్లు.

కాలువలు నిర్మిస్తాం



జీబీసీకి ఇరువైపుల డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. 14 ఆర్థిక సంఘం నిధుల కింద, అమృత్ పథకం కింద డ్రైనేజీ నిర్మాణం పనులను త్వరలో ప్రారంబిస్తాం. కాలనీవాసులు కూడా మురుగు నీటిని జీఎస్‌బీసీలోకి మళ్లించకుండా సహకరించాలి.

- వై సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్

నేటి నుంచి సమస్యల పరిష్కారం కోసం నిరసన

గుంతకల్లుటౌన్: స్థానిక డీఆర్‌ఎం కార్యాలయంలో కాంట్రాక్టు పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గురువారం నుంచి నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వీరభద్రస్వామి పేర్కొన్నారు. బుధవారం స్థానిక డీఆర్‌ఎం కార్యాలయం వద్ద కాంట్రాక్టు కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల జీతాల పెంపు, పీఎఫ్, ఈఎస్ఐ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మే 31వతేదీన నోటీసును కాంట్రాక్టర్ శ్రీనివాసరెడ్డికి ఇచ్చామన్నారు. సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఇంత వరకు పరిష్కరించక పోవడం వల్ల ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఉద్యమాలకు సిద్ధమవుతున్నామన్నారు. సమావేశంలో డీఆర్‌ఎం కార్యాలయం కాంట్రాక్టు కార్మికులు సురేష్, గోపాల్, మస్తాన్, లక్ష్మయ్య, లక్ష్మి, పెద్దక్క, వరలక్ష్మి పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

గుత్తి: మండలంలోని టీ కొత్తపల్లి గ్రామానికి చెందిన ఓబులేశు అనే వ్యక్తి బుధవారం సాయంత్రం క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్యకు యత్నించినట్లు పోలీసులు తెలిపారు. కొంతకాలంగా ఓబులేశు కడుపు నొప్పితో బాధపడుతుండేవాడని, దీంతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో పురుగుల మందును తాగాడని బంధువులు తెలిపారు. గమనించిన కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఫైరింగ్‌పై ఎన్‌సీసీ విద్యార్థులకు అవగాహన

కూడేరు: దేశ సరిహద్దుల్లో శత్రువులను ఎలా ఎదుర్కోవాలి దాడులను ఎలా తిప్పి కొట్టాలి అనే అంశంపై ఎన్‌సీసీ విద్యార్థులకు అధికారులు అవ గాహన కల్పించారు. బుధవారం ఎన్‌సీసీ నగర్‌లో ఫైరింగ్ గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ కెప్టెన్ రమణా నాయుడు మాట్లాడుతూ ఎన్‌సీసీ క్యాంపుల్లో ఫైరింగ్‌పై శిక్షణ పొందిన విద్యార్థులకు ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ తదితర వాటిలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని చెప్పారు. మ్యాప్‌రీడింగ్, డ్రిల్ తదితర వాటిగుర్చి శిక్షణ ఇచ్చారు. తుపాకి పరికరాల గురించి వివరించారు.


ఎన్‌సీసీ నగర్‌లో ఫైరింగ్ శిక్షణ పొందుతున్న విద్యార్థులు

సెర ఆధ్వర్యంలో నవధాన్యాల పంపిణీ

కూడేరు: వేరుశనగ సాగు తగ్గించి నవధాన్యాల వైపు మొగ్గు చూపాలని సెర స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కుళ్లాయిస్వామి రైతులకు సూచించారు. బుధవారం కూడేరు కమ్యూనిటీ హాల్‌లో రైతులకు నవధాన్యాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కుళ్లాయిస్వామి మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు అంతంతమాత్రంగా కురుస్తుండడంతో వేరుశనగ సాగుచేసి నష్టపోకుండా అంతర పంటలు సాగుచేయాలని తెలిపారు. మండలంలో సుజలాన్ ఫౌండేషన్ సహకారంతో ఇప్పేరు, కడద రకుంట, జయపురం, చోళసముద్రం, కూడేరు, ముద్దలాపురం గ్రామాల రైతులకు నవధాన్యాల కిట్లను అదిస్తున్నామని రైతులు వీటిని సాగు చేయాలన్నారు. అనంతరం రైతులకు నవదాన్యాల కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూడేరు తహసీల్దార్ వసంతలత, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, వీఆర్వో రవికాంత్‌రెడ్డి, సెర కార్యకర్తలు రఘు, వన్నూరుస్వామి, యశోదమ్మ, సుజలాన్ ఫౌండేషన్ హెచ్‌ఆర్ చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.


నవధాన్యాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

23న హుండీ లెక్కింపు

పామిడి: పట్టణంలోని శ్రీ భోగేశ్వర, లక్ష్మీచెన్నకేశస్వామి దేవాలయాల్లో ఈ నెల 23న హుండీల లెక్కింపు నిర్వహిస్తున్నట్లు ఆ ఆలయ కార్మిక నిర్వహణాధికారి కిష్టయ్య పేర్కొన్నారు. అదేరోజు సర్వే నెంబర్ 1288-ఏ పొలం కౌలుకు వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు వేలంలో పాల్గొనాలని కోరారు.

'మంత్రిని తొలగించాలి'

కూడేరు: దళితులను కించపరిచేలా మాట్లాడిన రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డిని వెంటనే పదవి నుంచి తొలగించాలని సీపీఐ అనుబంధ సంఘం డీహెచ్‌పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం కూడేరులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీహెచ్‌పీఎస్ జిల్లా కన్వీనర్ మల్లికార్జున మాట్లాడుతూ మంత్రిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాకార్యదర్శి కేశవరెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి సంగప్ప, వెంకటేశ్, నారాయణస్వామి పాల్గొన్నారు.

నేడు దంత వైద్యశిబిరం

బెళుగుప్ప: మండల కేంద్రంలో గురువారం ఆర్డీటీ ఆధ్వ ర్యంలో దంత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆర్డీటీ సిబ్బంది ముత్తు, వీరన్న, నారాయణస్వామి తెలిపారు. తండాకు వెళ్లే దారి పక్కన ఉన్న వేంకటేశ్వర కల్యాణమండపంలో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామన్నారు. స్పెయిన్ దేశానికి చెందిన దంత వైద్య నిపుణులచే ఈ శిబిరం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్ / ఆర్బిట్రేటర్, అనంతపురము
డి.ఆర్.ఏ. 382/2016

మెస్సర్స్ శ్రీరామ్ చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, గుంతకల్లు బ్రాంచ్ ---- డిస్‌పూటెంట్

వర్సెస్

బి.శ్రీనివాస్ మరియు ఇతరులు – అపోనెంట్స్

అపోనెంట్ 2మరియు 3కి నోటీసు

2. బి.రామాంజినేయులు తండ్రి బి.జి.గోవిందప్ప వయస్సు 35 సం.లు. ఉద్యోగి సబ్ ఇంజనీర్, ఓ.ఎస్.డి. ఎస్.పి.డి.సి. ఎ.పి.లిమిటెడ్, మడకశిర నివాసం డోర్ నెం. 18/323-11 తిలక్‌నగర్, గుంతకల్లు టౌన్, అనంతపురం జిల్లా.
3. పి.భాస్కర్‌నాయుడు తండ్రి పి.కొండయ్య వయస్సు 42 సం.లు. వ్యాపారం నివాసం డోర్ నెం. 2/58 జి.కొట్టాల, గుంతకల్లు టౌన్, అనంతపురం జిల్లా.

డిస్‌పూటెంట్, డిస్‌పూట్ బాకీమొత్తం రూ. 97,931/-లు రాబట్టుకొనుటకు గానూ మీపై దాఖలుచేసిన డిస్‌పూట్‌లో 2 మరియు 3కి అపోనెంట్ అయిన మీరు 30-8-2017 తేదీన హాజరు అగుటకు గానూ వాయిదా వున్నది. పైదినం ఉదయం 11.00 గంటలకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ O/o ది జిల్లా రిజిస్ట్రార్, డోర్.నెం. 6-3-134, 1వ అంతస్తు, రామ్‌నగర్, అనంతపురము వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోనంతట డిస్‌పూట్ మీ పరోక్షమున తీర్మానించబడును.

By order of Deputy Registrar of Chits
O/of the District Registrar, Registration and Stamps Dept., D.No. 6-3-134, 1st Floor, Ram Nagar, Ananthapuramu

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్ / ఆర్బిట్రేటర్, అనంతపురము
డి.ఆర్.ఏ. 164/2016

మెస్సర్స్ శ్రీరామ్ చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, గుంతకల్లు బ్రాంచ్ ---- డిస్‌పూటెంట్

వర్సెస్

బి.వెంకటేష్ మరియు ఇతరులు – అపోనెంట్స్

అపోనెంట్ 3కి నోటీసు

3. పి.వీరాంజనేయులు తండ్రి పి.నరసింహులు వయస్సు 33 సం॥లు ఉద్యోగి పోలీస్ కానిస్టేబుల్, రైల్వే పోలీస్ స్టేషన్, గుంతకల్లు. నివాసం డోర్ నెం. 6/1044-4 భాగ్యనగర్, గుంతకల్లు, అనంతపురం జిల్లా.

డిస్‌పూటెంట్, డిస్‌పూట్ బాకీమొత్తం రూ. 3,18,779/-లు రాబట్టుకొనుటకు గానూ మీపై దాఖలుచేసిన డిస్‌పూట్‌లో 3కి అపోనెంట్ అయిన మీరు 30-8-2017 తేదీన హాజరు అగుటకు గానూ వాయిదా వున్నది. పైదినం ఉదయం 11.00 గంటలకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ O/o ది జిల్లా రిజిస్ట్రార్, డోర్.నెం. 6-3-134, 1వ అంతస్తు, రామ్‌నగర్, అనంతపురము వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోనంతట డిస్‌పూట్ మీ పరోక్షమున తీర్మానించబడును.

By order of Deputy Registrar of Chits
O/of the District Registrar, Registration and Stamps Dept., D.No. 6-3-134, 1st Floor, Ram Nagar, Ananthapuramu

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్ / ఆర్బిట్రేటర్, అనంతపురము
డి.ఆర్.ఏ. 209/2016

మెస్సర్స్ శ్రీరామ్ చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, గుంతకల్లు బ్రాంచ్ ---- డిస్‌పూటెంట్

వర్సెస్

ఎం.గిరిబాబు మరియు ఇతరులు – అపోనెంట్స్

అపోనెంట్ 2 మరియు3కి నోటీసు

2. వి.రమేష్ తండ్రి వి.అశ్వర్థముని వయస్సు 41 సం॥లు ఉద్యోగి ట్రాక్‌మెన్-IV, ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్, ఎస్.సి.రైల్వేస్, గుత్తి. నివాసం డోర్ నెం. 16/898-7, నందలపాడు, తాడిపత్రి టౌన్, అనంతపురం జిల్లా
3. వి.శేఖర్ తండ్రి వి.దేవదానం వయస్సు 36 సం॥లు ఉద్యోగి టెక్నీషియన్-II, మెకానికల్ డిపార్ట్‌మెంట్, ఎస్.సి.రైల్వేస్, గుత్తి. నివాసం క్వార్టర్ నెం. 457/డి, రైల్వే క్వార్టర్స్, పాత సెంట్రల్ స్కూల్, గుత్తి టౌన్, అనంతపురం జిల్లా.

డిస్‌పూటెంట్, డిస్‌పూట్ బాకీమొత్తం రూ. 51,379/-లు రాబట్టుకొనుటకు గానూ మీపై దాఖలుచేసిన డిస్‌పూట్‌లో 2 మరియు 3కి అపోనెంట్ అయిన మీరు 30-8-2017 తేదీన హాజరు అగుటకు గానూ వాయిదా వున్నది. పైదినం ఉదయం 11.00 గంటలకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ O/o ది జిల్లా రిజిస్ట్రార్, డోర్.నెం. 6-3-134, 1వ అంతస్తు, రామ్‌నగర్, అనంతపురము వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోనంతట డిస్‌పూట్ మీ పరోక్షమున తీర్మానించబడును.

By order of Deputy Registrar of Chits
O/of the District Registrar, Registration and Stamps Dept., D.No. 6-3-134, 1st Floor, Ram Nagar, Ananthapuramu

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్ / ఆర్బిట్రేటర్, అనంతపురము
డి.ఆర్.ఏ. 359/2016

మెస్సర్స్ శ్రీరామ్‌రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్, అనంతపురం ---- డిస్‌పూటెంట్

వర్సెస్

పి.దివాకర్ మరియు ఇతరులు – అపోనెంట్స్

అపోనెంట్ 1,2 మరియు 3కి నోటీసు

1.పి.దివాకర్ తండ్రి పి.ఏసుదాసు వయస్సు 60 సం॥లు ఉద్యోగి పోస్ట్‌మెన్, పోస్టాఫీసు, పామిడి. నివాసం డోర్ నెం. 7-367, పామిడి టౌన్, అనంతపురం జిల్లా.
2. ఎ.సి.వెంకటేశులు తండ్రి ఎ.సి.పోతన్న వయస్సు 46 సం॥లు ఉద్యోగి పోస్టల్ అసిస్టెంట్, నల్లకుంట్ల. నివాసం కరుట్లపల్లి గ్రామం మరియు పోస్ట్, కూడేరు మండలం, అనంతపురం జిల్లా
3. బి.శాంతమూర్తి తండ్రి బి.ఆంజినేయులు వయస్సు 50 సం॥లు ఉద్యోగి పోస్ట్‌మెన్, పోస్టాఫీసు, పామిడి. నివాసం డోర్ నెం. 7-263, పామిడి టౌన్, అనంతపురం జిల్లా.

డిస్‌పూటెంట్, డిస్‌పూట్ బాకీమొత్తం రూ. 19,253/-లు రాబట్టుకొనుటకు గానూ మీపై దాఖలుచేసిన డిస్‌పూట్‌లో 1,2 మరియు 3కి అపోనెంట్ అయిన మీరు 27-9-2017 తేదీన హాజరు అగుటకు గానూ వాయిదా వున్నది. పైదినం ఉదయం 11.00 గంటలకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ O/o ది జిల్లా రిజిస్ట్రార్, డోర్.నెం. 6-3-134, 1వ అంతస్తు, రామ్‌నగర్, అనంతపురము వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోనంతట డిస్‌పూట్ మీ పరోక్షమున తీర్మానించబడును.

By order of Deputy Registrar of Chits
O/of the District Registrar, Registration and Stamps Dept., D.No. 6-3-134, 1st Floor, Ram Nagar, Ananthapuramu

నేడు ముద్దిరెడ్డిపల్లిలో శ్రీకృష్ణుడికి గ్రామోత్సవం

హిందూపురం అర్బన్: పట్టణ పరిధిలోని ముద్దిరెడ్డిపల్లిలో గురువారం కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు హిందూ ప్రబోధ సేవా సమితి సభ్యులు పేర్కొన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కృష్ణాష్టమిని పురస్కరించుకుని మూడు రోజులుగా వివిధ కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇందులో భాగంగా గురువారం పుర వీధుల్లో కృష్ణ ప్రతిమతో ఊరేగింపు చేస్తున్నట్లు వారు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

నిరవధిక సమ్మెలోకి గ్రామీణ తపాలా ఉద్యోగుల

హిందూపురం టౌన్ : గ్రామీణ తాపాలా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వారు మంగళవారం నిరవధిక సమ్మెను ప్రారంభించారు. పట్టణంలోని ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం డివిజన్ నాయకులు శ్రీరాములు నాయక్, నరసింహులు, ప్రభాకర్ మాట్లాడుతూ... టార్గెట్ల పేరుతో జీడీఎస్‌లను బలవంతం చేయడం, వేధించడం ఆపాలని ప్రభుత్వానికి కమలేష్‌చంద్ర అందజేసిన నివేదికపై వెంటనే స్పందించి, డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. 7వ వేతన సవరణకు సంబం.ధించి కమిటీ రిపోర్టును కమలేష్ చంద్ర గత ఏడాది నవంబర్‌లో కేంద్రప్రభుత్వానికి అందజేసినా, కమిటీ రిపోర్టును అమలు చేయడంలో ప్రభుత్వం అలసత్వం వహిస్తోందన్నారు. దీనికి నిరసనగా అఖిల గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం ఇచ్చిన పిలుపు మేరకు సమ్మె చేస్తున్నట్లు తెలిపారు.

బడిఈడు పిల్లలు బయట ఉండరాదు : ఎంఈఓ

హిందూపురం టౌన్ : బడిఈడు పిల్లలు బయటలేకుండా చూడాలని, అలాంటి వారిని గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలని ఎంఈఓ సురేష్‌బాబు ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. స్థానిక ఎమ్మార్సీ భవనంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనంలో కోడిగుడ్డు తప్పనిసరిగా ఇవ్వాలని, ఎంఆర్ వ్యాక్సిన్‌ను ప్రతి విద్యార్థికి వేయించాలన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతపై ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణ తప్పనిసరి అన్నారు. చదువు ఎదుగు కార్యక్రమం ప్రతినెలా మూడో గురువారు సాయంత్రం జరగాలన్నారు. బయోమెట్రిక్‌ను ప్రతి యూపీ, జెడ్పీహెచ్‌ఎస్‌లో అమలు చేయాలన్నారు. అనాథ పిల్లలను వసతిగృహాల్లో చేర్పించేందుకు సహకరించాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న విద్యాకార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

అదుపుకాని డెంగీ

రోగులతో కిటకిటలాడుతున్న ప్రభుత్వాసుపత్రి



ఒకే మంచంపై ఉన్న ఇద్దరు చిన్నారులను పరిశీలిస్తున్న వైద్యుడు

హిందూపురం అర్బన్: ప్రభుతాసుపత్రిలోని చిన్న పిల్లల వార్డు జ్వరపీడితులతో కిక్కిరిసిపోయింది. డెంగీ తదితర విషజ్వరాలు సోకిన వారితో ఆసుపత్రి కిటకిటలాడుతోంది. బుధవారం ఒక్కరోజే 25 మంది చిన్నారులు జ్వరాలతో ఆసుపత్రిలో చేరారు. చిన్న పిల్లల వార్డులో దాదాపు 80మందికిపైగా జ్వరాలతో ఆసుపత్రిలో చేరారు. మంచాలు తగినన్ని లేకపోవడంతో ఒకే మంచంపై ఇద్దరు, ముగ్గురు సర్దుకోవాల్సి వస్తోంది. వ్యాధులకు సీజన్ కావడంతో అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలుపుతున్నారు.

జాగ్రత్తలు పాటించకపోతే ముప్పే

ప్రస్తుతం వర్షాలు పడుతుండటంతో వ్యాధులు తీవ్రంగా వస్తున్నాయి. జ్వరాలతో చిన్నారులు ఆసుపత్రికి వస్తున్నారు. ఇళ్లవద్ద, పరిసర ప్రాంతాల్లో శుభ్రంగా ఉంచుకోకపోతే ముప్పు తప్పదు. తాగునీటి ప్రాత్రల తప్పక మూతలు ఉంచాలి. కాచి చల్లార్చిన నీరు తాగాలని, దోమతెరలు, దోమల చుట్టలు తదితర జాగ్రత్తలు పాటించాలి. జ్వరం వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించాలి.

- కేశవులు, ఆసుపత్రి సూపరింటెండెంట్



రోగులతో కిటకిటలాడుతున్న ప్రభుత్వ ఆసుపత్రి

లోకల్ గైడ్


localguide

హిందూపురం మార్కెట్‌లో కూరగాయల ధరలు



టమోట రూ.40, ఉల్లి 40, మిరప 60, బీరకాయ 40, ఉర్లగడ్డ 20, వంకాయ 30, బెండకాయ 40, క్యారెట్ 60, బీన్స్ 60, కోసు 30, మునగ 60, ముల్లంగి 40, బటాణి 120, సీమవంకాయ 60, నెమలికోసు 60, దొండకాయ 40, బీట్‌రూట్ 40, క్యాబేజీ 20, తెల్లగడ్డలు 100, కాకరకాయ 60, సొరకాయ 30, గోరు చిక్కుడు 40, చిక్కుడు 40, క్యాప్సికమ్ 80, అల్లం : 80

పట్టుగూళ్ల ధరలు



కనిష్ఠం (సీబీ) రూ.243.00, (బైవోల్టీన్) 290.00, గరిష్ఠం(సీబీ)350.00, (బైవోల్టీన్) 465.00, సగటు (సీబీ) 295.00, (బైవోల్టీన్) 377.00.

చింతపండు ధరలు

కర్పూలి 10 కిలోలు రూ.600-1575, ఫ్లవర్ రకం రూ.350-850, బోటురకం రూ.200-250

హిందూపురంలో సినిమాలు

శ్రీనివాస - నక్షత్రం -2, **విష్ణు** - ఫిదా,
గురునాథ్- జయ జానకి నాయక, **అమృత్** - దండుపాళ్యం,
లక్ష్మి - లై, **బాలాజీ** - స్పైడర్‌మెన్

కాలువపల్లిలో వైద్య సేవలు

పరిగి : మండలంలోని కాలువపల్లిలో జ్వరాలు విజృంభిస్తుండటంతో ఇటీవల ముగ్గురు ఆసుపత్రికి చేరారు. విషయం తెలుసుకున్న పరిగి ఆరోగ్య కేంద్రం సిబ్బంది బుధవారం గ్రామాన్ని సందర్శించారు. జ్వర పీడితులకు వైద్య పరీక్షలు నిర్వహించి సాధారణ జ్వరంగా నిర్ధారించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ తిరిగి విచారించారు. కాలువల్లో అబేట్ మందును పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ వాసుదేవ మధ్యస్థ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల దోపిడీకి చెక్

- పురంలో లాక్డ్‌హౌస్ మానిటరింగ్ సిస్టం అమలు
- తాళం వేసిన ఇళ్లకు ఇకపై మూడో కన్ను ఏర్పాటు
- కంట్రోల్ రూమ్ నుంచి పోలీసుల పర్యవేక్షణ
- ఏడు సీసీ కెమెరాలతో ప్రారంభం



సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవలసిన ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్

పోలీసులు ఇళ్లకు అమర్చే సీసీ కెమెరా



హిందూపురం టౌన్ : ఇటీవలి కాలంలో రోజు రోజుకు పట్టణాల్లో పెరుగుతున్న ఇళ్ల దొంగతనాలకు ఎలాగైనా చెక్ పెట్టాలనే ఉద్దేశ్యంతో పోలీసులు కొత్తతరహా ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. ఇకమీదట పట్టణంలోని ప్రజలు పనుల నిమిత్తం కుటుంబంతో వేరే ఊర్లకు వెళ్లినప్పుడు... ఇంట్లో దొంగతనాల భయం మరిచిపోవచ్చంటున్నారు. అపరిచితుల రాకను పసిగట్టి ఇంటి యజమానితో పాటు పోలీసులను అప్రమత్తం చేసే యాప్ ఎల్‌హెచ్‌ఎంఎస్‌ను పోలీసులు అమలు చేశారు. పట్టణ ప్రజలు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని పోలీసుల వద్ద రిజిస్టర్ చేసుకుంటే ఊరికి వెళ్లే ముందు సమాచారాన్ని సెల్‌ఫోన్ ద్వారా ఎస్‌ఎంఎస్ పంపవచ్చు. అప్పుడు పోలీసులే వచ్చి ఇంటికి సీసీ కెమెరా ఏర్పాటుచేసి ఇళ్ల దొంగతనానికి చెక్‌పడేలా చేస్తారు. చోరీలను అరికట్టేందుకు పోలీసులు ఈ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని పట్టణ ప్రజలకు అందుబాటులో తెచ్చారు. ఈ యాప్‌పై పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు.

యాప్ డౌన్ లోడ్ ఇలా...

గూగుల్ ప్లేస్టోర్ నుంచి ఎల్‌హెచ్‌ఎంఎస్ ఏపీ పోలీస్ అనే యాప్‌ను ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసు కోవాలి. యాప్ ఓపెన్‌చేసి రిజిస్టర్ చేసుకోవాలి. ఇందులో ఇంటి యజమాని, అడ్రస్, డోర్ నెంబరు, ప్రాంతం వివరాలు నమోదుచేస్తే... కన్ఫర్మ్ చేయడానికి ఓటీపీ మెసేజ్ వస్తుంది. ఓటీపిని ఎంటర్ చేస్తే యూజర్ ఐడీ వస్తుంది. దీనిని మరిచిపోకుండా గుర్తుపెట్టుకోవాల్సి వస్తుంది.

ఊరు వెళ్లినప్పుడు సమాచారం ఇలా ఇవ్వాలి

పట్టణంలో ఎవరైనా ఊరికి వెళ్తుంటే యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నవారు స్థానిక పోలీసులకు ఫోన్ ద్వారాకానీ యాప్ ద్వారాకానీ సమాచారం పంపవచ్చు. మొబైల్ యాప్ నుంచి రిక్వెస్ట్ పోలీస్ వాచ్ ద్వారా యూజర్ ఐడీని ఎంటర్‌చేసి... మనం ఊరికెళ్లే సమయం, వచ్చే రోజు చెప్పాల్సి ఉంటుంది. అయితే ఊరికి వెళ్లే 3గంటల ముందుగా సమాచారం ఇస్తే ఆ ఇంటి వద్దకు పోలీసులు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తారు. ఇదికూడా ఎవరూ గుర్తించని విధంగా రహస్య ప్రాంతంలో అమరుస్తారు. రాత్రి సమయంలో సైతం దృశ్యాలను స్పష్టంగా చిత్రీకరించడంతో పాటు 72గంటల పాటు రికార్డ్ స్టోరేజ్ అయ్యేందుకు ఇందులో అవకాశం ఉంటుంది.

దొంగ దొరికేదిలా..

తాళం వేసి ఉన్న ఇంటికి సీసీకెమెరా ఏర్పాటు చేసి ఉన్నపుడు ఎవరైనా ఆ ఇంటిలోకి ప్రవేశిస్తే... వెంటనే ఎస్‌ఎంఎస్ విధానం ద్వారా ఇంటి యజమానికి, పోలీసులకు సమాచారం అందుతుంది. దీంతో వారు అప్రమత్తమయ్యేందుకు ఆస్కారం ఉంటుంది. అప్రమత్తమైన బ్లూ క్లోట్స్ సిబ్బందికానీ బీట్ పోలీసులు కానీ దొంగలను పట్టుకోవడానికి ఆస్కారం ఉంటుంది. మొదట అనంతపురంలో దీనిని అమలుచేసి అక్కడ సత్ఫలితాలు ఇవ్వడంతో హిందూపురంలో ఏర్పాటు చేశారు. మొదటి విడతలో ఏడు కెమెరాలను హిందూపురానికి పంపారు. జిల్లాలోని మిగిలిన ముఖ్య పట్టణాల్లోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు అమలు చేస్తామని పోలీస్ ఉన్నతాధికారులు పేర్కొన్నారు.

దాతలు ముందుకొస్తే మరిన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం



పట్టణాల్లో జరుగుతున్న దొంగతనాలకు చెక్ పెట్టేందుకు తాళాలు వేసిన ఇళ్లకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం. మొదటి విడతలో హిందూపురానికి ఏడు కెమెరాలు ఇచ్చారు. అలాగే పట్టణంలో ఉన్న ధనవంతులు వారి ఇళ్లకు ఏర్పాటు చేసుకుని, తెలిసిన వ్యక్తులెవరైనా ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు వారికి అందజేస్తే బాగుంటుంది. దాతలు ముందుకొచ్చి ఇలాంటి వాటికి సహకరిస్తే నేరాలు అదుపుకు ఉపయోగపడుతుంది.

- కరీముల్లాషరీఫ్, డీఎస్పీ

అంగన్‌వాడీ కేంద్రాలకు వంట పాత్రల పంపిణీ



వంటపాత్రలను అందజేస్తున్న జడ్పీటీసీ సభ్యుడు లక్ష్మీనారాయణరెడ్డి, సర్పంచ్ శ్రీకళ

చిలమత్తూరు : అన్న అమృతహస్తం పథకం కింద చిలమత్తూరు గ్రామపంచాయతీ పరిధిలోని 24అంగనవాడీ కేంద్రాలకు స్థానిక గ్రామ పంచాయతీ వారు వంట పాత్రలు పంపిణీ చేశారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో జడ్పీటీసీ సభ్యుడు లక్ష్మీనారాయణరెడ్డి, స్థానిక సర్పంచ్ శ్రీకళ వంట పాత్రలను అంగనవాడీ కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.80వేలు వెచ్చించి అంగనవాడీ కేంద్రాలకు వంట పాత్రలు అందించినట్లు తెలిపారు. ఒక్కో కేంద్రానికి కుక్కర్, స్పూన్‌లు, గిన్నెలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శివానందనాయక్, ఉప సర్పంచ్ చంద్రారెడ్డి, గ్రామ కార్యదర్శి సతీష్, మాజీ సర్పంచ్ అశ్వత్థప్ప పాల్గొన్నారు.

'కొడికొండ చెక్‌పోస్టులో బస్‌షెల్టర్ నిర్మించాలి'

చిలమత్తూరు : మండలంలోని కొడికొండ చెక్‌పోస్టులో ప్రయాణికుల సౌకర్యార్థం బస్‌షెల్టర్ ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. జాతీయ రహదారికి అనుగుణంగా ఉన్న కొడికొండ చెక్‌పోస్టు కూడలి నిత్యం ప్రయాణికుల రద్దీతో సందడిగా ఉంటుంది. ఇక్కడి నుంచి హిందూపురం, కదిరి, పుట్టపర్తి, బాగేపల్లి తదితర ప్రాంతాలకు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. అయితే ఈప్రదేశంలో బస్‌షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ప్రయాణికులు రోడ్డుపై నిలబడి నిరీక్షించాల్సి వస్తోంది. ఎమ్మెల్యే బాలకృష్ణ చొరవ తీసుకుని ప్రయాణికుల సౌకర్యార్థం ఇక్కడ బస్ షెల్టర్ నిర్మించాలని కోరుతున్నారు.

22న మున్సిపల్ కార్మికుల 'ఛలో విజయవాడ'

హిందూపురం అర్బన్: మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఈనెల 22న ఛలో విజయవాడ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు తెలిపారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ కార్మికుల సమస్యలపై యూనియన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ డివిజన్ నాయకులు రాజప్ప మాట్లాడుతూ రాజప్ప మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీఓ నంబర్ 279 రద్దుచేయాలని, కార్మికులను పర్మినెంట్ చేయాలనే పలు తదితర డిమాండ్లతో ఛలో విజయవాడ చేపట్టినట్లు తెలిపారు.

దోమల నివారణపై అవగాహన

చిలమత్తూరు : స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్ శివయ్య ఆధ్వర్యంలో బుధవారం దోమల నివారణపై గ్రామ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో దోమలు వృద్ధిచెంది సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా వ్యవహరించాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శివానందనాయక్, ఈఓఆర్డీ శకుంతల, ఉపాధిహామీ ఏపీఓ అమరావతి, గ్రామ కార్యదర్శులు టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటుపుస్తకాల పంపిణీ

లేపాక్షి: మండల పరిధిలోని కే బసవనపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బుధవారం ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్, స్కూల్ కమిటీ చైర్మన్ తిప్పారెడ్డి ఆధ్వర్యంలో రూ.5వేలు విలువచేసే పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు, నోటుపుస్తకాలు జామెట్రి బాక్సులు, పలకలను అందజేశారు. విద్యార్థులు బాగా చదివి, ముందు ఇలాంటి సహాయ సహకారాలు అందించాలని కోరారు

కమనీయం వేణుగోపాల స్వామి కల్యాణం

అధిక సంఖ్యలో హాజరైన భక్తులు





కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్న వేదపండితులు, హాజరైన భక్తులు

హిందూపురం అర్బన్: పట్టణ పరిధిలోని చిన్నమార్కెట్‌లో వెలసిన శ్రీ వేణుగోపాలస్వామి కల్యాణం కమనీయంగా జరిగింది. కృష్ణాష్టమి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆలయంలో రుక్మిణీ సత్యభామ, శ్రీ వేణుగోపాలస్వామి కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా సాగింది. వేదపండితుడు సునీల్ శర్మ బృందం మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ కల్యాణం జరిపించారు. ఈ సందర్భంగా ఆలయంలో మూలవిరాట్‌కు వివిధ అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కనులారా తిలకించారు. గోవింద నామ స్మరణతో ఆలయం మార్మోగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం యాదవ సంఘం, భక్తాదులచే దీపోత్సవం నిర్వహించినట్లు ఈఓ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీ ఆలయ కమిటీ అధ్యక్షుడు రాయల్‌గోపాల్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

నేడు రథోత్సవం

కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా గురువారం చిన్న మార్కెట్ సర్కిల్‌లో ఉట్టి కొట్టే కార్యక్రమం, అనంతరం దేవేరులను రథంపై ఉంచి ఊరేగించనున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఈఓ, ఆలయ కమిటీ సభ్యులు శ్రీధర్, నంజయ్య తదితరులు కోరారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు



ప్రతిభ కనబరచిన విద్యార్థులతో ట్రస్ట్ సభ్యులు, ఉపాధ్యాయులు

హిందూపురం అర్బన్ : పట్టణ పరిధిలోని ఎంజీఎం పాఠశాలలో విద్యకు ప్రోత్సాహం అందిస్తూ శ్యామలారత్నం ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుధవారం నగదు బహుమతులు అందించారు. ఇంగ్లీష్, తెలుగు మాధ్యమాల్లో అత్యంత ప్రతిభ కనబరచిన మొదటి ముగ్గురు చొప్పున విద్యార్థులకు రూ.1500, రూ.1250, రూ.1000చొప్పున నగదు బహుమతిని అందించారు. ఇందులో ఇంగ్లీష్ మాధ్యమంకు సంబంధించి కీర్తన, గంగాభవానీ, షేక్ సుహేబ్‌లు, తెలుగు మాధ్యమంలో ఇంద్రాణి, రేష్మా, వసీమాలు ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధి సుజాత బాలాజీ, హెచ్ఎం జీవరత్నమ్మ, ఏహెచ్ఎం బాలకంబన్న తదితరులు పాల్గొన్నారు.

'ఉత్తమ' అవార్డు బాధ్యత పెంచింది : సీడీపీఓ



సీడీపీఓ నాగమల్లీశ్వరిని సన్మానిస్తున్న దృశ్యం

హిందూపురం అర్బన్: ఉత్తమ సీడీపీఓ అవార్డు మరింత బాధ్యత పెంచిందని సీడీపీఓ నాగమలల్లీశ్వరి పేర్కొన్నారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో బుధవారం ఏసీడీపీఓలు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఆమెకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ జిల్లాలో ఉత్తమ సీడీపీఓగా హిందూపురం పరిధికి రావడం గర్వకారణమన్నారు. అయితే ఇందులో తాను సాధించినది ఏమీ లేదని అందరి సహకారంతోనే ఈ అవార్డు వచ్చిందన్నారు. లబ్దిదారులకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందపరచడంలో .జిల్లాలోనే హిందూపురం ముందుందన్నారు. అలాగే జిల్లాలో ప్రీ స్కూల్ కేంద్రాల నిర్వహణలో ఆదర్శంగా నిలిచామన్నారు. కార్యక్రమంలో ఏసీడీపీఓలు శ్రీలత, ఉమాశంకరమ్మ, సూపర్‌వైజర్లు దస్తగిరియమ్మ, ఆనందమ్మ, పుల్లమ్మ, సుశీల,సౌభాగ్యవతి, సారమ్మ, పట్టణ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు హాజరయ్యారు.

పదవీ విరమణ అటెండర్‌కు సన్మానం

హిందూపురం రూరల్ : కిరికెర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ అటెండర్ చిన్నప్పయ్య పదవీ విరమణ పొందగా సీఈఓ రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు ఆదినారాయణప్ప బుధవారం ఘనంగా సన్మానించారు. దుశ్శాలువలతో, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా రూ.10వేల చెక్కును బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు చౌడప్ప, ఏకాశప్ప, సావిత్రమ్మ, జగన్నాథ్‌రెడ్డి, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రతిభా విద్యార్థులకు అభినందనలు



ప్రతిభ చాటిన విద్యార్థులతో పాఠశాల సిబ్బంది

లేపాక్షి : స్థానిక జ్యోతిరావ్‌బా పూలే గురుకుల పాఠశాల విద్యార్థులను ప్రిన్సిపాల్ కదిరప్ప బుధవారం అభినందించారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవాలను పురస్కరించుకుని వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్ పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారని, ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అనంతపురంలో మంత్రి కాలువ శ్రీనివాసులు, కలెక్టర్ వీరపాండ్యన్ ప్రశంసపత్రాలు అందుకొన్నారు. వక్తృత్వంలో జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతిని యశ్వంత్, ద్వితీయ యశ్వంత్‌కుమార్, వ్యాసరచనలో ద్వితీయం హరినాయక్, డ్రాయింగ్‌లో ప్రథమ గోవర్ధన్, ద్వితీయ బహుమతి సాయితేజ సాధించినట్లు ప్రిన్సిపాల్ కదిరప్ప తెలిపారు.

ఆటో బోల్తా - తప్పిన ప్రమాదం

హిందూపురం రూరల్ : హిందూపురం -కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో మధ్యాహ్నం 2.30గంటల సమయంలో గౌరీబిదనూరు నుంచి ఆటా, మైదా మూటల లగేజీతో హిందూపురం వైపు వస్తున్న ఆటో బోల్తా పడింది. సరిహద్దుకు రెండు పర్లాంగు దూరంలో యాక్సిల్ కట్‌అయి బోల్తాపడింది. అదృష్టవశాత్తు ఎటువంటి ప్రమాదం జరుగలేదు. ఆటో డ్రైవర్ అశోక్ స్వల్పగాయాలతో బయటపడ్డాడు. అనంతరం లగేజిని ఇతర ఆటోలో హిందూపురం తరలించారు.



బోల్తాపడిన ఆటో

మరమగ్గాల కార్మికులు బీమాకోసం దరఖాస్తు చేసుకోండి

హిందూపురం టౌన్: హిందూపురం ప్రాంతంలోని మరమగ్గాల కార్మికులు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని చౌడేశ్వరీ పవర్‌లూమ్స్ వీవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కోరారు. ముద్దిరెడ్డిపల్లిలోని శివబాలయోగి ఆశ్రమంలో గురువారం నుంచి నాలుగు రోజులపాటు దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. కార్మికుల పిల్లలుంటే స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు.దీనిని మరమగ్గాల కార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేడు ఉపాధి హామీ పథకం పనులపై ప్రజావేదిక

తలుపుల : స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో గురువారం ఉదయం 10 గంటలకు ఉపాధిహామీ పథకం పనులపై ప్రజావేదికను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కే పోలప్ప , ఇన్‌చార్జ్ ఏపీఓ పీవీ మోహన్ తెలిపారు. ఈ ప్రజావేదికలో మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో 2016 జూన్ నుంచి 2017 జూన్ వరకు జరిగిన ఉపాధి పనులు, సీసీ రోడ్లు, అటవీశాఖ పనులు, పింఛన్లు, స్కాలర్‌షిప్‌ల పంపిణీపై సామాజిక తనిఖీ సిబ్బంది తీసుకువచ్చిన నివేదికలను ప్రజావేదికలో చదివి వినిపిస్తారని ఆయన తెలిపారు.

రెండు నెలలుగా అందని పాలు, గుడ్లు

మండలంలోని అంగన్‌వాడీలకు సరఫరా కాని వైనం - చోద్యం చూస్తున్న అధికార గణం



తనకల్లు అంగన్‌వాడీ కేంద్రం

తనకల్లు : చిన్న పిల్లలు, గర్భిణులు, బాలింతలు, కిశోరబాలికలకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అంగన్‌వాడీల ద్వారా పాలు, కోడి గుడ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతోంది. అయితే రెండు నెలలుగా మండలానికి పాలు, గుడ్లు రాకపో వడంతో పౌష్టికాహారం అందక చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు ఇబ్బందులు పడుతున్నా రు. ప్రతి రోజూ వారు అంగన్‌వాడీ కేంద్రాల చుట్టూ పౌష్టికాహారం కోసం ప్రదక్షిణలు చేస్తున్నారు. సరఫరా విషయంలో పర్యవేక్షించాల్సిన సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వ్యక్త మవుతున్నాయి. అలాగే స్త్రీ , శిశు సంక్షేమం కోసం ఏర్పడిన అంగన్‌వాడీలు ఆశించిన స్థాయిలో పనిచే యడం లేదన్న ఆరోపణలు లేక పోలేదు. రెండు నెలలుగా అంగన్‌వాడీ కేంద్రాలకు పౌష్టికాహారం అందక పోయినా.. సంబంధిత అధికారులు పట్టించు కోక పోవడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నా యి. మండల వ్యాప్తంగా 98 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నా యి. ప్రతి 15 రోజులకు ఒక సారి కోడిగుడ్లు, పాలు అందాల్సి ఉంది. వీటిని అంగన్‌వాడీ కార్యకర్త లు తమ కేంద్రాల పరిధిలోని బాలింతలు, గర్భిణులు, కిశోర బాలికలు, చిన్నారులకు పంపిణీ చేయాల్సి ఉం ది. అయితే కాంట్రాక్టర్ నెలకు, రెండు నెలలకు ఒక సారి సరఫరా చేస్తుండటంతో లబ్ధిదారులకు ఇవ్వా ల్సిన మోతాదు తగ్గించి ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్ప టికైనా సంబంధిత అధికారులు గ్రామాలలో పర్యవేక్ష ణ చేసి బాలింతలు, గర్భిణులు, కిశోర బాలికలు, చి న్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రెండు నెలలుగా ఇవ్వడం లేదు



అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించాల్సిన పాలు, గుడ్లు, రెండు నెలలుగా ఇవ్వడం లేదు. నాకు 7 నెలల పాప ఉంది. అంగన్‌వాడీ కేంద్రం వద్దకు వెళ్లి అడిగినా ఇచ్చే వాటిలో కోత విధిస్తున్నారు. మేము పేదవాళ్లం. కూలి చేస్తే తప్పా జరుగదు. ప్రభుత్వం మా లాంటి వాళ్ల కోసం పంపిణీ చేస్తున్న పౌష్టికాహారాన్ని కూడా అందించక పోతే ఎలా..? అడిగితే కస్సు, బుస్సులాడుతున్నారు.

- భువనేశ్వరి, సంతగేటు, తనకల్లు

మంత్రి దృష్టికి తీసుకెళ్తాం

రెండు నెలలుగా అంగన్ వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేయాల్సిన పాలు, గుడ్లు అందించడం లేదన్నది మా దృష్టికి వచ్చింది. ఈ విష యాన్ని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ద్వారా మంత్రి సునీత దృష్టికి తీసుకెళ్తాం.

- బాలప్ప, ఎంపీటీసీ సభ్యుడు, తనకల్లు

ప్రభుత్వం నుంచి సరఫరా కాలేదు

- షాజిదాబేగం, కదిరి తూర్పు సీడీపీఓ

మండలంలో పాలు, గ్రుడ్లు సరఫరా కాలేదన్న విషయాన్ని ఆంధ్రజ్యోతి కదిరి తూర్పు సీడీపీఓ షాజి దాబేగం దృష్టికి తీసుకెళ్లగా ఆమె స్పం దించారు. తనకల్లు మండలానికి జులై నెల 1 వ తేదీన పాలు, గుడ్లు సరఫరా అయ్యాయని, ఆ తర్వాత ఇప్పటి వరకు సరఫరా కాలేదని తెలిపారు. ఈ సమస్యను ఉన్న తాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు.

లోకల్ గైడ్

localguide

కదిరి మార్కెట్‌లో కూరగాయల ధరలు



వంకాయ కిలో రూ.25, టమోటా 45, బెండ 42, బీరకాయ 35, కాకరకాయ 45, క్యారెట్ 60, బీట్‌రూట్ 60, బీన్స్ 80, ముల్లంగి 40, పచ్చిమిర్చి 45, ఉర్లగడ్డ 25, కోసుగడ్డ 30, మునగ 50, కాప్సికమ్ 60, ఉల్లిపాయలు 40

కదిరి సినిమాలు

సంగం - లై, **రాధిక** - నేనే రాజు నేనే మంత్రి
,**వేమల** - ఫిదా , **మౌనిక** - జయ జానకి నాయక

ఎమ్మెల్యే డైరీ

కదిరి : ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా గురువారం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటారు.

వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోండి : ఎంపీడీఓ



తలుపుల మండలం బండ్లపల్లి దళితవాడలో మార్కింగ్ ఇస్తున్న ఎంపీడీఓ పోలప్ప

తలుపుల : ప్రభుత్వం స్వచ్ఛ భారత్ కింద మంజూరు చేసిన వ్యక్తిగత మరుగుదొడ్లను లబ్ధిదారులు వినియోగించుకుని, గ్రామాన్ని వీధులను సుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ కే పోలప్ప పేర్కొన్నారు. బుధవారం బండ్లపల్లి గ్రామ సచివాలయ ఆవరణలో సర్పంచు అనసూయమ్మ అధ్యక్షతన వ్యక్తిగత మరుగుదొడ్లపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ బండ్లపల్లి పంచాయతీకి 292 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరయ్యాయన్నారు. ఒకొక్క వ్యక్తిగత మరుగుదొడ్డుకు రూ. 15 వేలు అందజేస్తున్నట్లు తెలిపారు. వీటి నిర్మాణ బాధ్యతలను హరిత స్వచ్ఛంద సంస్థకు అప్పగించామన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లను నాణ్యతంగా నిర్మించుకోవాలన్నారు. అనంతరం బండ్లపల్లి పంచాయతీలోని దళితవాడ, బీసీ కాలనీల్లో వ్యక్తిగత మరుగుదొడ్లకు మార్కింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హరిత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి వీరాంజనేయులు, ఎంపీటీసీ సభ్యుడు మల్లికార్జుననాయుడు, ఖాదర్‌వలి, ఫీల్డ్ అసిస్టెంట్ సూరి, క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు :
కలెక్టర్ వీరపాండ్యన్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు త్వరగా నిర్మించు కోవాలని ఎంపీడీఓ మక్బుల్‌బాష పేర్కొన్నారు. బుధవారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ మండలంలోని 12 గ్రామ పంచాయతీలకు మంజూరైన వ్యక్తిగత మరుగుదొడ్లను లబ్ధిదారులు త్వరగా నిర్మించుకుంటే వారి ఖాతాల్లో రూ. 15 వేలు జమ చేస్తామన్నారు. మండలంలో మొదటి విడతగా ఐదు ఓరువాయి, తలమర్లవాండ్లపల్లి, పంతులచెరువు, జోగన్నపేట, పీ కొత్తపల్లి గ్రామ పంచాయతీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఒకొక్క గ్రామానికి ప్రత్యేకాధికారిని నియమించి లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తామన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కదిరిరూరల్ :
మండలంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను ఈ నెల 19 లోపు పూర్తి చేయాలని తహసీల్దార్ పీవీ రమణ పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం ఎంపీడీఓ భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో మరుగుదొడ్లు 2700 మంది లబ్ధిదారులకు మంజూరు అయ్యాయని, వీటిలో 620 మరుగుదొడ్లు పూర్తి అయ్యాయని, మిగిలిన మరుగుదొడ్లు ఈ నెల 19 లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు. ఈ నెల 19 లోపు మరుగుదొడ్లు నిర్మాణాలు పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ షామిదాపర్వీన్, గ్రామ కార్యదర్శులు , టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై గ్రామ సభ




గ్రామసభలో నివేదికను చదువుతున్న ఎస్‌ఆర్‌పీ లక్ష్మీనారాయణ

తలుపుల : మేజర్ గ్రామ పంచాయతీ తలుపులలో జరిగిన ఉపాధి పనుల పైన బుధవారం సర్పంచు డీపీ ఫయాజ్ అహ్మద్ అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు. ఈ పంచాయతీలో జరిగిన ఉపాధి హామీ పనులు, పింఛన్లు, స్కాలర్ షిప్‌లు, అటవీశాఖ పనులు , సీసీ రోడ్ల నిర్మాణాలు తదితర వాటి పైన సామాజిక తనిఖీ సిబ్బంది పరిశీలించారు. ఈ నివేదికలను గ్రామ సభలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఈశ్వరయ్య, ఎస్‌ఆర్‌పీ లక్ష్మీనారాయణ, డీఆర్‌పీ నాగిరెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ క్రిష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు యూనిఫాం పంపిణీ

నల్లచెరువు : స్థానిక ఎంఆర్‌సీ కార్యాలయంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు విద్యార్థుల యూనిఫాంను ఎంఈఓ తిరుపాల్‌నాయక్ గురువారం అందజేశారు. మండలంలోని 43 ప్రాథమిక పాఠశాలలు, 7 ఎంపీయూపీ, 3 ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఒకొక్కరికి రెండు జతలు యూనీఫాం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు 2904 మంది విద్యార్థులకు యూనిఫాం అందజేస్తామన్నారు. త్వరలో పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేసే బాధ్యతలను ప్రధానోపాధ్యాయులు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే విజయకుమార్, గోవిందు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వృద్ధుడి మృతి



మృతి చెందిన పేరు తెలియని వృద్ధుడు

కదిరిటౌన్ : కదిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పేరు తెలియని సుమారు 60 సంవత్సరాల వృద్ధుడు ఈ నెల ఏడో తేదీన అనారోగ్యంతో బాధపడుతూ చేరాడు. ఆ వృద్ధుడు చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. అతడి ఊరు, పేరు ఏమీ తెలియదు. మృతదేహం కదిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మార్చురీలో ఉంది. మృతుడికి తెలిసిన వారు ఉంటే కదిరి ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించాలన్నారు.

'రైతుల ఖాతాల్లోకి బీమా సొమ్ము జమచేయాలి'



స్టేట్ బ్యాంక్ ఎదుట ధర్నా చేస్తున్న రైతు సంఘం నాయకులు

తనకల్లు : ప్రభుత్వం రైతుల కోసం విడుదల చేసిన వాతావరణ బీమా సొమ్మును వెంటనే రైతుల ఖాతాలలో జమచేయాలంటూ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్టేట్‌బ్యాంక్ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. బ్యాంక్ గేట్లు మూసివేసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ... వెంటనే బీమా మొత్తాలను రైతుల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే బీమా జమ చేయక పోతే ధర్నా విరమించేది లేదంటూ భీ ష్మించుకు కూర్చున్నారు. దీంతో బ్యాంక్ మేనేజర్ నాయుడు ఆందోళనకారుల వద్దకు వచ్చి నాలుగు రోజులుగా బ్యాంక్‌లకు సెలవులు ఉన్నందువల్ల ఖాతాలకు జమకాలేదని వెంటనే జమచేస్తామని, గ్రామాల వారీగా తేదీలు ఖరారు చేస్తామన్నారు. ఆయా తేదీలలో ఆయా గ్రామాలకు చెందిన రైతులు వచ్చి తమ ఖాతాల నుంచి బీమా మొత్తాలను తీసుకెళ్ళవచ్చని తెలిపారు. దీంతో ఆందోళన కారులు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రమణ, వెంకటరమణ, రైతులు విశ్వనాథరెడ్డి, రామిరెడ్డి, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

దోమల నివారణకు ఫాగింగ్

గాండ్లపెంట : మండలంలోని తాళ్ళకాలువ ఉపకేంద్రం పరిధిలోని పచ్చార్ల మేకలతండా, కల్లుబావితండాల్లో ఆరోగ్య కార్యకర్తలు మలాథియన్ స్ప్రే చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, దోమలు నుంచి రక్షణ కోసం మలాథియన్ స్ప్రే చేస్తున్నట్లు తెలిపారు. గ్రామస్థులు దోమతెరలు వాడాలన్నారు. అలాగే రాత్రివేళలో వేపాకు పొగ వేసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య విద్య ద్వారా గ్రామస్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు అనితాబాయి, మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్, ఆరోగ్య కార్యకర్త ఈశ్వర్‌రెడ్డి, సునీత, ఆశ వర్కర్లు రమణమ్మలు పాల్గొన్నారు.

నేటి నుంచి వనితా ఫ్యామిలీ కార్డు పక్షోత్సవాలు

కదిరిఅర్బన్ : ఏపీఎస్ ఆర్టీసీ కదిరి డిపో పరిధిలోని ప్రయాణికులకు గురువారం నుంచి ఈ నెల 31 వరకు వనితా ఫ్యామిలీకార్డు పక్షోత్సవాలను నిర్వహిస్తున్నట్లు స్థానిక ఆర్టీసీ డిపో డీఎం సూర్యనారాయణ తెలిపారు. బియ్యం కార్డు ఉన్నవారు అంతా వనితా ఫ్యామిలీ కార్డు కోసం రూ. 100 చెల్లించి పొందవచ్చన్నారు. ఈ కార్డు ద్వారా తెలుగు వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్ చార్జీలలో 10 శాతం రాయితీతో పాటు రూ. 1 లక్ష ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. ఇందుకు గాను కుటుంబ కలర్ గ్రూప్ ఫొటో కానీ, ఒరిజినల్ రేషన్‌కార్డు కానీ తీసుకొచ్చి దగ్గరలోని ఏటీబీ ఏజెంట్ వద్ద కానీ, బస్టాండ్‌లలో కౌంటర్ వద్ద కానీ పొందవచ్చన్నారు. ప్రతి ఒక్కరికి ఒక కార్డు కావాలనుకుంటే రూ. 20 చెల్లించి యాడ్‌యాన్ ప్రత్యేక కార్డు పొందవచ్చన్నారు. ఐదు నుంచి పది మందికి వనితా ఫ్యామిలీ కార్డులు కావాల్సి ఉంటే 7382862054, 7382861935కు ఫోన్‌లో సంప్రదిస్తే మీ వద్దకే వచ్చి అప్పటికప్పుడు అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె

కదిరిఅర్బన్ : గ్రామీణ తపాలా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి ఉద్యో గ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా బుధవారం నుంచి నిరవధిక సమ్మెబాట పట్టారు. అందులో భాగంగా కదిరి సబ్ డివిజన్ పరిధిలోని గ్రామీణ తపాలా ఉద్యోగులు స్థానిక ప్రధాన తపా లా కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో తపాలాశాఖలో 2.80లక్షల మంది గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్నారన్నారు. ఏడో వేతన సంఘం నియమించి కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎనిమిది గంటలు పని కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. లేని పక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామ న్నారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్ళి ఇన్‌చార్జ్ ఆర్డీఓ విశ్వనాథంకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జీడీఎస్ హిందూపురం డివిజన్ అధ్యక్షుడు నరసింహులు, రామక్రిష్ణ, ఓబులేసు, శ్రీరాములు, రమణయ్య, సాంబశివ, లక్ష్మీనారాయణ, రామచంద్ర, గంగాధర్, రామాంజులు, నబీరసూల్ తదితరులు పాల్గొన్నారు.


సమ్మెలో పాల్గొన్న గ్రామీణ తపాలా ఉద్యోగులు

శ్రమదానంతో రోడ్డు ఏర్పాటు


రహదారి నిర్మాణం చేపట్టిన గిరిజనులు

తనకల్లు : మండల పరిధిలోని రామప్పకుంటతండాకు 108 వాహనం వెళ్లడానికి కూడా వీలు కాని పరిస్థితి. దీంతో తండాకు రహదారి సౌకర్యం కల్పించాలంటూ ఆ తండా గిరిజనులు తిరగని కార్యాలయం లేదు. అడగని రాజకీయ నాయకులు లేరు. ఎవరూ స్పందించలేదు. ఈ నేపథ్యంలో గ్రామంలోని కళాకారులతో రిటైర్డ్ ప్రొఫెసర్ రెడ్డెప్పకు పరిచయాలు ఏర్పడ్డాయి. వారి కోసం గ్రామానికి వెళ్ళిన రెడ్డెప్ప రహదారి సౌకర్యం లేక పోవడాన్ని గుర్తించాడు. గ్రామస్థులను కూడగట్టుకున్నాడు. హితబోధచేశాడు. దీంతో బుధవారం గ్రామస్థులు అందరూ ఏకమై పలుగు, పారలు చేపట్టి చేయి చేయి కలిపారు. కిలోమీటరుకు పైగా రహదారి సౌకర్యాన్ని ఏర్పాటు చేసుకున్నారు. గ్రామస్థులు అందరూ కలసి ట్రాక్టర్లు ఏర్పాటు చేసుకుని మట్టితోలి సీజీ ప్రాజెక్టు రోడ్డు నుంచి గ్రామం వరకు రహదారిని నిర్మించుకున్నారు. తమ గ్రామానికి రహదారి సౌకర్యానికి సహకారం అందించిన రిటైర్డ్ ప్రొఫెసర్ రెడ్డెప్పకు గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు.

108 అంబులెన్స్‌లోనే ప్రసవం

మగబిడ్డకు జన్మనిచ్చిన తల్లి

కదిరిటౌన్ : పురిటి నొప్పులు వస్తే వైద్యశా లకు వెళ్ళాల్సి వచ్చింది. అలా బయలు దేరినా ఓ గర్భిణి అత్యవసర పరిస్థి తుల్లో... పురిటి నొప్పులు వచ్చినప్పుడు ప్రభుత్వా సుపత్రికి తీసుకెళ్తే 108 అంబులెన్స్‌లోనే మ గబి డ్డకు జన్మనిచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. గాండ్లపెంట మండలం గేదెర్ల గ్రామానికి చెందిన ఆనంద్ భార్య పుష్పావతికి పురిటినొప్పులు వచ్చా యి. 108 వాహనానికి ఫోన్ చేశారు. ఆమెను వాహనంలో ఎక్కించి ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే అంబులెన్స్‌లో ఆమె మగబిడ్డకు జన్మనిచ్చింది. 108 సిబ్బంది మౌలాలీ, మహబూబ్‌బాషా చాకచక్యంగా సులువుగా ప్రసవం చేశారు. దీంతో పుష్పావతి కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆమెను కదిరి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.


108 వాహనంలోనే మగబిడ్డకు జన్మనిచ్చిన తల్లి

'ఊళ్లకు వెళితే సమాచారమివ్వండి'


ఇంటింటికి తిరిగి యాప్ పై అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ

కదిరిటౌన్ : ఇంటి తాళం వేసి ఊళ్లకు వెళ్లే వారు యాప్ ద్వారా పోలీసులకు సమాచారం అందించాలంటూ కదిరి పట్టణంలో పోలీసులు ఇంటింటికి తిరిగి యాప్ డౌన్‌లోడ్ చేయిస్తూ... అవగాహన కల్పిస్తున్నారు. బుధవారం అడపాలవీధి, వైఎస్‌ఆర్ నగర్‌లలో అమడగూరు ఎస్‌ఐ చలపతి ఆధ్వర్యంలో ప్రజలకు యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ అవకాశాన్ని పట్టణంలోని ప్రజలు అందరూ వినియోగించుకోవాలని వారు కోరారు. ఇంటింటికి వెళ్ళి 200 మంది ప్రజలకు యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతుల భూముల్లో సోలార్ పనులు చేపడుతున్నారని ఫిర్యాదు

నంబులపూలకుంట : మండలంలోని మరికొమ్మదిన్నె గ్రామ సమీపంలో గల రైతుల పొలాల్లో సోలార్ పనులు చేపడుతున్నారని తహసీల్దార్ నాగరాజుకు ఆ పొలాలకు చెందిన రైతులు బుధవారం ఫిర్యాదు చేశారు. ఎటువంటి సమాచారం రైతులకు ఇవ్వకుండానే జీవానాధారమైన భూముల్లో సోలార్ పనులు చేపడుతున్నారన్నారు. కంపెనీ కాంట్రాక్టర్లను ప్రశ్నిస్తే ఎదురుదాడులు చేస్తున్నారని పేర్కొన్నారు. మీ భూములకు సంబంధించిన ఆధారాలు తీసుకురావాలని అంటున్నారని తహసీల్దార్ నాగరాజుతో ఆ గ్రామ రైతులు ఫిర్యాదు చేశారు. కడప జిల్లా తూముకుంట గ్రామ పరిధిలో 500 మెగావాట్ల సామర్థ్యంతో నిర్మిస్తున్న సోలార్ నిర్మాణంలో భాగంగా ఎన్పీకుంట మండలంలో జీవనం సాగిస్తున్న రైతుల భూములు కూడా పనులు చేస్తున్నట్లు రైతులు తెలిపారు. 180 ఎకరాల భూమిని నమ్ముకుని రైతులు జీవనం సాగిస్తున్నారని, పరిహారం ఇవ్వకుండానే పొలాల్లో పనులు చేస్తున్నట్లు రైతులు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు రామిరెడ్డి, ముస్తఫా, చంద్ర, మస్తాన్‌వలి, యాసఫ్‌బాష, లక్ష్మీరెడ్డి, మాబూఖాన్, సహదేవలు ఉన్నారు.

వినాయక ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహిద్దాం

ఇన్‌చార్జ్ డీఎస్పీ

కదిరి : పట్టణంలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా విజయవంతం చేద్దామని కదిరి ఇన్‌చార్జ్ డీఎస్పీ వెంకటరమణ పేర్కొన్నారు. బుధవారం సింహకోట ప్రాంతంలో సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు, విగ్రహాల ఏర్పాటు నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. పట్టణంలో వినాయక చవితి పండుగను అన్ని కులాలు, మతాల వారు సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఎక్కడైనా సమస్య వస్తే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. చట్టాలను ఉల్లంగించే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు నాగేంద్రప్రసాద్, తమ్మిశెట్టి రమేష్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ట్రాఫిక్ సమస్యలపై గొల్లదాని మండపం వద్ద అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. పట్టణంలో కోనేరు సర్కిల్, హిందూపురం, రాయలసీమ సర్కిల్‌లలో కూడా ట్రాఫిక్ సమస్యల ఇబ్బందులు తలెత్తకుండా అవగాహన కల్పించారు. ట్రాఫిక్ అధికంగా ఉందని, ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని డీఎస్పీ సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోతే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని, ఉల్లంఘిస్తే బాధ్యులు తామేనని ప్రతిజ్ఞ చేయించారు.


వినాయక చవితి ఉత్సవాలపై మాట్లాడుతున్న డీఎస్పీ వెంకటరమణ

ఘనంగా ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం


విద్యార్థినికి బహుమతిని అందజేస్తున్న దృశ్యం

కదిరిఅర్బన్ : స్థానిక శ్రీ విజ్ఞాన్ విద్యా సంస్థల్లో బుధవారం నేషనల్ యువ కోఆపరేటివ్ సొసైటీ (ఎన్‌వైసీఎస్), హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) ఆధ్వర్యంలో ప్రపంచ జీవ ఇంధన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కదిరి ఎంఈఓ చెన్నక్రిష్ణ, ఎన్‌వైసీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ శరత్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జీవ వనరులు మనం పెంపొందించుకున్నట్టు అయితే మన దేశం సుస్థిర అభివృద్ధిని సాధించవచ్చన్నారు. అనంతరం జీవ ఇంధన దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పెయింటింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో హెచ్‌పీసీఎల్ కడప రీజనల్ మేనేజర్ వేణుమాధవ్, శ్రీనివాసనాయక్, సూరి, వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్

రొళ్ల: స్థానిక తహసీల్దార్‌కార్యాలయంలో బుధవారం మండల స్థాయి అధికారులకు జిల్లాకలెక్టర్ వీరపాండ్యన్ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వ్యక్తిగత మరుగుదొడ్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామాలలో లబ్ధిదారులకు మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణం పనులు వేగవం తంగా చేపట్టాలని సూచించారు. మరో రెండు మూడు రోజుల్లో అధికారులు గ్రామాలకు వెళ్లి మరుగుదొడ్ల నిర్మాణం ప నులకు మార్కింగ్ ఇచ్చి పనులు వేగవంతం చేయాలన్నారు. తహసీల్దార్ లక్ష్మా నాయక్, ఎంపీడీఓ సరస్వతీ, పీఆర్ఏఈ హేమ్లానాయక్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణుడి ఊరేగింపు

అమరాపురం: మండల కేంద్రంలోని దక్షిణగొల్లహట్టిలో వెలసిన వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు గత మూడు రోజులుగా ఘనంగా నిర్వహించారు. బుధవారం చివరి రోజు శ్రీకృష్ణుని చిత్రపటాన్ని గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. డప్పువాయిద్యాల మధ్య ఊరేగింపు సాగింది. వలస, అగ్రహారం గ్రామాలలో కూడా కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

ఒకేషనల్ కళాశాలలో విద్యార్థులకు శుద్ధిజలం

మడకశిర టౌన్: మడకశిర ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో దాదాపు 800 మంది విద్యార్థినీ, విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ రాధాకృష్ణారెడ్డి దాతృత్వంతో కళాశాలలో చదివే విద్యార్థులకు మంచి నీటిని అందించాలన్న ఉద్దేశంతో మినరల్ వాటర్ సౌకర్యం ఏర్పాటుచేసినట్లు ప్రిన్సి పాల్ తెలిపారు. ప్రతి నిత్యం విద్యార్థులు గ్రామాల నుంచి సుదూర ప్రాంతాల నుంచి కళాశాలకు వస్తున్నారు. తాగునీటి కోసం అనేక ఇబ్బందులుపడుతున్న విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని అందించాలనే ఉద్దేశంతో మిన రల్ వాటర్ సౌకర్యం ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈ విద్యా సంవత్సరం పూర్తయ్యేంత వరకు మినరల్ వాటర్‌ను అందించ నున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

తైవాన్ స్ప్రేయర్ల కోసం దరఖాస్తు చేసుకోండి

మడకశిర అర్బన్: ఉద్యానశాఖ మడకశిర తాలూకా పార్మమెకానైజేషన్‌లో భాగంగా తైవాన్ స్ప్రేయర్లు ఇవ్వనున్నట్లు ఉద్యానశాఖాధికారిణి అనిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్ప్రేయర్ ధర రూ.19116లు ఉంటుందన్నారు. మహిళా రైతులు, సన్న, చిన్నకారు రైతులు, ఎస్సీఎస్టీ రైతులైతే రూ.11116లు డీడీ తీయాల్సి ఉంటుందన్నారు. పెద్ద రైతులైతే రూ.19116లతో డీడీ తీయాల్సి ఉంటుందన్నారు. పెద్ద రైతులకు రూ8వేల సబ్సిడీ వారి ఖాతాల్లోకి జమా అవుతుందన్నారు. డీడీని VRAGROequipments, Allagadda పేరు మీద డీడీ తీయాల్సి ఉంటుందన్నారు. డీడీతో పాటు రైతుల పత్రాల వివరాలు జతచేయాల్సి ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

టార్పాలిన్‌ల కోసం ..

ఉద్యానశాఖ మడకశిర తాలూకా పోస్ట్ హర్వెస్ట్ పథకంలో భాగంగా నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఉద్యాన పంటలుసాగుచేసిన రైతులకు టార్పాలిన్‌లను పంపిణీ చేయనున్నట్లు ఉద్యానశాఖాధికారిణి అనిత తెలిపారు. ఇందు కోసం రూ.1250లు చెల్లించి డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్, పెనుకొండ వారి పేరుమీద డీడీ తీయాల్సి ఉంటుందన్నారు. రైతులు పట్టాదారుపాసుపుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంక్ బుక్కు జిరాక్స్‌లతో పాటు పాసుపోర్టుసైజు ఫోటో తదితర వివరాలను జతచేసి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జింకల రాజ్యం పంటల భోజ్యం..

పండిన పంటలు వన్య మృగాల పాలు... లబోదిబోమంటున్న రైతన్నలు ...


రాగిపంటకు రక్షణగా చుట్టు చీరలు కట్టిన దృశ్యం

మడకశిర: అటవీ, కొండలు, వంకలు, వాగుల ప్రాంతాలకు ఆనుకుని ఉన్న పంట పొలాలపై అడవిపందులు, జింకలు దాడిచేసి నష్టపరుస్తున్నాయి. ఒక పక్క అతివృష్టి, అనా వృష్టికా రణంగా పంటలు దెబ్బతింటుంటే, మరో పక్క అడవి పందులు, జింకల కారణంగా ప్రతి యేడు నష్టపోవాల్సి వస్తోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలోని రొళ్ల, అగళి, గుడిబండ, అమరాపురం, మడకశిర ప్రాంతాలలో 40 శాతం పైబడి పొలాలకు అటవీ, కొండ ప్రాంతాలకు ఆనుకుని ఉన్నాయి. ప్రతి ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో రైతులు వేరు శనగ సాగు చేసిన రోజే అడవి పందులు దాడిచేసి విత్తనాలు నష్టపరుస్తున్నాయి. అష్టకష్టాలు పడి పంటలు కాపాడుకున్నా జింకల దాడికి ఆ పంట కాస్తా దెబ్బతింటోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరాలో వేరుశనగ పంట సాగుచేసేందుకు రూ.10 నుంచి 12వేల దాకా ఖర్చొస్తోంది. వీటి దాడి వల్ల పంటలను కాపాడుకునేందుకు రేయింబవళ్లు కాపలా ఉన్నా ఏదో ఒక సమయంలో అవిదాడిచేసి నష్టపరుస్తున్నాయి. వాటి బారి నుంచి కాపాడుకునేందుకు పంట పొలాల చుట్టు చీరలు, బట్టలు చుట్టుకట్టడంతో పాటు పొలాల వద్దకు కాపలా వెళ్లినా కూడా ఫలితం లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మడకశిర మండలంలో చందకచర్ల, ఏఆర్‌రొప్పం, సీ.కొడిగేపల్లి, ఆర్.అనంతపురం, బీ.రాయాపురం, గుడ్డంపల్లి, అమరాపురం మండలంలో శివరం, రంగాపురం, పేలుబండ, గుడిబండ మండలంలో బూదిపల్లి, కేకతి, గుడ్డదహళ్లి, రొళ్ల మండలంలో రత్నగిరి, రొళ్ల కొండ, హొట్టేబెట్ట, అగళి మండలంలో నరసంబూది, ఇనగలూరు, హెచ్‌డీహళ్లి, ఆలూడి తదితర గ్రామాల పరిధిలోని పంట పొలాలపై అడవి పందులు, జింకలు దాడిచేసి నష్టపరుస్తున్నాయి. పంటలపై అడవిపందులు, జింకలు దాడిచేయకుండా అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన పంటలకు పంటనష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.


పొలం సమీపంలో గుంపులుగా ఉంటున్న జింకలు

జింకల బెడద అధికంగా ఉంది

: నారాయణప్ప, బీ.రాయాపురం

ఎంతో వ్యయప్రయాసాలకోర్చి సాగుచేసిన వేరుశనగ పంటకు జింకల బెడద అధికంగా ఉంది. సాగుచేసిన రెండెకరాలలో వేరుశనగ చెట్ల ఆకులను జింకలు తినేస్తున్నాయి. ప్రస్తుతం వ్యవసాయశాఖ అధికారులు క్రాప్ బుకింగ్‌తోపాటు జియో ట్యాగింగ్ కూడా చేస్తున్నారు. అయితే వేరు శనగ ఆకులను జింకలు తినేయడంతో పంట సాగుచేసి నట్లు కనబడడం లేదు. ప్రభుత్వం జింకల బెడద నుంచి రైతులను రక్షించాల్సిన అవసరం ఉంది.

పంటకు రక్షణ కల్పించాలి

: రాము, కల్లుమర్రి

అప్పులుచేసి ఆరెకరాలలో వేరుశనగ పంటనుసాగుచేశాము. అయితే రాత్రనకా, పగలనకా జింకలు వచ్చి వేరుశనగ ఆకులను తినిస్తున్నాయి. ఈ విషయమై ఫారెస్ట్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదు. ఉన్నతాధికారులు తగుచర్యలు తీసుకుని జింకల బెడద నుంచి పంటను రక్షించాలని రైతులు కోరు తున్నారు.

అడవి జంతువుల దాడిలో నష్టపోయిన పంటలకు పరిహారం

: అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ చాంప్లానాయక్

అడవి జంతువుల దాడిలో నష్టపో యిన పంటలకు పరిహారం అం దించేందుకు సిద్ధంగా ఉన్నాం. జింకలు, అడవి పందులు పంటలను నష్టపరిచిన వెంటనే వ్యవసాయాధికారి దృష్టికి తీసుకు వెళ్లి పంటనష్టం అంచనావేసి నివేదికను అటవీశాఖకు పంపిస్తాము. పంట నష్టపరిహారం మంజూరైన వెం టనే రైతుకు అందజేస్తాం.

తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె


సమ్మె చేపడుతున్న తపాలా ఉద్యోగులు

అగళి: గ్రామీణ తపాలా ఉద్యోగులను డిపార్ట్‌మెంటు ఉద్యోగులుగాగుర్తించి వేతనం పెంచాలని ఉద్యోగులు సమ్మె కార్యక్ర మాన్ని చేపట్టారు. మండల కేంద్రంలోని తపాలా కార్యాల యం ఎదుట బుధవారం సమ్మెచేపట్టారు. గ్రామీణ తపాలా ఉద్యోగుల స్థితిగతులపై అధ్యయనం చేయడానికి కమలేష్ చం ద్ర కమిటీ వేయడం జరిగిందన్నారు.

నిలిచిపోయిన తపాలా సేవలు : తక్కువ ఖర్చుతో సామాన్యులకు సైతం క్షేమయోగ సమాచారాలు అందించే తపాలా సేవలు గ్రామీణ ప్రాంతాల్లో నిలిచిపోయాయి. మండలంలో 10 పోస్టాఫీసులు పూర్తిగా స్తంభించి పోయా యి. సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మెను విరమించేది లేదని ఉద్యోగుల ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరభద్రప్ప అన్నారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం

అమరాపురం: మండల పరిధిలోని గౌడనకుంట జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ఎంజేరప్ప, రమేష్, ఈరన్న, రజనీకుమార్‌లకు బుధవారం గ్రామ ప్రజలు, విద్యార్థులు, స్కూల్ కమిటీ ఛైర్మన్ కవిత ఉగ్ర నరసింహప్పలు ఘనంగా సన్మానించారు. అనం తరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఉగ్రనరసింహప్ప మాట్లాడుతూ గత రెండేళ్ల పాటు పాఠశాలలో విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. పదోతరగతి విద్యార్థులు తాలూకాలో రెండోస్థానంలో నిలి చేందుకు కృషి చేశారని వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు క్రిష్ణమూర్తి, నాగేంద్రప్ప, శ్రీనివాస మూర్తి, బాషా తదితరులుపాల్గొన్నారు.


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

రొళ్ల: మండలంలోని అలుపనపల్లి ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ఐదు మంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లారు. దీంతో బుధవారం పాఠశాలలో విద్యార్థులు,ఉపాధ్యాయుల సమక్షంలో ఘనంగా శాలువాలు కప్పిసన్మానించారు.

చదువుల కోసం విద్యార్థుల నడక

రొళ్ల: గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను మూసివేయడంతో చిన్నారులు చదువుల కోసం పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. మండల కేంద్రానికిరెండు కిలోమీటర్లదూరంలో ఉన్న మారుతీ కాలనీల నుంచి ప్రతి రోజు వచ్చి పోను నాలుగు కిలోమీటర్లు అవుతోంది. ఒకటి రెండో తరగతి చదివే చిన్నారులు రోజు నడవాలంటే గగనమవుతోంది. రేషనలైజేషన్‌లో భాగంగా 20 మందికి తక్కువగా ఉన్న పాఠశాలలను ప్రభుత్వం మూసి వేసింది. ప్రస్తుతం గ్రామం నుంచి రోజు మండల కేంద్రానికి వెళ్లేందుకు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలోనే ప్రాథ మిక పాఠశాల కొనసాగే విధంగా చర్యలు చేపట్టాలని విద్యా ర్థులు తల్లిదం డ్రులు కోరుతున్నారు.


రైతులకు ఉత్తమ సేవలు అందించినందుకుగాను అగళి ఏఈఓ అమరేష్‌రెడ్డికి అవార్డు అందజేస్తున్న మంత్రి కాలవ శ్రీనివాసులు

అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

మడకశిర టౌన్: మడకశిర వైద్యాధికారిణి డాక్టర్ మం జువాణి ఉత్తమసేవా అవార్డు అందు కోవడంతో బుధ వారం వైద్య విధాన పరిషత్‌లో మంజు వాణి ని ఘనంగా సన్మానించారు. డాక్టర్లు సతీష్ కుమార్,బాబా బు డేన్, వైద్య సిబ్బంది శాలువాలు కప్పి పూ లమాలలతో ఘనం గా సన్మాన కార్యక్ర మం చేపట్టారు. మడక శిర ప్రభుత్వ ఆసుపత్రికి ఉత్తమ అవార్డు ఎంతో గర్వకారణమ న్నారు.

నేడు చోళేమర్రిలో రెవెన్యూ గ్రామసభలు

రొద్దం : చోళేమర్రి గ్రామంలోని ఆంజనేయస్వామి దేవస్థాన ప్రాంగణంలో గురువారం రైతు సేవలో రెవెన్యూశాఖ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు బుధవారం ఇన్‌చార్జ్ తహసీల్దార్ రామక్రిష్ణ తెలిపారు. ఈసందర్భంగా భూమి, పట్టాదారు పాసుపుస్తకాలకు సంబంధించి సమస్యలు, వెబ్ ల్యాండ్‌లో చేరని సర్వేనం బర్లు తదితర సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని గొబ్బ రంపల్లి, బొమ్మిరెడ్డిపల్లి, చోళమర్రి గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మతిస్థిమితం లేని మహిళ మృతి

సోమందేపల్లి : మండలంలోని ఓబుళదేవరపల్లికి చెందిన వెంకటలక్ష్మమ్మ(53)అనే మహిళ చికిత్సపొందుతూ బుధవారం అనంతపురం ఆసుపత్రిలో మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఈమెకు మతిస్థిమితం లేనందున బెంగళూరు నిమాన్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. అయితే ఈనెల 9న ఇంటిలో ఎవరూ లేని సమయంలో సగం మాత్ర మింగాల్సిన ఈమె ఒకేసారి 20మాత్రలు మింగడంతో అపస్మారకస్థితికి వెళ్లింది. కుటుం సభ్యులు గమనించి అనంతపురం ఆసుపత్రికి తరలించగా అక్కడే చికిత్సపొందుతూ మృతి చెందినట్లు తెలిపారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

పెనుకొండ రూరల్ : మండల పరిధిలోని గొల్లపల్లిలో గాయి త్రమ్మ అనే వివాహిత బుధవారం ఆత్మహత్యయత్నంకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గాయిత్రమ్మ భర్త రం గారెడ్డి 10ఏళ్ల క్రితం అనారోగ్యంతో మరణించారు. వీరికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. గాయిత్రమ్మకు కుటుంబ భోషణ భారమై మన స్థాపానికి గురై పురుగుల మందు సేవించి ఆత్మహత్యయత్నంకు పాల్పడిందన్నారు. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను బంధవులు గమనించి హుటాహుటిన పెనుకొండ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురంకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

భూ వివాదంపై ఘర్షణ

కేసు నమోదు

పెనుకొండ రూరల్ : మండల పరిధిలోని కురుబవాండ్లపల్లికి చెందిన వరదరాజులు అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన పలువురు దాడిచేసి గాయపడిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు అదే గ్రామానికి చెందిన మారుతి, తండ్రి లక్ష్మీనారాయణ, లక్ష్మయ్యలు భూ వివాదంపై ఘర్షణ పడుతుండగా అడ్డు చెప్పేందుకు వెళ్లిన వదరరాజులపై మారుతి రాయితో తలపై దాడిచేసి గాయపరిచాడన్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు హెడ్‌కాని స్టేబుల్ లక్ష్మీనారాయణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామీణ తపాలా సేవకుల నిరవధిక సమ్మె

పెనుకొండ టౌన్ : టార్గెట్ల పేరుతో జీడీఎస్‌లను బలవంతం చేయడం, వేధించడం ఆపాలని బుధవారం స్థానిక తపాలా కార్యాలయం ఎదుట గ్రామీణ తపాలాసేవకులు నిరవదిక సమ్మెకు చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ 8గంటలు పని కల్పించి రెగ్యులరైజ్డ్ చేయాలన్నారు. అలాగే పెన్షన్ సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్లపై సమ్మె చేపడుతున్నామన్నారు. డిమాండ్లు పరి ష్కరించేంతవరకు సమ్మె కొనసాగిస్తా మన్నారు. ఈ కార్యక్ర మంలో నాగరాజు, సూర్యనారాయక్, రమేష్‌బాబు, లక్ష్మీదేవమ్మ, సోమయ్యలు పాల్గొన్నారు.


చెరువుకు చేరుతున్న నీరు


గంగపూజ చేస్తున్న నాయకులు, గ్రామస్థులు

తరలివచ్చిన గంగ..!

- ఎగువ ప్రాంతాల నుంచి బాబయ్యచెరువుకు వచ్చి చేరుతున్న నీరు
- గంగపూజలు చేపట్టిన గ్రామస్థులు

పెనుకొండ టౌన్: మేఘాలు ఆవరించి ఆశ చూపడం తప్పా చినుకుజాడ కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో మంగళవారం అర్ధరాత్రి నుంచి కాలువల ద్వారా ఉన్నఫళంగా పెద్దఎత్తున నీరు వచ్చి చేరుతోంది. దీంతో స్థానికులు కాలువ, చెరువు వద్దకు చేరుకుని గంగపూజ చేసి హర్షం వ్యక్తం చేస్తు న్నారు. గత కొంతకాలంగా నీరు లేక బోసి పోయిన చెరువులకు జలకళ సంతరించు కోవడంపట్ల స్థానికంగా ఉన్న నీటి కష్టాలు తొలుగుతాయని పట్టణ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలకు ఉప్పొంగిన వరదనీరు కాలువల ద్వారా పెనుకొండ బాబయ్యస్వామి చెరువుకు నీరు చేరుతోంది. చినుకుపడకుండానే చెరువుకు నీరు రావడం వింతగా ఉందని పలువురు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.

అలాగే మంచి వర్షాలు కురిసి చెరువు పూర్తి స్థాయిలో నిండాలని స్థానిక నా యకులు మాజీ జడ్పీటీసీ శ్రీనివాసులు, మావటూరు గోపాల్, మాధవనాయుడు, గ్రామస్థులు గంగపూజ నిర్వహించారు.

ద్విచక్రవాహనం బోల్తా వ్యక్తికి తీవ్రగాయాలు

పెనుకొండ రూరల్ : మండల పరిధిలోని 44వ జాతీయరహదారిలో గుట్టూరు సమీపంలో ద్విచక్రవాహనం బోల్తాపడి తిమ్మాపురం గ్రామానికి చెందిన అశ్వర్థప్ప అనే వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు తిమ్మాపురానికి చెందిన అశ్వర్థప్ప గేదెలు కొనుగోలు చేసేం దుకు న్యామద్దలకు వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా గుట్టూరు సమీపం వద్దకురాగానే ఫిట్స్ రావడంతో అదుపుతప్పి బోల్తాపడ్డాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అశ్వర్థప్పను స్థానికులు గమనించి హైవే అంబులెన్స్ ద్వారా పెనుకొండ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్య కోసం బెంగళూరుకు తరలించారు.

ఉత్తమ సేవా గ్రహీతకు సన్మానం


పీర్‌భక్తర్‌ను సన్మానిస్తున్న పశు సంవర్ధకశాఖ సిబ్బంది

పెనుకొండ టౌన్: పెనుకొండ పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ పీర్‌భ క్తర్‌కు ఉత్తమ సేవా పురస్కార్ అవార్డు లభించినందుకు కార్యాలయం సిబ్బంది బుధవారం ఆయన్ను సన్మానించారు. ఈ సందర్భంగా ఏడీ శుభదాస్ మాట్లాడుతూ పశుసం వర్ధకశాఖ జిల్లా పరిధిలో ఉత్తమ సేవలు అందించినందుకు గుర్తించి మంగళవారం పీర్‌భక్తర్‌కు మంత్రి కాలువ శ్రీనివాసులు, కలెక్టర్ వీరపాండ్యన్ చేతులమీదుగా సేవా పురస్కారం అందించడం జరిగిందన్నారు. ఇందులో భాగం గా ఆయన్ను కార్యాలయ సిబ్బంది సత్కరించి అభినం దనలు తెలిపారు.


ఉపాధ్యాయురాలికి సన్మానం చేస్తున్న తోటి ఉపాధ్యాయులు

ఉపాధ్యాయురాలికి సన్మానం

రొద్దం : పెద్దకోడిపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయురాలు అనంతలక్ష్మీకి బుధవారం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పూలమాలలువేసి పూలు, పండ్లు అందజేసి, శాలువతో సత్కరించి బహుమతులు అందజేశారు. గ్రామంలోని మహిళలు పసుపుకుంకుమ, పూలు, పళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం పుల్లయ్య, ఉపాధ్యాయులు హరినాయక్, గ్రామస్థులు పాల్గొన్నారు.

దళితులను కించపర్చడం సబబు కాదు

గోరంట్ల రూరల్ : స్థానిక బస్టాండు కూడలిలలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొ మ్మను బుధవారం దహనం చేశారు. కడపజిల్లా జమ్మలమడుగులో ఎమ్మార్పీఎస్ నాయకులను తప్పుబడుతూ మాదిగలను కించపరుస్తూ చేసిన మంత్రి వ్యాఖ్యలకు నిరసనగా కార్యక్రమాన్ని చేపట్టారు. మంత్రిని సస్పెండ్ చేయాలని, కేసు నమోదుచేసి వెంటనే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు బండారి పోతులయ్య, రాష్ట్ర కార్యదర్శి చిన్నవెంక టరాముడు, జిల్లా మాదిగ అధ్యక్షుడు బేకరి గంగాధర్, రాయలసీ కోకన్వీనర్ నారాయణ, జిల్లా కార్యదర్శి సైకిల్ నర్సింహులు, మాజీ పట్టణాధ్యక్షులు వానవోలు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రొద్దం : స్థానిక అంబేద్కర్ నగర్‌లో కేవీపీఎస్ ఆధ్వర్యంలో మార్కెటింగ్ శాఖ మాత్యులు ఆదినారాయణరెడ్డి దళితులపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్బంగా ఎంవి రమణ మాట్లాడుతూ దళితుల ఓట్లతో గెలుపొంది ప్రస్తుతం దళితులను కించ పరుస్తూ మాట్లాడటం సమంజసం కాదన్నారు. ఎస్సీల రిజర్వేషన్ ఆర్టికల్ 15, 16 ప్రకారం ఎస్సీ రిజర్వేషన్ అంతం లేదన్నారు. ఇవన్నీ తెలుసుకుని మాట్లాడాలని హితవుపలికారు. వచ్చే ఎన్నికల్లో దళితులే తమకు గుణపాటం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఫకృద్దీన్, నూరుల్లా, రొద్దప్ప, మచ్చన్న, లక్ష్మీనారాయణ, అనీల్, తదితరులు పాల్గొన్నారు.

శివబాలయోగి విగ్రహప్రతిష్ఠ


విగ్రమ ప్రతిష్ఠ చేస్తున్న శివరుద్ర బాలయోగి

గోరంట్ల రూరల్ : మండలంలోని గుమ్మయ్యగారిపల్లిలో శ్రీ శివబాలయోగి ఆలయంలో విగ్రహప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డెహ్రాడూన్‌కు చెందిన శివబాలయోగి శిష్యులు శ్రీశివరుద్ర బాలయోగి పాల్గొనగా గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలి కాం ిు. శ్రీమారెమ్మ దేవి ఆలయ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీభాస్కరతా రానాథ్‌శర్మ రుత్వకులచే హోమం, కళషపూజ, పూర్ణాహుతి, విగ్రహప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించారు. బెంగళూరు హరీ, లక్ష్మీదంపతులు అంత ర్జాతీయ శివబాల యోగి మహారాజ్ ట్రస్ష్ చైర్మన్ డా.రాంబాబు, దేవరాజు స్వామి,జగదీశ్,లక్ష్మీదేవమ్మ, వెంకటరమణమ్మ పాల్గొన్నారు.

జొన్నగడ్డి విత్తనాలు సద్వినియోగం చేసుకోండి

పెనుకొండ టౌన్: పాడి రైతులు పశువుల మేత పెంచుకునేందుకు రాయితీపై అందిస్తున్న జొన్నగడ్డి విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని బుధవారం ఏడీ శుభదాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు జిల్లాలో పాడిరైతులను ఆదుకు నేందుకు ప్రభుత్వం రాయితీ ద్వారా చేయూతనం దిస్తుందని ఈ దిశలో పెనుకొండకు ఐదు టన్నులు, రొద్దం మండ లానికి మూ డు టన్నుల జొన్నలు కార్యాలయానికి చేరాయన్నారు.

సోమందేపల్లిలో భారీ వర్షం

సోమందేపల్లి: మండలంలో బుధవారం తెల్లవారు జామున భారీవర్షం కురిసింది. కొన్నినెలలుగా వర్షంలేక ఇబ్బందులు పడుతున్న రైతులు, ప్రజలు ఈ వర్షంతో కాస్త ఉపశమనం పొందారు.

తెల్లవారుజామున కురిసిన వర్షానికి కుంటలు, చెక్‌డ్యామ్‌లు నిండిపోయాయి. దీంతో గ్రామాల్లోని బోర్లు కొంతమేరకు రీచార్జి అయ్యాయి. ఇందిరానగర్‌లో ఇళ్లలోకి నీళ్లు చేరాయి.

రేషన్ తీసుకోకపోతే కార్డు రద్దు


డీలర్ల సమావేశంలో ప్రసంగిస్తున్న తహసీల్దార్ మసూద్‌వలి

గోరంట్ల రూరల్ : చౌకధాన్య డిపోల ద్వారా నిత్యవసర వస్తువులు కొనుగోలు చేయనివారి రేషన్‌కార్డులను రద్దు చేస్తామని తహసీల్దార్ మసూద్‌వలి తెలిపారు. గోరంట్ల మండల పరిషత్ కార్యాలయ భవనంలో బుధవారం జరిగిన డీలర్ల సమావేశంలో ఆయన ప్రసంగించారు. మండలంలోని నార్సింపల్లి, డీలర్ రాజారెడ్డి 66శాతం సరుకులు మాత్రమే పంపిణీ చేయడంతో తహసీల్దార్ ఆరా తీశారు. వలసపోయినవారు ప్రతి నెలా వచ్చి సరుకులు తీసుకోవాలని లేని పక్షంలో వారి పేర్లు తెలియజేస్తే పర్మనెంట్ మైగ్రేషన్‌ద్వారా రేషన్‌కార్డులు రద్దు చేస్తామని డీలర్‌కు తెలిపారు. మండలంలో 47చౌకదుకాణాలలో 2930 అంత్యో దయ కార్డులున్నాయని వారికి వచ్చేనెల నుంచి 35కిలోల బియ్యంతో పాటు కిలో చక్కెర సరఫరా చేస్తామన్నారు.

జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడిగా మారుతిప్రసాద్



గోరంట్ల రూరల్ : బీజేపీ అనంతపురం జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షునిగా గోరంట్లకు చెందిన మారుతి ప్రసాద్‌ను నియమిస్తూ బీజేపీ అధిష్టానం నియమించింది. ఈ నియామకంతో మారుతిప్రసాద్‌పార్టీలో తన సేవలను మరింత విస్తృతం చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీఎం శేఖర్‌కు జిల్లా పార్టీ అధ్యక్షులు అంకాల్‌రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్ఛ అధ్యక్షులు అమర దేవేంద్రనాథ్ రాజులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆధార్‌తోనే ఎరువుల క్రయ విక్రయాలు

కొత్తచెరువు: రాసాయనిక ఎరువులు, మందుల క్రయవిక్రయాలను ఆధార్‌తోనే తప్పనిసరిగా జరపాలని ఏ.ఓ. సతీశ్‌బాబు తెలిపారు. మండలంలోని 8 ఎరువుల దుకాణాలకు ఈపాస్ యంత్రాలను బుధవారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎరువులు, మందుల వివరాలను ఈ పాస్ యంత్రా లలో నిక్షిప్తం చేశామన్నారు. రైతులు తమకు కావా ల్సిన ఎరువులు, మందులను కొనుగోలు చేసేటప్పుడు ఆధార్‌కార్డును తప్పక తీసుకొచ్చి ఈపాస్ యం త్రాలలో వేలిముద్రతో కొనుగోలు చేయాల్సి ఉంటుందన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు, ప్లేట్ల పంపిణీ



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న మున్సిపల్ మాజీచైర్మన్ గంగన్న

పుట్టపర్తిరూరల్: మండలంలోని గువ్వల గుట్టపల్లి ప్రాథమిక పాఠశాల 50 మంది విద్యార్థినీ విద్యార్థులకు మనీచేంజర్ రాము మున్సిపల్ మాజీ చైర్మన్ పీసీ.గంగన్న ఆధ్వర్యంలో పుస్తకాలు, పెన్నులు, ప్లేట్లు, గ్లాసులు, పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక అవకాశాలు ఉన్నాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించేలా చొరవ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని సీవీ. రాధ, అధ్యాపకులు ఆనంద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేయాలి

పుట్టపర్తిరూరల్: ఎస్సీల పట్ల వివక్షపూరితంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రిని బర్తరఫ్ చేయా లని ఎమ్మార్పీఎస్ మండల నాయ కులు నిరసన వ్య క్తం చేశారు. బుధవారం స్థానిక హనుమాన్ సర్కి ల్‌లో వారు మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. మంత్రి బేషరతు క్షమాపణ చెప్పా లన్నారు. మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. పుట్టపర్తి మండలశాఖ అధ్యక్షుడు ఎం.తిప్పన్న, ఎస్సీడీ నరసింహులు, కౌన్సిలర్ సాయి, జి.రామయ్య, సత్తెన్న, ఓబిలేశు పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు : ఎస్సీలను కించపరిచే విధంగా మాట్లాడిన మంత్రి ఆదినారాయణరెడ్డి తీరును నిరసిస్తూ బుధవారం ఎంఆర్‌పీఎస్ నాయకులు అతని దిష్టిబొ మ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పీఎస్ జిల్లా నాయకులు రమణ, మండల కార్యదర్శి రామ మోహన్, వైసీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ మంత్రి హోదాలో ఉండి ఎస్సీలను కించపరిచే విధంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. నాయకులు ఆనంద్, కొండకమర్ల నరసింహులు, ఉగ్గన్నగారి రామక్రిష్ణ, శ్రీనివాసులు, నారాయణ, నరసింహప్ప, కిష్టప్ప, రమణప్ప పాల్గొన్నారు.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకై పోరాడేందుకు సిద్ధం కండి - రాష్ట్ర కార్యదర్శి నరేష్‌కుమార్‌రెడ్డి

రెడ్డి కార్పొరేషన్‌కోసం పోరాడదాం

ఓబుళదేవరచెరువు : ఆంధ్రప్రదేశ్‌రెడ్డి సంక్షేమ సంఘం కార్పొరేషన్ ఏర్పాటు కై ప్రతి ఒక్కరు పోరా డేందుకు సిద్ధం కావాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి జీ నరేష్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక జౌలి రామచంద్రారెడ్డి స్వగృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రెడ్డిసామాజిక వర్గానికి చెందిన రైతులు, యువత చాలా ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ. 5 కోట్లు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, హిందూపురం పట్టణ అధ్యక్షుడు శేషారెడ్డి, నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, రామక్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సురేష్‌కుమార్‌రెడ్డి

నిరుపేదలందరికి పక్కా గృహాలు

- మీ ఆదరాభిమానాలు ఎన్నటికీ మరువను - తాగునీటికి ఎన్ని నిధులైనా వెచ్చిస్తాం : ఎమ్మెల్యే పల్లె



ఓడిచెరువులో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి



బుక్కపట్నంలో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె

బుక్కపట్నం: పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఇళ్ల లేని నిరుపేదలందరికి ప్రభుత్వం పక్కాగృహాల నిర్మాణం చేపడుతుందని ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం నియోజకవర్గానికి 9 వేల ఇళ్ల ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఎమ్మెల్యే పల్లె నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలానికి 1227 ఇళ్లు మంజూరయ్యాయన్నారు. అర్హులైన లబ్ధిదారులను అధికారుల సమన్వయంతో ఎంపిక చేయాలన్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా మండలంలోని 12 కుంటలు, చెరువులకు తప్పనిసరిగా నీరంది స్తామని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం చంద్రన్న సీసీ.రోడ్లను పల్లె ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ చింతకాయల రవి, సర్పంచ్ యశోద, కాపుసంఘం జిల్లా ఉపాధ్య క్షుడు, టీడీపీ నాయకుడు పెదరాసు సుబ్రహ్మణ్యం, కన్వీనర్ వెంకట నారాయణరెడ్డి, నాయకులు సుబ్బారెడ్డి, గంగాధర్, అశోక్, కాయగూరల చంద్ర, గంగాధర్, సయ్యద్‌బాషా, గోపాల్ రెడ్డి, శ్రీరాములు, రాయుడు, రామకృష్ణ, కేశప్ప పాల్గొన్నారు.

నల్లమాడ : పుట్టపర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాల ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కారానికి తెలుగుదేశం ప్రభుత్వం ఎన్ని నిధులు అయినా వెచ్చిస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఓవర్‌హెడ్‌ట్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. రూ. 50 లక్షలు నిధులతో ఏర్పాటు చేసిన ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నల్లమాడ, ఓడిచెరువు, అమడగూరు మండలాలకు ఈ ఓవర్‌హెడ్ ట్యాంక్ ద్వారా నీరు అందించి తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటా మన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శివశంకర్, మాజీ మండల కన్వీనర్ కే శవరెడ్డి, సలాంఖాన్, రమణారెడ్డి, మైలే రామచంద్ర, రంజిత్, లాయర్ హరిక్రిష్ణ, పాపారాయుడు, అబ్బాస్‌ఖాన్, ప్రకాశ్, విరూపాక్షరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



నల్లమాడలో మంచినీటి బోరును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఓబుళదేవరచెరువు : నన్ను మీలో ఒక కుటుంబ సభ్యుడిగా ఆదరిస్తున్నారు. మీ ఆదరాభిమానాలు ఎన్నటికీ మరువను , మీకోసం ఏమైనా చేస్తాను అంటూ మాజీ మంత్రి , పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. బుధవారం తుమ్మల కుంట్లపల్లి గ్రామంలో దండుమారెమ్మ విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్ర మానికి ఆయన హాజరయ్యారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. బాగా పనిచేస్తే ప్రజల్లో గుర్తుండి పోతారు. దీంతోనే మీ ఆశీస్సులతో ఎమ్మెల్యేగా, మంత్రిగా , విప్‌గా పనిచేశానన్నారు. ప్రధానంగా తాగునీటి సమస్యను శాశ్వత పరిష్కారం అందించాలనే ఉద్దేశ్యంతో వెంకటాపురం, తుమ్మల కుంట్లపల్లి పంచాయ తీలకు రూ. 8 కోట్లతో మంచినీటి పథకాన్ని మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఎంపీపీ జీఎండీ ఇస్మాయిల్, పార్టీ కన్వీనర్ శంకర్‌నాయుడు, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మెన్ బోయపాటి రామప్పనాయుడు, నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, శ్రీరాములనాయుడు, హారున్, వెంకటేష్‌నా యుడు, వెంకటప్పనా యుడు, కమ్మలసుబ్బయ్య, నిజాం, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పల్లె పరామర్శ

కొండకమర్లకు చెందిన టీడీపీ సీనియర్ నాయకులు సుబ్బరాయుడు గుండెపోటుతో మృతి చెందాడు. ఆ కుటుంబ సభ్యులను బుధవారం ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి పరామర్శించి , ఓదార్చారు. పార్టీ తరఫున కుటుంబాన్ని ఆదుకుంటామని హామీనిచ్చా రు. తన వంతు సాయంగా ఆ కుటుంబానికి రూ. 5 వేలు పంపిణీ చేయగా.. చంద్రన్నబీమా క్రింద రూ. 5 వేలు పంపిణీ చేశారు. వెంట పలువురు నాయకులు, అధికారులు ఉన్నారు.

వైభవంగా దండుమారెమ్మ విగ్రహ ప్రాణప్రతిష్ఠ

- గుడికి రూ. 1.50 లక్షలు విరాళం ప్రకటించిన ఎమ్మెల్యే

ఓబుళదేవరచెరువు : మండలంలోని తుమ్మలకుంట్లపల్లిలో దండు మారెమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా చివరి రోజు బుధ వారం విగ్రహ ప్రాణప్రతిష్ఠ వైభవంగా నిర్వహించారు. ఉదయం పూర్ణాహు తి హోమం మొదలుకుని శిఖర గోపుర ప్రతిష్ఠ వరకు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా మాజీ మంత్రి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి హాజరై దండుమారెమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి తమ వంతుగా లక్షా 50 వేల 116 రూపా యలు ప్రకటించారు. సహకరించిన గుప్తాకు ఎమ్మెల్యే దుశ్శాలువతో సన్మా నించారు. అనంతరం గ్రామస్తులు , ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ప ల్లెను , ఎంపీపీ ఇస్మాయిల్‌ను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యేతో పాటు పార్టీ కన్వీనర్ శంకర్‌నాయుడు, మండల కోఆప్షన్ సభ్యులు నిజాం, టీడీపీ నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి, కమ్మలసుబ్బయ్య, హారున్, వెంకటేష్ నాయుడు, శ్రీరాములనాయుడు తదితరులు పాల్గొన్నారు. రాత్రికి అమ్మవారి ఆలయంలో హరికథ కాల క్షేపం గ్రామ పురోహితుల ఆధ్వర్యంలో జరిగింది.



దండు మారెమ్మను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే పల్లె

నేడు టీడీపీ కార్యాలయం ప్రారంభం

-హాజరు కానున్న పల్లె రఘునాథరెడ్డి

కొత్తచెరువు: స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదుట గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్టు ఆ పార్టీ మండల కన్వీనర్ దామోదరనాయుడు ఒక ప్రకటనలోపేర్కొన్నారు. టీడీపీ కార్యాల యాన్ని ఉదయం 9గంటలకు మాజీ మం త్రి, ఎమ్మెల్యేపల్లెరఘునాథరెడ్డి హాజరై ప్రారంభించనున్నట్టు ఆయన తెలిపారు.ఈ ప్రారంభోత్సవానికి మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తరలిరావాలని ఆయనకోరారు.

వర్షం కోసం పూజలు

పుట్టపర్తి: వర్షం కోసం ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. నగరపంచాయతీ పరిధిలోని యనమలపల్లిలో గ్రామస్తులు బొడ్రాయికి బుధవారం పూజలు చేశారు. 108 బిందెల నీటితో అభిషేకం చేశారు. అనంతరం పసుపు, కుంకుమతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. వర్షం కోసం మూడురోజులుగా పూజలు చేస్తున్నట్టు గ్రామస్తులు తెలిపారు.

అవార్డు గ్రహీతకు ఎమ్మెల్యే అభినందనలు

నల్లమాడ : ఉత్తమసేవ అవార్డు గ్రహీత తహసీల్దార్ అబ్దుల్ హమీద్ బాషను ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి బుధవారం గజమాలతో ఆయనకు అభినం దించారు. దీంతోపాటు తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పూలల మాలలు వేసి అభినందనలు తెలి పారు. మండలంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండటంతో ఉన్నతాధికారులు ఆయన సేవలను గుర్తించి అవార్డు ప్రదానం చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్ర మంలో డీటీ జయరామిరెడ్డి, ఆర్‌ఐ నాగరాజు, శ్రీధర్, వీఆర్‌ఓలు సోమశేఖర్ రెడ్డి, ముబారక్, రబ్బానీ, లక్ష్మీనర్సు, వీరయ్య, గంగన్న, పెద్దన్న, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

పుట్టపర్తి: ఆటో డ్రైవర్లందరూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని అర్బన్ సీఐ బాలసుబ్రహ్మణ్యంరెడ్డి, ఎస్‌ఐ వెంకటేశునాయక్‌లు ఆటో డ్రైవర్లచే ప్రమాణం చేయించారు. బుధవారం పట్టణంలోని ఆటో డ్రైవర్లందర్నీ సమావేశపరచి ప్రమాణం చేయించారు. మద్యం తాగి డ్రైవింగ్ చేయరాదని, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదంటూ ప్రమాణం చేయించారు. ముఖ్యంగా పాదచారులకు ఇబ్బంది కలుగకుండా వాహనాలు నడుపుకోవాలని ఆదేశించారు.



ఆటో డ్రైవర్లతో ప్రమాణం చేయిస్తున్న పోలీసులు

19న సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు

ఆత్మకూరు: మండలంలో సబ్సిడీ రుణాల కోసం ఈ నెల 19న మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఆదినారాయణ తెలిపారు. ఒకే రోజు ఆత్మకూరు సిండికేట్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్, గాండ్లపర్తి గ్రామీణ బ్యాంక్, అనంతపురం ఏడీబీ బ్యాంక్‌లకు సంబంధించిన సబ్సిడీ రుణాల మంజూరు కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారందరూ హాజరుకావాలని సూచించారు. అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్న మేరకు ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకు రావాలని తెలిపారు.

నేడు ఎస్‌వీఐటీలో జాబ్‌మేళా

రాప్తాడు: మండలంలోని హంపాపురం గ్రామసమీపాన గల శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల (ఎస్‌వీఐటీ)లో గురువారం జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సూర్యశేఖర్‌రెడ్డి తెలిపారు. మైక్రోసాఫ్ట్ కంపెనీ, బైనరీ టైటాన్స్ కంపెనీ ప్రతినిధులు ఉద్యోగ నియామకాలు చేపడతారన్నారు. ఈ జాబ్ మేళాలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న అన్ని బ్రాంచ్‌ల విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. విద్యార్థులకు రాతపరీక్ష, బృంద చర్చ, ఇంటర్వ్యూలో ప్రతిభ ఆధారంగా ఎంపిక చేస్తామన్నారు.

విషజ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కనగానపల్లి: ప్రస్తుతం చిన్నపాటి జ్వరం సోకినా అది విషజ్వరంగా మారే ప్రమాదం ఉన్నందున వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి నారాయణస్వామినాయక్ ప్రజలకు సూచించారు. రాంపురం గ్రామంలో విషజ్వరాలు ప్రబలి పలువురు ఆస్పత్రుల పాలవడంతో బుధవారం వైద్యాధికారులు పర్యటించి శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రోగులను పరీక్షించి తగు మందులు పంపిణీ చేశారు. పైప్‌లైన్ లీకేజీ కారణంగా తాగునీరు కలుషితమై రోగాలు వస్తున్నాయనే అనుమానంతో ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కిరణ్‌తేజ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ ఓబిలేశులు పైప్‌లైన్లను పరిశీలించారు. లీకేజీలను గుర్తించి మరమ్మతులు చేయించారు. జ్వరాలు తగ్గే వరకు వైద్యశిబిరం ఉంటుందని అధికారు లు తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్వ్యూలకు విశేష స్పందన

చెన్నేకొత్తపల్లి: సబ్సిడీ రుణాలకు సంబంధించి స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు అభ్యర్థుల నుంచి విశేష స్పందన లభించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రుణాలకు సంబంధించి 1054 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా 616 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. కెనరాబ్యాంకు, ఏపీజీబీ బ్యాంకుల పరిధిలోని అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామాంజనేయులు, ఆయా బ్యాంకుల మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

కనగానపల్లి: మరుగుదొడ్ల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి వేగవంతంగా పూర్తీ చేయాలని కలెక్టర్ వీరపాండ్యన్ అధికారులను ఆదేశించారు. మండల స్థాయి అధికారులతో కలెక్టర్ స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. మంజూరైన మరుగుదొడ్ల పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షించి తమకు నివేదికను పంపాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుధామణి, ఎంపీడీఓ కుళ్లాయిస్వామి, ఈఓఆర్డీ మమతాదేవి, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కిరణ్‌తేజ్ పాల్గొన్నారు.

వినాయక చవితి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

ఆత్మకూరు: వినాయక ఉత్సవాలకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సంబంధిత వ్యక్తులు అనుమతులు తీసుకోవాలని బుధవారం స్థానిక పోలీసులు తెలిపారు. గ్రామాల్లో విగ్రహాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు పోలీసులకు వినతిపత్రం సమర్పించి అనుమతులు తీసుకోవాలన్నారు. ఎవరికైనా ఎలాంటి ఇబ్బందులు జరిగినా బాధ్యత నిర్వాహకులదేనని తెలిపారు. ప్రతి ఒక్కరూ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

అనంతపురం సప్తగిరిసర్కిల్: వినియోగదారులకు మెరుగైన సౌకర్యాలతోపాటూ సేవలందించినందుకుగానూ ఏపీఎస్‌పీడీసీఎల్ ట్రాన్స్‌ఫార్మర్స్ డీఈ సంపత్‌కుమార్‌కు రాష్ట్రస్థాయి అవార్డు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం ఎస్ఈ కార్యాలయంలో జిల్లా అధికారులు ఆయనను సన్మానించారు. ఎస్ఈ వరకుమార్ తదితరులు పుష్పగుచ్చాలు,శాలువాలు కప్పి సత్కరించారు. కార్యక్రమంలో డీఈలు సత్యానందం రవీంద్ర, రమేష్, ఏడీఈలు, ఏఈలు పాల్గొన్నారు.



అవార్డు అందుకున్న డీఈని సన్మానిస్తున్న విద్యుత్ అధికారులు, సిబ్బంది

సద్దుమణిగిన నీటి వివాదం

అనంతపురం సప్తగిరిసర్కిల్: రూరల్ మండల పరిధిలోని టీచర్స్ కాలనీలో నీటి సమస్య సద్దుమణిగింది. గత వారంరోజులుగా రుద్రంపేట పంచాయతీ టీచర్స్ కాలనీలో కాలనీ వాసులకు, పంచాయతీ అధికారులకు మధ్య నీటి తరలింపు విషయంలో సమస్య తలెత్తింది. ప్రతి రోజూ అధికారులు, కాలనీవాసులు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంటూ వచ్చింది. బుధవారం అధికారులు పోలీసుల సహాయంతో నీటిని తోడుకెళ్లేందుకు యత్నించారు. దీంతో కాలనీవాసులు అడ్డుకున్నారు. పోలీసులు, అధికారులు కాలనీవాసులు మధ్య కొంత వాగ్వాదం చోటుచేసుకుంది. ఇంతలోనే సీఐ కృష్ణమోహన్ సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను సద్దుమణిగించారు. 15 రోజులు పాటూ కాలనీలోని బోర్ల నుంచి నీటిని తీసుకెళ్లే విధంగా కాలనీవాసులతో మాట్లాడి ఒప్పించారు. దీంతో వారం రోజులుగా నెలకొన్న సమస్యకు తెరపడినట్టయింది.



కాలనీవాసులతో మాట్లాడుతున్న సీఐ

విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ

ఎస్ఐ ధరణిబాబు ఔదార్యం

రాప్తాడు: స్థానిక ఎస్ఐ ధరణిబాబు తన ఔదార్యాన్ని చాటారు. సొంత నిధులతో విద్యార్థులకు క్రీడాసామగ్రి పంపిణీచేశారు. బుధవారం రాప్తాడు వసతి గృహంలో వసతి గృహ, ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు క్రికెట్ కిట్లు, వాలీబాల్, త్రోబాల్ తదితర క్రీడా సామగ్రి, బకెట్లు, జగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుని విద్యావంతులుగా ఎదగాలన్నారు. సమయం వృథాచేయకుండా విలువలతో కూడిన విద్యను నేర్చుకోవాలన్నారు. ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. చదువుకున్న పాఠశాలలను మరవకూడదని, ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకుని ఇతరులకు సహాయం చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్‌రెడ్డి, వార్డెన్ మారుతిప్రసాద్, పోలీసు సిబ్బంది కిష్టప్ప, నాగభూషణ, గౌస్ బాషా, నాయక్, షెక్షా పాల్గొన్నారు.



క్రీడా వస్తువులు అందజేస్తున్న ఎస్ఐ ధరణిబాబు

నగరంలో ప్రభుత్వ డెయిరీ పాల విక్రయాలు

తొలి రోజు 294 లీటర్ల సరఫరా

రాప్తాడు: ప్రభుత్వ డెయిరీ పాలను అనంతపురం నగరంలో పలు ప్రాంతాల్లో 294 లీటర్లు ప్రజలకు విక్రయించినట్లు ప్రభుత్వ డెయిరీ డీఎం శ్రీనివాసులు తెలిపారు. నగరంలోని గుత్తిరోడ్డు, కలెక్టరేట్ ఆఫీస్, ఎస్‌బీఐ కాలనీ, పీటీసీ గ్రౌండ్, లక్ష్మీనగర్, రామ్‌నగర్, విజయనగర్‌కాలనీ, నీలంటాకీస్, రైల్వేస్టేషన్, బసవన్నకట్ట, లలితకళాపరిషత్, సున్నపుగేరి తదితర ప్రాంతాల్లో బుధవారం నుంచి పాలప్యాకెట్ల విక్రయాలను ప్రారంభించామన్నారు. డెయిరీ కార్యాలయంలో 500 మి.లీ పాల ప్యాకెట్లను తయారుచేసి తమ సిబ్బంది ద్వారా విక్రయిస్తున్నామన్నారు. ప్రతి రోజూ ఆయా ప్రాంతాల్లో ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకూ పాల ప్యాకెట్లను విక్రయిస్తామన్నారు. ప్రభుత్వ డెయిరీ పాల ప్యాకెట్లు కావాల్సిన వారు ఆయా ప్రాంతాల్లో పొందవచ్చన్నారు.

మెనూ పాటించండి

కనగానపల్లి: ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సర్పంచ్ బాలయ్య సిబ్బందికి సూచించారు. ఆదర్శపాఠశాలలో బుధవారం విద్యార్థినులకు హాస్టల్ సౌకర్యాన్ని కల్పించారు. ఈ నెల 1న హాస్టల్ ప్రారంభమైనా...సిబ్బంది, వంటసామగ్రి కారణంగా ఆలస్యమైంది. దాదాపు 100 మంది విద్యార్థినులకు వసతి కల్పించారు. సర్పంచ్ బాలయ్య ఈ హాస్టల్‌ను తనిఖీ చేసి భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రజనీప్రియ తదితరులు పాల్గొన్నారు.

రేపు రజక వృత్తిదారుల జిల్లా మహాసభ

అనంతపురం సప్తగిరిసర్కిల్: ఈ నెల 18న నగరంలోని లలితకళాపరిషత్ కార్యాలయంలో నిర్వహించే రజక వృత్తిదారుల 5వ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని రజక వృత్తిదారుల సమాఖ్యరాష్ట్ర కార్యదర్శి లింగమయ్య కోరారు. బుధవారం రూరల్ మండల పరిధిలోని సోములదొడ్డి గ్రామంలో దోబీఘాట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు రజక వృత్తిదారులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చి, అభివృద్ధికి ప్రత్యేక రు ణాలు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో సమాఖ్య నాయకులు హరికృష్ణ, రాము, నాగభూషణం, వెంకటరాముడు, వెంకటేశ్, కేశన్న పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఆత్మకూరు: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ మండల కన్వీనర్ సూరి పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఇప్పటికే అర్హులైన వారందరికి పింఛన్లు అందుతున్నాయని వాటితోపాటూ పక్కా గృహాలు మంజూరుకు జాబితా సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఇళ్లు లేని నిరుపేదలందరికి ఎన్టీఆర్ గృహం మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వీటితోపాటూ చంద్రన్న బీమా తదితర పథకాలు అమలవుతున్నట్లు పేర్కొన్నారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

చెన్నేకొత్తపల్లి: మండలంలోని నాగసము ద్రం ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను గ్రామస్థులు, తల్లిదండ్రుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. స్థానిక ఉన్నత పాఠశాలలో ప్రత్యేకంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అప్పటి ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్‌తో పాటు మరో 10 మంది ఉపాధ్యాయులను శాలువాల తో సన్మానించారు. అనంతరం గ్రామస్థులు, త ల్లిదండ్రులు ఆ ఉపాధ్యాయులను మేళతాలా తో గ్రామంలో భారీగా ఊరేగించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా, మార్కెట్‌యార్డ్ వైస్‌చైర్మన్ దండు ఓబిలేశు మాట్లాడుతూ...బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులందరూ పాఠశాలలో పిల్లల విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమం లో సర్పంచ్ నాగరాజు, స్కూల్‌కమిటీ ఛైర్మన్ భాస్కర్‌ప్రకాశ్, వాటర్‌షెడ్ ఛైర్మన్ సంజీవులు, ప్రస్తుత హెచ్ఎం రంగస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మన్నీలలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న హెచ్ఎం

అనంతపురం సప్తగిరిసర్కిల్: బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. బుధవారం అనంతపురం రూ రల్ మండల పరిధిలోని మన్నీల జిల్లాపరిషత్ పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఉ పాధ్యాయులకు వీడ్కోలుసభ నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు మోహన్‌బాబు, అబ్దుల్ సుకూర్, ప్రభాకర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హేమలత, ఉపాధ్యాయులు సన్మానించారు. పుష్పగుచ్చాలు, శాలువాలు కప్పి సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోతీలాల్, నాగరాజు, హరినాథ్‌రావు, లక్ష్మీనారాయణ, శివమ్మ, లలితమ్మ, షాహీన, పద్మజ పాల్గొన్నారు.



చెన్నేకొత్తపల్లిలో ఉపాధ్యాయులను సన్మానించిన దృశ్యం

ఉత్తమ సేవలందిస్తేనే గుర్తింపు

గార్లదిన్నె: విధి నిర్వహణలో ఉత్తమ సేవలందిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని జడ్పీటీసీ సభ్యురాలు విశాలాక్షి పేర్కొన్నారు. మండలంలో ఈఓఆర్డీగా పని చేస్తున్న వేణుగోపాల్‌రెడ్డి కడపజిల్లా మైదుకూరు ఎంపీఈఓగా పదోన్నతి పొందారు. బుధవారం ఆయనను అధికారులు, సర్పంచ్‌లు ఘనంగా సన్మానించారు. ఎంపీడీఓగా పదోన్నతి పొందిన వేణుగోపాల్‌రెడ్డిని శాలువాలు, పూలమాలలో సత్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ గోపాల్‌రెడ్డి, సర్పంచ్ గట్టు ఉషారాణి, గేటు క్రిష్టారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు ముత్యాల్‌రెడ్డి, రామంజనేయులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణుడి విగ్రహ ప్రతిష్ఠ

నార్పల: మండలంలోని బీ పప్పూరు గ్రామంలో బుధవారం శ్రీకృష్ణుడి విగ్రహ ప్రతిష్ఠను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున గోపూజ, మహామంగళహారతి, హోమాలు తదితర ప్రత్యేక పూజలు చేశారు. భక్తాదులు శ్రీకృష్ణుడినికి టెంకాయలు సమర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఆత్మహత్యాయత్నం

బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలోని విరూపాక్షేశ్వర కాలనీకి చెందిన పుష్పావతి అనే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఆత్మహత్యకు యత్నించింది. సంఘటనకు సంబంధించి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఓపీ పోలీసులు అందించిన సమాచారం మేరకు అనంతపురం శివారులోని విరుపాక్షేశ్వర కాలనీకి చెందిన పుష్పావతి బుధువారం సాయంత్రం క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. ప్రస్తుతం ఆ యువతి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.. సంఘటనకు సంబంధించి కారణాలు తెలియరావాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జీడీఎస్ ఉద్యోగుల సమ్మె



నిరసన వ్యక్తం చేస్తున్న జీడీఎస్ ఉద్యోగులు

నార్పల: స్థానిక పోస్టాఫీసు ఎదుట బుధవారం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జీడీఎస్ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ కమిటీ రిపోర్టులను త్వరగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీడీఎస్‌లను రెగ్యులరైజ్ చేసి పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు సూరి, నాయక్, విశ్వనాథ్, నారాయణస్వామి పాల్గొన్నారు.

పుట్లూరులో : డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరవధిక సమ్మెలో తపాలా జీడీఎస్ ఉద్యోగులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆలిండియా గ్రామీణ డాక్‌సేవక్ యూనియన్ సభ్యులు కోరారు. ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ కమిటీ రిపోర్టును త్వరగా అమలుచేయాలన్నారు. టార్గెట్‌ల పేరుతో బలవంత పెట్టడం, వేధించడం ఆపివేయాలన్నారు.

యల్లనూరులో : మండలంలోని తపాలా శాఖలో పనిచేస్తున్న గ్రామీణ డాక్‌సేవక్ ఉద్యోగులు బుధవారం సమ్మెలో పాల్గొన్నారు. ఉదయం ఉద్యోగులందరూ పోస్టాఫీసులో సమావేశమై తమ కార్యాచరణపై చర్చించారు. తమ డిమాండ్లను తీర్చేవరకు పోరాడాలని సిబ్బంది కేశవ్, శంకర్, వెంకటస్వామి, నాగేష్ తెలిపారు.

మరుగుదొడ్ల నిర్మాణాలపై శ్రద్ధ చూపండి

శింగనమల: మరుగుదొడ్ల నిర్మాణాలపై అధికారులు శ్రద్ధ గడువులోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ఎంపీడీఓ ఆర్ జయరాములు సూచించారు. బుధవారం మరుగుదొడ్ల నిర్మాణాలపై సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగేంద్ర, ఏపీఓ ఓబన్న, ఏపీఎం నీలామణి, జేఈలు శ్రీలత, నాగేంద్ర పాల్గొన్నారు.

యల్లనూరులో : మండలంలో బుధవారం జరిగిన టెలీకాన్ఫరెన్స్ కార్యక్రమానికి మండలస్థాయి అధికారులు హాజరయ్యారు. తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మండలంలో వ్యక్తిగత మరుగుదొడ్ల పరిస్థితి గురించి జిల్లా కలెక్టర్ అధికారులను ఆరాతీసినట్లు తెలిసింది. 19వ తేదీలోగా మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తికావాలని ఆదేశించారు. నోడల్‌స్థాయి అధికారులకు ఈ బాధ్యతలు అప్పగించారు.

పుట్లూరులో : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. మండలంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ పుల్లన్న, ఎంపీడీఓ నెహయ్య పాల్గొన్నారు.





ఎంపీ జేసీకి స్వాగతం పలుకుతున్న అధికారులు, వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలి : ఎంపీ జేసీ

నార్పల: ప్రతి ఒక్క విద్యార్థి క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలని ఎంపీ జెసీ దివాకర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో రూ.2.10 కోట్ల నిధులతో నిర్మించిన ఇండోర్ స్టేడియాన్ని ఎంపీ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు ఆడటం వల్ల మానసికోల్లాసంతో పాటు చదువులో కూడా రాణిస్తారన్నారు. గ్రామీణ క్రీడాకారులు క్రీడల్లో బాగా రాణించి పుట్టిన గ్రామానికి మంచి పేరు, ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. క్రీడల్లో సచిన్ టెండూల్కర్, పీవీ సింధూ లాంటి క్రీడాకారులను ఆదర్శంగా తీసుకుని ముందడుగు వేయాలన్నారు. అనంతరం ఎంపీ షటిల్‌కోర్టుకు రిబ్బన్ కట్‌చేసి ఆటను ఆడి అందరినీ ఆకట్టుకున్నారు. ఇండోర్ స్టేడియానికి సంబంధించిన డ్రెస్సింగ్ గదులను ఆయన ప్రారంభించారు.

ఎంపీ జేసీకి వినతుల వెల్లువ : పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధి బాబాసలాం గూగూడు రోడ్డుకు వెళ్ళేదారి విస్తరణ జరుగుతున్నందున పాఠశాల ముందు ఆరుఅడుగులు విడిచి రోడ్డు నిర్మించాలని ఎంపీ జేసీకి అర్జీ ఇచ్చారు. మండలంలోని చెరువులకు నీరు అందించి తాగు, సాగునీటి సమస్య లేకుండా చూడాలని సీపీఐ నాయకులు నూర్‌బాషా, సూరి, సుధాకర్ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ మలోలా, డీఎస్‌డీఓ బాషామోదీన్, ఎంపీపీ ఆకుల అరుణ, సర్పంచ్ నాగలలిత, ఎంపీటీసీ వేణుగోపాల్, మండల కోఆప్షన్ మెంబర్ సాలేహా, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ భోగాతి నారాయణరెడ్డి, టీడీపీ నాయకులు కోగటం విజయభాస్కర్‌రెడ్డి, జేసీ రామన్న, ఆకుల సుబ్బరాయుడు, ఆకుల తేజ, చంద్రబాబు, కత్తిరాము, తహసీల్దార్ శ్రీధర్‌బాబు, ఈఓఆర్డీ సాల్మన్, వాలీబాల్ కోచ్‌లు జాబెన్న, మంజుల, జీవన్, ప్రకాష్, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలకు లబ్ధిచేకూరే రిజర్వేషన్ తీసుకురావాలి

శింగనమల: రాజ్యాంగ పరంగా ఎస్సీ, ఎస్టీలకు లబ్ధిచేకూరే విధంగా రిజర్వేషన్ తీసుకురావాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రబాబు కోరారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయాన్ని రాష్ట్ర కార్యదర్శి కాసాటి నాగరాజు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ నియోజకవర్గం 70 సంవత్సరాల నుంచి ఎస్సీ రిజర్వుడుగా ఉందని, నేటికీ ఎస్సీలు అభివృద్ధిలో వెనుకుబాటుతనంలోనే ఉన్నారన్నారు. మొదట ఆర్టీసీ బస్టాండ్ వద్దనున్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీరాములు, కార్యదర్శి వాసుబాబు, జిలాన్, రామాంజనేయులు పాల్గొన్నారు.



బీఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుల వినూత్న ప్రచారం



హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసిన పోలీసులు

బుక్కరాయసముద్రం : రోడ్డు ప్రమాదాల నివారణకు మండల పోలీసులు వినూత్న ప్రచారం ప్రారంభించారు. అనంతపురం-తాడిపత్రి రహదారిలో జరుగుతున్న ప్రమాదాల నివారణకు ఎస్ఐ సుధాకర్ యాదవ్, పోలీసు సిబ్బంది ప్రయణికులకు అవగాహన కల్పించేందుకు విన్నూత కార్యక్రమాలు చేపడుతున్నారు. బుధవారం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలను గుర్తించి సూచికల బోర్డులను అమర్చారు. డేంజర్ జోన్‌లుగా గుర్తించిన చోట సూచికలు, స్పీడ్ బ్రేకర్స్, మలుపులు ఉన్న ప్రదేశాల్లో గుర్తులు, జిగ్ జాగ్‌లు, డ్రమ్సులు ఏర్పాటు చేశారు.

వాహనాలు తనిఖీ : అనంతపురం-తాడిపత్రి రహదారిలో ఎస్ఐ సుధాకర్ యాదవ్ బుధవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ప్రైవేట్ వాహనాల్లో వెళ్తున్న ప్రయాణికులను నిలిపి ఆర్టీసీ బస్సుల్లో ఎక్కించారు. ఆటోల్లో, ఐచర్ వాహనాల్లో వెళ్లే ప్రయాణికులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. లైసున్స్ లేని 7 ఆటోలను సీజ్ చేసి కోర్టుకు పెడుతున్నట్లు తెలిపారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

గార్లదిన్నె: వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ప్రదీప్‌కుమార్ హెచ్చరించారు. బుధవారం రాత్రి గార్లదిన్నెలో ఓవర్‌లోడుతో వెళ్తున్న జీపులు, ఆటోలను తనిఖీ చేశారు. అధిక లోడుతో వెళ్తున్న రెండు ఆటోలను సీజ్ చేసినట్లు తెలిపారు. వాహనాల్లో ప్రయాణించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని వాహనదారులకు ఎస్ఐ సూచించారు. హెల్మెట్, సీట్ బెల్టు ధరించని డ్రైవర్లకు జరిమానా విధించారు.

నార్పలలో : మండల కేంద్రంలోని నార్పల క్రాసింగ్ వద్ద బుధవారం ఎస్ఐ రాంప్రసాద్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేశారు. లైసెన్స్ లేని ద్విచక్ర వాహనాలు, అధిక లోడుతో వస్తున్న ఆటోలకు రూ.6,700 జరిమాన విధించామన్నారు. యువకులు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెంట్ ధరించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐలు రామచంద్రారెడ్డి, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

పోలీసుల ఔదార్యం

వంద దళిత కుటుంబాలకు విద్యుత్ సౌకర్యం



దళితులతో మాట్లాడుతున్న సీఐ, ఎస్ఐ

బుక్కరాయసముద్రం : స్థానిక పోలీసులు తమ ఔదార్యాన్ని చాటారు. మండల పరిధిలోని దండువారిపల్లి గ్రామంలో వంద దళిత కుటుంబాలకు విద్యుత్ సౌకర్యం కల్పించారు. కొన్నేళ్లుగా ఆ గ్రామానికి చెందిన దళితులు విద్యుత్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయాన్ని ఎస్ఐ సుధాకర్‌యాదవ్ తెలుసుకున్నారు. దళితుల సమస్యను సీఐ రాజేంద్రనాథ్‌యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. ఆ గ్రామంలోని దళితులకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని నిర్ణయించుకున్నారు. విద్యుత్ శాఖ ఏఈ రఘుతో మాట్లాడారు. దీన్‌దయాల్ పథకం కింద ఒక్కో ఇంటికి రూ.150లను సీఐ, ఎస్ఐ చెల్లించి విద్యుత్ సౌకర్యం కల్పించేలా కృషి చేశారు. సీఐ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం వల్ల పోలీసులకు, ప్రజలకు మధ్య సత్సంబంధాలు పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో సీపీఐ కార్యదర్శి నారాయణస్వామి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బ్యాంక్ సేవలు విస్తృతం చేయండి



ఏటీఎం కార్డులు ఇస్తున్న మేనేజర్

తరిమెల (శింగనమల): గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, ఖాతాదారులకు అనంత గ్రామీణ బ్యాంక్ సేవలు బలోపేతం చేస్తామని తరిమెల మేనేజర్ బాలాజినాయక్ కోరారు. బుధవారం బ్యాంకులో ఖాతాదారులకు ఏటీఎం కార్డులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ బ్యాంక్ ఆద్వర్యంలో 1700 ఏటీఎం కార్డులు వచ్చినట్లు అందరికీ త్వరలో పంపిణీ చేస్తామన్నారు. అలాగే బ్యాంక్ పరిధిలో వాతావరణ బీమా తేదీల వారిగా రైతులకు అందజేస్తామన్నారు. 17వ తేదీన తరిమెల, కల్లుమడి, 18న ఆనందరావుపేట, 19న నిదనవాడ, 21న చిట్టూరు, చిత్రచేడు, మొలకతాళ్ల, 22న రాంపురం, గోపరాజుపల్లి, రామరాజుపల్లి, 23న తరిమెల, ఆనందరావుపేట గ్రామాలకు ఇస్తున్నామన్నారు.

నాణ్యమైన ఎరువులను అందించండి



మందులను పరిశీలిస్తున్న ఏఓ

బుక్కరాయసముద్రం : మండలంలో ఎరువుల దుకాణాల్లో నాణ్యమైన ఎరువులను రైతులకు విక్రయించాలని ఏఓ చిన్నమ్మ సూచించారు. బుధవారం వడియంపేట, బుక్కరాయసముద్రంలోని ఎరువుల దుకాణాలపై అకస్మికంగా తనిఖీలు చేశారు. పలు దుకాణాల్లో బయోమెట్రిక్ ద్వారా ఎరువులను విక్రయిస్తున్నారా? లేదా స్టాక్ వివరాలు సక్రమంగా ఉన్నాయా? లేదా అన్న అంశాలపై ఆరా తీశారు. రైతులకు విక్రయించే విత్తనాలను, ఎరువుల శ్యాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపుతున్నట్లు తెలిపారు.

సెరికల్చర్ అధికారులను కలిసిన చేనేతలు

తాడిపత్రిటౌన్ : స్థానిక చేనేతకార్మికులు బుధవారం అనంతపురంలోని సెరికల్చర్ ఏడీ, జేడీలను కలిశారు. పద్మశాలీయ సంఘం ప్రెసిడెంటు శింగిరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో వందమంది చేనేతలు అనంతపురం తరలివెళ్లారు. వారు మాట్లాడుతూ సిల్క్‌యార్న్ పాసుబుక్కులు వెరిఫికేషన్ జరిపి కొందరిని తీసివేశారని, రీవెరిఫికేషన్ చేసి న్యాయం చేయాలని అధికారులకు వినతిపత్రం ఇచ్చామన్నారు. స్థానిక అధికారి శ్రీనివాసులుతో మాట్లాడి రీవెరిఫికేషన్ చేయిస్తామని అధికారులు హామీ ఇచ్చారని తెలిపారు. కలిసినవారిలో గుర్రం లక్ష్మీనారాయణ, రామచంద్ర, సుబ్బరాయుడు, లక్ష్మయ్య ఉన్నారు.

సబ్‌సెంటర్ తనిఖీ

పెద్దపప్పూరు : మండలంలోని జూటూరు గ్రామంలో ఉన్న సబ్‌సెంటర్‌ను బుధవారం వైద్యాధికారి విష్ణుమూర్తి తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. ఎంఆర్ వ్యాక్సిన్‌పై సేకరించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే మందులు ఎన్ని నిల్వ ఉన్నాయి, ఏమేమి అవసరమవుతాయో ఏఎన్ఎంలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల గ్రామస్థులకు అవగాహన కల్పించి ఎప్పటికప్పుడు పరిశీలించి అందుబాటులో ఉండి మందులు పంపిణీ చేయాలని ఏఎన్ఎంలకు సూచించారు.

వృథాగా ఉన్న బోరుబావులను గుర్తించండి



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ యల్లమ్మ

తాడిపత్రిరూరల్ : మండల వ్యాప్తంగా పొలాల్లో, ఇంటి పరిసరాల్లో ఎక్కడైనా ఎటువంటి రక్షణ లేకుండా వృథాగా ఉన్న బోరుబావులను వెంటనే కనుక్కొని తహసీల్దార్ కార్యాలయంలో నివేదిక సమర్పించాలని వీఆర్వోలకు తహసీల్దార్ యల్లమ్మ సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం తహసీల్దార్ ఆధ్వర్యంలో వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వృథాగా ఉన్న బోరుబావుల వల్ల చిన్నపిల్లలు ప్రమాదానికి గురవుతున్నారని, వీటిని నియంత్రించేందుకు తమ పరిధిలో ఉన్న గ్రామాలను పర్యవేక్షించి బోరుబావులను గుర్తించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ మల్లేష్ పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠినచర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ నరేంద్రరెడ్డి

పెద్దవడుగూరు : ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ నరేంద్రరెడ్డి హెచ్చరించారు. గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సీఐ నరేంద్రరెడ్డి, ఎస్ఐ రమణారెడ్డి బుధవారం విద్యార్థులతో సమావేశం ఏర్పాటుచేశారు. వారు మాట్లాడుతూ ర్యాగింగ్ భూతం వల్ల విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. తోటి విద్యార్థులను ర్యాగింగ్ చేయడం చట్టరీత్యా నేరమన్నారు. తోటి విద్యార్థులను మాటలు, చేతలతో గానీ అవమానపరిచినా, గాయపరిచినా అలాంటివారికి ఒక సంవత్సరం జైలు, రూ.2వేల జరిమానా విధిస్తారన్నారు. విద్యార్థి మరణానికి కారకులైతే పది సంవత్సరాల కారాగార శిక్ష, రూ.50వేల జరిమానా విధిస్తారన్నారు. విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండి స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధినేత సుధీర్‌రెడ్డి, పద్మావతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

దూదేకుల సేవాసంఘం నూతన కమిటీ ఎన్నిక



అధ్యక్షుడు పరీఫ్ అహ్మద్

తాడిపత్రిటౌన్ : స్థానిక కార్యాలయంలో బుధవారం దూదేకుల సేవాసంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పరీఫ్ అహ్మద్, సెక్రెటరీగా నసురుద్దీన్, ట్రెజరర్‌గా హుసేన్‌పీరాలను ఎన్నుకున్నారు. వారు మాట్లాడుతూ తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నెరవేరుస్తామన్నారు. కార్యక్రమంలో సభ్యుడు డీపీ కుళ్లాయప్ప, బీవీ కుళ్లాయప్ప, బాబామహమ్మద్ అలీ, రాజకుళ్లాయప్ప, హుసేన్, బాబయ్య పాల్గొన్నారు.





తాడిపత్రి, యాడికిలో నిరసన వ్యక్తం చేస్తున్న జీడీఎస్ ఉద్యోగులు

జీడీఎస్ ఉద్యోగుల సమ్మె బాట

తాడిపత్రిటౌన్ : తమ డిమాండ్ల సాధన కోసం స్థానిక తపాలాశాఖ జీడీఎస్ ఉద్యోగులు బుధవారం నుంచి సమ్మెబాట చేపట్టారు. పట్టణంలోని మెయిన్ పోస్టాఫీసు ఎదుట ఉద్యోగులు నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తంచేశారు. వారు మాట్లాడుతూ ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహ జీడీఎస్ కమిటీ రిపోర్టును త్వరగా అమలు చేయాలన్నారు. జీడీఎస్‌లకు 8గంటలు పనికల్పించి రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఢిల్లీ క్యాట్ ప్రిన్సిపల్ బెంచ్, మద్రాస్ క్యాట్ బెంచ్ తీర్పుల ప్రకారం జీడీఎస్‌లకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు.

యాడికిలో : స్థానిక పోస్టల్ సిబ్బంది బుధవారం పలు డిమాండ్ల సాధన కోసం సమ్మె చేపట్టారు. వారు పోస్టాఫీసుకు తాళాలు వేసి కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. జీడీఎస్ సిబ్బందికి 8 గంటలు పని కల్పించి రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. టార్గెట్లు ఇచ్చి బలవంతం చేయడం ఆపివేయాలన్నారు. జీడీఎస్ కమిటీ రిపోర్టును త్వరగా అమలుచేయాలన్నారు. సమ్మెలో జీడీఎస్ సిబ్బంది, బీపీఎంలు కుళ్లాయప్ప, రమణ, రామచంద్ర, ప్రభాకర్‌రావు, ఏసు, పెద్దిరాజు, శివకుమార్, రంగనాయకులు, శివప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

పెద్దవడుగూరు : మండలంలోని చిత్రచేడు గ్రామంలో ఉన్న దళితులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూమిని కొనుగోలు చేసి పంపిణీ చేసిన లబ్ధిదారులకు బుధవారం తహసీల్దార్ విష్ణువర్ధన్‌రెడ్డి ఈ-పట్టాదారు పాసుపుస్తకాలను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం భూమిలేని దళితులకు భూమిని కేటాయించిందన్నారు. ఆ భూమిలో పంటలు సాగుచేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సౌజన్యలక్ష్మి, వీఆర్వో రంగస్వామి పాల్గొన్నారు.

మంత్రి ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేయాలి

తాడిపత్రిటౌన్ : ఎస్సీ ఎస్టీ వర్గాలను కించపరుస్తూ మాట్లాడిన మంత్రి ఆదినారాయణరెడ్డిని కేబినేట్ నుంచి బర్తరఫ్ చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఆ సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పెద్దిరాజు ఆధ్వర్యంలో అంబేడ్కర్ సర్కిల్‌లో మంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ ఆత్మగౌరవాన్ని కాలరాస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలకు చంద్రబాబు కేబినేట్ బాధ్యత వహించాలన్నారు. మంత్రి వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలన్నారు. దేశంలోని దళితులను అవమానించే విధంగా మంత్రి వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో నాయకులు గురుశంకర్, బుగ్గరవి, మునెయ్య, సుకుమార్, పుల్లయ్య, శీను, భాస్కర్, బాబయ్య, రామక్రిష్ణ, శివుడు, అంకాలప్ప పాల్గొన్నారు.

మంత్రి వ్యాఖ్యలు అవమానకరం : మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలు రాజ్యాంగాన్ని అవమానపరిచేవిధంగా ఉన్నాయని మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జాతీయ అధికార ప్రతినిధి పైకె విశ్వనాథ్ పేర్కొన్నారు. ఇలాంటి అవగాహన లేని నాయకులను అధికార పీఠంపై కూర్చోబెట్టడం రాష్ట్రప్రజలు చేసుకున్న దౌర్భాగ్యమన్నారు. గవర్నర్ చర్య తీసుకొని ఆయన్ను మంత్రివర్గం నుంచి తొలగించాలన్నారు. ఎస్సీ కమీషన్ ఈ వ్యాఖ్యలను సుమోటోగా తీసుకొని షెడ్యూల్ కులాల అత్యాచార నిరోధక చట్టం 1989 ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

నాసిరకం పనులు చేస్తే చర్యలు తప్పవు

తాడిపత్రి : పట్టణంలోని వివిధ పాఠశాలల్లో జరుగుతున్న అదనపు గదుల నిర్మాణంలో నాసిరకం పనులకు పెద్దపీట వేస్తే చర్యలు తప్పవని మున్సిపల్ వైస్‌చైర్మన్ జిలాన్‌బాషా హెచ్చరించారు. నందలపాడులోని ప్రభుత్వ పాఠశాలలో రూ.16లక్షల వ్యయంతో అదనపు గదుల నిర్మాణం చేపట్టారు. ఈ పనులను బుధవారం వార్డు కన్వీనర్ విజయ్‌కుమార్‌తో కలిసి ఆయన పరిశీలించారు. పనులు చేస్తున్న వారితో మాట్లాడి నాణ్యతతో కూడిన పనులు చేయాలని హెచ్చరించారు. ఏమాత్రం అదనపు గదుల నిర్మాణంలో నిర్లక్ష్యం వహించినా, అవినీతికి పాల్పడినా వారినుంచి నిధులను రికవరీ చేస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి ఎన్నో వ్యయప్రయాసలకోర్చి మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంతో నాణ్యతతో అమలు చేస్తున్నారన్నారు. విద్యార్థుల హాజరుపట్టికను పరిశీలించి విద్యాభ్యాసం గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న వైస్ చైర్మన్

లోకల్ గైడ్

localguide



తాడిపత్రి మార్కెట్‌లో కూరగాయల ధరలు

పచ్చి మిరపకాయలు-రూ.30, టమోట-30, ఉల్లిగడ్డలు-40, ఉర్లగడ్డలు-40, అంకర వంకాయలు- 30, ముల్లంకాయలు: 40, చిక్కుడుకాయలు-30, మొటిక్కాయలు- 24, బెండకాయలు-24, బీరకాయలు-20, కాకరకాయలు-24, క్యారెట్-40, క్యాబేజీ-20, క్యాలీఫ్లవర్-35, బీట్ రూట్- 25, దోసకాయలు:20, ముల్లంగి : 20, బీన్సు - రూ.50.

తాడిపత్రి సినిమాలు

బీహెచ్ మహల్ : డీజే (సెల్ ఫోన్ :085582227 72), లక్ష్మీనారాయణ : జయ జానకి నాయక (సెల్‌ఫోన్: 9848957005), విజయలక్ష్మి: లై (సెల్‌ఫోన్: 08558-223078), వరలక్ష్మి: నేనే రాజు నేనే మంత్రి (సెల్‌ఫోన్:08558-223078), జయలక్ష్మి: ఫిదా (సెల్‌ఫోన్: 08558- 223078), సాయితేజ: గౌతమ్ నంద (సెల్‌ఫోన్: 08558 -221100), దాదా: నక్షత్రం

యాడికి: లక్ష్మీప్రియ: నక్షత్రం (సెల్‌ఫోన్: 90592 90284)

మాంసం ధరలు

చికెన్ (కేజీ) : రూ.140, స్కిన్‌లెస్ చికెన్ : 160, మటన్ : 440, చేప: 120, గుడ్లు (100) : రూ.410

గ్యాస్ సమాచారం

అందుబాటులో ఉన్న సిలిండర్లు
ఇండియన్ : 345 హెచ్‌పీ గ్యాస్ : 330

ఎమ్మెల్యే డైరీ

తాడిపత్రి : ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి గురువారం ప్రజలకు అందుబాటులో ఉండరు.

డ్రైవర్లకు అవగాహన



వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

తాడిపత్రిటౌన్ : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు వద్ద బుధవారం ఎస్ఐ శివప్ప స్పెషల్‌డ్రైవ్‌లో భాగంగా వాహన డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగించారు. ద్విచక్రవాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలన్నారు. హెల్మెట్ ధరించాలన్నారు. స్కూల్‌బస్సులు పరిమితికి మించిన వేగంతో వెళ్లకూడదన్నారు. స్కూల్ యాజమాన్యాలు సరైన కండీషన్‌లో ఉన్న బస్సులనే ఉపయోగించాలన్నారు. ఫోర్‌వీలర్ డ్రైవర్లు తప్పనిసరిగా సీటుబెల్టు ధరించాలన్నారు. ఎస్ఐ వెంట సిబ్బంది శివారెడ్డి తదితరులున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో వాటర్‌ప్లాంట్లు నెలకొల్పాలి



డీటీకి వినతిపత్రం ఇస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

తాడిపత్రిరూరల్ : పట్టణ, మండల వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, కస్తూర్బా పాఠశాలల్లో, బీసీ, ఎస్సీ ఎస్టీ హాస్టళ్లలో వెంటనే మంచినీటి వాటర్‌ప్లాంట్లను ఏర్పాటుచేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జాన్సన్‌బాబు డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులుకు నీటి సమస్యపై వినతిపత్రం అందచేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచినీరు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, కలుషిత నీటివల్ల పలు రోగాలకు గురవుతున్నారన్నారు. విద్యార్థులకు మంచినీటి సౌకర్యం కల్పించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి సురేష్, నాయకులు వెంకటస్వామి, హనీఫ్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

పెద్దవడుగూరు : స్థానిక తహసీల్దార్ విష్ణువర్దన్‌రెడ్డి ఉత్తమ ప్రతిభా అవార్డుకు ఎంపికైనందున బుధవారం ఆయన్ను రెవెన్యూ కార్యాలయంలో అధికారులు, స్టోర్‌డీలర్లు ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాడికి తహసీల్దార్ బ్రహ్మయ్య హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ వృత్తి పట్ల అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు సేవచేయడంతో ప్రభుత్వం గుర్తించి ప్రతిభా అవార్డుకు ఎంపిక చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించి మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సౌజన్యలక్ష్మి, సీఎస్‌డీటీ రజాక్‌వలి, ఆర్‌ఐ క్రాంతికుమార్, వీఆర్వో రంగస్వామి, లక్ష్మీపతి, శంకర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, స్టోర్‌డీలర్లు రవిశేఖర్‌రెడ్డి, హరినాథరెడ్డి పాల్గొన్నారు.

ఏ తిమ్మాపురంలో పశు వైద్యశిబిరం

పెద్దవడుగూరు : మండలంలోని ఏ తిమ్మాపురం గ్రామంలో బుధవారం పశువైద్యశాఖ, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశువైద్యశిబిరాన్ని గ్రామసర్పంచ్ సునీత ప్రారంభించారు. గుత్తి డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ సుధాకర్, డాక్టర్ భారతి పశువులకు పరీక్షలు చేశారు. పశువులకు వచ్చే వ్యాధుల గురించి వివరించి, వాటిని సకాలంలో గుర్తించి వైద్యం చేయిస్తే మృత్యువాతపడవన్నారు. కార్యక్రమంలో రిలయన్స్ ప్రాజెక్టు మేనేజర్ ప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సేవలో రెవెన్యూశాఖ

యాడికి : మండలపరిధిలోని పుప్పాల గ్రామంలో బుధవారం రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రైతుల పొలాల్లో సమస్యలపై ఆరాతీయగా భూమికొలతలు, ఆన్‌లైన్‌లో మార్పులు చేర్పుల కోసం మూడు దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ బ్రహ్మయ్య తెలిపారు. దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తామని హామీఇచ్చారు. కార్యక్రమంలో ఆర్‌ఐ వాసుదేవరావు, వీఆర్వోలు శ్రీధర్, రమేష్, పవిత్ర, వెంకటరమణ పాల్గొన్నారు.

రాయలచెరువులో 104 వైద్యశిబిరం

యాడికి : మండలంలోని రాయలచెరువు గ్రామంలో ఉన్న పంచాయతీ కార్యాలయంలో బుధవారం 104 సిబ్బంది వైద్యశిబిరం నిర్వహించారు. బీపీ, షుగర్ తదితర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు, గర్భవతులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్యశిబిరంలో వైద్యసిబ్బంది అరుణ్, లత, కుమార్ పాల్గొన్నారు.

జీవోనెం.64ను రద్దుచేయాలని విద్యార్థుల ధర్నా

తాడిపత్రిటౌన్ : ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవోనెం.64ను రద్దుచేయాలని బుధవారం విద్యార్థులు స్థానిక గాంధీకట్టవద్ద ధర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ ఈ జీవో వల్ల ఎన్జీ రంగా విశ్వవిద్యాలయ పరిధిలో డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఈ జీవో వల్ల ఇతర రాష్ట్రాల వారికి మేలు జరుగుతుందన్నారు. వెంటనే జీవోను రద్దుచేయాలని డిమాండ్ చేశారు.

కొళాయి కనెక్షన్లను క్రమబద్ధీకరించుకోండి

పెద్దవడుగూరు : మండలకేంద్రంలోని ప్రజలు తమ నివాస గృహాలకు ఏర్పాటు చేసుకున్న కొళాయి కనెక్షన్లను క్రమబద్ధీకరించుకోవాలని ఈఓఆర్‌డీ అలివేలమ్మ కోరారు. 912 వ్యక్తిగత కొళాయి కనెక్షన్లుండగా నేటికి 130 మంది క్రమబద్ధీకరించుకోలేదన్నారు. ఈ నెలాఖరులోపు రూ.5వేలు చెల్లించి క్రమబద్ధీకరించుకోవాలన్నారు. లేనిపక్షంలో సెప్టెంబర్ 1 నుంచి కనెక్షన్లను తొలగించడమే కాకుండా తిరిగి కనెక్షన్ తీసుకోవాలంటే రూ.10వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

మాజీ ఎమ్మెల్యే ఇంట్లో తుపాకుల లైసెన్సు పరిశీలన

పుట్లూరు : ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గుత్తా వెంకటనాయుడు వద్దనున్న తుపాకుల లైసెన్సులను బుధవారం ఎస్‌ఐ సురేష్‌బాబు పరిశీలించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఓబుళాపురంలోని ఆయన ఇంటికి వెళ్లి తుపాకులను పరిశీలించారు. వాటికి సంబంధించిన లైసెన్సులపై ఆరా తీశారు.



తుపాల లైసెన్సులను పరిశీలిస్తున్న ఎస్‌ఐ

దళితులను అవమానించడం దారుణం

పుట్లూరు : దళితులను మంత్రి ఆదినారాయణరెడ్డి అవమానపరిచేలా వ్యాఖ్యలు చేయడం దారుణమని సీపీఐ మండల కార్యదర్శి పెద్దయ్య అన్నారు. బుధవారం సీపీఐ నాయకులు తహసీల్దార్ పుల్లన్నకు వినతిపత్రం ఇచ్చారు. దేశ రాష్ట్రపతి కూడా ఒక దళితుడు అనే విషయాన్ని మరిచి మంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం రాజ్యాంగానికే అవమానమన్నారు. మంత్రి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఖర్చు చేసింది కొండంత... రికవరీ గోరంత

పెద్దవడుగూరు : ఖర్చు చేసింది కొండంత... అధికారులు రికవరీ చేసింది గోరంతలా మారింది సామాజిక తనిఖీ బృందం తీరు. మండలంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీలు చేపట్టిన పనులను గత వారంరోజులుగా సామాజిక తనిఖీ బృందం పరిశీలించింది.. దాదాపు రూ.6కోట్ల నిధులతో చేపట్టిన పనులను పరిశీలించారు. బుధవారం సామాజిక తనిఖీ బృందం ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ప్రజావేదిక నిర్వహించారు. 2016 సంవత్సరంలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, చనిపోయిన వారికి కూడా పింఛన్లు మంజూరు చేశారని గుర్తించారు. ఉపాధిపనుల్లో రూ.8,213, పంచాయతీరాజ్ శాఖ ద్వారా సిమెంటు రహదారుల నిర్మాణంలో రూ.23,945లు, పింఛన్ల పంపిణీలో రూ.79వేలు అవినీతి జరిగినట్లు సామాజిక తనిఖీ బృందం వెల్లడించారు. ఉపాధిహామీ పనుల్లో భారీగా అవకతవకలు జరిగాయని, ప్రస్తుతం వర్షాలు రావడంతో వారు చేపట్టిన పనులను పూర్తిగా పరిశీలించకపోవడం వల్ల అవినీతి బయటకు రాలేకపోయిందని సామాజిక తనిఖీ బృందం వెల్లడించింది. కార్యక్రమంలో ఎంపీపీ దేవమ్మ, డ్వామా ఏపీడీ లావణ్యకుమారి, ఎంపీడీఓ వెంకటాచలపతి, ఏపీఓ రామక్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న ఏపీడీ లావణ్యకుమారి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రసాద్

రోటరీక్లబ్ ఆధ్వర్యంలో కంప్యూటర్ శిక్షణ ప్రారంభం

తాడిపత్రిటౌన్ : స్థానిక రోటరీ క్లబ్ కార్యాలయంలో బుధవారం విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. రోటరీక్లబ్ ఆధ్వర్యంలో, అల్ట్రాటెక్ కమ్యూనిటీ వెల్ఫేర్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో 10వ తరగతి, ఆపైన చదివిన విద్యార్థులకు శిక్షణను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్ట్రాటెక్ ఫౌండేషన్ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ ప్రసాద్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులు శిక్షణను సద్వినియోగపరుచుకోవాలన్నారు. శిక్షణలో నైపుణ్యం కనబరిచినవారు అల్ట్రాటెక్ ఆధ్వర్యంలో జరిగే జాబ్‌మేళాలో ఉద్యోగాలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షుడు ఇస్మాయిల్, సభ్యులు బాలసుబ్రమణ్యం, మద్దిలేటయ్య, ప్రతాప్‌రెడ్డి, సత్యప్రసాద్ పాల్గొన్నారు.

పట్టణంలో లాడ్జిల తనిఖీ

తాడిపత్రిటౌన్ : పట్టణంలోని పలు లాడ్జిలను బుధవారం సీఐ భాస్కర్‌రెడ్డి, ఎస్‌ఐలు ఆంజనేయులు, శివప్ప సిబ్బందితో కలిసి తనిఖీచేశారు. లాడ్జిలో బసచేసిన వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గదుల్లో పరిశీలించారు. ఆధార్‌కార్డు, గుర్తింపుకార్డు లేనివారికి రూములు ఇవ్వరాదని లాడ్జిల యజమానులకు సూచించారు.లాడ్జిల్లో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలని, రిసెప్షన్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటుచేయాలని సూచించారు.

మట్కా మహమ్మారి బారిన పడకండి

పెద్దవడుగూరు : మట్కా మహమ్మారి బారిన పడి తమ జీవితాలు నాశనం చేసుకోవద్దని సీఐ నరేంద్ర ప్రజలకు సూచించారు. మండలకేంద్రంలోని దళితవాడలో సీఐ, ఎస్‌ఐ రమణారెడ్డి మట్కా ఆడడం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి కాలనీ వాసులకు అవగాహన కల్పించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా తాడిపత్రి మండలం, గన్నెవారిపల్లి పంచాయతి, గన్నెవారిపల్లి కాలని, D.No. 3/741-A నందు ఉంటున్న వై.భాస్కర్ S/o వై.గోపాల్‌రెడ్డి అను వ్యక్తి తన తల్లి వై.వెంకటలక్ష్మికి చెందిన ఖాళీ స్థలాన్ని (సర్వే నెం. 356, 1.60 సెంట్లు స్థలం, డాక్యుమెంట్ నెం. 752/2013) నా క్లయింట్ అయిన శ్రీరామ్ సిటి యూనియన్ ఫైనాన్స్ లి., తాడిపత్రి బ్రాంచ్ నందు తాకట్టు పెట్టి రుణం తీసుకుంటున్నారు. కావున సదరు ఈ స్థలంపై ఎవరికైనా ఏవేని అభ్యంతరాలు/ఆక్షేపణలు ఉన్నయెడల ఈ దినం 17-8-2017 నుండి వారంలోగా మాకు తెలియజేయగలరు. తర్వాత వచ్చిన వాటిని స్వీకరించబడవు.

స్థలానికి హద్దులు :
తూర్పు : సర్వే నెం. 352లోని స్థలం
దక్షిణం : జె.లక్ష్మి గారి స్థలం
పడమర : జి.శ్యామల గారి స్థలం
ఉత్తరం : 17 అడుగుల రోడ్డు

ఇట్లు **సి.రమేష్‌నాథ్‌రెడ్డి** M.A. L.L.B.,
అడ్వకేట్, తాడిపత్రి

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్ / ఆర్బిట్రేటర్, అనంతపురము
డి.ఆర్.ఏ. 241/2016

మెస్సర్స్ శ్రీరామ్ చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, తాడిపత్రి బ్రాంచ్ ---- డిస్‌పూటెంట్
వర్సెస్
ఎం.రాజేశ్వరి మరియు ఇంకొకరు – అపోనెంట్స్

అపోనెంట్ 1 మరియు 2కి నోటీసు

1. ఎం.రాజేశ్వరి భర్త ఎం.రాజ వయస్సు 30 సం॥లు వ్యాపారం. నివాసం డోర్ నెం. 15/1489 విజయనగర కాలనీ, తాడిపత్రి టౌన్, అనంతపుర ం జిల్లా
2. ఎం.రాజ తండ్రి ఎం.రంగన్న వయస్సు 34 సం॥లు వ్యాపారం. నివాసం డోర్ నెం. 15/1489 విజయనగర కాలనీ, తాడిపత్రి టౌన్, అనంతపుర ం జిల్లా

డిస్‌పూటెంట్, డిస్‌పూట్ బాకీమొత్తం రూ. 1,00,750/-లు రాబట్టుకొనుటకు గానూ మీపై దాఖలుచేసిన డిస్‌పూట్‌లో 1 మరియు 2కి అపోనెంట్ అయిన మీరు 30-8-2017 తేదీన హాజరు అగుటకు గానూ వాయిదా వున్నది. పైదినం ఉదయం 11.00 గంటలకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ O/o ది జిల్లా రిజిస్ట్రార్, డోర్.నెం. 6-3-134, 1వ అంతస్తు, రామ్‌నగర్, అనంతపురము వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోనంతట డిస్‌పూట్ మీ పరోక్షమున తీర్మానించబడును.

By order of Deputy Registrar of Chits
O/of the District Registrar, Registration and Stamps Dept., D.No. 6-3-134, 1st Floor, Ram Nagar, Ananthapuramu

పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం

పెద్దవడుగూరు : పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటారని హెల్త్ ఎడ్యుకేటర్ వేణుగోపాల్ విద్యార్థులకు సూచించారు. మండలంలోని ముప్పాల గుత్తి ప్రాథమిక పాఠశాలలో ఆయన విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి భోజనం చేసే సమయంలో చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా ఇంటి పరిసర ప్రాంతాల్లో మురుగునీరు నిల్వఉంటే అనారోగ్య సమస్యలకు కారణమవుతాయన్నారు. కావున తల్లిదండ్రులకు చెప్పి ఇంటి పరిసర ప్రాంతాల్లో మురుగునీరు నిల్వఉండకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం రేణుక, లక్ష్మి పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న హెల్త్‌ఎడ్యుకేటర్ వేణుగోపాల్

ఎట్టకేలకు పట్టు రాయితీ పంపిణీ

యాడికి : మండలంలోని చేనేత కార్మికులకు ఎట్టకేలకు బుధవారం నుంచి పట్టు రాయితీ పంపిణీ మొదలుపెట్టారు. విచారణలో భాగంగా దాదాపు 130 మంది చేనేత కార్మికులు అనర్హులని పట్టు రాయితీని తొలగించడంతో వారు ధర్నా చేయడం వల్ల రాయితీ నిలిపివేసిన విషయం విదితమే. ఎంపీపీ రంగయ్య ఉన్నతాధికారులతో మాట్లాడి రీఎంక్వైరీ చేయమని కోరడంతో, చేనేత కార్మిక సంఘం నాయకుడు ఆనంద్ నిరాహారదీక్షలు చేపట్టడంతో స్పందించిన అధికారులు మరో సారి విచారణ చేపట్టారు. పట్టు రాయితీని చేనేత కార్మికుల ఖాతాల్లో వేసేందుకు బుధవారం బిల్లులు రాసిచ్చారు. తొలగించినవారిలో అర్హులైన వారికి తిరిగి వారంరోజుల్లోపు పట్టు రాయితీ అందచేస్తామని సిరికల్చర్ అధికారులు తెలిపారు. బుధవారం పట్టు రాయితీకి సంబంధించి బిల్లులు రాస్తుండడంతో పంచాయతీ కార్యాలయంలో చేనేతకార్మికులు పెద్దఎత్తున గుమికూడారు. ఎలాంటి అల్లర్లు జరగకుండా ఎస్‌ఐ కత్తిశ్రీనివాసులు పర్యవేక్షించారు.



పంచాయతీ కార్యాలయం వద్ద రాయితీ కోసం ఎదురుచూస్తున్న చేనేతకార్మికులు

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్ / ఆర్బిట్రేటర్, అనంతపురము
డి.ఆర్.ఏ. 386/2016

మెస్సర్స్ శ్రీరామ్ చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, తాడిపత్రి బ్రాంచ్ ---- డిస్‌పూటెంట్
వర్సెస్
బి.తిరుపాల్ మరియు ఇతరులు – అపోనెంట్స్

అపోనెంట్ 3 మరియు 5కి నోటీసు

3. డి.బాలప్ప తండ్రి డి.నల్లప్ప వయస్సు 46 సం॥లు ఉద్యోగి ఆర్.ఎన్.ఎం.ఆర్.మున్సిపల్ ఆఫీస్, తాడిపత్రి టౌన్, అనంతపురం జిల్లా. నివాసం డోర్ నెం. 4-42-16, పోరాట కాలనీ, తాడిపత్రి టౌన్, అనంతపురం జిల్లా.
5. జె.నారాయణ తండ్రి జె.పుల్లన్న వయస్సు 49 సం॥లు వ్యాపారం నివాసం డోర్ నెం. 4-42-66-బి1 పోరాట కాలనీ, తాడిపత్రి టౌన్, అనంతపురం జిల్లా.

డిస్‌పూటెంట్, డిస్‌పూట్ బాకీమొత్తం రూ. 1,83,712/-లు రాబట్టుకొనుటకు గానూ మీపై దాఖలుచేసిన డిస్‌పూట్‌లో 3 మరియు 5కి అపోనెంట్ అయిన మీరు 30-8-2017 తేదీన హాజరు అగుటకు గానూ వాయిదా వున్నది. పైదినం ఉదయం 11.00 గంటలకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ O/o ది జిల్లా రిజిస్ట్రార్, డోర్.నెం. 6-3-134, 1వ అంతస్తు, రామ్‌నగర్, అనంతపురము వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోనంతట డిస్‌పూట్ మీ పరోక్షమున తీర్మానించబడును.

By order of Deputy Registrar of Chits
O/of the District Registrar, Registration and Stamps Dept., D.No. 6-3-134, 1st Floor, Ram Nagar, Ananthapuramu

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్ / ఆర్బిట్రేటర్, అనంతపురము
డి.ఆర్.ఏ. 385/2016

మెస్సర్స్ శ్రీరామ్ చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, తాడిపత్రి బ్రాంచ్ ---- డిస్‌పూటెంట్
వర్సెస్
సి.అనసూయమ్మ మరియు ఇతరులు – అపోనెంట్స్

అపోనెంట్ 2మరియు 3కి నోటీసు

2. టి.పర్వతరెడ్డి తండ్రి టి.పెద్దమల్లారెడ్డి వయస్సు 52 సం.లు వ్యాపారం నివాసం తుమ్మలపెంట (గ్రా) కొలిమిగుండ్ల (మం) కర్నూలు జిల్లా.
3. వై.విశ్వనాథ్‌రెడ్డి తండ్రి వై.చంద్రారెడ్డి వయస్సు 32 సం.లు. ఉద్యోగి వేజ్‌బోర్డు అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్, ఎ.పి.సిమెంట్ వర్క్స్, తాడిపత్రి. నివాసం డోర్ నెం. 3/39 కోనగుంటపల్లి (గ్రా), తాడిపత్రి (మం), అనంతపురం జిల్లా

డిస్‌పూటెంట్, డిస్‌పూట్ బాకీమొత్తం రూ. 2,13,740/-లు రాబట్టుకొనుటకు గానూ మీపై దాఖలుచేసిన డిస్‌పూట్‌లో 2 మరియు 3కి అపోనెంట్ అయిన మీరు 30-8-2017 తేదీన హాజరు అగుటకు గానూ వాయిదా వున్నది. పైదినం ఉదయం 11.00 గంటలకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ O/o ది జిల్లా రిజిస్ట్రార్, డోర్.నెం. 6-3-134, 1వ అంతస్తు, రామ్‌నగర్, అనంతపురము వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోనంతట డిస్‌పూట్ మీ పరోక్షమున తీర్మానించబడును.

By order of Deputy Registrar of Chits
O/of the District Registrar, Registration and Stamps Dept., D.No. 6-3-134, 1st Floor, Ram Nagar, Ananthapuramu

సినిమా గైడ్

ఉరవకొండ

మల్లేశ్వరి : జయ జానకి నాయక
వెంకటేశ్వర : జయ జానకి నాయక
బాలాజీ : నేనే రాజు నేనే మంత్రి

వ్యాసాపురంలో గ్రామసభ

ఉరవకొండ: మండలంలోని వ్యాసాపురం గ్రామంలో భూసమస్యల పరిష్కారం కోసం గ్రామసభను బుధవారం నిర్వహించారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు ఈ సదస్సు నిర్వహించినట్లు ఆర్ఐ లింగేష్ తెలిపారు. అయితే రైతుల నుంచి ఎలాంటి అర్జీలు అందలేదన్నారు. కార్యక్రమంలో వీఆర్వో రంగప్ప నాయుడు పాల్గొన్నారు.

ఎస్ఎస్ ట్యాంకులు ఖాళీ

- ఎండిపోయిన తాగునీటి 'వసతులు'
- తాగునీటి కోసం అల్లాడుతున్న 15 గ్రామాల ప్రజలు
- హెచ్చెల్సీ నీటి కోసం ఎదురుచూపు



పూర్తిగా ఎండిపోయిన గడేకల్లు ఎస్ఎస్ ట్యాంకు

విడపనకల్లు: మండలంలో గడేకల్లు, విడపనకల్లు గ్రామాల్లో నిర్మించిన రెండు ఎస్ఎస్ ట్యాంకులు ఖాళీ అయిపోవడంతో 15 గ్రామాల ప్రజలు తాగునీటి కోసం అలమటిస్తున్నారు. ప్రతి సంవత్సరం తుంగభద్ర కాలువకు జూలై నెల మొదటి వారంలోగాని రెండవ వారంలో గాని తాగునీరు వచ్చేది. కాలువకు తాగునీరు వచ్చిన రోజు నుంచి విడపనకల్లు, గడేకల్లు ఎస్ఎస్ ట్యాంకులకు పంపింగ్ చేసేవారు. జనవరి చివరి వారం వరకు పంపింగ్‌చేసి ఎస్ఎస్ ట్యాంకుల్లో ఆరు మీటర్ల నీటిని నిల్వ ఉంచుకుంటారు. జీబీసీకి నీళ్లు బంద్ అయిన రోజు నుంచి తిరిగి నీళ్లు వచ్చే వరకు ఈ ట్యాంకుల నుం చి ఆయా గ్రామాల ప్రజలకు తాగునీటిని అందిస్తారు. అయితే 1990 జనాభా లెక్కల ప్రకారం గడేకల్లు, విడపనకల్లు గ్రామాల్లో ఎస్ఎస్ ట్యాంకులను నిర్మించారు. విడపనకల్లు ఎస్ఎస్ ట్యాంకు ద్వారా విడపనకల్లు, వీ కొత్తకోట, మాళాపురం, కొట్టాలపల్లి, వేల్పుమడుగు, జనార్దనపల్లి, వజ్రకరూరు మండలంలోని ధర్మపురి, చాబాల గ్రామాలకు తాగునీటిని అందిస్తారు. గడేకల్లు ఎస్ఎస్ ట్యాంకు ద్వారా గడేకల్లు, ఎన్ తిమ్మాపురం, పెంచలపాడు, కడదలబెంచి, డొనేకల్లు, ఆర్‌కొట్టాల గ్రామాలకు తాగునీటిని అందిస్తారు. ఈ ట్యాంకులు 20 సంవత్సరాల క్రితం జనాభాకు సరిపడేలా మాత్రమే నిర్మించారు. ఆయా గ్రామాల్లో ప్రస్తుతం జనాభా పెరిగి తాగునీటి అవసరాలు ఎక్కువయ్యాయి. నిల్వ ఉంచుకున్న నీరు మూడు మాసాలు కూడా రావడం లేదు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు తాగునీటి కోసం అల్లాడిపోతున్నారు. తాగడానికి ఉప్పు నీటిని వాడుకునే పరిస్థితి నెలకొంది. నెల రోజుల నుంచి ఆయా గ్రామా లకు బోర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నారు. ఇది కూడా నాలుగు రోజులకు ఒకసారి అందజేస్తున్నారు. కొన్ని గ్రామాలకు వారానికి ఒకసారి తాగునీటిని సరఫరా చేస్తున్నారు. నీటి నిల్వలు పెంచితే తప్ప తాగునీటి సమస్య తీరదని చాలా కాలం నుంచి ఆయా గ్రామాల ప్రజలు అధికారుల కు విన్నవిస్తున్నారు. ప్రస్తుతం గడేకల్లు ఎస్ఎస్ ట్యాంకు పూర్తిగా ఎండిపోయింది. విడపన కల్లు ఎస్ఎస్ ట్యాంకులో నీరు అడుగంటి పోయి పాచిపట్టిపోయింది. రెండు ఎస్ఎస్ ట్యాంకుల నుంచి నీటిని సరఫరా చేయక దాదాపు నెల రోజులు కావస్తోంది. అధికారులు ముందస్తు ప్రణాళికతో తాగునీటి కష్టాలు రాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

నెల రోజులైంది : భీమన్న, గడేకల్లు

గడేకల్లు ఎస్ఎస్ ట్యాంకు ఎండిపోయి నెల రోజులు కావస్తోంది. ప్రతి రోజు బోరు నీటిని వాడుకుంటున్నాము. మూడు రోజులకు ఒకసారి తాగునీరు సరఫరా చేస్తున్నారు. 20 రోజుల క్రితం తాగునీటి కోసం రాస్తారోకో చేశాము. అధికారుల్లో స్పందన లేదు.

ఉప్పునీరే గతి : రాజన్న, ఎన్ తిమ్మాపురం

మా గ్రామానికి తాగునీరు రాకపోవడంతో ఉప్పునీరే తాగుతున్నాము. గడేకల్లు ఎస్ఎస్ ట్యాంకులో నీరు ఉన్నప్పుడే మా గ్రామానికి నీరు సక్రమంగా సరఫరా చేసేవారు కాదు. ప్రస్తుతం ఎస్ఎస్ ట్యాంకులో నీరు లేక పోవడంతో మాకు చుక్కనీరు రాలేదు.

బోర్లు వేయించి తాగునీటిని సరఫరా చేస్తాం : ఐలయ్య, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్

మండలంలోని ఆయా గ్రామాల్లో తాగునీటి కష్టాలను తీర్చేందుకు ఒక్కొక్క కాలనీ లో మంచినీటి బోర్లు వేయించి తాగునీటిని సరఫరా చేస్తాం. ఆయా గ్రామాల సర్పంచ్‌ల తో చర్చించి బోర్లు వేయిస్తాం. కొన్ని గ్రామాల కు ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేస్తాం.

నేటి నుంచి ఆదిచెన్నకేశవుడి రథోత్సవాలు

వజ్రకరూరు: మండలంలోని కొనకొండ్ల ఆదిచెన్నకేశవస్వామి ఉట్ల ఉరుష, రథోత్సవాన్ని మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ఈఓ కృష్ణయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం ధ్వజారోహణం, అభిషేకాలు, నవగ్రహ పూజ, శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామి కల్యాణం, 18న అభిషేకాలు, పల్లకీ సేవ, మడుగు తేరు లాగుట, సాయంత్రం ఉట్ల ఉత్సవం, రథోత్సవం, 19వ తేదీన అభిషేకాలు, పల్లకీ సేవ, వసంతోత్సవం నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

సర్వేయర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

విడపనకల్లు: మండల సర్వేయర్‌పై ఎంపీపీ ప్రతాప్‌నాయుడు బుధవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విడపనకల్లు సర్వేయర్ భాస్కర్ రైతులకు అందుబాటులో ఉండ టం లేదనీ, రైతుల సర్వే పనులు చేయకుండా కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నాడన్నారు. వివిధ గ్రామాల రైతులు సర్వేయర్‌పై అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోక పోవడంతో తన దృష్టికి తీసుకుని వచ్చారన్నారు. దీంతో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. సర్వేయర్ భాస్కర్ స్థానంలో కొత్త సర్వేయర్‌ను నియమించాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు.

లక్ష్మీనరసింహా స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ

ఉరవకొండ: మండలంలోని పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామిని మాజీ ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి బుధవారం దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి, అర్చకులు ఆయనకు స్వాగతం పలికారు. ఆయన పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు ద్వారకానాథ్‌స్వామి ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు.

బీజేవైఎం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

ఉరవకొండ: క్విట్‌ఇండియా ఉద్యమం ప్రారంభమై 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా బీజేవైఎం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి రమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో యువతీ యువకుల జట్లు పాల్గొనవచ్చునన్నారు. పోటీల్లో పాల్గొనే జట్లు రూ. 200 చెల్లించి వారి పేరు, ప్రాంతాలు నమోదు చేసుకోవాలన్నారు. ఈ పోటీలు అనంతపురంలోని జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఇండోర్ స్టేడియంలో జరుగుతాయన్నారు. మొదటి బహుమతి రూ. 10 వేలు, రెండవ బహుమతి రూ. 8వేలు, మూడవ బహుమతి రూ. 5 వేలు, నాల్గవ బహుమతి రూ. 3 వేలు అందించడం జరుగుతుందన్నారు. వివరాలకు సెల్: 7799594252, 8886499430, 9000744181 సంప్రదించాలన్నారు.

నంద్యాల జపం మాని కరువు సమస్యలు పట్టించుకోండి

సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్

ఉరవకొండ: నంద్యాల జపం మాని ప్రజల కష్టాలు పట్టించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ పేర్కొన్నారు. స్థానిక ఆర్అండ్‌బీ వసతి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలను ఆదుకోవడానికి తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. తీవ్ర కరువుతో జిల్లా ప్రజలు అల్లాడుతుంటే ఇక్కడి సమస్యలు పట్టించుకోకుండా ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులను నంద్యాల ఇన్‌చార్జ్‌లుగా నియమించడం దారుణమన్నారు. అధికార యంత్రాంగం కూడా కరువు సమస్యలపై శ్రద్ధ చూపేలా కనిపించడం లేదన్నారు. జిల్లాలో తీవ్ర తాగునీటి సమస్య ఉందని, అధికారులు తుంగభద్ర బోర్డుతో మాట్లాడి నీళ్లు విడిపించాలన్నారు. ప్రత్యామ్నాయ విత్తనాలు అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రస్తుత కరువు పరిస్థితుల దృష్ట్యా ఒకేసారి రుణాన్ని మాఫీ చేయాలన్నారు. ఉపాధి హామీ పనులు 300 రోజులు కల్పించి రూ. 200లు కూలి ఇవ్వాలన్నారు. కరువు సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి ఈ నెల 24వ తేదీ వరకు డివిజన్ మండల కేంద్రాల్లో సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 25 నుం చి 29వ వరకు నియోజకవర్గాల్లో జీపు జా తాలు నిర్వహిస్తామన్నారు. 31వ తేదీన కరువు సమస్యలపై మండల తహసీల్దారు కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. సమావేశంలో ఉరవకొండ డివిజన్ కార్యదర్శి డీ రంగారెడ్డి, జ్ఞానమూర్తి పాల్గొన్నారు.

డిమాండ్ల సాధన కోసం తపాలా ఉద్యోగుల ఆందోళన



బెళుగుప్ప తపాలా సబ్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న తపాలా ఉద్యోగులు



కూడేరులో తపాలాకార్యాలయం ఎదుట సమ్మెకు దిగిన తపాలా సిబ్బంది

బెళుగుప్ప : డిమాండ్లను పరిష్కరించాలంటూ ఏఐజీడీఎస్‌యూ ఉద్యోగులు బుధవారం స్థానిక తపాలా సబ్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేపట్టారు. ఏఐజీడీఎస్‌యూ అనంతపురం డివిజన్ ప్రెసిడెంట్ ఆర్. చంద్రశేఖరస్వామి ఆధ్వర్యంలో తపాలా ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. ప్రెసిడెంట్ మాట్లాడుతూ జీడీఎస్‌లకు ఎనిమిది గంటల పనికల్పించి రెగ్యులర్ చేయాలని, ఢిల్లీ క్యాట్ ప్రిన్సిపల్ బెంచ్, మద్రాస్‌క్యాట్ బెంచ్ తీర్పుల ప్రకారం జీడీఎస్‌లకు పెన్షన్ మంజూరుచేయాలని, టార్గెట్ల పేరుతో జీడీఎస్‌లను వేధించడం ఆపివేయాలని కోరారు. గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మెతో మండలంలో ఉన్న 12బ్రాంచ్ పోస్టు కార్యాలయాలు మూతబడ్డాయి. జీడీఎస్‌ల సమస్యలను పరిష్కరించేంత వరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తామని తెలిపారు. ఈ సమ్మెలో తపాలా ఉద్యోగులు ఉంగ్లా నాయక్, నారాయణ స్వామి, శివానంద, జయరాములు, తిప్పన్న, పి. రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ: జీడీఎస్(గ్రామీణ్ డాక్ సేవక్)లకు 8 గంటల పని కల్పించి రెగ్యులరైజ్ చేయాలని ఏఐజీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. తపాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం నుంచి సమ్మె చేపడుతున్నట్లు వారు తెలిపారు. స్థానిక తపాల కార్యాలయం వద్ద బుధవారం జీడీఎస్‌లు ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో ఆల్‌ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ నాయకుడు రవీంద్ర పాల్గొన్నారు.

కూడేరు: తమ సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెను నిరవధికం గా కొనసాగిస్తామని గ్రామీణ తపాలా ఉద్యోగులు హెచ్చరించారు. బుధవారం కూడేరు తపాలా కార్యాలయం ఎదుట తపాలా గ్రామీణ ఉద్యోగులు ఆందోళనకు దిగారు. సమస్యలు పరిష్కరించకుంటే ఈ నెల 16 నుండి నిరవధికంగా సమ్మెలోకి వెళ్తున్నట్లు వారు ప్రకటించారు. కార్యక్రమంలో డీపీఎం, ఈడీఎంసీలు రాజశేఖర్, రమణారెడ్డి, వెంకటాద్రి, నాగభూషణం, గోపాల్, అబ్దుల్, కుళ్లాయిస్వామి, వసూరప్ప, నాగేంద్ర, సుబ్బారెడ్డి, పవన్, వెంకటశివ, సుధారాణి, రమాదేవి పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్‌సెట్ వితరణ



మైక్‌సెట్‌ను అందజేస్తున్న దృశ్యం

విడపనకల్లు: మండలంలోని హావళిగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మైక్‌సెట్‌ను బుధవారం ఆదిచెన్నబసమ్మ అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు ఆది రాజేశ్ మాట్లాడుతూ ఆదివీరభద్రయ్య జ్ఞాపకార్థం ఆయన భార్య పాఠశాలకు రూ. 11 వేల విలువ చేసే మైక్‌సెట్‌ను, ఉత్తమ మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 6 వేలను, రూ. 1,500 విలువ చేసే పాఠ్యపుస్తకాలను అందజేశారన్నారు. విద్యార్థులు పదవ తరగతిలో మంచి మార్కులు సాధిస్తే ప్రతి సంవత్సరం బహుమతులను అందజేస్తామని దాత పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచు వన్నూరుస్వామి, ఎంపీటీసీ ఆనంద్, ప్రధానోపాధ్యాయుడు దివాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.